# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూన్ 4, 2004

12 వ శా. స. I స. వాల్యూం -- 1 నంబరు -- 5

శక సంవత్సరము - 1926, జ్యేష్ఠం - 14

**FRIDAY, THE 4th JUNE, 2004**

**12 L.A. I S. VOL-- 1 No. - 5**

14 - JYESHTHA , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మొదటి సమావేశము : ఐదవ రోజు )
శుక్రవారము, జూన్ **4, 2004**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**4-6-2004**

విషయ సూచిక

1. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము
2. లఘు చర్చ

    రాష్ట్రంలో ఎన్నికల తరువాత నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై చర్చ

3. సభా కార్యక్రమము
4. సవరణలు : (గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించి)
5. గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ
6. ప్రకటన
7. ఎన్నికైన సభ్యుల ప్రమాణము  లేక ప్రతిజ్ఞాస్వీకారము
8. గవర్నరు ప్రసంగంపై చర్చ కొనసాగింపు

-----------

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము

MR. SPEAKER: Members who have not yet taken an oath or affirmation will make and subscribe an oath or affirmation.

## లఘు చర్చ

## రాష్ట్రంలో ఎన్నికల తరువాత నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై చర్చ

శ్రీ కె.జానారెడ్డి (గౌ.హోమ్‌శాఖామాత్యులు): అధ్యక్షా, రాష్ట్ర ం మొత్తం మీద శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉంది.

ఇటీవలి ఎన్నికల తరువాత, శాంతిభద్రతల పరిస్థితిని తలపించే భారీ సంఘటనలేవీ రాష్ట్రంలో జరగలేదు. అయితే స్థానిక తగాదాల వల్ల లేదా గ్రామ పెత్తనం కోసం జరిగే కొట్లాటల వల్ల, అంతర్గత విభేదాల మూలంగా మొదట్లో కొన్ని చెదురుమదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. టిడిపి, కాంగ్రెస్‌ల మధ్య జరిగిన కొట్లాటలలో ఏడుగురు మరణించారు. అందులో ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గవారు కాగా, ముగ్గురు టిడిపికి చెందినవారు. టిడిపి, టిఆర్‌ఎస్‌ల మధ్య జరిగిన కొట్లాటలో ఒక టిడిపి కార్యకర్త మృతి చెందాడు. చిన్న చిన్న స్థానిక వివాదాలు దాడులకు పురికొల్పగా, పోలీసులు కేసులన్నింటిలోను సరైన చర్య తీసుకున్నారు.

శాంతి నెలకొనేందుకు అత్యావశ్యకమైన మత సహనాన్ని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మతపరమైన సమస్యాత్మక ప్రాంతాలలో మతపరమైన సహనం, మైత్రి పెరుగుతున్నది. అది మరింత బలపడి, స్థిరంగా నెలకొనేందుకు చర్యలు తీసుకోవడమవుతుంది. ఏ రకమైన ఛాందసవాద హింసనైనా కఠినంగా ఎదుర్కోవడమవుతుంది. అల్పసంఖ్యాక వర్గాల వారి హక్కులను పరిరక్షించడమవుతుందని అల్పసంఖ్యాక వర్గాల సోదరులకు హామి ఇవ్వడమయింది.

ఆర్థిక నేరాల సంఖ్య పెరగడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నది. ఈ నేరాలలో ఎక్కువ భాగం పట్టణ ప్రాంతాలలో జరుగుతున్నాయి. దీనివల్ల పౌరులకు కలిగే నష్టం, ఆపదలు సాంప్రదాయ ఆస్థి నేరాలలో జరిగే నష్టాల కంటే అనేక రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్థిక నేరాలపై ఉన్న చట్టాలను కట్టుదిట్టంగా అమలుపరచడానికి దర్యాప్తు యంత్రాంగాన్ని పటిష్టపరచడమవుతుంది.

ఆధునిక యుగంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి పోలీసులను ఆయత్తపరచడం ద్వారా నేరనిరోధం, శాంతిభద్రతల నిర్వహణ, మానవ హక్కుల పరిరక్షణ చేయడమవుతుంది.

మన పోలీసు శాఖ మహిళా అత్యాచార కేసుల దర్యాప్తు విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. కుటుంబ వ్యవస్థ పరిరక్షణ కోసం ఫ్యామిలీ కౌన్సిలింగు సెంటర్లను ప్రోత్సహించడమవుతుంది.

స్త్రీలు, దళితులు, గిరిజనులకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం కడు శ్రద్ధ వహిస్తుంది. అమలులో ఉన్న ఇదివరకటి సంఘటలు చేసిన సిఫారసులను గౌరవించి, వాటిని అమలు చేయడమవుతుంది.

దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక ముఖ్యమైన రాష్ట్రం . ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలా పటిష్టపరచాల్సి ఉంది. నక్సలిజం, ఫ్యాక్షనిజం, మతవాదం వంటి దీర్ఘకాల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొని, శాంతిని నెలకొల్పినపుడు మాత్రమే అంతర్గత అభివృద్ధి, విదేశీ పెట్టుబడుల ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుంది.

తీవ్రవాద సమస్య చాలా కాలంగా ఉంది. ఆర్మ్‌డ్ టెర్రరిస్టు గ్రూపులతోపాటు అనేక మంది ప్రముఖ నాయకులు, పోలీసు సిబ్బంది, పౌరులు, తమ ప్రాణాలు కోల్పోయారు. వీరు ఎవరో కాదు మన పౌరులే. 2003 సంవత్సరంలో 13 మంది పోలీసులతో సహా 120 మంది చంపబడ్డారు. 2004 సంవత్సరంలో 7 మంది

పోలీసులతో సహా 68 మంది చంపబడ్డారు.  30 సంవత్సరాలుగా ఆర్మ్‌డ్ టెర్రరిస్టుల వల్ల ఎటువంటి ఫలితం రాలేదు.   ప్రజాస్వామ్యం పట్ల ప్రజా నమ్మకాన్ని కదిలించలేదు.  ఈ సమస్యను విశాల, సాంఘిక, ఆర్థిక దృక్పథంతో  సమీక్షించాలని, సవిత్రంగా వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తున్నది.  చర్చలకు తీవ్రవాదులు ఒప్పుకోవడం హర్షించదగిన విషయం .  హింసను తగ్గించేందుకుగాను శాశ్వత పరిష్కారాలు కనుగొనడానికి దీనిని ఒక అవకాశంగా తీసుకొంటాము.  ప్రముఖ వ్యక్తులతో రాజీ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా త్రిశుద్ధితో *చర్చలు ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.  తీవ్రవాద గ్రూపుల వల్ల ఏర్పడిన ప్రజా సమస్యలను గుర్తించి*, అట్టి సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడమవుతుంది.

రాజీ కమిటీ త్వరలోనే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి కృషి చేస్తుంది.  ఈ సమయంలో ప్రాణ నష్టం లేకుండా నివారించే దృష్టితో పోలీసులు అడవులలోకి సాయుధ దళాలను చురుకుగా పంపరు.  అయితే గ్రామస్థులలో భద్రత, నమ్మకం కలిగించేందుకు గ్రామాలను సందర్శించడం పోలీసుల బాధ్యత.

సాయుధ తీవ్రవాద గ్రూపులు జనావాసాలకు వెళ్లరని లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయరని లేదా బలవంతపు వసూళ్లు చేయరని లేదా ఇతర రకాల హింసకు పాల్పడరని మేము ఆశిస్తున్నాం .  ప్రజలు మామూలుగా శాంతియుతంగా, నిర్భయంగా నివసించేలా చూడటం ప్రభుత్వ  బాధ్యత.  అమాయక గ్రామస్థులు లేదా సానుభూతిపరుల పట్ల  సానుకూల వైఖరిని అవలంబించవలసిందిగా కూడా ప్రభుత్వం శాంతిభద్రతల ఏజెన్సీలను ఆదేశించింది.  ఈ సమస్యను పరిష్కరించడంలో వేం కఠినంగా వ్యవహరిస్తాం .  అయితే మానవతా దృక్పథాన్ని అవలంభిస్తాం .   పౌరహక్కుల గ్రూపులు, కొందరు మేధావులు అనేక సందర్భాలలో కొన్ని ఎన్‌కౌంటర్ల నిజానిజాల విషయంలో అనుమానాలు వ్యక్తం చేశారు.  అందుచేత, పోలీసు ఎన్‌కౌంటర్లలో మరణించిన నక్సలైట్లపై రివార్డులను నిలిపివేసే విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.  భద్రతా దళాల వల్ల కలిగే తీవ్ర భయాందోళనల వల్ల అనేక మంది గ్రామీణ యువకులు అజ్ఞాత జీవనానికి ఆకర్షితులయ్యారు.  అలాంటి వారందరూ జనజీవన స్రవంతిలోకి తిరిగి రావలసిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాం .  తగిన కౌన్సిలింగ్, పునరావాసానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.  పునరావాసం కల్పించడంలో, పునరావాసం కల్పించడబడిన వ్యక్తుల పర్యవేక్షణ విషయంలో  పోలీసులతోపాటు వివిధ ప్రభుత్వ అభివృద్ధి ఏజెన్సీలు పాలుపంచుకుంటాయి.

పై లక్ష్యాన్ని సాధించడానికి, పరిష్కరించడానికి పార్టీల వారీగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో, సంబంధిత పౌరహక్కుల సంఘాలతో సహా మేధావి వర్గాలను సంప్రదించాలని మేము ప్రతిపాదించాము.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ మీద చర్చ ప్రారంభించే ముందు  తమరి దృష్టికి ఒక విషయం తీసుకొని రాదలిచాను.   రాష్ట్రంలో  తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన నాయకులపైన జరుగుతున్నటువంటి దాడుల పట్ల, హత్యల పట్ల సభలో ప్రస్థావించాలనే ఉద్దేశ్యంతో  304వ నిబంధన కింద తమరి దృష్టికి తీసుకొని రావడం జరిగిం
ఉ.8.40

అయితే ఈ రోజు ప్రభుత్వం ఒక షార్టు డిస్కషన్ రూపంలో ఈ అంశాన్ని సభ ముందుకు తీసుకు రావడం, ఈ పరిధి విస్తృత పరచి అసలు సమస్యను మరుగుపరచే విధంగా కనిపిస్తోంది.  తప్పకుండా ఈ

స్టేట్‌మెంటు ఆహ్వానించదగినదే. అయితే దీనిని ఇచ్చేముందు ప్రధాన ప్రతిపక్షం అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకితీసుకోవాలి. బి.ఎ.సి.లో చర్చించినపుడు మా అభిప్రాయాన్ని బట్టి 304 అనుమతిస్తారని మాకు తెలిసింది. ఆ రకంగా ప్రిపేర్ అయ్యాము . ప్రభుత్వానికి విన్నవించేది, పోస్ట్‌పోల్ వయెలెన్సు – ప్రతీకార దాడుల మీద చర్చను కేంద్రీకరించి, ఈ రాష్ట్రంలో శాంతిభద్రతల వాతావరణం కల్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఇతర సబ్జెక్టులైన ఎక్స్‌ట్రీమిజం మీద మరొకసారి మరింత వివరంగా తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజలే ప్రభువులుగా ఉన్న ప్రజాస్వామ్యంలో ప్రతి 5 సంవత్సరాల కొకసారి ఎన్నికలు వస్తున్నాయి. ప్రజలు తమకు నచ్చిన వారిని ఎన్నుకుంటారు. ప్రభుత్వాలు 50 సంవత్సరాలుగా కొనసాగుతూ ముందుకు పోతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కైనా గెలుపు ఓటములు అత్యంత సహజం. ఏ ఒక్క పార్టీ కూడా రాజకీయాల్లో అధికారంలో శాశ్వతంగా ఉండజాలరన్నది చరిత్ర చెప్పిన సత్యం. ఈ పరిస్థితులలో గెలిచిన వారు ఓడిన వారు రాజకీయాలలో పలు సంవత్సరాలు ఉండవలసిన వ్యక్తులు ఒక స్పోర్ట్స్‌మన్ స్పిరిట్‌తో ముందుకు పోవాలి. రాజకీయాలలో ఉన్నందుకు పది మందికీ ఆదర్శంగా నిలిచే విధంగా ఉండాలని, రైట్ స్పిరిట్‌తో తీసుకుని శాంతియుత వాతావరణం కల్పించి, శతృత్వ భావన లేకుండా ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు ముఖ్యంగా ఎవరికైతే అధికారం అప్పజెబుతారో వారి మీద ఈ బాధ్యత ఎక్కువ ఉంటుందని గుర్తు చేస్తున్నాను. ప్రజలు అన్ని పార్టీలకు ఓట్లు వేస్తారు. అయితే అధికారంలోకి వచ్చిన పార్టీ మాత్రం అందరినీ సమభావంతో చూడాలి. ముఖ్యంగా ప్రభుత్వ దృష్టికి ఈ విషయం తీసుకు వెడుతున్నాను. గెలిచిన వారు ఓడిన వారిని అవహేళన చేయడం, అవమాన పరచడం, చివరకు భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అయితే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో అక్కడక్కడ కొన్ని అరాచక, అసాంఘిక శక్తులు చేరిన విషయంపై ఈ సభలో పలుసార్లు మనం ఖండిస్తూ వచ్చాము.

ఒకసారి మన దేశ చరిత్ర చూస్తే రాజకీయాలలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో మారిన ఈ పరిస్థితులలో ఇంకా అక్కడక్కడ కొన్ని గ్రామాలలో ఫ్యూడల్ వ్యవస్థలు ఇంకా కొనసాగుతూ ఉన్నాయి. ఈ ఫ్యూడల్ వ్యవస్థ, ఈ అసాంఘిక, అరాచక శక్తులు మన రాజకీయ పునాదులలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ ఫ్యూడల్ శక్తులకు, అరాచక శక్తులకు తల వంచి ముందుకు పోవాలా లేక నిజమైన ప్రజాస్వామ్యవాదులుగా ముందుకు పోవాలా అనేది ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. గ్రామ స్థాయిలో నాయకత్వం కోసం, పెత్తందారీ వ్యవస్థ కోసం ఈ ఫ్యూడల్ వ్యవస్థలో కక్ష సాధింపు, దానికి అధికార పార్టీలో వత్తాసు పలికే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్యంలో పూర్తిగా ఇతర పార్టీలకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతుందని సభ దృష్టికి తెస్తున్నాను. నిన్నగాక మొన్న ఎన్నికలు యావద్భారత దేశంలో జరిగాయి. ఈ రోజు కాంగ్రెసు పార్టీకి మెజారిటీ రావడం, ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎన్నికల అనంతరం ఈ రోజు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో చూస్తే, హింస ప్రజ్వరిల్లుతోంది. ఒక తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తిగా కాదు, ఆంధ్రప్రదేశ్ పౌరుడిగా, పత్రికలు చదివే ప్రతి ఒక్కరికి తెలుస్తోంది. దాదాపు 15 జిల్లాలలో వాతావరణం ఏ విధంగా ఉందో అన్న విషయం చూస్తే, ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన వారికి వారు ఓటు వేస్తారు, అభిమానిస్తారు. అయితే ఫలానా వర్గం వారు ఓటు వేయలేదని, దూరంగా పోతున్నారని, దూరమయ్యారని వారి మీద దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. The recently held elections were fought on the basis of principles, policies and programmes, but not on the basis of attacks and killings. ఇటువంటి స్ఫూర్తిని వారి దృష్టికి తెస్తూ ఎందుకు చెప్పాల్సివస్తోందంటే, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి

వచ్చేక తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన, నాయకుల పైన భౌతిక దాడులు చేయడం, విధ్వంసం ఎక్కువ అయ్యాయి. అక్రమ కేసుల బనాయింపు ఎక్కువ అయింది. ఈ రకమైన సంఘటనల వల్ల జిల్లాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంటోంది. ఇది శాంతియుత జీవితానికి మంచిది కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పార్టీ కార్యకర్తల పట్ల ఇటువంటి అక్రమాలను ముఖ్యంగా ప్రభుత్వం అరికట్టాల్సిన అవసరం ఉంది. అయితే ఈ సందర్భంలో ఒక విషయం అర్థం చేసుకోగలం. సుదీర్ఘ విరామం తర్వాత దాదాపు 10 సంవత్సరాల తర్వాత మీరు అధికారంలోకి వచ్చారు. ఉత్సాహంతో, ఉల్లాసంతో ఉన్నారు. అయితే ఈ ఉత్సాహం ఉద్రేకం కాకూడదని, మీ దృష్టికి తెస్తూ, మీ కార్యకర్తల ఆవేశానికి మీ ఆలోచనను జోడించండి. క్రింది స్థాయిలో జరిగే అరాచకాలను అరికట్టి అడ్డుకట్ట వేయండి. లేదా దానిలో మీరు కూడా పరోక్షంగా పార్టిసిపేట్ చేస్తున్నారని రాష్ట్ర ప్రజానీకం అనుకునే పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఎన్నికలలో నాయకుల ప్రత్యక్ష జోక్యంతో ఈ దాడులు కొనసాగుతున్నాయనే భావన ముఖ్యంగా తెలుగుదేశం కార్యకర్తలలో నెలకొంది. ఇది వాస్తవం అనడానికి అనేక కేసులు మన ముందున్నాయి. వాస్తవ సంఘటనలు చూస్తే, 1994 లోనూ, 99 లోనూ ఎన్నికలు జరిగాయి. ఆ రోజు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చింది. ఏ ఒక్క ప్రాంతంలోనూ కక్ష సాధింపుకు పోకుండా వర్గ శత్రువులకు ఆస్కారం ఇవ్వకుండా కక్ష సాధింపులకు అతీతంగా రాయలసీమలో ముఠా కక్షలను ఉక్కు పాదంతో అణచివేసి, అరాచక శక్తుల పట్ల కఠిన వైఖరి అవలంభించి శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛా వాతావరణం ఇవ్వడం జరిగింది. కాని ఈ రోజు జరిగిన సంఘటనలు చూస్తే జిల్లాల్లో జరుగుతున్న సంఘటనల పట్ల ఖండించిన నాయకులు లేరు. మంత్రి వర్గంలో వారు గాని, ప్రభుత్వం గాని కనీసం విచారం కూడా వ్యక్తం చేయని పరిస్థితి ఉంది. ఒకటి రెండు చోట్ల పరామర్శకు పోయినా కంటి తుడుపు చర్యలుగానే ఉంటున్నాయి. మీరు పరోక్షంగా కక్ష సాధింపు చర్యలకు ఊతం ఇస్తున్నారని ఒక సందేశం ప్రజలలోకి పోయే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న దాడుల పట్ల పోలీసులు వైఖరి చాలా విచిత్రంగా ఉంది. నిష్పక్షపాతంగా ఉండాల్సిన పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తూ, ప్రతి దానికి పై నించి చూస్తోంది. స్పందించవలసిన పోలీసు వ్యవస్థ స్తబ్దతగా ఉంది. శాసనసభ లాబీలలో జరిగిన సంఘటనలో కూడా చూశాము. వేల మంది పోలీసుల సమక్షంలో వి.సి. సింహాద్రి గారిపై దాడిలో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వం వైపు చూసే ధోరణి దీనికి ఒక సంకేతంగా భావించవలసి వస్తోంది. ఈ విషయంలో నేను లోతుగా పోవడం లేదు. ఎందుకంటే, దాని మీద మీ వైఖరి వ్యక్తం చేశారు కాబట్టి.

తాడిపత్రి నియోజకవర్గంలో మంత్రి గారి స్వగ్రామం జూటూరులో దాడులు జరిగినపుడు, దాని వివరాలలోకి పోయేముందు, ఆ దాడులు జరిగిన అనంతరం తెలుగుదేశం సీనియర్ నాయకులు, పార్లమెంటు సభ్యులు వాస్తవాలు తెలుసుకోడానికి అ గ్రామానికి వెడితే అక్కడ జరిగిన పరిస్థితి మీ దృష్టికి తెస్తున్నాను.

మీ అనుమతితో పత్రికలో వచ్చినది చదువుతాను. (పత్రిక చూసి చదువుతూ) '' బాంబులు వేస్తారు సార్. మీరు త్వరగా వెళ్లండి సార్, లేకుంటే కాంగ్రెసు వాళ్లు బాంబులు వేస్తారు అంటూ ఒక ఎస్.ఐ. తెలుగుదేశం నేతలను భయపెట్టిన సంఘటన చర్చనీయాంశమైనది.

ఉ.8 . 50

మూడు రోజుల క్రితం అనంతపూర్ జిల్లా జూటూరు గ్రామంలో తెలుగుదేశం, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే . దాడిగి గురైన తెలుగుదేశం కార్యకర్తలను పరామర్శించడానికి

వేణు గోపాలాచారి, జిల్లా నాయకుడు హనుమంత రాయచౌదరి, ప్రభాకర రెడ్డి, జగన్నాథం ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు . ఆ సందర్భంలో పెద్దపెట్టున ఈలలు, కేకలు వేసుకుంటూ ముందుకు దూసుకువచ్చి, నరుకుతాం, చంపుతాం అంటూతీవ్ర ఆగ్రహంతో దాడికి దిగారు . అంతలో ఒక బాధ్యతగల ఎస్ ఐ అక్కడకు వచ్చి సార్, అక్కడ కాంగ్రెస్ వారి దగ్గర బాంబులు ఉన్నాయి ఇక్కడ నుండి త్వరగా వెళ్లండి అని చెప్పి బుజ్జగించే ధోరణి ఇతర నేతలను ఆశ్చర్య చకితులను చేసింది . వాస్తవాలు మేము చెప్పడంలేదు, పత్రికలు చెబుతున్నాయి . బాంబులు ఎక్కడ వున్నాయో తెలుసు, ఎవరికోసం ఉంచబడ్డాయో తెలుసు . బాంబులు ఉన్నచోట పోలీసులు స్పందించాల్సిన తీరు ఏమిటి అని ఈ సభద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . బాంబులు ఉన్నాయని అంటే ఉన్న వ్యక్తులను అడ్డుకుంటామా, లేక అటుగా వెళుతున వ్యక్తులను అడ్డుకుంటామా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది . అనంతపూర్ జిల్లాలో గానీ, రాష్ట్రంలో గానీ రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం పనితీరుకు ఇది మచ్చుతునక . ఇటువంటి సంఘటనలు దాదాపు 50, 60 వరకు ఉన్నాయి . ఈ సందర్భంలో రాష్ట్రప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు యత్రాంగం ......

( అంతరాయం )

ప్రొటెక్ట్ చేయాల్సిన అవసరం ఉంది .

శ్రీ కె వెంకట రెడ్డి ః కోడెల శివప్రసాద్ ఇంట్లో బాంబులు పేలలేదా ?

శ్రీ పి కేశవ్ ః ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చేతులెత్తి నిస్సహాయమైన స్థితిలో కాంగ్రెస్ నాయకుల నుండి పారిపొమ్మని చెప్పే పరిస్థితి ఉంటే, రాష్ట్రంలో నాయకులకు రక్షణ లేని పరిస్థితి వస్తే సామాన్యునికి ఏ మాత్రం రక్షణ ఉందో ఆలోచన చేయండి . ప్రాణంలేని వస్తువులు, ఆస్థులు ధ్వంసం చేశారు, ప్రాణాలు ఇచ్చే చెట్లు వారి కోపానికి గురయ్యే పరిస్థితి వచ్చింది . దళితులపై దాడులు జరుగుతున్నాయి . గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయి . ఇవన్నీ చూస్తే ఒక ఆలోచన కలుగుతోంది . తెలుగుదేశం కార్యకర్తలను గ్రామస్థాయిలో భయభ్రాంతులను చేయాలనే దురుద్దేశపూరితమైన వాతావరణానికి తెర తీసినట్లు కనిపిస్తున్నది . దీని నుండి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ఇది మీ అనుమతితో జరుగుతోందా, మీ ఆలోచనతో జరుగుతోందా , మీ కనుసన్నలతో జరుగుతోందా అని చూచినపుడు, క్రిందిస్థాయి కార్యకర్తలు చేస్తున్న ఈ కార్యక్రమాలకు నైతిక బాధ్యత ఉన్న పార్టీగా ఈ కార్యక్రమాలు మీరు చేయాల్సిన అవసరం ఉందని గుర్తుచేస్తున్నాను . కాంగ్రెస్‌పార్టీపైన కావాలని ఆరోపణ చేయడంలేదు . ప్రతిపక్షంలోకి వచ్చిన వెంటనే రెండవ రోజునే కాంగ్రెస్‌పార్టీపైన ఆరోపణ చేయడం మాకు ఆనందదాయకం కాదు . ప్రజలు ఏ రకంగా చూస్తున్నారు అనే విషయం మీకు తెలుసు . మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వదృష్టికి తెస్తున్నాము . ఎక్కడయితే తెలుగుదేశం కార్యకర్తలపైన దాడులు జరిగాయో, ఆస్థులు ధ్వంసం చేయబడ్డాయో, అక్రమ కేసులు బనాయించబడ్డాయో అవన్నీ ప్రభుత్వదృష్టికి తేవడానికి సిద్ధంగా వున్నాము . 79 నుండి 94 వరకు జరిగిన సంఘటనలు రాష్ట్రప్రజల మనసు నుండి చెరగలేదు . అనంతపూర్ నుండి రాష్ట్రం మొత్తంగా పోలీసు యంత్రాంగం పనిచేసినతీరు , కాంగ్రెస్‌పార్టీ వారిని వినియోగించుకున్న తీరు ఇటువంటి అనుమానాలు కలుగజేస్తున్నాయి . ఎన్నికల అనంతరం గ్రామాలలో ఉద్రిక్తత ఉండడం సహజం, దానిని మేము అర్థం చేసుకోగలం . ఎక్కడ ఇటువంటి పరిస్థితి కనిపించినా కూడా నిర్ణయం ఏకపక్షంగా ఉంటుంది . 89-94 సంఘటనలు పునరావృతం అవుతుందనే ఒక భయానకమైన వాతావరణం ఉంది . దానిపై మీ బాధ్యత ఉందనే విషయం ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . పరిస్థితి విషమించకముందే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని గుర్తుచేస్తున్నాను . కాంగ్రెస్‌ప్రభుత్వం

చూచి చూడనట్లు వదిలివేస్తుంది అనే, విధంగా వారు ఆలోచించి ఇటువంటి జరుగుతునందున తెలుగుదేశం నాయకులకే కాకుండా, ప్రజల శాంతి జీవనానికి కూడా భంగం కలిగించే పరిస్థితి వస్తుందనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడుల పట్ల ప్రజలలో కలుగుతున్న భయానక వాతావరణానిన తొలగించాల్సిన అవసరం ఉంది . ఈ రకమైన కక్షలతో, కూడుకున్న వేధింపు, సాధింపు చర్యలకు ప్రభుత్వం దూరంగా ఉండాలని ఈ సభద్వారా కోరుతూ, ప్రభుత్వం అధికారం దీనికోసం కాదనే విషయం గుర్తు చేస్తున్నాను . ముఖ్యంగా డిమాండ్ చేస్తుంది, రక్షణ వ్యవస్థ, పోలీసు యంత్రాంగం ఏదైతే ఉందో, దానిని వత్తిడికి గురిచేసీ, విధానం మానుకుని, మీ కనుసన్నలలో నడిచే విధానం మానుకుని నిష్పక్షపాతంగా చర్యలు తీసుకునే విధంగా చూడాలి . ఒక సంఘటన కాదు . పత్రికలలో చూస్తే గ్రామాలలో ఎటువంటి వాతావరణం కొనసాగుతున్నదో తెలుస్తుంది . గ్రామాలు కక్షలు కార్పణ్యాలతో ఏ రకంగా నలిగిపోతున్నాయి అనేది ఏ పత్రిక చూచినా తెలుస్తుంది . కక్షలతో రగులుతున్న అనంతపురం, తెలుగుదేశం నేత దారుణహత్య,లేక ఇతరులకు వోటు వేసినందుకు సంఘ బహిష్కరణ, దేశం నాయకుల అరెస్ట్, లేక మంత్రి స్వగ్రామంలో విధ్వంస కాండ , ఇలా ఏ రకంగా ప్రజలు గమనిస్తున్నారో తెలియజేస్తున్నాము . ఒకసారి మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ లో ఇంతవరకు 6 మంది మరణించారు అని చెప్పారు . అధ్యక్షా, సభదృష్టికి తెస్తున్నాను దాదాపు 14 జిల్లాల్లో తెలుగుదేశం కార్యకర్తలు 5 మంది హత్య కావించబడ్డారు . ఆస్థి విధ్వంసాలు 14 సంఘటనలు జరిగాయి . ఒక్కొక్క సంఘటనలో దాదాపు 20 ఇండ్లు దగ్ధం అయినాయి . మోటారుసైకిల్స్ కాల్చివేయబడ్డాయి. ఇటువంటి సంఘటనలు దాదాపు 14 జరిగాయి . తీవ్రమైన గాయాలతో హాస్పిటల్లో 8 మంది ఉన్నారు . తప్పుడు కేసు బనాయింపు చూస్తే 18 కేసులు , ఒక్కొక్క కేసులో మండలస్థాయి, నియోజకవర్గస్థాయి, శాసనసభ్యులుగా ఉన్నవాళ్లపైన ఒక్కొక్క కేసు చూస్తే 20, 30 పైన ఉన్నాయి . నందికొట్కూరులో ఈ సభలోనే శాసనసభ్యునిగా పనిచేసిన శేష శయనా రెడ్డిగారిపైన , 76 సంవత్సరాల వృద్ధుడిపైన కూడా కేసులు బనాయించారు అంటే ఏ దిశగా వెళుతుంది అని మనవిచేస్తున్నాను . కనుక నూతన విధానానికి కూడా తెరతీశారు . భయాందోళనలు సృష్టించి గ్రామాలను వదిలించే కార్యక్రమాలు ప్రారంభించారు . మాకు అడ్డు లేకుండా చేసుకుంటే భవిష్యతు మాదే అనే గత ఆలోచనా విధానానికి కాంగ్రెస్‌పార్టీ వస్తుందనే విషయం గుర్తుచేస్తున్నాను . మచ్చుకు 1, 2 చెబుతాను . కొండెపి నియోజకవర్గంలో జరిగిన సంఘటన, అమెరికా నుండి ఇ . ఆర్ శీను అనే ఆయన ఓటు వేయడానికి జన్మభూమికి వస్తే ఆయనమీద పాతకక్షలతో, తెలుగుదశం పార్టీకి చెందని వాడని దృష్టిలో పెట్టుకుని కేసు పెట్టారు . పెదకూరపాడు నియోజకవర్గం మల్లాదిలో ఎస్‌సిలు తెలుగుదేశం పార్టీకి వోటు వేశారని, మీరు మేళం వూదడానికి వీలులేదు, డప్పులు కొట్టడానికి వీలులేదని వారిపై కసులు పెడుతున్నారు . చింతలపూడిలో ఆశన్నగూడెంలో ఒక ఎస్‌సి సర్పంచ్‌గా వున్నారు, అతనిపై దాడి జరిగి 15 రోజులయితే, ఎస్‌సి యాట్రాసిటీస్ మీద కేసుపెడితే ఇంతవరకు రిజిస్టర్ కాలేదు . పోలీసు యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుంది అనేదానికి ఇది నిదర్శనం . వాస్తవాలు ప్రభుత్వదృష్టికి తీసుకుని పోతున్నాము . మీ అనుమతితో జరగడంలేదు అని అనుకుంటే దీనిని నిర్ద్వందంగా ఖండించండి . పోలీసు వైఖరిని సరిచేయండి, మీరు ఎలా చెబుతారో, ఎలా నడుచుకుంటారో తెలియని అయోమయ పరిస్థితిలో రక్షణ శాఖ ఉంటే దాన్ని తొలగించండి . నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచనలు, ఆదేశాలు ఇవ్వండి, ఆ రకమైన స్పష్టమైన వైఖరితో వెళుతుందని నేను ప్రభుత్వాన్ని కోరుతూ, డిమాండ్ చేస్తూ, రక్షణ శాఖ నిష్పక్షపాతమైన విధంగా పనిచేసేలా తీసుకోండి, రాష్ట్రంలో ఏ ఒక్కరికీ బాధ కలుగునివ్వను, అన్యాయం కలుగనివ్వను, శాంతిభద్రతలు కాపాడుతామని చెప్పిన ముఖమంత్రిగారికి ఆ విషయం గుర్తుచేస్తూ, మేమందరం రాజకీయాలలో వున్న వ్యక్తులం, ఆంధ్ర రాష్ట్రప్రజలమే అని గుర్తుచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

ఉ.9.00

శ్రీ ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట్) : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రం మొత్తం మీద శాంతిభద్రతల పరిరక్షణ అనే విషయం మీద ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది. ఈవాళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం 15 రోజులు అవుతోంది. ఈ పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీయే రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తోంది, కాంగ్రెస్ పార్టీ వారు అన్ని చోట్లా దాడులు చేస్తున్నారనే ఆరోపణ పూర్తిగా ఖండించవలసిన విషయం. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ప్రజలు తీర్పు ఇస్తే అందుకు అన్ని చోట్లా సంతోషం వ్యక్తపరుస్తున్నారు. కేవలం ఓడిపోయామనే అక్కసుతో, అన్ని జిల్లాలలో తమకు ఓటు వేయలేదనే అక్కసుతో, మేము మీకు డ్వాక్రా గ్రూప్ లోన్స్ ఇప్పించాము, బ్యాంకుల నుంచి అప్పులిప్పించాము, అనేక చోట్ల ఉపయోగపడ్డాము, డబ్బు ఇచ్చాము అయినా ఓట్లు వేయలేదని బ్లాక్‌మెయిల్ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ వారి ఇళ్ల మీద దాడి చేస్తూ, మాకు ఓటు ఎందుకు వేయలేదు, పార్టీ ఏజంట్‌గా నువ్వు ఎందుకు కూర్చున్నావు అని రాష్ట్రం మొత్తం మీద దాడులు చేసారు.

కృష్ణా జిల్లా,లోని చందర్లపాడు అనే గ్రామంలో ఒక పార్టీ అభ్యర్థి యొక్క కారును ఆపి, ఆ కారులో వున్న అభ్యర్థులను దింపి, ఆ కారును తగలపెట్టిన విషయం ముఖ్యమైన అన్ని పేపర్లలో వచ్చింది. సంఘటన జరిగిన వారం రోజులకు కూడా ఎవరినీ అరెస్ట్ చేయలేదు. అదే విధంగా, ఒక్క కృష్ణా జిల్లాలోనే కాకుండా రాష్ట్రం మొత్తం మీద 23 జిల్లాలలోని పరిస్థితినీ పరిశీలించినట్లయితే, ఒక్క విషయాన్ని ముందర మనమందరం గమనించాలి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వున్న పోలీసు అధికారులే ఈనాడూ అవే ప్రదేశాలలో పనిచేస్తున్నారు తప్ప ఎక్కడా ఎవరినీ మార్చలేదు. తెలుగుదేశం పార్టీ నాయకుల మీద 'యాగ్రెసివ్' కేసులను 26 కేసులను నమోదు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారి మీద తక్కువ కేసులు నమోదయ్యాయి.

దీనిని బట్టే అర్థమవుతోంది, ఎవరు యాగ్రెసివ్‌గా వున్నారో, ఎవరు ఉద్రిక్తంగా వున్నారో, ఎవరు దాడులు చేస్తున్నారో. కేవలం ఓడిపోయామనే అక్కసుతో కాంగ్రెస్ పార్టీ వారిపై కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ విధమైన సంఘటనలకు పాల్పడుతున్నారు. విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ గారు కారులో వెళుతుంటే, కారులోంచి ఆయన భార్యను బయటకు దించి, కారు అద్దాలను పగలగొట్టి ధ్వంసం చేసారు. ఈవాళ ఉదాహరణలు చెప్పాలంటే ఇటువంటి సంఘటనలు చాలా వున్నాయి. కోడెల శివప్రసాదరావు గారి ఇంటిలో బాంబులు తయారుచేసినపుడు, అవి దొరికి వారం రోజులు గడచినా ఎటువంటి ప్రాథమిక చర్యా తీసుకోకుండా, ఎవరినీ అరెస్ట్ చేయకుండా వున్నటువంటి పరిస్థితులు వున్నాయి.

తెలుగుదేశం ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో వారి కార్యకర్తలు ఏ విధమైన అరాచకాలను చేసారో చెప్పుకుంటూ పోతే ఈ రోజు సమయం చాలదు. ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ వారిపై దాడులు చేసారు. గౌరవ సభ్యులు కేశవ్‌గారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజక వర్గంలో జరిగిన సంఘటన గురించి ఒక ఆరోపణ చేసారు. తాడిపత్రి నియోజక వర్గంలోని జూటూరు గ్రామంలో చంపబడ్డ వ్యక్తి బోయి కులానికి చెందిన ఒక కాంగ్రెస్ కార్యకర్త. పైగా మేము దాడులు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా అసత్యం. కేవలం కాంగ్రెస్ కార్యకర్తే చంపబడ్డాడు. ఆ విషయం ఆ జిల్లాలోని ప్రజలందరికీ తెలుసు. నిజానికి ఆ సంఘటన దొంగతనానికి సంబంధించిన ఇష్యూ. స్టార్టర్లు, మోటార్లు దొంగిలించబడిన కేసును రాజకీయం చేసి కాంగ్రెస్ కార్యకర్తను చంపడం జరిగింది.

ఎన్నికలలో తమను ప్రజలు ఓడించారనే కక్షతోనే జూటూరు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల మీద దాడి చేయడం జరిగింది. కాంగ్రెస్ శాసన సభ్యులు గెలిచిన నియోజక వర్గాలలో ఓడిపోయిన నాయకులు మేము చెప్పిన పనులు మీరు చేస్తారా చెయ్యరా అని పోలీసు ఆఫీసర్స్‌ను బెదిరించి కాంగ్రెస్ పార్టీ వారిపై దాడులు చేసిన పరిస్థితులు నెలకొని వున్నాయి. చాలా ఆందోళనగా వుంటోంది. మాకు ఫోన్లు వస్తున్నాయి. మమ్మల్ని ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఇక్కడకు పంపిస్తే, వారు మా మీద దాడులు చేస్తున్నారు. కాబట్టి యాగ్రెసివ్‌గా వ్యవహరించిన తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కేసులు పెట్టి చ ర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మొన్న ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సింహాద్రి గారి మీద శాసన సభా ప్రాంగణంలో జరిగిన దాడిని ఒక్కసారి పరిశీలిస్తే విశాఖపట్నం మాజీ శాసన సభ్యురాలు వి.సి. గారి మీద కక్ష కట్టారు. గతంలో ఆయనను అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయమని కూడా అడిగారు. ఒక వి.సి. మీద చెయ్యి చేసుకునే పరిస్థితి వుంది అంటే ఇంతకంటే సిగ్గుచేటైన సంఘటన మరొకటి లేదు. కాబట్టి ఈ సంఘటన మీద చర్య చేపట్టాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా తాడిపత్రి నియోజక వర్గంలోని జూటూరు గ్రామంలో జరిగిన సంఘటనను గురించి తెలుసుకునేందుకు అక్కడకు ఒక నిజ నిర్ధారణ కమిటీ వెళితే వేణుగోపాలాచారిగారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీదే దాడి జరిగిందని ప్రెస్ రిపోర్టర్స్ మధ్యనే ఒప్పుకోవడం జరిగింది. అందువల్ల వారు చేసిన సత్య దూరమైన ఆరోపణలను ఖండించవలసిన అవసరం వుంది. రాష్ట్రం మొత్తం మీద అశాంతిని సృష్టించింది తెలుగుదేశం పార్టీ వారే. అందువల్ల జరిగిన సంఘటనల మీద చర్యలు చేపట్టి శాంతిని నెలకొల్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

9 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద, శాసన సభ్యుల మీద ఎన్ని దాడులు జరిగాయో ఒకసారి ఆలోచించండి. మీరు రికార్డులను తెప్పించుకుని పరిశీలించండి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న వంగవీటి మోహన రంగాను ఒక బస్సులో కొంత మంది దుండగులు వచ్చి హత్య చేసిన సంఘటన జరిగింది. ఇది కూడా కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఇటువంటివి చాలా వున్నాయి. గెలిచిన కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులను, నాయకులను తెలుగుదేశం పార్టీ వారు ఏ విధంగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు. దీని మీద ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టిని పెట్టి శాంతిని నెలకొల్పేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గత 9 సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వం వారు కాంగ్రెస్ పార్టీ వారిపై అనేక కేసులను పెట్టారు. ఈనాటి ముఖ్యమంత్రిగారైన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి మీద దాదాపు 30 కేసులను పెట్టారు. అవన్నీ జెండా కట్టారనో, బ్యానర్ చింపారనో, పోలింగ్ బూత్‌లోకి వెళ్లారనో పెట్టిన చిన్న చిన్న కేసులే. అయినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో వారు అశాంతిని సృష్టిస్తున్నారు. అయినా, మేము ఎక్కడా అశాంతిని సృష్టించలేదు, యాగ్రెసివ్ టైప్‌లో వ్యవహరించలేదు. శాంతిభద్రతలను పరిరక్షించడానికి మేము ఎప్పుడూ ముందర వుంటాము. జూటూరు గ్రామంలోని సంఘటనకు బాధ్యులైన వారిని, కారు అద్దాలు పగలగొట్టిన వారిని, యాగ్రెసివ్‌గా వ్యవహరించిన తెలుగుదేశం నాయకులను గుర్తించి, వారిని అరెస్ట్ చేసి వారిపై తగు చర్యలను తీసుకోవాలి. అందుకు ఒక కమిటీని వేయాలని కోరుతున్నాను.

ఆంధ్ర యూనివర్సిటీ వి.సి. సింహాద్రిపై జరిగిన దాడికి సంబంధించి ఎంక్వైరీ చేయించి దోషులను శిక్షించాలని కోరుకుంటున్నాను. తెలుగుదేశం నాయకులు ప్రభుత్వంతో సామరస్యంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను. అధ్యక్షా, ఒక్కసారి ఆలోచించండి. కాంగ్రెస్ పార్టీ వారి మీద తెలుగుదేశం ప్రభుత్వం వారు అనేక కేసులను పెట్టారు. అయితే ఏదీ కూడా న్యాయస్థానంలో నిలబడలేదు. అన్నీ కొట్టివేయబడ్డాయి. కక్ష సాధింపు చర్యగా వారు అన్యాయంగా పెట్టిన అనేక కేసులు, అనేక జిల్లాలలో న్యాయస్థానాలలో కొట్టివేసిన పరిస్థితి వచ్చింది.

ఉ.9.10

అదే విధంగా నక్సలైట్ల విషయం గురించి ఆలోచిస్తే, గత ప్రభుత్వంలో ఏ విధంగా జరిగిందిఅనేది చూడాలి. నక్లలైట్ల సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం ఏ విధంగా ఏ విధంగా చేసిందనేది ఆలోచించాలి. శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. డి.శ్రీనివాసరావుః అధ్యక్షా, నేను ఈసారి ప్రప్రథమంగా శాసనసభకు రావడం జరిగింది. 12వ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికయిన స్పీకర్‌గారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఏ ప్రభుత్వమయినా ప్రజల కోసం మూడు అంశాలకు బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. 1)ప్రజల రక్షణ 2)పాలన 3) పోషణ. ఈనాడు ప్రజల రక్షణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రాజశేఖరరెడ్డిగారిపై కాంగ్రెస్, టిఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలపై ప్రజలు విశ్వాసంతో ఈ అధికారాన్ని ఇచ్చినందున ఇక్కడ కూర్చోవడం జరుగుతోంది. గత 9 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న పార్టీ కాలంలోనే ఎన్నో దాడులు జరిగాయి. మనం చూస్తూనే ఉన్నాము. గతంలో పెద్ద పెద్ద దాడులు కారంచేడు, నేరుకొండ, కుప్పం మొదలైన చోట్ల జరిగాయని అనుకుంటే.....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఎన్నికల తరువాత జరిగిన సంఘటనలపైననే చర్చ .

డా. డి.శ్రీనివాసరావు(చెన్నూరు)ః మా వరంగల్ జిల్లాలో ధర్మవరంపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ప్రభాకర్‌గారిని టిడిపి పార్టీ గుండాలు అర్ధరాత్రి గొడ్డళ్లతో నరికి చంపిన సంఘటన ఈరోజు 9 సంవత్సరాల క్రితం పాలించిన ప్రభుత్వం చేతుల్లో జరిగింది. ప్రస్తుతం వారి కుటుంబం బజార్లోపడింది. వారి పిల్లలు రోడ్లపై తిరుగుతూ ప్రజలను బిక్షమడుగుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇతర విషయాలకు సంబంధించి లోతుగా పోకుండా ఈ రోజు వారు ఇక్కడ మాట్లాడుతున్నారంటే, అది కేవలం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగానే ఉంది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి 20 రోజుల పరిపాలనలో ఏదో అన్యాయం జరిగిందనిచెప్పి వారంతా మాట్లాడడం జరుగుతోంది. అది నిజం కాదు. అలాగే 8 కోట్ల ప్రజలు ఈనాడు ఈ సభను చూస్తున్నారు. ఇంకొక ముఖ్యమయిన విషయం ....

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం)ః అధ్యక్షా, బి.ఏ.సిలో మాట్లాడినప్పుడు ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయి, దానిని చర్చించాలని అడిగాము. అలా కాకుండా

304కి అనుమతి కావాలని అడిగాము. అప్పుడు తమరేమన్నారంటే, రెండు, మూడు సబ్జక్ట్స్ అయిన తరువాత ఇది కూడా తీసుకుందామని అన్నారు. ఆ విధంగా తీసుకున్నప్పుడు పోస్ట్ ఎలక్షన్ ఈవెంట్స్ అన్ని పార్టీలకు సంబంధించినవిఅని నిర్ణయం తీసుకున్నాము. తమరు షార్ట్ నోటీస్ డిస్కషన్‌కి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు గడచిన ప్రభుత్వంలో ఏమి జరిగాయిఅనే పరిస్థితికివస్తే నేను ప్రభుత్వానికి తమ ద్వారా ఒక్కటే చెప్పదలచుకున్నాను. వారు కావాలని దాడులు చేయిస్తున్నారు. దాడులు చేయించి కావాలని సమర్ధించుకునే పరిస్థితిలో ఉన్నారా? దయచేసి వారి ఇంటెన్షన్ అదే అయితే చర్చిద్దామని అంటున్నాను. ఇందులో బాధ ఏమీ లేదు. జనరల్ లా అండ్ ఆర్డర్ గురించి చర్చిద్దాము. 9 సంవత్సరాల గురించీ చర్చిద్దాము. బాధేమి లేదు. పోస్ట్ఎలక్షన్ ఈవెంట్స్‌కి కన్‌ఫైన్ అయ్యాము. అవతలవారు అన్నీ మాట్లాడుతున్నారు, తమరు చూస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య: ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా మనం బిఏసిలోకూర్చున్నప్పుడు ఎన్నికల తరుపవాత రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనల గురించి మాట్లాడతామన్నారు. మేము అంగీకరించాము. దానికి ఏమీ భయం లేదు. అంతా ఆమోదించాము. తమ ఎదుటనే జరిగింది. అదేవిధంగా దానిని ఈనాడు టేకప్ చేశాము. మొదటి స్పీకర్ గౌరవ సభ్యులు కేశవ్‌గారు మాట్లాడారు. వారు మాట్లాడినది తమరు విన్నారు. ఒక్కసారి దానిని రికలెక్ట్ చేసుకుంటే వారు మాట్లాడింది సబ్జక్ట్‌కి పరిమితం అయితే చర్చే లేదు. వారేమన్నారంటే అసలు పోలీస్ యంత్రాగం బిహేవియర్ మీద జనరల్‌గా .....

( గౌరవ తెలుగు దేశం పార్టీ వైపు నుండి Yes, We stand by it అని అనసాగారు )

వారందరిని తమద్వారా వినయపూర్వకంగా ప్రతి రోజూ, ఈ రోజూ అడుగుతున్నాను. వారు మాట్లాడేటప్పుడు ఎవరయినా మధ్యలో మాట్లాడుతున్నారా? పరిమితంగా మాట్లాడితే అభ్యంతరం లేదు. వారొక చోట మొదలుపెడితే రెండవ చోట సహజంగా మొదలవుతుంది.

మా వాదన ఏమిటంటే, ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ ఏ రాజకీయ పార్టీఅయినా, తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ం ఏదయినప్పటికీ ఒక రాజకీయ పార్టీగా ఉన్నవారు హింస పెంచడానికి, హింస చేయడానికి ప్రయత్నిస్తుందనేది అంగీకరించము. ఒక పార్టీలోఉన్నవారు ఎన్నికలు అయిన తరువాత, ఇతర సంధర్భాల్లో వారి వ్యక్తిగతమయిన స్థానిక సమస్యలు, కక్షలు, కార్పణ్యాలవల్ల కొంత అటూ, ఇటూ జరుగుతూ ఉంటుంది. అలా జరిగినప్పుడు కాంగ్రెస్‌పార్టీవారు అగ్రెసివ్‌గా ఉంటే అది కాంగ్రెస్‌పార్టీ తరపున జరిగిందని అంటారు. ఇంకొక పార్టీ ఉంటే వారిని కక్షలు, కార్పణ్యాలు అంటారు. వారి తరపున జరిగిందని అంటారు. 9 సంవత్సరాలు పరిపాలన చేసి పోలీసు యంత్రాగాన్ని వారి ఆధీనంలోకి తీసుకున్నా, ఆ యంత్రాగానికి వారు ఏ రకమయిన తర్ఫీదు ఇచ్చారో, ఎలా కేసులు పెట్టాలనేది వారికే తెలియాలి. మేము వచ్చాక ఒక్కఉన్నతమయిన అధికారిని కూడా మార్చలేదు.

ఒక్క రోజు కూడా వారిని కూర్చోపెట్టి వారికి ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రయత్నించలేదు. వారి కాన్‌స్టబెల్‌ని మార్చలేదు. వారికి హ్యుమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎక్కడుందో అక్కడ పెట్టి మీరు అందులోచేయండని వీడియో కాన్ఫరెన్స్ పెడితే బాగుండేది. అలా చేయలేదు. 9 సంవత్సరాలు పరిపాలన చేసిన పోలీసు యంత్రాంగం ఉంటే, మేము వచ్చిన 10 రోజులకు ఈనాడు అభియోగాలు చేస్తే ఎలా? వాస్తవంగా మాకూ కోపం, బాధ ఉంది. 9 సంవత్సరాల వివరాల్లోకి వెళ్లడం ఇష్టం లేదు. దయచేసి వారిని తమద్వారా కోరేదేమంటే, పాత కంకాళాలు త్రవ్వడం ఎందుకు? అలా త్రవ్వితే వారికే భయం వస్తుంది. ఈ

ప్రభుత్వం లా అండ్ ఆర్డర్‌ని కాపాడడానికి కమిటయిన ప్రభుత్వం. దీనిలో తప్పు ఎవరు చేసినా వారిని శిక్షించడానికే ప్రభుత్వం ఉంది. నిన్ననే చూడడం జరిగింది. వి.సిమీద దాడి చేశారు. వి.సి. ప్రవర్తన, ఆయన చేసిన నిర్ణయాలపై అభ్యంతరం ఉన్నవారు చాలా మంది ఉండవచ్చు.

( అంతరాయం )

వారికి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ అంతే. దయచేసి కొంచెం సభా సాంప్రదాయానికి మర్యాద ఇస్తే బాగుంటుంది. అక్కడి నుండి రన్నింగ్ కామెంటరీ ఆపడానికి ప్రయత్నం చేయాలి. ఎవరు మాట్లాడినా రన్నింగ్ కామెంటరీలాగా పని లేనట్లుగా మాట్లాడితే ఎలా? వారు మాట్లాడేటప్పుడు ఒపికగా వింటున్నాము. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అక్కడి వారు కూడా సహనం పెంచుకోవలసిందిగా కోరుతున్నాను.

ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ లా అండ్ ఆర్డర్ మెయిన్‌టైన్ చేయాలి. ఒక్క తప్పు జరిగితే ఆ తప్పులో కాంగ్రెస్ పాత్ర ఉంటే అగ్రెసివ్‌గా ఉంటే రక్షించమని అడగడం మా ధ్యేయం కాదు. వి.సి సంఘటన చూసాము. రాత్రి జరిగిన సంఘటన పత్రికలలో చదివి చూస్తున్నాము. దానిలో కూడా మాకు కోపం, తాపం లేదు. చట్టం చట్టం పని చేయాలి. నిబంధనల ప్రకారంగా ఎవరు దోషులో వారి మీద చర్యలు తీసుకోవాలి. ఇది ఈ ప్రభుత్వ విధానం. వారికి తమ ద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే, వీరు ఏ మేరకు వెళతారో వెళ్లమనండి, మా వారికే పరిమితం, మిగతా సభ్యులు మాట్లాడవద్దు అంటే అది న్యాయం కాదు. వారు ఈ చర్చని ఇంతవరకే పరిమితం చేస్తామంటారా అయితే నో అబ్జక్షన్.
ఉ.9.20

అలాగే చేసుకొందాము. మీరు ఇంకా కొనసాగించాలంటే అది మీ Option.

మిస్టర్ స్పీకర్ :- ఈ చర్చ, ఎన్నికల అనంతరం జరిగిన సంఘటలకు సంబంధించింది. దాని మీదే సభ్యులు మట్లాడాలి.

శ్రీ కె. రోశయ్య :- మేము అదే ఒప్పుకొంటున్నాము. ఎన్నికలైన తరువాత పోలీసుల ప్రవర్తన, గతంలో 72 సంవత్సరాల ఆయన్ని అని అన్నారు. ఇటువైపు నుండి 70 ఏళ్ల వారిని నరికిన సంఘటన గురించి చెప్పారు. చర్చ ఎటుపోతోందో.

Mr.Speaker : We will limit the discussion.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, కేశవ్ గారు, రోశయ్య గారు మాట్లాడిన విషయాలకి సంబంధించిన రికార్డులను చూడండి. చూసిన తరువాత, మీరు ఏ రూలింగ్ ఇస్తే, దానికి కట్టుబడి మాట్లాడతాము. రోశయ్య గారి చాకచక్యాన్ని అభినందిస్తున్నాను. ఆ చాకచక్యాన్ని పనిలో చూపిస్తే అంతా బాగుంటుంది. అలా కాకుండా, మాట లతో మభ్య పెడతే ఎట్లా? రోశయ్య గార్కి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

తెలుగుదేశం నాయకులపై, ఎన్నికల తరువాత దాడులు జరుగుతున్నందున బి.ఎ.సి. లో చెప్పి ఈ చర్చ తీసుకువచ్చాము. వారు మాట్లాడిన మాటలని మీరు అర్థం చేసుకోవాలి. ఇంతకు ముందు అంతా మా ఆఫీసర్లు ఉన్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. కానీ, అధికారులు వారే ఉంటారు. ప్రభుత్వం ఏ పాలసీ తీసుకొంటే దానికి అనుగుణంగా పనిచేస్తుంటారు. పాలసీలు మారుతూ ఉంటే అప్రోచ్ కూడా మారుతుంది. దీనిని బట్టే వారు మారుతూ ఉంటారు.

'జూటూరు' దివాకరరెడ్డి గారి స్వ గ్రామం. అక్కడ దాడులు జరిగాయి. ఆ గ్రామానికి మా పార్టీ తరఫున ముగ్గురు అబ్జర్వర్స్ వెళ్లారు. ఒక ఎస్.ఐ., ఆ ఎస్.ఐ.ని ఎప్పుడు పోస్ట్ చేశారో తెలియదు. కానీ, 'ఈ ఊరు నుండి వెళ్లిపోండి, వెళ్లకపోతే కాంగ్రెస్ వారి దగ్గర బాంబులు ఉన్నాయి, వారు బాంబులు వేస్తారని' భయపెట్టే పరిస్థితి వచ్చినప్పుడు, ఎటువంటి సంకేతాలు మీరు ఇస్తున్నారో, అది గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. దాడులను కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యంలో హత్యలు చేసి, దాడులు చేసి కంట్రోల్ చేయలేము. అది అసాధ్యం. మీరు మీ వర్కర్స్‌ని కంట్రోల్ చేయండి, మేము మా వర్కర్స్‌ని కంట్రోల్ చేస్తాము. ఎన్నికలైన తరువాత, ఇటువంటి దాడులు జరగడమన్నదని మంచిది కాదని తెలియజేస్తున్నాను. రాత్రి జరిగిన సంఘటన అని ఎదో ప్రస్తావించారు. ప్రభుత్వంలో మీరు ఉన్నారు. నేను ఏ సంఘటను సమర్ధించడమో, ఇంకోటో చేయడం లేదు. ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది. న్యాయం చేయండి. మేము అడ్డుపడడం లేదు. ఆ విషయాలను వదిలి పెట్టి బురద చల్లే కార్యక్రమాలు చేపడితే అది ఎవరికీ మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఎన్నికల అనంతరం జరిగిన సంఘటనల గురించి చర్చించాలని బి.ఏ.సి. లో నిర్ణయం తీసుకొన్నాం. నేడు దానిపై చర్చ చేపట్టాము. చర్చిస్తున్న సందర్భంలో, లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి అప్పుడప్పుడు ఒకటి రెండు సంఘటనలు వస్తే I am allowing. ఎందుకంటే, కంటిన్యుయేషన్ ఉండాలని తప్ప మరొకటి కాదు. because ఈ చర్చ ఎన్నికలు జరిగిన తరువాత జరిగిన సంఘటనలపైనే ఉంటుంది. Now I request post election events.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ, మా స్వగ్రామమైన జూటూరులో జరిగిన సంఘటన గురించి చెప్పారు. హత్య చేసిన వ్యక్తి అగ్రకులానికి చెందిన వాడు. చనిపోయిన వాడు బి.సి. దురదృష్టవశాత్తు, ఆ చంపిన వాడు నా భూములు చూసుకొంటున్నాడు. నా భూముల వల్లే బ్రతుకుతున్నాడు. చని పోయిన వాడు కూడా నా భూములు చూసుకొంటున్నాడు.. వాడూ నా భూముల వల్లే బ్రతుకుతున్నాడు. ఒక చిన్న స్థలం విషయంలో తగాదా వచ్చి వాడు కొట్టడం, వీడు చనిపోవడం జరిగింది. చనిపోయిన వాడి బంధువులు, స్నేహితులు ఆవేశంతో, ఆక్రోశంతో చంపిన వాడి ఇంటికి వెళ్లారు. ఈ మధ్యకాలంలో ఆ గ్రామంలో చాలా దొంగతనాలు జరుగుతున్నాయి. దానిని అదనుగా తీసుకొని ఆ ఇంటిలో మోటర్లు, స్టార్టర్లు ఉన్నాయన్న ఉద్దేశ్యంతో, ఆ ఇంటిలో కమ్యూనిటి హాల్‌కి సంబంధించిన వాకిళ్ల, కిటికీల ద్వారాలు ఉన్నాయని, ఇంకా ప్రక్కన ఉన్న ఇంటిపై దాడి జరిగింది. దాడి జరిగినప్పుడు అక్కడ ఉన్న వస్తువులు బయట పడ్డాయి. నేను ఆ గ్రామంలోని అందరి ఇళ్లకు వెళ్లి, మాట్లాడాను. అక్కడ చంపిన వాడిపైన కెసులు ఉన్నాయి. ఈ గృహ దహనాలు జరిగిన వారిపైన కేసులు ఉన్నాయి. అక్కడ ఉన్న పోలీసులకు, ఉన్న వారికి

విజ్ఞప్తి చేశాను. జరిగిన సంఘటన దురదృష్టకరమైనదని, గ్రామం విడిచి వెళ్లిన కుటుంబాలు అన్ని మళ్లీ ఊళ్లోకి వచ్చి సెటిల్ కావాలని అన్నాను. పోలీసులు చర్యలు తీసుకొంటారు. ఆడ, మగ అందరూ రండని, వారి, వీరి ఇళ్లకు వెళ్లి నేను చెప్పి రావడం జరిగింది. నేరస్థులను శిక్షించాలి. దాంట్లో తప్పులేదు. ఇక్కడ నుండి ప్రభాకరరెడ్డి, వేణుగోపాలచారి తదితరులను పంపించారు. అక్కడ అన్ని విషయాలను వారు చూశారు. అక్కడ ఉన్న తెలుగుదేశం నాయకులు, తాలుక తెలుగుదేశం నాయకులు, ఇట్లా వెదవ కేసులన్ని తీసుకువచ్చి దీనికి మసాల పూసి మమ్మల్ని అంతదూరం నుండి వచ్చేట్లు చేశారు, ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన సంఘటనే తప్ప కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు సంబంధించి కాదని, సంబంధం ఏ మాత్రం లేదని కాంగ్రెస్ వారు ఎన్‌కరేజ్ చేసింది లేదు, తెలుగుదేశం వారు ఎన్‌కరేజీ చేసింది లేదు. ఇది జరిగింది.

రెండవ విషయం, కేశవ్ గారు చెప్పారు. చంద్రబాబునాయుడు మసాలాపూసి ఎవరో సబ్ ఇన్స్‌పెక్టర్ వచ్చి చెప్పారుట, అయ్యా కాంగ్రెస్ వారి దగ్గర బాంబులు ఉన్నాయిట, మీరు పరిగెత్తి పారిపోండి అని.

(అంతరాయం)

ఏదో ఒక పపర్‌లొ వచ్చిందని ఈ మాట చెప్పారు. అక్కడ పరిస్థితి ఏ విధంగా ఉందో ఆలోచించండి. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు తెలుగు పేపర్‌లు ఉన్నాయి. వారి పార్టీకి సానుభూతి పరులైన, ఒక పేపర్ వారు వ్రాశారా అని అడుగుతున్నాను. నిజంగా ఆ ఎస్.ఐ. మాట్లాడితే ఆయన్ని సస్పెండ్ చేయాలి, కాదు డిస్మిస్ చేయాలి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రిలో కాదు, ఈ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక చిన్న కానిస్టేబుల్‌ని కూడా ట్రాన్స్‌ఫర్ చేయలేదు. తెలుగుదేశం పార్టీ హయాంలో నియమించిన వారే కొనసాగుతున్నారు తప్ప కాంగ్రెస్ పార్టీ ఎవర్నీ ట్రాన్స్‌ఫర్ చేయలేదు. నిజంగానే ఆ ఎస్.ఐ. ఆ రోజు అలా మాట్లాడితే, అటువంటి వెధవని పెట్టినందుకు మీరు సిగ్గు పడాలే తప్ప, కాంగ్రెస్ పార్టీ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, అధ్యక్షా....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- దయంచేసి అందరూ కూర్చోండి. I have something to say. After that I will call you please sit down.

ఉ.9.30

నేను చెబుతాను మీరు కూర్చోండి . నేను మాట్లాడిన తర్వాత మీరు మాట్లాడండి. నేను మళ్లీ చెబుతున్నాను. ఈ డిస్కషన్ చాలా ఇంపార్టెంట్ డిస్కషన్. బి.ఎ.సి. లో నిర్ణయం చేసిన తర్వాతనే ఈ సబ్జెక్ట్‌ను హౌస్‌లో తీసుకు వచ్చాము. డిస్కషన్ జరుగుతున్నపుడు కొన్ని కొన్ని విషయాలు మీరు చెబుతూ ఉంటారు. అందులో ఒక సభ్యుడు మరొక సభ్యునిపై కౌంటర్ రావచ్చు. ఇక్కడ అక్కడ కౌంటర్ అంటూ వుంటే ఇంకా మాట్లాడవలసిన సభ్యులకు మాట్లాడే అవకాశం తగ్గుతుంది. కాబట్టి నేను సభ్యులందరినీ కోపరేట్ చేయమని చెబుతున్నాను. మీ పార్టీకి వచ్చినపుడు మీరు హౌస్‌లో మీ వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. ఆ తర్వాత హోమ్ మినిష్టరు గారు రిప్లై ఉంటుంది. తర్వాత క్లారిఫికేషన్స్ అవసరం అయితే మనం ఎలవ్ చే

ద్దాము. దయచేసి అర్థం చేసుకోండి. ఎందుకంటే ఇష్యూ అంతా కూడా ఎన్నికలు అయిన తర్వాత జరిగిన సంఘటనలకు సంబంధించి జరుగుతున్నది. కాబట్టి నా రిక్వెస్ట్ ఈ ' లా అండ్ ఆర్డర్ ' పైన పీస్ ఫుల్‌గా చర్చ జరుపుకుందాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇదే హౌస్‌లో మనం ఒకసారి చూసినట్లైతే మీ మినిష్టర్స్ అందరూ వినాలి. ప్రెజెంట్‌దే నేను చెబుతున్నాను. మీరు విన్నారో లేదో మాకు తెలియదు. ఇప్పుడు జరిగిందే తెలియజేస్తున్నాను. మీరు ఒకటి ఆలోచించాలి. ఈ హౌస్ ఎలక్ట్రానిక్ మీడియాలోకి పోతున్నది. దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి వెధవలను మీరు పోస్టు చేశారనే విధంగా మాట్లాడారంటే , ఎలాంటి సిగ్నల్స్ మీరు ఇస్తున్నారో చూడండి. ముఖ్య మంత్రి గారు ఇస్తున్నారు. బీయింగ్ ఎ మినిష్టర్ ఇది షేమ్ ఫుల్ యాక్టివిటీ . దీని గురించి ఒకసారి ఆలోచించండి. ఇది ప్రజాస్వామ్యమా? దౌర్జన్యమా? ఇష్ట ప్రకారం చేస్తున్నారా? ముఖ్య మంత్రి గారిని మీరు సమర్థిస్తారా? పోలీసు ఆఫీసర్ల వైపు చూడాలి. రాజశేఖర రెడ్డి గారూ మీరు నవ్వండి. నవ్వుతూ ఉండటం పై మాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. మీరు నవ్వుతారని నాకు తెలుసు. అది కూడా చెబుతాను. మీ యాటిట్యూడ్ అది. మీ ప్రవర్తన అది . దాని కోసం మీరు ఈ రోజు రెచ్చిపోయి పని చేస్తున్నారు. మీరందరూ ఆలోచించాలి. హోమ్ మినిష్టర్ గారు ఆలోచించుకోవాలి. నేను ఒకటి అడుగుతున్నాను. మీరు దీనిని సమర్థిస్తారా? పోలీసు ఆఫీసరును పట్టుకొని ఇలాంటి వెధవలని మాట్లాడిన తర్వాత అపాలజీ చెప్పాలి. ఇది ప్రజాస్వామ్యానికి, హుందాతనం కాదు. మీరు చెప్పాలి. నియోజక వర్గాలలో ఏ విధంగా మాట్లాడుతారో, హౌస్‌లో అక్కడా దౌర్జన్యంగా మాట్లాడారో మీరు ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్ : దౌర్జన్యంగా ఎవరూ మాట్లాడలేదు. ఇక్కడ మేము విన్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారా? మరోసారి ఆలోచించుకోవాలి . గవర్నమెంట్ దానిపైన స్టాండ్ అవుతామని వారిని ఒప్పుకోమనండి. రికార్డులు మీరు చూడండి. Being a Minister, it is shameful on his part. అది కరెక్టు అయితే నాకు అభ్యంతరం లేదు. దానిపైన మీరు రూలింగ్ ఇవ్వండి.

MR. SPEAKER: Any thing unparliamentary will be expunged.

DR. G. VIJAYARAMA RAO: Speaker sir, I am on a point of order.

Many new members have come to this House and they are making their maiden speeches. The senior members are not expected to intervene in their speeches. At the end of their speech they can intervene and can get clarification. The senior members are expected to encourage and cooperate with the new members.

MR. SPEAKER: This is a very good suggestion. Now, I am calling Srinivasa Rao.

డా. డి . శ్రీనివాస్ రావు : అధ్యక్షా, ఈ రోజు ఏ పార్టీ కార్యకర్తలపై దాడులు జరిగినప్పటికీ , అన్నిటికీ టి.ఆర్.ఎస్. పార్టీ స్పష్టంగా ఖండిస్తుంది. ఇలా జరగడాన్ని సమర్థించడం లేదు. దీనిని సభ్యులు గమనించాలని కోరుకుంటున్నాను. నేను ఎందుకు చెప్పానంటే, ప్రభాకర్ గారు చనిపోయి వారి కుటుంబం రోడ్డు మీద పడింది కాబట్టి ఆ విషయాన్ని ఇక్కడ చెప్పాను. ముఖ్య మంత్రి గారికి దీని ద్వారా విజ్ఞప్తి

చేస్తున్నాను. వారు ఆ కుంటుంబాన్ని ఆదుకోవాలని చెప్పడం కోసం నేను ఆ విషయాన్ని చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ములుగు నియోజక వర్గంలో ఒక విప్లవ పార్టీ దళ నాయకురాలిగా పని చేసిన 'సీతక్క' అనే అభ్యర్థిని టి.డి.పి అసెంబ్లీ సీటు ఇచ్చి ఈ రోజు ఎన్నికలలో నిలబెట్టారు. ఆ అభ్యర్థి చేతిలో 'పందిగుంట' గ్రామానికి చెందిన 'నర్సయ్య' అనే కాంగ్రెస్ కార్యకర్త, అలాగే , 'దేవగిరి' గ్రామానికి చెందిన కార్యకర్త వారు కూడా కాంగ్రెస్ కార్యకర్తే. వారు చంపించబడ్డారు. దళ నాయకురాలుగా ఉండి ఈ కార్యకర్తలను చంపిన ఆ వ్యక్తికి ఈ రోజు టికెట్ ఇచ్చి శాసన సభకు రావడానికి టిడిపి వారు ప్రయత్నం చేశారు. నేడు ఆ విధంగా చనిపోయిన వ్యక్తుల కుటుంబాలని కాపాడే నాధుడు లేకుండా పోయాడు. కాంగ్రెస్ పార్టీ 9 సంవత్సరాల తర్వాత ఈ నాడు అధికారానికి వచ్చింది. దయ చేసి మీ ద్వారా గౌరవ ముఖ్య మంత్రి గారిని ఆ కుటుంబాలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

అలాగే ప్రజా సంక్షేమం కొరకు, స్వచ్ఛమైన పరిపాలన ఇవ్వడం కోసం, ఏ పార్టీ వారైనా, ఏ ప్రభుత్వం వారైనా ఈ రోజు భేషజాలకు, ప్రతిష్టలకు పోకుండా స్వచ్ఛమైన పరిపాలనను అందించాలని కోరుతున్నాను. అలాగే తీవ్రమైన అనావృష్టి కలగడంతో, నిరుద్యోగులై, జీవనోపాధి లేక భావోద్వేగంతో 'చెరశాలలు ఉరికొయ్యల విప్లవాన్ని ఆపలేవు' అని ఈ రోజు మన రాష్ట్రంలోని యువత విప్లవం వైపు ముందుకు వెడుతున్న సందర్భంగా , ఎన్నికల కంటే ముందు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, టి.ఆర్.ఎస్ పార్టీ వారు చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరిద్దామని అన్నారు. ఈ గౌరవ ముఖ్య మంత్రి గారు ఆ రోజున 'తమ్ముళ్లూ, చెరశాలలు, ఉరి కొయ్యలు అవసరం లేదు చర్చల ద్వారా శాంతియుత మార్గాన సమస్యలను పరిష్కరించుకుందాము' అన్నారు. ఇది శాంతి భద్రతల సమస్య కాదు. సామాజిక సమస్య. సాంఘిక అసమానతల సమస్య అని పిలుపు ఇచ్చి ప్రజల అభిమానాన్ని పొందారు. ఆ విధంగా అభిమానాన్ని పొందిన మరుక్షణమే , తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అనే భేదం లేకుండా రైతులందరికీ ఉచిత విద్యుత్ అని మ్యానిఫెస్టోలో పెట్టారు. పెట్టిన విధంగానే తాము ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే 'ఉచిత విద్యుత్ అన్నారు. 'విద్యుత్ బకాయిల మాఫీ' చేశారు. అలాగే రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడాలని, రైతులను ఆత్మహత్యలు చేసుకోకుండా ఏ విధంగా రుణ విముక్తులను చేయాలన్న తపన పడుతున్న మన ప్రభుత్వం, నా ప్రభుత్వం 'విన్నారా' (ప్రతి పక్షం వైపు చూశారు. ) అలాగే ఈ నక్సలైట్స్ సమస్యను కూడా గౌరవ ముఖ్య మంత్రి గారు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమస్య అన్నది కేవలం ఆంధ్ర రాష్ట్ర సమస్య మాత్రమే కాదు. ప్రభుత్వం వచ్చిన అనంతరం మీరు తీసుకున్న చొరవ వల్ల ఈ రోజు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం అందులో, ఉత్తర తెలంగాణా ప్రాంత ప్రజలు స్వేచ్ఛగా శ్వాస పీల్చుకుంటున్నారు. స్వేచ్ఛగా బ్రతుకుతున్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ అంతా కూడా ఈ రోజు ఈ సమస్య నుంచి రిలీఫ్ పొంది మన వైపు చూస్తున్నారు. భవిష్యత్తులో ఏమి జరుగ బోతున్నదా అని చూస్తున్నారు. దయచేసి ముఖ్య మంత్రి గారూ, ఇది కేవలం ఆంధ్ర రాష్ట్ర సమస్య కాదు. భారత దేశంలో 12 రాష్ట్రాలలో ఉన్న సమస్య. మన ప్రభుత్వం రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ మన ప్రభుత్వమే ఉంది. ఈ చర్చల ప్రక్రియ అన్నది కేవలం ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా , మన ప్రభుత్వమే కనుక కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఇన్వాల్వ్ చేసినట్లైతే బాగుంటుంది. మీరు చొరవ తీసుకుని ఈ సమస్యకు పరిష్కారాన్ని తాత్కాలికంగా కాకుండా దయచేసి , ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కార మార్గాన్ని చూడాలి. లేకపోతే నకిలీ నక్సలైట్స్ పేరుతో చందాల పేరిట చందాలు మొదలు పెట్టి మళ్లీ ప్రజలలో ప్రభుత్వం మీద అసహ్యాన్ని కలిగించే భావం కల్పిస్తారు. కాబట్టి మళ్లీ అలా జరుగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే మళ్లీ పోలీసులను

ఇనిషియేట్ చేయక తప్పదు. అప్పుడు ఈ చర్చకు విఘాతం తప్పదని ముఖ్య మంత్రి గారికి తెలియజేస్తున్నాను. సత్వరం కేంద్రాన్ని కూడా ఈ విషయమై ఇన్వాల్వ్ చేసి సత్వరం సమస్య పరిష్కారం చేస్తారని, చేయమని తెలియజేస్తున్నాను.

ఉ.9.40

గౌరవ సభ్యులందరికి ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు అన్నీ పార్టీలలో కొత్త సభ్యులు వచ్చారు. కొత్త సభ్యులు అయినంత మాత్రాన సమస్యలపట్ల అవగాహన లేదు, లేకపోతే వీళ్లకు ఏదీ మాట్లాడరాదు అని అనుకోవద్దు. మీకు ఉన్న అనుభవం మాకు లేకపోవచ్చు మిగతా అన్నీ రకాల సత్తా, కొత్త సభ్యుల దగ్గర వుంది.

మిస్టర్ స్పీకర్: బాగా మాట్లాడారు.

డా.డి.శ్రీనివాసరావు: అధ్యక్షా, ఇంకొకసారి ఏ పార్టీ సభ్యుడైనా కొత్త సభ్యులు మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలి. ముఖ్యమంత్రిగారు శాంతిభద్రతలు కాపాడతారని ప్రజలు సంపూర్ణమైన విశ్వాసంతో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఆ విధంగా చేస్తారని భావిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎం .అబ్దుల్‌గఫూర్(కర్నూలు):అధ్యక్షా, శాంతి భద్రతలకు సంబంధించి పోస్టుపోల్ మాత్రమే చెబుతున్నారు. కొంచెము ప్రీపోల్ కూడా కలిపితే తప్ప శాంతిభద్రతలు ఎట్లా కంట్రోల్ అవుతాయని నాకు అర్థం కాలేదు. ఏమైనప్పటికి నేను డివియేట్ కాదల్చుకోలేదు. మనకు వారసత్వం ఎక్కడ నుంచి వచ్చింది. పోలీసులు ఎందుకు ఎఫెక్టువ్‌గా డీల్ చేయలేకపోతున్నారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయవలసింది పోలీసులు. పోలీసులు ఎఫెక్టువ్‌గా డీల్ చేయలేకపోతున్నారు అంటే మా ఉద్దేశ్యంలో రాజకీయ ప్రయోజనాలకు పోలీస్ వ్యవస్థను వాడుకోవడం అన్నది అలవాటుగా మారింది. చాలా కాలంగా అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఒక సాంప్రదాయంగా డిఎస్‌పి, సిఐ, ఎస్.ఐ.ల పోస్టింగ్‌లు ఎంఎల్‌ఏలు నిర్ణయించే దుస్థితి వచ్చింది. వారు ఏమి చెబితే అది చేయాలి అనే పద్ధతి ఈ రాష్ట్రం పోలీస్ వ్యవస్థలో వచ్చింది. దాని వలన ఎఫెక్టువ్‌గా కంట్రోల్ లేకుండా పోతున్నది. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అపీల్ చేసేది ఏమంటే మీరు అయినా కొత్త సాంప్రదాయం నెలకొల్పండి, ఎఫెక్టువ్‌గా లా అండ్ ఆర్డర్ డీల్ చేసే పద్ధతిలో శాంతిభద్రతల విషయంలో పొల్టికల్ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు ఘర్షణలు, ఇవి అన్ని హోం మంత్రిగారి స్టేట్‌మెంటులో బ్యాలెన్సుగా రెండు వైపుల ఉన్నది. ముగ్గురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ముగ్గురు కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు చనిపోయారని, టిఆర్ఎస్ కార్యకర్త ఒకరు చనిపోయారని ఇప్పుడు సభ్యులు చెప్పారు. ఏమైనప్పటికి వీటిని మేము ఖండిస్తున్నాము. ఈ హింసాయుత ధోరణి సమాజంలో మంచిది కాదు. ఏ పార్టీ అగ్రెసివ్‌గా పోయినప్పటికి కఠినంగా వ్యవహరించే సిగ్నల్ ప్రభుత్వం నుంచి పోవాలి. ఆ రకంగా ఎఫెక్టువ్‌గా డీల్ చేయాలని మేము కోరుతున్నాము. గత ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు అంటే ఘర్షణలు మాత్రమే కాదు. ప్రభుత్వం చేసే నిర్ణయాల్లో ప్రభుత్వం చేసే కార్యకలాపాలపై ప్రజలలో అసంతృప్తి వచ్చినప్పుడు అసంతృప్తిని రిప్రజంట్‌చేసే ఒక డెమాక్రెటిక్ రైట్ ప్రజలకు వుంది. ఒక డెమోక్రటిక్ మూమెంటులో పోలీస్‌లయొక్క నిర్బంధంతో, నియంతృత్వంతో అణచివేసేటటువంటి పద్ధతి గతంలో వుంది. ఈ రోజు అసెంబ్లీకి ఎన్నికైన మాపార్టీ గౌరవ సభ్యులు ఒక్కొకరిపైన 6,7 కేసులు ఉన్నాయి. మాపార్టీ కార్యదర్శి

రాఘవులుగారి మీద 8 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పాత కాలంలో ప్రజాఉద్యమాలు సాగించిన సందర్భంగా అనేక తప్పుడు కేసులు ప్రభుత్వం పెట్టి మమ్ములను వేదించి, విసిగించింది, మా ఉద్యమాలను అణిచివేయాలని ప్రయత్నం చేసింది. విద్యుత్, ఆర్‌టిసి, ఉద్యమాలలో భయానక వాతావరణం ఉన్నది. నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను వారు వచ్చిన తరువాత రక్షణకు సంబంధించి అన్ని కూడా రిల్యాక్సేజేషన్ ఇచ్చారు. నేను ఒక సాధారణ పౌరిడిలాగా వుంటాను అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగారు కర్నూలు వస్తున్నారు అంటే మూడు రోజులు కర్ఫ్యూ వాతావరణం నెలకొనేది. ఈ రకమైన వాతావరణం డెమోక్రసీలో ఏమి సిగ్నిల్సు ఇస్తుంది, మానవతీతులు ఎవరు కాదు, ఈ రకంగా నిర్బందాలు పెట్టి అరెస్టులు చేసి పాత కేసులకు సంబంధించి నేను మనవిచేస్తున్నాను. డెమోక్రిటిక్ మూమెంటులో సంబంధించిన పాత కేసులు ఉన్నాయి. ఈ కేసులో ఎక్కువ ఉన్నాయని చాలా మంది మీద రౌడీ షీట్సు ఓపెన్ చేశారు . ఆ కేసులు ఆర్థిక నేరాలు ఇతరత్రా డెమోక్రటిక్ మూమెంటులో శాంతిభద్రతల సంబంధించిన సమస్య కాదు. డెమోక్రటిక్ మూమెంటులో పార్టీ చేసినందుకు కేసులు పెట్టి, ఈ కేసులు ఉన్నాయని రౌడీషీట్సు పెట్టి ఎన్నికల సందర్భంలో ఎట్లా వేదించారనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మతసామరస్యానికి సంబంధించి చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చి ఒక నెల రోజులు అయినది. ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే మైనారిటీస్‌కు వ్యతిరేకంగా గతంలో ఒక దృక్పధంతో ఉన్నది. ఇంత కాలం నడిచింది. ఒక వేళ వాళ్లు ఏమైన తప్పులు చేసివుంటే చట్టం వుంది, కోర్టులో పెట్టవచ్చు, శిక్షించవచ్చు మాకు ఏమి అభ్యంతరం లేదు. అనుమానస్పద దృష్టితో చూడడం, వీళ్లందరని బెదిరించడం, తీసుకొనిపోయి ఎన్‌కౌంటర్ చేయడం, కాల్చి చంపడం, దోరణి గతం లో కూడా వచ్చింది. మైనారిటిస్ పట్ల ప్రభుత్వం ఇప్పటికే చెప్పారు. మైనారిటీస్‌కు ఆత్మవిశ్వాసం కల్గించే పద్దతిలో ఉండాలని ఆర్థిక నేరాల గురించి చెప్పారు. స్త్రీలకు సంబంధించిన ప్రత్యూష కేసు డి ఎన్‌ఏ టెస్టు చేసిన సెంట్రల్ గవర్నమెంటు సంబంధించిన ఆర్గనైజేషన్ అమ్మాయిరేపు చేయబడింది, ఎక్యూజ్డుగా ఉన్న అతనికి సంబంధించిన డిఎన్‌ఏ కాదు ఇది వేరు అని సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన ఒక శాస్త్రవేత్త చెప్పారు. ఈ కేసు అనుమానస్పదంగా ఉన్నది ప్రజలలో క్లియర్ చేయలసిన అవసరం వున్నది. పెద్ద వాళ్లు తప్పుచేస్తే చెల్లిపోతుంది అనేఅటువంటి కాలం పోయింది. ప్రత్యూష్ కేసు మరల రిఓపిన్ చేసి విచారణ జరిపించాలి. ఈ రోజు పత్రికల్లో చాలా పెద్ద ఎత్తున మొదటి పేజిలో వేశారు. బాలకృష్ణ ఇద్దరుని కాల్చారని వారు చావుబ్రతుకుల మధ్య అపోలో ఆసుపత్రిలో ఉన్నారని పేపర్లో వచ్చింది, ఎవరు దాని గురించి కామెంటు చేయలేదు. హోం మంత్రిగారు వారి స్టేట్‌మెంట్‌లో కవర్ చేసి ఉండవచ్చు. ఎంత పెద్ద వ్యక్తి అయినప్పటికిని చట్టానికి అతీతుడు కాదు, స్పష్టమైన నిర్ణయంతో ప్రభుత్వం పోవాలి, తక్షణం అరెస్టు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ రకమైనటువంటి వాళ్లు లైసన్సు గన్ పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు మనిషిని కాల్చడం అన్యాయం . ఉన్నతి వర్గాలలో రిలీఫ్ ఉంటుంది, వాళ్లని ఎవరు పట్టుకోరు అనే ధోరణి ప్రబులుతుంది అది మంచిది కాదని మనవిచేస్తున్నాను. తీవ్రవాదానికి సంబంధించిన ఇస్యూ మేము గతంలో కూడా చెప్పాము. ఈ రోజు మా అభిప్రాయం ఏమంటే బేషరుతుగా చర్చలు జరపండి, ఆ రకమైన శాంతియుత వాతావరణంలో జరిగితే మంచిదే. ఇప్పటికే ప్రభుత్వం సందేశాన్ని పంపించింది. మేము ఆహ్వానిస్తున్నాము, బేషరుతుగా చర్చలు జరిపి ఈ సమస్యను పరిష్కారం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. మెదక్ జిల్లాలో ఒక దేవాలయంలో దళితులు పోయి కొబ్బరి కాయ కొట్టారు. దళితులు దేవాలయాల్లో కొబ్బరికాయలు కొట్టడమే నేరమా భావించినటువంటి వాళ్లు అగ్రవర్ణాల వాళ్లు. మొత్తం దలితులందరని సంఘ బహిష్కారం చేశారు. బాణామతి పేరుతోటి కాల్చి చంపారు. ఇటువంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడం మనకు తెలుసు. 9 సంవత్సరాలు పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం స్థానంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది తప్పదు. ముఖ్యమంత్రిగారి ప్రమాణ స్వీకారానికి ముందే మా పార్టీ అధ్యక్షుల వారికి, వారు ఫోను చేసి ప్రమాణ స్వీకారానికి తప్పకుండా రావాలి అని చెప్పినప్పుడు, ఒక శాసన సభ్యునిగా నేను, అప్పటి కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయగారు, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ముగ్గురం ప్రమాణ స్వీకారానికి రావడం కోసం ప్రయత్నం చేశాము. మేము వస్తున్నప్పుడు బషీర్‌బాగ్‌చౌరాస్తాలో కారు జామ్ అయిపోయింది. కారు అక్కడ దిగి నడచుకుంటూ వచ్చాము.

ఉ.9.50

అనేకమంది గేలి చేశారు. పోలీసువారు అడ్డుపడితే వారిని తిట్టారు. స్వయంగా డి.సి.పి.నే నెట్టివేశారు. డి.సి.పి. క్రిందపడ్డారు. వి.ఐ.పి. గేటువద్ద వందలాది మంది ఉన్నారు. ఆనాడు కొంచెం నష్టం జరిగినట్లయితే నేను ఇక్కడ ఉండేవాడిని కాదు, ఆనాడే చనిపోయేవాడిని. ఇదెవరి తప్పూ కాదు. చాలా సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం ఉన్నది. కనుక అది పెద్ద తప్పు కాదు. అయితే మనం ఏ స్థాయిలో ఉండాల నేది కూడా గుర్తెరిగాలనేదే విజ్ఞప్తిచేస్తున్నాను. నక్సలైట్స్ విషయంలో భారతీయ జనతా పార్టీ చాలా స్పష్టంగా ఉన్నది. వారితో చర్చలు జరపటానికి ప్రభుత్వం ముందుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అభివృద్ధి జరగాలంటే శాంతి రావాలి. ఇప్పుడు జరుగుతోన్న హింసను అరికట్టాలి. కాని చర్చలు ఎవరితో జరుపుతారు, దానికి ప్రాతిపదిక ఏమిటి, చర్చల ఎజెండా ఏమిటి, వారికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్నదావంటి విషయాలను ఆలోచించాలి. ప్రజాస్వామ్యం మీద వారికి నమ్మకం ఉంటే తప్పనిసరిగా చర్చలు జరపాలి. ఎన్‌కౌంటర్లు ఆగాలని ఈ సభలో అనేకమంది ప్రసంగించారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలంగాణా, రాయలసీమ మరియు కోస్తా ఆంధ్ర జిల్లాల్లో ఎక్కడైతే నక్సల్స్ సమస్య ఉన్నదో దానిని ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించాలి.

మెదక్ జిల్లాలో దళితులకు జరిగిన సంఘటన తెలిసిన వెంటనే మా పార్టీ తరపున ప్రత్యేక బృందం వెళ్లి పరిశీలించినది. దళితులు టెంకాయలు కొట్టరాదని అగ్రవర్ణాలవారు ఆక్షేపణలు పెట్టిన సంఘటనను ఈ సభ యావత్తు రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పోలీసులకు ఆత్మధైర్యాన్ని పెంపొందించవలసిన అవసరం ఉన్నది. పోలీసుల మోరేల్ తగ్గించటానికి ప్రయత్నించకూడదు. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ఏ అధికారినీ ట్రాన్స్‌ఫర్ చేయలేదు. ఇది చాలా మంచి సాంప్రదాయం. దీనిని భవిష్యత్తులో కూడా కంటిన్యూ చేయాలి. దానిని కంటిన్యూ చేస్తూనే పోలీసు అధికారులకు కూడా మంచి సిగ్నల్స్ ఇవ్వాలి. శాంతిభద్రతల విషయంలో పార్టీలకు అతీతంగా, వర్గాలకు అతీతంగా కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ పోలీసు అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, ఈరోజు హోంశాఖామంత్రివర్యులు జానారెడ్డిగారు శాంతిభద్రతలపైన వివరణ ఇచ్చారు. ఈ హౌస్‌లో జరిగే చర్చలో కొంత సమన్వయం పాటించి, ఓపికతో వ్యవహరిస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈమధ్యనే 15 రోజుల క్రితం అధికార మార్పిడి జరిగింది. ఒకరకంగా చెప్పాలంటే పోలీసులపట్ల క్రొత్త కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలు, ప్రభుత్వ ఆలోచనా విధానం ఇప్పటికే క్రింది స్థాయిదాకా పోయాయని నేను భావించటంలేదు. ఈనాడు ఒక్క ట్రాన్స్‌ఫర్

కూడా జరగలేదు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు అవలంభించిన వైఖరి నుండి ఇంకా వారు మానసికంగా మారలేదు. దానికి అనేక ఉదాహరణలు మావద్ద కూడా ఉన్నాయి. మన రాష్ట్రాన్ని శాంతిభద్రతల సమస్యలు పట్టి పీడిస్తోన్నని. సామరస్యపూర్వక వాతావరణంలో ఈ సమస్యలపై చర్చలు జరుపుకుని ఒక విధానాన్ని అవలంభించుకుంటే తప్ప మన రాష్ట్రంలో శాంతభద్రతలు విరజిల్లవు. హోం మినిష్టర్‌గారి స్టేట్‌మెంట్‌లో ఎన్నికల తరువాత జరిగిన సంఘటనలు, కాంగ్రెస్, టి.డి.పి., టి.ఆర్.ఎస్.ల హత్యాకాండలను వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌వల్ల బూతులవారీగా ఫలితాలు వచ్చాయి కాబట్టి ఇంకా గందరగోళాలు జరుగుతాయని అనుకున్నాము. రాజకీయాలవల్లనే ఇవన్నీ జరుగుతున్నాయని మేము భావించటంలేదు. ఈనాడు పోలీసు వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాలి. పోలీసులు అప్పర్ హేండ్‌లో ఉన్నారు. నక్సలైట్ల అణచివేత పేరుతో పోలీసులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తోన్న దాఖలాలు లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళుతున్న క్రమంలోనే నక్సలైట్స్ సమస్యను శాంతిభద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక సమస్యగా గుర్తించటం మంచి పరిణామం. అయితే ఈనాడు పోలీసులలో మార్పు రావలసిన అవసరం ఉన్నది. ఇప్పటికి కూడా పోలీసులకు గత వాసనలు పోలేదు. కరీంనగర్ జిల్లాలో పోచన్న అనే సరెండర్ అయిన నక్సలైట్‌ను దారుణంగా హింసించారు. హోంమినిష్టర్‌తో కల్పించటానికి అతనిని తీసుకువచ్చాను. ఎస్.పి.గారితో మాట్లాడినప్పటికీ ఈ దారుణాలను ఆపటానికి వారు ప్రయత్నం చేయటంలేదు. కనుక వెంటనే ఈ ప్రభుత్వం పోలీసు యంత్రాంగంపై కంట్రోల్ తీసుకురావటానికి, వారిలో మార్పు తీసుకురావటానికి ప్రయత్నించాలి. చట్టాలు పోలీసుల చేతుల్లోనే ఉన్నాయి. ఏ సెక్షన్ అయినా వారు కావాలంటే పెట్టవచ్చు లేకపోతే పెట్టకపోవచ్చు. వీటిల్లో మార్పు తీసుకురావలసిన అవసరం ఉన్నది. నక్సలైట్స్‌తో చర్చలు జరపటానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. మంచి వాతావరణం కల్పించాలనే ఆలోచనలో ఉన్నది. ఇవన్నీ చేయాలంటే ముందుగా పోలీసుల్లో మానసికమైన మార్పు తీసుకురావాలి. వారు కూడా ప్రజల్లో ఒక భాగమే అనే మార్పు తీసుకురావటానికి ప్రయత్నించాలి. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో స్థానిక భూస్వామి ఒకరు ఒక ప్రైవేటు సంస్థపై కత్తులు, కరవాళాలు తీసుకున్న గూండాలతో దాడికి దిగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. ఇంకా వారిలో మార్పు రాలేదు. భూస్వాములకు, డబ్బు ఇచ్చేవారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. శాంతిభద్రతలకు సంబంధించిన విషయానికి వస్తే నిన్న సాయంత్రం బాలకృష్ణ వారి ఇంట్లో కాల్పులు జరిగాయి. ఎవరెంత వారైనప్పటికి, లైసెన్స్ పిస్టల్ ఉన్నప్పటికీ నిజానిజాలు బయటకు తీయాలి. అసలు లైసెన్స్‌డ్ పిస్టల్ ఎందుకు ఇవ్వవలసి వచ్చింది, దాని అవసరం ఎంత అనేది కూడా ప్రభుత్వం పరిశీలిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను.

మా పార్టీ వైఖరి చాలా స్పష్టంగా చెప్పాము. నక్సలైట్స్‌తో చర్చలు జరపటానికి ఒక శాంతియుత వాతావరణం ఏర్పడాలి. వ్యక్తిగత హింసావాదంపై ఒక స్పష్టమైన వైఖరితో ముందుకువస్తే మంచిదని నక్సలైట్స్‌కు చెప్పాము. గాలింపు చర్యలు ప్రభుత్వం విరమించుకోవాలి, రివార్డ్‌లు ఉపసంహరించుకోవాలి. పౌరహక్కుల సంఘాలద్వారా అటువైపునుండి ఇద్దరు, ప్రభుత్వంవైపునుండి ఇద్దరు, మొత్తం నలుగురు కలసి కూర్చుని చర్చించటంద్వారా రాష్ట్రంలో ఈ సమస్యను పరిష్కరించటానికి అవకాశం ఉన్నది. నక్సలైట్స్ సమస్యను శాంతిభద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక సమస్యగా గుర్తించటం మంచి పరిణామం. ఒక పేదవాడు, నిరుపేదవాడు తనంతట తానుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన బాధ చెప్పి సమస్య పరిష్కరించుకోగలిగే స్థాయికి పోలీసు వ్యవస్థ వచ్చిన నాడు పోలీసు వ్యవస్థలో నిజమైన మార్పు వచ్చిందని చెప్పవచ్చును. అప్పుడే ప్రభుత్వం సరైన విధంగా పనిచేస్తుందనే అభిప్రాయం కలుగుతుంది. ఆవిధమైన మార్పు తీసుకురావటానికి హోంమినిష్టర్‌గారు ఆలోచన చేయాలి. అప్పుడే బడుగు, బలహీన వర్గాలవారికి న్యాయం చేకూరుతుంది. దళితుడు దేవుని గుడిలోనికి వెళ్లి టెంకాయ కొట్టకుండా అడ్డుపడ్డారని ఇప్పుడే మిత్రులు చెబుతున్నారు.

వీటన్నింటిలో మార్పులు రావాలి, సంస్కరణలు చేయాలి. అందరి సలహాలు తీసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పడంద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ మీరు తీసుకునే చర్యలకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

ఉ.10.00

جناب سید احمد پاشاہ قادری۔ جناب اسپیکر صاحب سب سے پہلے آپ کے ذریعہ نئی حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ ریاست آندھرا پردیش میں تلگودیشم حکومت کی مسلمانوں پر ظلم وزیادتی کے خلاف سارے آندھرا پردیش کے مسلمانوں نے کانگریس پارٹی کو ووٹ دیا ۔ اب ہم آپ سے امید کرتے ہیں کہ آپ مسلمانوں کے ساتھ انصاف کرینگے۔ پرسوں یعنی دو روز قبل ملک پیٹھ اسمبلی حلقہ کے اندر موسیٰ رام باغ علاقے میں ایک چھوٹے سے واقعہ کو بنیاد بنا کر مسلمانوں کے گھروں پر حملے کئے گئے، گھروں پر پتھراؤ کیا گیا۔ یہاں پر ایک طرفہ کاروائی کرتے ہوئے بے قصور پانچ نوجوان لڑکوں کو پکڑا گیا۔ جبکہ یہ نوجوان اس واقعہ میں زخمی ہوگئے تھے۔ 20 آدمیوں کا ٹولہ مسلمانوں کے گھروں پر پتھراؤ کیا اور ایک مسجد پر بھی حملہ کیا گیا ۔ میں اس علاقہ کا دورہ کیا پولیس فورس بھی وہاں پر آچکی تھی اعلیٰ عہدیدار بھی پہنچ چکے تھے۔ لیکن آج تک بھی ان حملہ آوروں کو گرفتار نہیں کیا گیا بجائے اس کہ پولیس مسلمانوں کے گھروں میں گھس کر پانچ بے قصور نوجوانوں کو گرفتار کرتی ہے۔ مار ہم کھاتے ہیں' زخمی ہم ہوتے ہیں اور گرفتار بھی ہم ہی ہوتے ہیں۔ یہ تو پولیس کی کارکردگی ہے۔ میں ہوم منسٹر صاحب کی توجہ اس جانب مبذول کروانا چاہتا ہوں کہ فرقہ پرست ذہن رکھنے والے پولیس عہدیدار جو سابقہ حکومت میں کام کرتے آئے ہیں یہی لوگ نئی حکومت کو بدنام کرنے کیلئے یہ طریق کار اپنائے ہوئے ہیں۔ میری آپ سے یہ گذارش ہے کہ اس طرف توجہ دیں۔ پولیس والوں نے ان پانچ لڑکوں پر گیارہ گیارہ جھوٹے مقدمات درج کئے ہیں۔ پولیس کی ظلم وزیادتی کی وجہ سے یہ نوجوان بدظن ہوگئے ہیں اور ان کی زندگی بھی بدل جاتی ہے۔ میں ہوم منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ ان بے قصور نوجوانوں کو فوری رہا کیا جائے۔ کل کا جو واقعہ عنبر پیٹ میں ہوا وہاں پر ایک موقوفہ جائیداد ہے وہاں پر ایک سانپ کا پٹھا تھا۔ اس گھر میں چند غیر سماجی عناصر نے سیڑھی لگا کر گھر میں داخل ہوئے اور اس پٹھے پر کمکم لگا کر پوجا پاٹ کرنا شروع کر دیئے۔ مکان والے اس پر اعتراض کرتے ہیں تو پولیس والے اس گھر والے کو کہتے ہیں کہ گھر فروخت کر دیں۔ جبکہ یہ جائیداد موقوفہ ہے اس کو نہ ہی کوئی فروخت کر سکتے ہیں اور نہ کوئی خرید سکتے ہیں۔ پولیس کی ظلم و زیادتی مسلمانوں پر جس طریقہ سے سابق حکومت میں چلتی آرہی تھی پولیس یہی طریقہ نئی حکومت میں جاری رکھنا چاہتی ہے جس سے نئی حکومت کی بدنامی ہوگی۔ میں نئی حکومت سے خواہش کرتا ہوں کہ مسلمانوں کے ساتھ انصاف کریں اور یہاں پر امن وضبط کو برقرار رکھیں ۔ آندھرا پردیش میں جب بھی امن وضبط برقراری کا مسئلہ ہو تا مجلس اتحادالمسلمین برابر تعاون کرتے ہوئے آئی ہے اور آئیندہ بھی تعاون کریگی۔ سابقہ حکومت تلگودیشم کے زمانے میں مسلمانوں پر جو ظلم و زیادتیاں ہوتی تھیں ان واقعات کو دوہرایا نہ جائے ۔ تلگودیشم حکومت کے زمانے میں مسلمانوں کا چین و سکون غارت ہو گیا تھا ۔ آج بھی کئی مسلمان لڑکے گجرات کے جیلوں میں پڑے ہوئے ہیں۔ جب چندرا بابو نائیڈو پر حملہ ہوا تھا اُس وقت اس حملہ کے خلاف ہماری پارٹی نے مذمت کی تھی۔وہ حملہ کتنا بھیانک تھا وہ موت کے منہ سے نکل کر واپس آئے تھے ۔ لیکن اب تو ان کو احساس ہو گیا ہوگا کہ ان کی خود دور حکومت میں پولیس نے ناحق ان کو موت کے گھاٹ اتاردی تھی۔ کتنے مسلمانوں کو encounter کے نام پر ماردیا گیا۔ آج بھی ایک غریب لڑکے کی ماں اپنے بچے کے موت پر رو رہی ہے۔ ایک نوجوان لڑکا جو رمضان کے مہینہ میں سحر کرکے نماز کے لئے گھر سے نکلتا ہے پولیس اسے لے جاکر encounter کر دیتی ہے۔ آج تک اس پر کوئی کاروائی نہیں کی گئی۔ پولیس کی یہی ظلم وزیادتی تھی جس کی وجہ سے مسلمانوں نے کانگریس کو ووٹ دیا۔ میں ہمارے چیف منسٹر صاحب اور ہوم منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ پولیس کے اعلیٰ عہدیداروں کو ہدایت دیں کہ مسلمانوں پر غیر ضروری ظلم وزیادتی نہ کریں۔ ہم کسی کے خلاف نہیں ہیں۔ مسلمانوں پر جو ظلم ہو رہا ہے اس پر انصاف کریں۔ چند فرقہ پرست ذہن رکھنے والے پولیس عہدیدار ہیں جو نئی حکومت کو بدنام کرنے کیلئے ایسی حرکتیں کر رہے ہیں۔ ٹرافک پولیس غریب عوام پر غیر ضروری اندھادھند چالانات کر رہی ہے نئی حکومت کو چاہئے کہ اس طرف توجہ دیں۔ میں چیف منسٹر صاحب اور ہوم منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ وہ ہمارے ساتھ انصاف کریں اور خاطی عہدیداروں کے خلاف کاروائی کریں۔

---

కుమారి ఎన్. నీలావతి(గూటి): అధ్యక్షా, ఈ రోజు టాపిక్ వచ్చింది కాబట్టి చెప్తున్నాను. ఎలక్షన్ల తరువాత తలెత్తిన శాంతిభద్రతల సంఘటనల గురించి ఇప్పుడు మనమందరం చర్చిస్తున్నాము. కాని ఎలక్షన్ల ముందు జరిగిన సంఘటనలు కూడా ఈ చర్చలో కన్సిడర్ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఎలక్షన్లు జరగడానికి కొన్ని నెలల ముందు గౌ. శ్రీ. ఎన్. గాదిలింగప్ప గారు 2003, డిసెంబర్

11వ తేదీన ఫుల్ సెక్యూరిటీ వుండవలసిన ఎమ్మెల్యేక్వార్టర్స్‌లోని రూమ్ నెం. 69లో హత్యకు గురైనప్పుడు ఆనాటి ప్రభుత్వం ఏ మేరకు స్పందించిందో కూడా పరిశీలించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందరూ ఆనాటి సంఘటనను హత్యగా భావిస్తే పోలీసులు ఏమాత్రం విచారణ చేయకుండానే దాన్ని on the spot ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటనకు తగిన సమాధానం పోలీసులు చెప్పాల్సిన అవసరముంది. ఆ సంఘటన పట్ల జిల్లా ప్రజలు, వాల్మీకి సంఘాల వారు స్పందించి ఆనాటిహత్యను పోలీసులు ఆత్మహత్యగా చిత్రీకరించడాన్ని విమర్శించడమే కాక అందులోని నిజానిజాలను నిగ్గు తేల్చాలని కోరిన నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి ఎలక్షన్లకు కొన్ని నెలల ముందు ఆ కేసును CBCIDకి అప్పగించామని చెప్పడం జరిగింది. కాని లోకల్ పోలీసులు మాత్రం ఆ కేసు విషయంలో CBCID వారు తమను అప్రోచ్ కాలేదని చెప్పడం జరిగింది. నిన్నటి వరకు కూడా లోకల్ పోలీసులను అడిగితేఇంతవరకు తమను CBCID అప్రోచ్ కానందున లోకల్‌గానే ఇన్‌వెస్టిగేషన్ చేసి కేసును క్లోజ్ చేస్తామని చెప్పడం జరిగింది. దీన్ని బట్టి అప్పటి ప్రభుత్వం శాంతిభద్రతలను ఏమేరకు కాపాడిందన్న విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఎలక్షన్స్ అయిన తరువాత మా పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని, ఆ విషయంపై చర్చించాలని మేము నోటీసు ఇవ్వడం జరిగింది. అయితే మా పార్టీ వారికి ఒకరికి మాత్రమే అవకాశమిచ్చి అవతలి వారికి పది మందికి మాట్లాడడానికి అవకాశమివ్వడం వల్ల ఇష్యూ డైల్యూట్ అవుతున్నది. దీని వల్ల మాకు న్యాయం జరగదు. అందుకే మేము స్పెసిఫిక్‌గా 304 అడిగాము. మీరు 304 కింద కాకుండా షార్ట్ డిస్కషన్ కింద తీసుకుందామన్నారు.

మిస్టర్ స్పీకర్ఃఈ పోస్ట్ పోల్ వయొలెన్స్ కు సంబంధించిన చర్చ 11.00 గంటలకు క్లోజ్ చెయ్యాలని మనం బిఎసిలో నిర్ణయం తీసుకున్నాము కదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని వారు అధికారంలో వున్నారు కాబట్టి సరియైన యాక్షన్ తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. కాని ఆ ఇష్యూని డైల్యూట్ చేయడం సమంజసం కాదు. మనం ప్రజాస్వామ్యంలో వున్నాము.మా పార్టీ తరఫున ఒక్కరికే అవకాశమిచ్చి అవతలి పార్టీ వారిని పది మందితో మాట్లాడించడం వల్ల మాకు అన్యాయం జరుగుతుంది. ఇది కరెక్ట్ కాదు. మా పార్టీకి కూడా సైడ్ ఇవ్వాలికదా?

MR.SPEAKER: Let me clarify your point. Post- poll violence relates to all incidents. It does not relate to any particular Party. ఎన్నికల తరువాత ఎక్కడెక్కడ , ఏ ఏరియాస్‌లో, ఏయే పార్టీలకు సంబంధించిన వారిపైదాడులు జరిగాయో ఆ విషయాలన్నీ చర్చించాలని బిఎసిలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఇష్యూపై చర్చ ఉదయం 8.30 కు స్టార్ట్ చేసి 10.30కు క్లోజ్ చెయ్యాలని, ఆ తరువాత అరగంట మంత్రి గారి రిప్లై కోసం కేటాయించి 11.00 గంటలకు క్లోజ్ చెయ్యాలని నిర్ణయించాము. వారి పార్టీ తరఫున కూడా సభ్యులు కొంతమంది మాట్లాడడానికి అవకాశమివ్వాలని అపోజిషన్ లీడర్ గారు చెబుతున్నారు. Kindly send those names for conwideration. We will consider. Please continue.

ఉ.10.10

*శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): స్పీకర్ సార్, పోస్ట్ పోల్ వాయిలెన్స్ మీద చెప్పేకంటె ముందు గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పిన దాన్ని క్లారిఫై చేస్తాను. మేము ఆ అలయన్స్, ఈ అలయన్స్ అంటూ ఏమీ లేకుండా సొంతగా గెలిచాము. టిడిపి-బిజెపి లకు, కాంగ్రెస్-సిపిఎం, సిపిఐ, టిఆర్‌లకు అలయన్స్ ఉండేది. ఇక్కడ అలయన్స్ లేని వాళ్లెవరంటే మేము, మజ్లిస్, అదే విధంగా డి.కె. అరుణగారు. మేము ఎవరి పొత్తు లేకుండా గెలిచాం . మేము ధన బలంతోగాని, కండ బలంతో గాని గెలిచిన వాళ్లం కాదు. మా వాయిస్‌ను మీరు ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. మేము నిజానిజాలు చెబుతున్నాం, పోస్ట్ పోల్ వాయిలెన్స్ ఎక్కడా జరుగలేదు, ఆవిధంగా జరగకుండా కంట్రోల్ చేసినందుకు ముఖ్యమంత్రిగారిని, హోంమినిష్టర్ గారిని, ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అధ్యక్షా, నేను మళ్లీ రిపీట్ చేస్తున్నాను, మేము మొన్న జరిగిన ఎన్నికలలో ఏపార్టీ సహాయ, సహకారాలు లేకుండా సొంతంగా గెలిచాం . కాబట్టి సభలో సమయం కేటాయించే సందర్భంలో వేరే పార్టీలతో చూసినపుడు మమ్ములను ప్రత్యేక దృష్టితో చూడాలి. మళ్లీ చెబుతున్నాను, సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని, వారి సహాయ సహకారాలతో గెలిచాయి. టిడిపి-బిజెపిలు పొత్తు పెట్టుకుని గెలిచాయి. మేము మాత్రం సొంతంగానే గెలిచాం . I am making a point here, we must get lion's share in the time slots.

Mr.SPEAKER: Ramulu garu, please let me clarify. When I am giving opportunity to speak, I don't look at alliances. I look at the political parties which are here. Accordingly, I am giving the opportunity.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, కొంతమంది ఇండిపెండెంట్ సభ్యులు కూడా చెబుతున్నారు, వాళ్ల వాయిస్ ను కూడా మీరు ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. మేము సొంతంగా గెలిచాము కాబట్టి మా రైట్స్‌ను మీరు ప్రొటెక్ట్ చేయాలి. ఇక్కడ మాకు కుడి, ఎడమల వైపునున్న వాళ్ల సహాయంతో ఎన్నికలలో మేము గెలవలేదు. మా సొంత బలంతోనే గెలిచాం . దీన్ని మళ్లీ మళ్లీ ఎందుకు రిపీట్ చేస్తున్నానో మీరు దయచేసి అర్థం చేసుకోవాలి సార్.

పోస్ట్‌పోల్ వాయిలెన్స్‌ను ప్రభుత్వం కంటెయిన్ చేసింది. బూత్‌వైజ్ రిజల్ట్స్ వచ్చిన తర్వాత ఎక్కడ వాయిలెన్స్ చోటు చేసుకుంటుందేమోననుకున్నాం . కాని ఎక్కడా ఆవిధంగా వాయిలెన్స్ జరగకుండా చర్యలు తీసుకున్నందుకు ఈ సర్కారును, ఈ వ్యవస్థను నేను అభినందిస్తున్నాను. పోలీసు వ్యవస్థను చూస్తే, ఎన్నికల తర్వాత మాజిల్లాలో ఎక్కడా కూడా హింస జరగకుండా కట్టుదిట్టం చేశారు. ప్రీ పోల్ వాయిలెన్స్ లేదా పోస్ట్ పోల్ వాయిలెన్స్‌ను కంటెయిన్ చేసినారు, లా అండ్ ఆర్డర్‌ను ప్రొటెక్ట్ చెయ్యండి ఏదైతే నక్సలైట్లతో చర్చలు జరుపుతామన్నారో దాన్ని తొందరగా టేకప్ చేయండి. రాష్ట్రంలో పూర్తిగా శాంతియుత వాతావరణం తీసుకరండి. వీలైతే Unilateral cease-fire ను ప్రకటించండి, కాల్పులు విరమించాలని, బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపమని ఏదైతే వారు కోరారో దాన్ని ఈ రోజు నుంచే అమలు చేయడానికి నిర్ణయం తీసుకుంటే రాష్ట్రంలో ఒక peaceful atmosphere ఏర్పడుతుందని నేను భావిస్తున్నాను. ఏదేమైనా ఈ వాయిలెన్స్‌ను ఆపాలి . పోలీసు ద్వారానో, తుపాకీ ద్వారానో అటు వారు గాని, ఇటు వీళ్లు గాని హింసను ఆపజాలరు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కూడా చెప్పింది, we will go to talk with naxalites అని చెప్పారు. దాని మీద వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటే మంచిదని నేను భావిస్తున్నాను. వాయిలెన్స్ ఎలా కంటిన్యూ అవుతోందంటే, యూత్‌లో unemployment frustration ఎక్కువ అవుతోంది, దీన్ని కొంతవరకు కంటె

* An asterisk before the name indicates confirmation by the Member.

యిన్ చేయాలి. నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతూ పోతోంది. పని లేక యువకులు violent attitude ను adopt చేసుకుంటున్నారు. దాన్ని కంటెయిన్ చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. పోలీసు వ్యవస్థ మీద ఎవ్వరూ కూడా ఒట్టిగా నిరాధారమైన ఆరోపణలు చేయవలసిన అవసరం లేదు. అక్కడ ఎక్కడో ఆదిలాబాదు జిల్లాలో ఏదో జరిగిందని చెబుతున్నారు, సంబంధిత పోలీసు ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం లేదా డిస్‌మిస్ చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే అక్కడి పరిస్థితులను శాంతియుతంగా పరిష్కారం చేయడానికి ఆయన ఏదైనా మాట్లాడితే మాట్లాడి ఉండవచ్చు. అంత మాత్రాన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు. ముఖ్యంగా మీద్వారా హోం మినిస్టర్‌గార్కి మనవి చేసేదేమంటే, పోలీసు వ్యవస్థ మీద, పోలీసు అధికారుల మీద రాజకీయంగా గాని, పైరవీకార్ల ఇన్‌ఫ్లూయన్స్ గాని లేకుండా చూడాలి, వీలైనంత మేరకు దాన్ని తక్కువ చేయడానికి ప్రయత్నం చేయాలి. మా కరీంనగర్ జిల్లాలో ఎస్. పి. ప్రవీణ్ కుమార్‌గారు చాలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఎవరెవరు పైరవీలు చేస్తున్నారు, ఎవరెవరు పోలీసు ఆఫీసర్స్‌ను ఇన్‌ఫ్లూయన్స్ చేస్తున్నారు, ఎవరైవరు బ్రైబ్ చేస్తున్నారనే విషయాలకు సంబంధించి ఒక స్ట్రిక్ట్ విజిలెన్స్ పెట్టారు. ఆవిధంగా అన్ని జిల్లాల్లో ఇంప్లిమెంట్ చేస్తే నాలుగు రోజుల్లో లా అండ్ ఆర్డర్ చక్కబడుతుందని అనుకుంటున్నాను. పోలీసు వ్యవస్థ గాని, బ్యూరోక్రసీ గాని that will work with the mood of the Government. The mood of the Government is pro-people, the mood of the Government is pro-poor, the mood of the Government is pro-weaker sections. Therefore, the entire bureaucracy and police are working with the mood of the Government. I once again compliment the Chief Minister, bureaucracy and police force in this regard. I also appeal to the Government, through you Sir, ఇదే మూడ్‌ను కంటిన్యూ చేస్తూ సమాజానికి లాభం చేకూర్చాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గన్‌మెన్ కల్చర్ వచ్చింది. ఇక్కడ అసెంబ్లీలో 294 మంది ఉంటే, బయట వెయ్యి, పదిహేను వందల మంది గన్‌మెన్లు ఉన్నారు. ఈవిధమైన కల్చర్ ద్వారా మనం ప్రజలకు ఏవిధమైన మెస్సేజ్‌ను ఇస్తున్నాం? ఏదైనా ఒక లెజిస్లేటర్‌కు ఓడిపోయిన వాళ్లతో లేదా ఓడిపోయిన వాళ్ల కార్యకర్తలతో డిస్ప్యూట్ ఉండవచ్చు, ఆయనకు తప్పనిసరిగా ప్రొటెక్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కాని ఈరోజు గ్రామాల్లో చూస్తే, ఒక లెటర్ ప్యాడ్ వేసుకుని తిరుగుతున్న ఎందుకు పనికి రాని చిన్నచిన్న నాయకులకు ముగ్గురు, నలుగురు గన్‌మెన్లు ఇచ్చే కల్చర్ వచ్చింది. ఇదెక్కడి కల్చరండీ? ఈ కల్చర్ ఎక్కడి నుంచి వచ్చింది. ఈ విధమైన చెడు కల్చర్‌ను మాన్పించడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి అప్పీలు చేస్తున్నాను.

మరొక విషయమేమంటే ఈరోజు సామాన్యులు పోలీసు స్టేషన్‌కు వెళ్లే పరిస్థితులు లేవు. ప్రభుత్వానికి, హోం మినిస్టర్‌గారికి అప్పీల్ చేస్తున్నాను, How post poll violence will erupt? If somebody is not treated properly by police, it will turn into violence. కాబట్టి పోలీసు స్టేషన్లలో మహిళా రిసెప్షనిస్టును ఏర్పాటు చేసి, ఒక పిఆర్ఓ సిస్టంను రూపొందించి, స్టేషన్‌కు వచ్చిన వాళ్లతో కాస్త మర్యాదగా, గౌరవంగా మాట్లాడి, సంప్రదించి సమస్య పరిష్కారానికి పూనుకుని వాయిలెన్స్‌ను తక్కువ చేసుకుంటూ పోవాలి. అధ్యక్షా, మీద్వారా ఈ హౌస్‌లో ఉన్న గౌరవ సభ్యులందరికీ అప్పీల్ చేస్తున్నాను, మనమంతా కలిసి పోస్ట్‌పోల్ వాయిలెన్స్‌ను క్లోజ్ చేద్దాం . అసెంబ్లీ ఎలక్షన్స్ అయిపోయాయి, గెలిచిన పార్టీలు ఇక్కడికి వచ్చాయి, పొద్దున ఇక్కడికి వచ్చినప్పటినుంచీ అసెంబ్లీలో మనం కొట్లాడుకుంటూనే ఉంటాం కాబట్టి ఇక మన కార్యకర్తలు అక్కడ కొట్లాడుకోవలసిన అవసరం లేదు. కాబట్టి ఈ విషయంలో అందరమూ కలసి ఒక మంచి మెస్సేజ్‌ను ఇవ్వాలని

మీద్వారా కోరుతూ, నాకు ఈ అకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటాను.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి(పుంగనూరు)ః అధ్యక్షా, ఈ సభలో మొదటిసారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాకముందే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన కక్ష సాధింపు చర్యలు, దౌర్జన్యాలు మొదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 68 కేసులు ఇప్పటి వరకు రికార్డు అయ్యాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మా నాయకులు మత కక్షలు లేకుండా, శాంతి భద్రలకు భంగం వాటిల్లకుండా పరిపాలించారు. కాని ఈరోజు కడప జిల్లాలో మాజీ మంత్రివర్యులు రామసుబ్బారెడ్డికి రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. ఆయన ప్రత్యర్థులు పబ్లిక్‌గానే సుబ్బారెడ్డి కుటుంబాన్ని అంతం చేస్తామని మాట్లాడుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి ఆలోచించాలి. ఈరోజు రామసుబ్బారెడ్డికి రక్షణ లేదు, కల్పించండని అడుగుతుంటే పట్టించుకోకుండా, అదే చిత్తూరు జిల్లాలో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన అభ్యర్థి, రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఒక హత్య కేసులో ముద్దాయిగా ఉన్న వ్యక్తికి గన్‌మెన్లను ఇస్తున్నారు.

ఉ.10.20

మాజీ మంత్రులకు గన్‌మెన్‌లను విత్‌డ్రా చేస్తూ ఉంటే, తెలుగుదేశం నాయకుల పైన ఒక పథకం ప్రకారం ఈ కార్యక్రమాలు చేస్తున్నారనే అనుమానం ఉంది. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు కొన్ని లెటర్స్ వ్రాశారు. వాటిని ఈ సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. దీనికి రిలేటెడ్ సర్.

(అంతరాయం)

MR.SPEAKER: You please speak on the subject so that it will be useful to the Government if you can pass on to the Government through me. But, don't try to read out the past incidents.

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిః డియర్ శ్రీ రంగయ్య నాయుడు......

**(INTERRUPTIONS)**

గౌరవ సభాపతిః నాకు పంపించండి. కొత్త సభలో మీరు మొదటిసారి మాట్లాడుతున్నారు. గతంలో జరిగిన దానిని మాట్లాడడానికి అవకాశం ఇవ్వరు. ఎన్నికలు జరిగిన తరువాత ఇష్యూస్‌పై మాట్లాడండి. గతంలో జరిగిన లెటర్స్ చదవడానికి పర్మిషన్ లేదు. You cannot read out the past incidents. ఇన్ఫర్మేషన్ ఉంటే పాస్ ఆన్ చేయండి. మీరు వినండి. సభకు యూజ్‌ఫుల్ ఉంటే పంపించండి. So that I can pass on to the Government.

(అంతరాయం)

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిః ఎమ్.పి.గా ఆయన పదహారు మందికి లెటర్స్ వ్రాశారు. పరిస్థితులు చూస్తే నాకు భయం వేస్తుంది సర్. నాకు అవకాశం కల్పించండి.

గౌరవ సభాపతిః కొత్త సభలో మీరు మొదటి సారి మాట్లాడుతున్నారు. ఎన్నికలపై జరిగిన దానిని సభ దృష్టికి తీసుకురండి. మీ దగ్గర సమాచారం ఉంటే పంపించండి. ఎన్నికల తరువాత జరిగిన ఇష్యూస్ గురించి చెప్పండి. You are not supposed to go into the past incidents. దానిలో ఏముందో చూసి పంపిస్తాను. You are not permitted to read the past incidents. మీరు సలహా ఇవ్వండి. You have been given an opportunity to speak only on the post-election incidents.

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిః గతం గురించి ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆ రోజు ముఖ్యమంత్రిగారు వాళ్లకు కొన్ని లైసెన్సులు ఇవ్వమని అన్నారు. ఈ రోజు...........

( అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః He is quoting the incidents related to fifteen and twenty years. 11వ తేది కంటే ముందు జరిగిన విషయాలు మాట్లాడడానికి మీరు మాకు పర్మిషన్ ఇవ్వలేదు. ఎలక్షన్ జరిగిన తరువాత విషయాలు ఉంటే మాట్లాడమనండి. He should not be permitted to quote the past incidents. దాని గురించి ఈ రోజు సభకు తీసుకురావడంలో గల ఔచిత్యం ఏమిటో ఆలోచన చేయండి. ఎన్నికల తరువాత జరిగిన విషయాలు మాట్లాడండి.

శ్రీ హెచ్.అప్పయ్యదొర(టెక్కలి)ః అధ్యక్షా Point of Order. That this Legislation pass various legislations wherein they clearly state that the suspicion however great it might be, however grave it might be, it should not be allowed. మేము అనుమానిస్తున్నాము. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత తమ పైన దాడులు జరుగుతాయనే అనుమానం కలుగుతున్నదనే విధంగా My friends are very clearly stated regarding this on the Floor of this august House.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

I am not yielding. Please allow me to speak.

గౌరవ సభాపతిః మీరు చెప్పండి. యు అడ్రెస్ ది ఛెయిర్.

SRI H. APPAYYA DORA: My Point of Order is that any allegation against any political party or against somebody simply on suspicion should not be allowed. If they have any grievance, let them put before this House.

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిః ముఖ్యమంత్రిగారిని అర్థం చేసుకోమని అంటున్నాను. వేరే ఉద్దేశ్యంతో మాట్లాడడం లేదు. గడచిన కాలంలో చాలామంది ముఖ్యమంత్రులను చూశాను. అందరికి కూడా పోలీస్ సెక్యూరిటీ ఉంది. ఈ రోజు ప్రయివేట్ గన్‌మెన్‌లను చూశాము. దయచేసి ఈ సంస్కృతిని విడనాడి ఈ

రాష్ట్రంలో అందరిని సమానంగా చూసి మా అందరి రక్షణ చూడాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రామసుబ్బారెడ్డిగారికి, వారి కుటుంబసభ్యులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ఉంది. ఇప్పటి వరకు వారికి రక్షణ ఉండేది. ఇప్పుడు గన్‌మెన్‌లను తొలగిస్తున్నారు. వారికి రక్షణ కల్పించాలని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి. నారాయణ రెడ్డి(అనంతపురం)ః అధ్యక్షా, ఎలక్షన్ అయిన తరువాత అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గంలో ఒక మనిషిని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వ్యక్తులు హత్య చేసిన తరువాత తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ గ్రామానికి వెళ్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉన్న సమయంలో వారిని రెచ్చగొట్టి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వారి పైన ఈ హత్యను రుద్దాలని ప్రయత్నం చేసి, పట్టపగలు గ్రామంలో పర్వతరెడ్డిని గొడ్డళ్లతో, కొడవళ్లతో నరికారు. ఈ రోజు ఆయన బెంగుళూరులో చనిపోయే పరిస్థితిలో ఉన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ యొక్క దౌర్జన్యమా? లేక తెలుగుదేశం పార్టీ నాయకుల దౌర్జన్యమా? ఆ విషయమై కేశవ్‌గారు కూడా మాట్లాడిన సందర్భంగా ఆ ఇన్‌స్పెక్టర్‌ను కాని, హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయడానికి కాని, డిస్మిస్ చేయడానికి కాని కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదు. ఏ అధికారి అయినా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించే పరిస్థితిలో లేదు, లేదు.
ఉ.10.30

ఆ విధమైనటువంటి ప్రపోజల్స్ పెట్టకుండా, కార్యక్రమాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ప్రజలందరినీ నమ్మించడానికి ప్రయత్నం చేస్తే మాత్రం అది మంచిది కాదు. తెలుగుదేశం పార్టీలో వున్న నాయకులు గ్రామాలకు వెళ్లి ఇంకా శవం వుండగానే, ఇంకొన్ని శవాలు రావాలి, ఇవి కాంగ్రెస్ పార్టీ వారివి అనేటటువంటి ప్రచారం చేసినప్పుడు, పోలీసువారు వున్నప్పుడే ఈవిధంగా నరుక్కున్నారంటే ప్రీవియస్ ఇన్‌స్ట్రక్షన్స్ ఏవిధంగా వున్నాయో ఈసభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదైనా ప్రాణం పోతుందనేటప్పుడు, రక్షించమనే విషయంలో, హాస్పిటల్‌లో సహాయం చేయమనే విషయంలో కాంగ్రెస్ పార్టీలో గత 11వ శాసనసభలో ఎన్నో ఉత్తరాలు కాంగ్రెస్ పార్టీవారు వ్రాసి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే ఎవరికైనా ప్రాణాలతో రక్షించిన పరిస్థితి వుందా అనేటటువంటిది మీదృష్టికి తీసుకువస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు, ఆ పార్టీ వారు ఎవరైనా, ఏదైనా వ్యాధితో బాధపడుతూ బైపాస్ సర్జరీకి సహాయం కావాలని వెళ్లి అడిగినప్పుడు ఏ ఒక్కరికైనా సహాయం చేసిన పాపాన పోలేదు. కాంగ్రెస్ పార్టీవారికి ధనసంబంధమైన సహాయం చేసేటటువంటి బాధ్యత లేనప్పుడు ప్రాణాలు తీయాలనే ఉద్దేశ్యంతోనే వాళ్లు ఈవిధమైనటువంటి వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏ ఒక్క నాయకుడైనా హత్యా రాజకీయాలకు పాల్పడినప్పుడు ముఖ్యమంత్రిగారు తప్పకుండా శిక్షించడానికి గాని, న్యాయమైన పరిపాలన చేయడానికి గాని ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటారనేది తెలుగుదేశం పార్టీ నాయకుల దృష్టికి తీసుకువస్తున్నాను. చికిత్సకై వచ్చినటువంటి నలుగురిలో ఇద్దరిని పొట్టనబెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గములో దీనికి సంబంధించినటువంటి ప్రతి ఒక్కరినీ శిక్షించడమే కాకుండా, అధికారులను ముఖ్యంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గ్రామంలో వున్నప్పుడే ఈ విధంగా జరిగినందున, అతనిని డిస్మిస్ చేయడానికి ఏవిధమైనటువంటి ఆధారాలు వున్నాయో తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పనిష్ చేయవలసిందని కోరుతున్నాను. ఈ విధమైనటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేసినప్పుడు సరైన పాలన అందించడానికి వీలవుతుంది. కాంగ్రెస్ పార్టీని నిందించడానికి దయచేసి ప్రయత్నం చేయకండి. ఎవరైనప్పటికీ కూడా ధర్మమైన పాలన అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయండి. గత ప్రభుత్వ పాలనలో ప్రాణి ఆరోగ్యరీత్యా సహాయం చేయమని అడిగినప్పుడు ఏ ఒక్క దానికీ సహాయం

చెయ్యలేదు. ఏవిధంగా ఎవరూ కూడా లబ్ది పొందలేదు. కావాలంటే మీరు రికార్డ్స్‌ను పరిశీలించండి. కాంగ్రెస్ పార్టీలో వున్నటువంటి వారిని, లేనటువంటి వారిని చంపడం, వారిపై దౌర్జన్యం చేయడం వంటి కార్యక్రమాలను మార్చుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.SPEAKER: Keshav, he has not mentioned your name. Please take your seat. I have called Narendera Kumar.

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, నారాయణ రెడ్డిగారు ప్రత్యేకంగా ఉరవకొండ నియోజకవర్గమును ఉదహరిస్తూ మాట్లాడారు. ఆ విషయమునకు సంబంధించి మాట్లాడడానికి నాకు కూడా అవకాశం ఇవ్వండి. Being an M.L.A. of the Constituency, I would like to set the records straight.

మిస్టర్ స్పీకర్ ః ఏమి చెబుతారు? మీరు ఇదివరకే మాట్లాడారు. జరిగిన ప్రతి ఒక్క సంఘటన చెబుతూ వచ్చారు. మీ నియోజకవర్గము గురించి చెప్పారు. పక్క నియోజకవర్గము గురించి చెప్పారు. ఎక్కడ సంఘటనలు జరిగితే వాటి గురించి చెప్పారు. ప్రతి ఒక్క విషయానికి మీరు కౌంటర్ చేస్తానంటే ఎట్లా? I have called Narendra Kumar. Keshav, please take your seat. మీ పార్టీ వారిని మాట్లాడనివ్వండి. కేశవగారు, దయచేసి కూర్చోండి. నేను ఎవరి పేరు పిలిస్తే వారికి అవకాశం ఇస్తామండి.

SRI P.KESHAV: He has taken out my name without giving prior notice.

MR.SPEAKER: I have called Narendra Kumar. Please let him allow to speak.

SRI P.KESHAV: He has referred my name without taking your permission and also without giving prior notice. సభ్యుడు నా పేరు చెబితే తగిన వివరణ ఇచ్చుకోడానికి నాకు తగిన అవకాశం ఇవ్వండి. నేను వివరణ ఇవ్వకపోతే ఎలా అధ్యక్షా? వారు స్పెసిఫిక్‌గా నాపేరు మెన్షన్ చేశారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః ఆయన సమక్షంలో జరిగిందని చెబుతున్నారు కాబట్టి ఆయనకు అవకాశం ఇవ్వండి.

(INTERRUPTIONS)

MR.SPEAKER: He has not mentioned your name. This is not the way. I have called Narendra Kumar. Narendra Kumar, please do not waste your time. Narendra Kumar I have called you.

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, మిమ్ములను బాధపెట్టడం నాకు ఇష్టం లేదు. But he has referred my name. నన్ను మాట్లాడవద్దు అంటే ఈ శాసన సభలో మొత్తం మాట్లాడకుండా కూర్చుంటాను.

MR.SPEAKER: After Narendra Kumar, I will give you chance. I will call you Keshav. Please take your seat.

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) : స్పీకర్ సర్, ఇక్కడ ఇంతకు ముందు ఎంతో మంది సభ్యులు మాట్లాడారు. గౌరవ హోం మినిష్టరు గారిని ఒక విషయంలో క్లారిటీ ఇవ్వాలని నేను కోరడం జరిగింది. ఎన్నికలు అయిన తరువాత జరిగిన సంఘటనల సందర్భంగా ఈ చర్చ జరుగుతుంది. దీనిలో ఒక్క ప్రతిపక్ష పార్టీనే గాక, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వివిధ సంఘటనలు కాని, వివిధ వ్యక్తుల మీద వ్యక్తిగత దాడి, వివిధ సంఘటనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఎక్కడ అయితే అన్యాయం జరిగిందో, ఆ అన్యాయాన్ని సరిచేయమని మేము ఈ సంఘటనలు చెప్పడం జరిగింది. ఎందుకంటే ఎన్నికలలో ఒక పార్టీ అధికారంలోకి రావచ్చు, ఇంకొక పార్టీ అధికారంలోకి రాకపోవచ్చు గాని ప్రభుత్వ యంత్రాగం అనేది నిరంతరం పనిచేస్తుంది. ఇందాక సీనియర్ శాసనసభ్యులు శ్రీ కె. రోశయ్యగారు రన్నింగ్ కామెంటరీ మానుకోవాలని చెప్పారు. గతంలో కూడా ఇదే సభలో ఎన్నోసార్లు చర్చ జరిగింది. గౌరవ మంత్రులు కూడా రన్నింగ్ కామెంటరీ మానుకోవాలని,సభా సంప్రదాయాలు సక్రమంగా జరిగే విధంగా సహకరించాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఈనాడు వివిధ సంఘటనలు చెప్పిన తరువాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఒక స్పష్టతకు రావలసిన అవసరమున్నది. అధికార యంత్రాగం ఒక స్పష్టతతో పనిచేయవలసిన అవసరమున్నది. గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు చెప్పిన సంఘటన కావచ్చు. అలాగే ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ప్రమాణం చేసేటప్పుడు ఆయన అక్కడ వున్న వేదిక మీద వున్న వ్యక్తులను సరిదిద్దుకోడానికే చాలా కష్టపడవలసి వచ్చింది. అదే విధంగా నేను సింబాలిక్ ఇన్సిడెంట్స్ గురించి చెబుతున్నాను. వేరే ఉద్దేశ్యంతో నేను చెప్పడం లేదు. మంత్రిగారు నేను చెప్పేది వినండి. రైతు మెత్తనైతే గుర్రం నాలుగు కాళ్లమీద పరిగెడుతుందని చెబుతారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, I thank the Honourable Member. నేను చాలా మెత్తటివాడినని సర్టిఫికేట్ ఇచ్చినందుకు చాలా థాంక్స్.

ఉ. 10.40

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): అధ్యక్షా, కొంతమంది చూడడానికి చాలా మెత్తగా కనిపించవచ్చు, కాని చాలా ప్రమాదకరంగా ఉంటారు.

శ్రీ డి. నిరేంద్ర కుమార్: అధ్యక్షా, నేను కోరేదేమిటంటే, అధికారులు ఎప్పుడూ ఉంటారు. వారు శాశ్వతంగా ఉంటారు. ప్రభుత్వాలు మారినప్పుడు ప్రభుత్వ విధానాలు మారుతూ ఉంటాయి. ఇందాక కొంతమంది గారవ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం యొక్క విధానాలు మారినా, అధికారులు మారలేదన్నారు. అది చాలా పొరపాటు. ఎందుకంటే, ఇందాక ఈ ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నక్సలైట్ల పట్ల ఈ రాష్ట్రంలో ఒక విధానాన్ని అవలంభించారని ఇచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత నిక్సలైట్ల పట్ల , వారి విధానాలను వారు తీసుకున్నారు. దానికి అనుగుణంగానే వారి యొక్క విధానాలు క్రింది స్థాయిలో అమలు కాబడి ఆఫీసర్స్‌ని అందరినీ వెనక్కి పిలిపించారు. కాబట్టి ప్రభుత్వ ఆలోచనలు కాని, విధానాలు కాని ఎవరైతే అధికారంలో ఉంటారో అవి చివరి వరకు వెళ్తాయని మనం అర్థం చేసుకోవలసి ఉంది. పోలీస్ అధికారులపై, పోలీస్ యంత్రాంగంపై ఒక స్పష్టత తీసుకురావలసిన అవసరం ఉందని నేను హోమ్ మినిస్టరు గారిని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే ప్రభుతం అనేది ట్రాన్సిషన్ పిరియడ్‌లో ఉంది. ఏమి చేస్తే ఏమవుతుంది? మనం గట్టిగా చర్యలు తీసుకుంటే ఏవిధమైన పరిస్థితులు ఉంటాయి, చర్యలు తీసుకొని ముందుకు వెళ్తే ఆదరిస్తారా లేదా అనే ఒక ఆలోచన పోలీస్ యంత్రాంగంలో ఉంది. కనుక వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని

గుర్తుచేస్తున్నాను. ఇందాక కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ, అధికారులు అదే క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఆ ఆఫీసర్లే ఉనానరని చెప్పారు, నేను అడిగేదేమిటంటే, ఈ వేదిక మీద మీరు హామి ఇవ్వగలరా? రాష్ట్రంలో పెద్దఎత్తున బదిలీలు ఉంటాయని పేపర్లలో కూడా వస్తున్నాయి. కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ, తెలుగుదేశంలో ప్రభుత్వంలో ఎవరైతే అధికారులు ఉన్నారో వారినే కొనసాగించామన్నారు, ఈనాడు జరుగుతున్నటువంటి హింసలకు మేము ఎంతవరకు బాధ్యులమని నేను అడుగుతున్నాను. ఎవరైతే అధికారులు ఉన్నారో, వారిని అలాగే కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటారా? అని నేను అడుగుతున్నాను.

(అంతారయం)

MR. SPEAKER: Narendra Garu, ....

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, మాజీ శాసనసభ్యులు కానివ్వండి, మంత్రులు కానివ్వండి ఎవరికైతే స్థానికంగా ఫ్యాక్షనిజం వల్ల కాని నక్సలైట్ల వల్ల కాని ఎవరికైతే ముప్పు ఉంటుందో, ప్రాణభయం ఉంటుందో కేవలం అటువంటి వారికి, ప్రజాప్రతినిధులకు, ఎం.ఎల్.ఏలకు కూడా రక్షణ కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను. ఎదుకంటే, గతంలో మనం ఎన్నో సంఘటనలు చూసాము. కాబట్టి ఎవరికైతే నక్సలైట్ల వల్ల ఇబ్బంది కలుగుతుందో, వారికి వారి వారి స్థాయిలను బట్టి , వారి ఏ పార్టీ వారైనా సరే పూర్తి రక్షణ కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలోని సంఘటనలకు వెళ్లకూడదని ఇందాక చెప్పారు. కాబట్టి అంశం ఏదైనా సరే, పూర్తి విచారణ జరిపే బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. రంగా హత్యపైన కానివ్వండి, గాదె లింగప్ప గారి హత్య కానివ్వండి, ఏ అంశమైనా సరే విచారణ జరిపించే హక్కు ప్రభుత్వానికి ఉంది. కాబట్టి తెలుగుదేశం పార్టీ నుండి మేము కోరేదేమిటంటే, అంశం ఏదైనా సరే, సంఘటన ఏదైనా సరే పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Please conclude.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, మొన్న మెదక్ జిల్లాలో అదే విధంగా గుంటూరు జిల్లాలోని మల్లాది గ్రామంలో దళితులు వారి జీవనం కోసం మేళం వాయించుకోడానికి వెళ్తే, స్థానికంగా ఉన్నటువంటి కొంతమంది, తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారని వారి మీద దాడులు చేస్తే, వాళ్లందరూ ఆస్పత్రిలో చావబ్రతుకుల్లో ఉన్నారు. కాబట్టి ఎవరైతే ఈ దాడులకు పాల్పడ్డారో వారి మీద తగు చర్యలు తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తూ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చెప్పి శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మీకు ఇబ్బంది కలిగించే ఉద్దేశ్యంతో నేను లేను. మా ఆవేదన వ్యక్తపరచుకోవాలనే ఉద్దేశ్యంతో నేను మట్లాడుతున్నాను. మిత్రులు ప్రతిపక్షసభ్యులు శ్రీ నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ఉరవకొండ గ్రామంలోకి కేశవ్ గారు వెళ్లినతరువాత .............

Mr. SPEAKER: Keshav, please be specific.

(అధికారపక్ష సభ్యులు లేచి రూలింగ్ పార్టీ, రూలింగ్ పార్టీ అని కేకలు వేశారు )

క్షమించాలి, అలవాటు మారలేదు. అయితే, నేను ఒకసారి రికార్డ్ సెట్‌రైట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది కాబట్టి ఆ గ్రామంలో జరిగిన సంఘటనను రెండు నిమిషాలలో మీ ముందు ఉంచుతాను. శాసనసభ తొలిసమావేశం రోజు నేను ఇంకా ప్రమాణస్వీకారం చేయకముందు నా సెల్‌ఫోన్‌కి ఒక కాల్ వచ్చింది, సభలో నుండి నేను బయటకు వెళ్లి మాట్లాడాను. ఎర్రాస్వామి అనే వ్యక్తి హత్యకు గురయ్యాడని సమాచారం అందింది. అప్పుడు ఏమి చెయ్యాలో తెలియక, ప్రమాణస్వీకారం చేసి ఆ సాయంత్రం నేను బయలుదేరి వెళ్లాను. ఆ గ్రామంలో ఎప్పుడూ కూడా చంపుకున్న సంఘటనలు లేవు. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు గట్టిగా ఉన్నటువంటి గ్రామం అది. సాయంత్రం వేళ ప్రతాప రెడ్డి, రామకృష్ణా రెడ్డి వచ్చి రా మామా మాట్లాడుకుందాం అంటే, ఏమి మాట్లాడుదాం అంటే ఎర్రస్వామి హత్యకు గురయ్యాడన్నారు. ఆ హత్యను స్వయంగా తన కుమార్తె చూచిపంచదని, అతనిని దూరంగా తీసుకెళ్లి పాసవికంగా గొంతు కోసి ఏటిలో పూడ్చిబెట్టారు. మరుసటి రోజు అతను కనిపించకుండా పోయేసరికి వందలాది ఊరి ప్రజల సమక్షంలో అతనిని వెలికి తీయడం జరిగింది. ఈ సంఘటన విషయంలో నేను ఇంతవరకు ఎవరి జోలికి వెళ్లలేదు. ఆ బాధితులను పరామర్శించడానికి గ్రామానికి వెళ్లాను. నారాయణ రెడ్డి గారు నేను వెళ్లినతరువాత జరిగిందని చెబుతున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, వంద మంది సమక్షంలో, ఇరవై మంది పోలీసుల సమక్షంలో నేను ప్రజలను రెచ్చగొట్టలేదు. స్పష్టంగా జరిగిన వాస్తవాలను సభ దృష్టికి తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI V. VASANTHA KUMAR(Ungutur): I thank ....... దయచేసి అర్థం చేసుకోమనండి. How the ..... నా తోటి శాసనసభ్యులు ప్రతిపక్షంలో ఉన్నారు. వారు ఏ రకమైన సైట్‌లో ఉన్నారంటే అధికారంలో ఉండేటువంటి వారిని ప్రతిపక్షంలోను, ప్రతిపక్షంలో ఉండేటువంటి వారిని అధికార పక్షంలో ఉన్నట్లుగా వారు అనుకుంటున్నారు.

(అంతరాయం)

దయచేసి వినమనండి. I am coming to the point. పరిటాల రవి గారి అరాచకం, పోలీసుల మొండితనం, కాంగ్రెస్ ఏజెంట్లపై కాల్పులు. ఎలక్షన్ జరుగుతూ ఉంటే, పోలింగ్ బూత్ నుండి కాంగ్రెస్ పార్టీ యొక్క ఏజెంటును దౌర్జన్యంగా బయటకు తీసుకొచ్చి దూరంగా తీసుకెళ్లి కాల్పులు జరిపారని మన తోటి శాసనసభ్యులు చెప్పారు.

ఉ.10.50

దయచేసి వినండి. '' మొగుడిని కొట్టి మొగసాలకెక్కినట్లు'' '' దెయ్యాలు వేదాలు వల్లించినట్లు'' తెలుగుదేశం పార్టీ వారు చేసే అరాచకాలు చేస్తూ, అధికార పక్షం మీద నెపం వెయ్యడానికి దయచేసి ప్రయత్నం చెయ్యకండి. స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. I am making maiden speech. Let the opposition members not interfere with my speech. Let decorum be maintained. ఎం త వరకూ అంటే గత 9 సంవత్సరాలుగా అధికారులను .....

( ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్‌ః వసంత కుమార్ గారూ నా వైపు చూసి మాట్లాడండి.

శ్రీ వి. వసంత కుమార్‌ః స్పీకర్ సర్, ఎవరయితే వ్యక్తి కంప్లయింట్ ఇచ్చారో, పోలింగ్ బూత్ నుంచి ఏజెంట్‌ను లాక్కుని వెళ్లి ....

(ఇంటరప్షన్స్)

please instruct them not to interfere with my maiden speech.

మిస్టర్ స్పీకర్‌ః చెప్పండి.

శ్రీ వి. వసంత కుమార్‌ః బాధితుడు చెప్పే వరకూ తెలీదు. బాధితుడు ఏం చెప్పాడంటే, రాత్రి ఆయనను విడుదల చేశామని అధికారులు చెప్పినా కూడా వెళ్లను అని పరిటాల భీష్మించుకుని కూర్చున్నారట. ఎంత అన్యాయమంటే, పోలీసులు బ్రతిమిలాడడంతో బయటకు వెళ్లారట.

(ఇంటరప్షన్స్)

కోస్తా ఆంధ్ర ప్రాంతంలో Kakinada is supposed to be the most peaceful place. ప్రజలు అక్కడ చాలా పీస్‌ఫుల్ లివింగ్‌ను నమ్ముకుంటున్నారు. అటువంటి కాకినాడలో ఎలక్షన్స్ అయిన మరునాడు ఆ ఎం.ఎల్.ఎ ఆధ్వర్యంలో దాడులు జరిగితే, ఆ నాడు ఈ ప్రతిపక్షమే ప్రభుత్వంలో ఉంది – అధికారులు వారి చెప్పుచేతలలో ఉన్నారు. అదే అధికారులు కొండబాబు మీద అప్పటి సిట్టింగ్ ఎం.ఎల్.ఎ మీద 18 కేసులు నమోదు చేశారు. అర్థం చేసుకోండి.అంటే అటువంటి రుబాబుతనం, రౌడీతనంతో, అటువంటి ప్రగాఢ నమ్మకంతో " మేము ఏం చేసినా చెల్లుతుంది, మమ్మల్ని అడ్డుకునే వారు ఎవరు, అధికారులు మా చెప్పు చేతలలో గల వారు"అనే రకంగా వ్యవహరిస్తూ వచ్చారు. నా నియోజక వర్గంలో మొన్న ఎలక్షన్స్ కౌంటింగ్ అయిన తరువాత నేను నా నియోజక వర్గంలో పర్యటిస్తున్నప్పుడు, నల్లజర్ల గ్రామంలో ఒక పెద్ద మనిషి నన్ను మధ్యాహ్న భోజనానికి పిలిచారు. ఆ పెద్దమనిషి ఉంటున్న

వీధిలోనే తెలుగు దేశం పార్టీ నాయకులు, ఆ తెలుగు దేశం పార్టీకి చెందిన సర్పంచ్, వారి నాయకులు ఉంటూ ఉన్నారు. ఆ పెద్ద మనిషి చేసిన తప్పు ఏమంటే " నూతనంగా ఎన్నికయిన ఎం.ఎల్.ఎ గారికి సుస్వాగతం" అని బ్యానర్ కట్టారు పబ్లిక్ ప్లేస్‌లో. దానిని చింపేసి, అతని ఇష్టం వచ్చిన విధంగా బ్యానర్ పెట్టారని, కర్రలు, బరిసెలతో ఆ పెద్దమనిషి మీద హత్యా ప్రయత్నం చేసేందుకు, ఆ పెద్ద మనిషి ఇంటి మీద పడ్డారు. నా సమక్షంలో జరిగింది. ఎస్.ఐ ఆ సమక్షంలో ఉన్నారు. వారి ఎదురుగానే జరిగితే, వెంటనే పోలీస్ కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. దాని మీద యాక్షన్ తీసుకునే నిమిత్తం పోలీసు ఉపక్రమిస్తే, ఒక ఉన్నతాధికారి ఇన్‌డైరెక్ట్‌గా, పసుపు చొక్కా తొడుకుని, అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం ఆశీస్సులు ఉన్న ఉన్నతాధికారి ఇన్‌స్ట్రక్షన్స్‌తో .....

MR. SPEAKER; Kindly limit.

శ్రీ వి. వసంత కుమార్‌ః వారి ఇన్‌స్ట్రక్షన్స్‌తో , నిందితులను బుక్ చెయ్యకపోగా I am talking only on the subject. I am giving notice. There is no immediate provocation and retaliation of this.

But, still this వీరి యొక్క ప్రాబల్యంతో ఆ ఉన్నతాధికారి అర్ధరాత్రి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి సంబంధిత ఎస్.ఐకి, ఇన్స్‌పెక్టర్స్‌కు ఆదేశాలిచ్చి, కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చెయ్యాలని చెబితే, రాత్రి 12 గంటలకు వెళ్లి అరెస్ట్ చేశారు. దయచేసి అలోచించాలి. అటువంటి క్రిమినల్స్‌కు ఆ ప్రభుత్వం వత్తాసు పలికింది.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ వి. వసంత కుమార్ః నందిగామలో అలనాడు ఈ తెలుగుదేశం ప్రభుత్వం పవర్‌లో ఉండగా గందరగోళ పరిస్థితి ఉంది. వారి ఇష్టారాజ్యంగా పరిపాలన చేస్తూ, ఈ నాటికీ అదే రకంగా ఉంది. మొన్న ముమ్మడివరం అసెంబ్లీ పరిధిలో పల్లం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తారని తెలుగు దేశం పార్టీ నాయకులు 300 మంది ఫిషర్‌మెన్‌ని ఆ గ్రామం నుంచి తరిమి కొట్టి అక్కడ ఏకపక్షంగా రిగ్గింగ్ చేసుకోవడం జరిగింది. ఈ నాటికి కూడా ఆ ఫిషర్‌మెన్‌ని ఆ గ్రామంలోకి తిరిగి రానిచ్చే పరిస్థితి లేదు. దయచేసి ఆలోచించాలి. పోయిన ఎన్నికలలో వారు గ్లోబల్స్ ప్రచారానికి చాలా ........

MR. SPEAKER: The issue is post-poll one. Please conclude.

శ్రీ వి. వసంత కుమార్ః ఎస్. పాయింట్‌కు వస్తున్నాను. గ్లోబల్ ప్రచారాన్ని ఎంత వరకూ చెయ్యగలిగారంటే, ఎలక్షన్ టైంలో ఏ నోట విన్నా కుడా ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్స్‌లో ఏ బటన్ నొక్కినా కూడా సైకిల్ గుర్తుకే పడుతుందని వచ్చింది. ఇదెంత తీవ్రమయినదంటే, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కూడా దానికి రియాక్ట్ అయి, డెలికేట్‌గా, సీరియెస్‌గా తీసుకోబట్టి న్యాయం జరిగింది. ప్రజలకు మేము చెప్పుకున్నాం కనుక సరిపోయింది. ఏ బటన్ నొక్కినా సైకిల్‌కే వోటు పడుతుందని వచ్చింది.

MR. SPEAKER: You are making maiden speech. Please conclude.

శ్రీ వి. వసంత కుమార్ః మెయిడెన్ ఇన్ స్పీచ్ కనుకే కంగారు ఉంటుంది. దయచేసి క్షమించాలి. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎన్ని రకాలుగానో చాలా జరిగాయి. ఈ ఎలక్షన్స్‌కి ముందు లోకల్ బాడీస్ ఎలక్షన్స్‌లో దాదాపుగా 27 మంది కాంగ్రెస్ కార్యకర్తలను హత్య చేశారు తెలుగు దేశం పార్టీ వారు. ఆ నాడు లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌లో, ఐ ్రఝు ట్జుఛీజీఃజ ఎ. వెంకయ్య, ముదిగొండ, ఖమ్మం, ఎల్లమంద అనే వ్యక్తి సీరియస్‌గా ఇన్‌జ్యూర్డ్. జి. బాలకృష్ణయ్య, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, డిసీజ్డ్ పీపుల్. మాదాసు వీరన్న – తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి, కె. సోలి నాయుడు, ఎచ్చెర్ల, శ్రీకాకుళం, పుల్లారెడ్డి –అనంతపూర్‌లో కావేటి సముద్రం .......

మిస్టర్ స్పీకర్ః ఆ లిస్ట్‌ను మీరు మినిస్టర్‌గారికి పంపండి. ప్లీజ్ కంక్లూడ్. ధన్యవాదాలు చెప్పి కూర్చోండి. You can send the material to the minister.

శ్రీ వి. వసంత కుమార్ః ఎంత వరకూ పోయిందంటే, వారి ప్రభుత్వంలో ఎస్.టిల మీద నేరాలు నమోదు చెయ్యవద్దు, దానికి ముందుగా పర్మిషన్ తీసుకోవాలి అని ఎస్.పి హుకుం. ఎస్.సి, ఎస్.టి ల మీద అట్రాసిటీస్ ఉంటే, పోలీసు కంప్లయింట్ చేస్తే సూమోటోగా బుక్ చెయ్యడానికి వీలు లేదు పర్మిషన్ లేకుండా అని ఉంది. ఎంత అన్యాయం?

మిస్టర్ స్పీక ర్ః థాంక్యూ వెరీమచ్. కంక్లూడ్ చెయ్యండి. మీ వద్ద ఇన్ఫర్మేషన్ చాలా ఉంది. గవర్నమెంట్‌కు పంపండి. ప్లీజ్ కంక్లూడ్. ప్లీజ్ సిట్‌డౌన్.

ఉ.11.00

శ్రీ వి. వసంతకుమార్:-ఈ రోజున వీళ్లు చెబుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను చెబుతున్నాను. మీరు కూర్చోండి ప్లీజ్.

శ్రీ వి. వసంతకుమార్:-పోయిన అసెంబ్లీ ఎన్నికలలో ఈనాటి మన ముఖ్యమంత్రి గారి మీద 30 తప్పుడు కేసులు బనాయించారు. వాల్ పోస్టర్స్ అంటించారని, పోలింగ్ బూత్‌లలో ఇంక్ పోసారని ఇంకా ఎంత అన్యాయం చేశారంటే ---

మిస్టర్ స్పీకర్:- థాంక్యూ. ఇక మీరు కూర్చోండి. Adinarayana Reddy.

(Interruptions)

MR. SPEAKER:Vasantha Kumar, please conclude now.

శ్రీ వి. వసంతకుమార్:- This is my last point. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారు యాంటీ కరప్షన్ బ్యూరో వారు ఎంతో మంది పోలీసు అధికారుల మీద, ఇతర అధికారుల మీద గత ప్రభుత్వానికి రిపోర్ట్స్ ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టులు అన్నీ కూడా వాళ్లు డెలిబరేట్‌గా సప్రెస్ చేసి, ఆ రిపోర్టులను అడ్డం పెట్టుకుని అధికారులను బెదిరించి----

MR. SPEAKER: I called Adinarayana Reddy

(అంతరాయం)

శ్రీ సిహెచ్. ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు):- అధ్యక్షా,

MR. SPEAKER: Please resume your seat. .మీరు సబ్జెక్ట్ పైనే మాట్లాడుతున్నారు కాని వసంత్ కుమార్ గారు కూర్చోండి. మీరు పేపర్స్ అన్నీ ఆర్డర్‌లో పెట్టుకోండి. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ వి. వసంత కుమార్:- వాటిని అడ్డం పెట్టుకుని ఈనాటికి కూడా జిల్లా స్థాయి అధికారులను కాని, రేంజ్ స్థాయి అధికారులను కాని ప్రభుత్వం ఒక్కరిని కూడా ఇంతవరకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరగలేదు. నిన్నా, మొన్నటివరకు మీరు వారి మీద రిపోర్టులన్ని దృష్టిలో పెట్టుకుని వారిని బ్లాక్‌మెయిల్ చేస్తు ఈ అధికారులతో పబ్బం గడుపుకోవడం జరిగింది. ఈనాటికీ అదే అధికారులు అదే పోస్టులలో ఉన్నారు. మీ చెప్పుచేతలలో ఉన్న

వ్యక్తులు ప్రభుత్వం మారింది కాబట్టి మీ మాట వినడం లేదన్న ఆక్రోశంతో, ఉక్రోశంతో మా ప్రభుత్వాన్ని నిందిస్తున్నారే తప్ప ప్రతి పక్షం వారు ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకుంటే వారు చేసిన లోపాలు వారికే తెలుస్తాయి.

శ్రీ సిహెచ్. ఆదినారాయణ రెడ్డి:- అధ్యక్షా, అన్ని పార్టీల తరఫున ఏకగ్రీవంగా మీరు ఎన్నికైనందుకు మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. పోస్ట్ ఎలక్షన్స్ వయొలెన్స్‌లో భాగంగా 10.5.2004 నాడు రామసుబ్బారెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పటికీ - అప్పటికి ఇంకా కౌంటింగ్ జరగలేదు. జమ్మలమడుగులో నియోజక వర్గంలో మా కార్యకర్తలను కర్నూలు జిల్లాలో పసుపుల గ్రామంలో దారుణంగా హత్య చేసిన సంఘటన రామసుబ్బారెడ్డి గారికి తెలిసిన విషయమే. కాని వారు ఇక్కడ రామసుబ్బారెడ్డి గారి కుటుంబానికి ఏదో అవుతుందని, మేము ఏదో చేస్తామని వారి కుటుంబ సభ్యులకు ఎస్కార్ట్ ఉన్నప్పటికీ ఎస్కార్ట్ లేనట్లు నటించి అనవసరంగా ఏదో చెబుతున్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు క్లారిఫై చేశారు. కూర్చోండి.

శ్రీ సిహెచ్. ఆదినారాయణ రెడ్డి:- అధ్యక్షా, ఇదే సభలో ఆయన నేరస్థుడని చెప్పినప్పటికీ, హైకోర్టు తప్పు పట్టినప్పటికీ హత్య జరిగినా మంత్రిగా వారిని కొనసాగించారు. కారణం ఆయన మంత్రిగా ఉన్నప్పుడు జరిగింది. మీరే ఆలోచించండి. దానిపైన రామసుబ్బారెడ్డి గారికి సంబంధం ఉంది. ఆయన పైన కేసు పెట్టి అరెస్టు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- Please sit down. ఇంత సమాచారాన్ని ఎంతో డీటెయిల్డ్‌గా చర్చ చేయడం జరిగింది. Let the Hon. Home Minister reply.

శ్రీ జి. విజయ రామారావు:- అధ్యక్షా, వేరే వారికి చాలా మందికి అవకాశం ఇచ్చారు. మేము మా పార్టీ నుంచి ఒక్కరిమే మాట్లాడాము. మాకు అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER: I called Home Minister. Please resume your seat. I called Home Minister. I will come back to you again. మనం ఇంకా గవర్నర్ గారి ప్రసంగం పైన చర్చించాలి. కూర్చోండి.

(అంతరాయం)

ఆది నారాయణ రెడ్డి గారు ఇలా అయితే సభ ఆర్డర్‌లో ఉండదు. కూర్చోండి.

శ్రీ కె. జానా రెడ్డి:- అధ్యక్షా, వారికి కావలసిన అన్ని క్లారిఫికేషన్స్ కాని, సందేహాలు కాని తమరు సమయం ఇస్తే ఇక్కడ తెలియజేయడమో, లేక వారికి స్వయంగా నాకు కలసి ఇచ్చిన సందేహాలకు సమాధానం చెబుతాను. మీకు అక్కడ కలిగిన ఇబ్బందులను, లేదా ఏదైనా ఆరోపణ ఇస్తే తప్పకుండా నిష్పక్షపాతంగా అందరికీ న్యాయం చేకూర్చడానికి ప్రయత్నం చేస్తాను అని హామీ ఇస్తున్నాను. గవర్నమెంట్ తరఫున నా ఈ

జవాబు వినవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అసలే శాంతిభద్రతల సబ్జెక్ట్. కనీసం హౌస్‌లో శాంతి వహించడం మన అందరి బాధ్యత. మీ అందరి భద్రతకు ఏ మాత్రం ముప్పు వాటిల్లదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎలక్షన్స్ అయిన తరువాత జరిగిన సంఘటనలు ఎన్ని? ఆ సంఘటనలు ఒక పార్టీ పైన ఇంకో పార్టీ కక్ష సాధిస్తున్నదా? లేక అధికారంలో ఉన్నటువంటి వారు అధికారం వచ్చింది కదా అని ధీమాతో ఏమైనా వ్యవహరిస్తున్నారా అన్నది కొందరి సందేహం. లేక అధికారం కోల్పోయిన వారు ఫ్రస్ట్రేషన్‌తో దాడి చేస్తున్నారా? ఈ రెండు పక్కలా బాధలు, ఈ పరిస్థితులను సభకు తెలియజేయాలనుకుంటున్నాను. కేవలం ఎలక్షన్స్ తరువాత ఉన్నటువంటి సంఘటనలకే పరిమితం కావలసిన అవసరం ఉంది. అయినప్పటికీ మీరు మిగతా అన్ని విషయాలు తెలియజేసినా నేను ఎలక్షన్ తరువాత సంఘటనలకే పరిమితం అయ్యి తెలియజేస్తాను. కాని కొంచెం గుర్తు చేయడానికి మాత్రమే కొన్ని విషయాలు తరువాత చెబుతాను. ఎలక్షన్స్ తరువాత 14వ తేదీ నాడు ముఖ్యమంత్రి గారు ప్రమాణం స్వీకారం చేసిన తరువాత ఈ ప్రభుత్వం వచ్చిన 15 రోజులలో 31 వరకు సుమారు రెండవ తేదీ వరకు కేవలం అన్ని పార్టీలకు సంబంధించి 54 సంఘటనలు మాత్రమే జరిగాయి. దానిలో 26 సంఘటనలు – కేవలం అర్థం చేసుకోవడానికి మాత్రమే చెబుతున్నాను. ఒక పార్టీ మీద ఇంకో పార్టీకి తెలియజేసి నేను దాడి, ప్రతి దాడులుగా చేయదలచుకోలేదు. ప్రభుత్వం అందరి కొరకు ఉంది. ప్రభుత్వం అందరికీ రక్షణ కల్పించడంతోబాటు న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ కేవలం అర్థం చేసుకోవడానికి మాత్రమే తెలియజేస్తున్నాను. 26 సంఘటనలు తెలుగుదేశం కార్యకర్తలు ఇనీషియేట్ చేసినటువంటివి. 24 చోట్ల కాంగ్రెస్ పార్టీ, ఒక దగ్గర సిపిఐ, ఒక దగ్గర సిపిఎమ్, రెండు చోట్ల టి.ఆర్.ఎస్. 54 మాత్రమే మిగిలి ఉన్నాయి. అంటే శాంతిభద్రతల యొక్క పరిస్థితి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా ప్రశాంతంగా ఉంది. సంఘటనలు తగ్గు ముఖం పట్టాయి. గత కొంత కాలంగా వస్తున్న కక్షలు, లేక వారి యొక్క తీవ్రత ఎలక్షన్స్‌లో జరిగినటువంటి వారి ఇద్దరి మధ్య ఉన్న పరిస్థితులు, కొన్ని సంఘటనలు ఉండవచ్చు. కాని మొత్తం మీద శాంతంగా, ప్రశాంతంగా ఉంది అన్న విషయాన్ని మీకు తెలియజేస్తూ, ఈ జవాబు ఇవ్వడం జరిగింది..

ఉ.11.10

అంతకంటే ఎక్కువగా నేను పోదలచుకోలేదు. మొత్తం శాంతిభద్రతలను కాపాడడంలో యికముందు కూడా మనం చాలా సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చు. దీర్ఘకాలికంగా వున్న నక్సలైట్స్ సమస్య, దానికితోడు అప్పుడప్పుడు జరిగే క మ్యూనల్ రైట్స్, ఫ్యాక్షనిజం, ఇతర సమస్యలు, వీటన్నింటినీ పూర్తిగా అరికట్టి, పరిష్కరించి ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడవలసిన ఆవశ్యకత వుందనుకొని , మీరంతా లేవనెత్తిన ఎలక్షన్స్ తరువాత లా అండ్ ఆర్డర్ అనేదానితోపాటు వీటని కూడా కలిపి సభకు తెలియజేయడమైనది. ముఖ్యంగా నక్సలైట్స్ సమస్యను పరిష్కరించడం కోసం మేము చేపట్టినటువంటి చర్యలు, అందుకోసం జరుపుతున్న సంప్రదింపులు, వీటన్నింటిలోను మీ అందరి సహకారం కోరుతున్నాము. కొందరు సభ్యులు పేర్కొన్న విధంగా ఇంతకుముందు అనేక గ్రూప్స్, సంస్థలు, ఆలోచనాపరులు, అనుభవజ్ఞులు తెలియజేసినట్లుగా సంప్రదింపుల ద్వారా పరిష్కారం చేయడం కోసం మేము కొన్ని చర్యలు తీసుకొని,

నక్సలైట్స్‌ను ఫేజ్  చేయడమో, వారి సింపథైజర్స్‌ను పట్టుకొని బాధించడమో లేక , అణచివేత చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రాకుండా ఒక సామరస్య  వాతావరణాన్ని  నెలకొల్పి, చర్చలకు పరిస్థితులను సన్నాహం చేయాలనేది మా ఉద్దేశం .  చాలామంది తెలియజేసినట్లుగా , ఆవైపు ప్రయాణం చేస్తున్నాము.  ఈ సమస్య అప్పుడే పూర్తి కాలేదు.  దీనికి అవసరమైన రీతిలో సభ్యులందరు తమ సలహాలను , సూచనలను అందించడంతోబాటు అన్ని పార్టీలు సహకరించవలసిందిగా కోరుతున్నాను.  ఈ రాష్ట్రంలో వున్నటువంటి వివిధ వర్గాల వారు, సివిల్ లిబర్టీస్, పౌర స్పందన వేదిక, ఇతర ఆలోచనాపరులు, అనుభవజ్ఞులు, ఇంటెలిజెన్స్ వారు, అందరూ మాతో సహకరించి ఈ సమస్యను పరిష్కరించి, ఈ రాష్ట్రంలో శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించడంతోబాటు శాంతిభద్రతలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా వుండడంకోసం కృషి చేద్దాము. మనమంతా దీనికి సంబంధించి ఏదయితే ఊహిస్తున్నామో అందుకు అనుగుణంగా జనజీవన స్రవంతి లోకి వచ్చి ప్రజల శ్రేయస్సు దృష్ట్యా , ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దృష్ట్యా 'పీపుల్స్ వార్ గ్రూప్' మనకు అనుగుణంగా స్పందిస్తారని మనందరి తరఫున ఆశిస్తున్నాను.  ఇంకొక్క ఉదాహరణ యిచ్చి నా జవాబు పూర్తి చేసి అవసరమైన క్లారిఫికేషన్స్ కొరకు అవకాశం యిస్తాను.  ఇటుపక్క కానివ్వండి, అటుపక్క కానివ్వండి, ఇప్పుడు ప్రభుత్వంలో  వున్నవారం, నిన్నటివరకు ప్రభుత్వంలో వుండి నిర్వహించిన వారు, రేపు ప్రభుత్వంలోకి రావాలని కోరుకుంటున్న వారు అందరూ ఆలోచించాలి.  విమర్శలు, ప్రతివిమర్శలు కాకుండా  ఒక అవగాహనతో  ఎవరికి వారు పరస్పరం ఎలా సహకరించుకోవాలనేది ఆలోచించాలి.  ప్రి పోల్స్‌లో  ఎక్కువ కేసులున్నా, వాటన్నింటి జోలికి పోవడం లేదు.  ఎవరు చేశారనేది కాదు.  ఆత్మవిమర్శ  చేసుకోవడం కోసం, రాబోయే రోజుల్లో అవగాహన చేసుకోవడం కోసం చెబుతున్నాను.  11.3.04  తేదీనుండి , అంటే సెక్రటరీ, ఎలక్షన్ కమిషన్, ఏ సంఘటన జరిగినా తమకు తెలియజేయాలని చెప్పిన రోజు నుండి ఎలక్షన్స్ జరిగే నాటివరకు – అంటే కొన్నిప్రాంతాలలో ఏప్రిల్ 20వ తేదీ వరకు , కొన్ని ప్రాంతాలలో ఏప్రిల్ 26వ తేదీ వరకు, 40, 45 రోజుల కాలంలో –  ప్రి పోల్స్‌కు సంబంధించి 772 సంఘటనలు జరిగాయి.  ఇది కేవలం కంపేరిజన్ కొరకే చెబుతున్నాను.  అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించాలని గాని, లేదా ఈ ప్రభుత్వం వచ్చీరాగానే బాగా చేసిందని చెప్పాలనేది కానీ నా వుద్దేశం కాదు. 772 సంఘటనలు ప్రీ పోల్స్‌లో జరిగాయి.  పోలింగ్ డే నాడు 358 సంఘటనలు జరిగాయి.  పోస్ట్ పోల్ ఇన్సిడెంట్స్ 520  జరిగాయి.  కానీ మా పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత  54 సంఘటనలు జరిగాయి. పోస్ట్ పోల్ యిన్సిడెంట్స్ 520 జరిగాయి.  ఆనాడు యిప్పుడు ప్రతిపక్షంలో వున్న పార్టీ పరిపాలనలో వుంది. ఆనాడు శాంతిభద్రతలను కాపాడే విషయంలో  సంఘటనలు జరగకుండా మీరు నిర్వహించగా, మేము సహకరించవలసియున్నది.  మీరు ఏవిధంగా  నిర్వహించారో, మేము ఏవిధంగా సహకరించలేదో  520 కేసులను బట్టి తెలుస్తుంది.  మేము ప్రమాణస్వీకారం చేసిన తరువాత 54 కేసులు మాత్రమే జరిగాయి.  ఇకముందు మీరు సహకరించండి, మేము నిర్వహిస్తాము.  తప్పకుండా, ఎటువంటి పక్షపాత వైఖరిని అవలంబించకుండా పార్టీలనేవి ఎన్నికలకు మాత్రమే పరిమితం అనే అంశాన్ని గౌరవించి , దాన్ని దృష్టిలో పెట్టుకొని తప్పకుండా శాంతిభద్రతలను కాపాడడంతోబాటు పోలీస్ యంత్రాంగాన్ని, వారియొక్క  నైతిక స్థైర్యానికి దెబ్బతగలకుండా , ప్రజలకు అవసరమైన విధంగా ఆయత్తం చేసి అందరు సభ్యుల మన్ననలనే కాకుండా, ఆంధ్రప్రదేశ్  ప్రజలందరి మన్ననలను పొందే విధంగా డిపార్ట్‌మెంట్‌ను తీర్చిదిద్దడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది.  ఇందుకు గాను అందరూ సహకరించాలని, నక్సలైట్స్ సమస్య విషయంలో కూడా అందరూ సహకరించాలని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

మీ యొక్క భద్రతకు ముప్పు వాటిల్లకుండా తగు చర్యలను తీసుకుంటాము. సెక్యూరిటీకి సంబంధించి యిప్పటివరకు హోం డిపార్ట్‌మెంట్ తరఫున నేను గాని, ముఖ్యమంత్రిగాని, ఎవరి సెక్యూరిటీకి సంబంధించి కూడా తగ్గించవలసిందిగా కాని, తీసివేయవలసిందిగా కాని యింతవరకు చెప్పలేదు. ఈ విషయంలో మీకు సందేహం అవసరం లేదు. డిపార్ట్‌మెంట్ ఒక రెవ్యూ కమిటీ ద్వారా ఎవరికి ఎంత సెక్యూరిటీ యివ్వాలనేది, ఎంత రెడ్యూస్ చేయాలనేది ఆలోచించి – చాలామందికి తగ్గించలేదు – కొద్దిమందికి రెడ్యూస్ చేసినట్లుగా , యింకా కొద్దిమందికి రెడ్యూస్ చేయాలని ఆలోచించినట్లుగా మీరు అడిగిన దాన్నిబట్టి తెలుస్తోంది. మేము ఇప్పటివరకు కలుగజేసుకోలేదు. రెవ్యూ కమిటీ ఆధ్వర్యంలో ఆలోచించి , సెక్యూరిటీ అవసరమైన వారికి వారు నిర్ణయించిన ప్రకారం యివ్వడంతోబాటు , నిజంగా కమిటీ సక్రమంగా నిర్వహించలేదనే విషయం నా దృష్టికి తీసుకువస్తే , ఎక్కడ సెక్యూరిటీ అవసరమో అక్కడ తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. మీ అందరి సమస్యలను నేను అర్థం చేసుకున్నాను.

కమ్యూనల్ రైట్స్ విషయంలో ఎనిమిది మందిని అరెస్ట్ చేయడం కోసం కేసులు పెట్టారు. ఐదుమందిని అరెస్ట్ చేశారు. ముగ్గురిని అరెస్ట్ చేయవలసి వున్నది. వెంటనే అరెస్ట్ చేయడం కోసం యిన్‌స్ట్రక్షన్స్ పాస్ ఆన్‌చేశాము. ప్రయత్నం జరుగుతోంది. వెంటనే పూర్తవుతుందని మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నక్సలైట్స్ విషయం అందరూ చెప్పారు. అల్లాపురం విషయంలో 15 మందిని అరెస్ట్ చేశాము. అది అందరూ ఖండించవలసిన విషయం . దళితులపై అత్యాచారాల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేస్తున్నాను. స్త్రీల పైన దళితుల పైన ఇతర పేద ప్రజల పైన అత్యాచారాలు జరిగినా, మరెవరి పైన జరిగినా ప్రభుత్వం ఎలెర్ట్‌గా వుండి తగువిధంగా శిక్షిస్తుందని తెలియజేస్తున్నాను. ఏలూరు కేసు విషయం రిప్రజెంట్ చేశారు. ఆ విషయం తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా అక్కడి యస్‌పికి తెలియజేశాము. ఆ విషయంలో అవసరమైనప్పుడు మీకు వెంటనే సమాధానం వస్తుంది. అదే విధంగా కొందరు సభ్యులు ప్రత్యూష కేసు విషయం, కరీంనగర్‌లో శాంతిభద్రతల పరిస్థితి, ఉరవకొండలో జరిగిన సంఘటనలు, మిగతా విషయాలను గురించి చెప్పారు.

ఉ.11.20

ఆ పార్టీలోనూ, ఈ పార్టీలోనూ ఆరు హత్యలు జరిగాయి. ఒక పార్టీకి చెందిన సానుభూతిపరుడు హత్యకు గురైతే మిగతా వారంతా ఎమోషనల్ అయి, వారి ఇళ్లను, ఆస్థుల్ని ధ్వంసం చేయడం జరిగింది. అది కాంగ్రెస్ నుండి తెలుగుదేశం వాళ్ల మీద, తెలుగుదేశం వాళ్లనుండి కాంగ్రెస్ వాళ్ల మీద చేయడం జరిగింది. ఈ విధంగా రెండు ప్రక్కలా జరిగాయి. ఏ విధంగా జరిగినప్పటికీ, దోషులను కఠినంగా శిక్షిస్తాం . ఇటువంటి సంస్కృతికి అవకాశం ఇవ్వకుండా తప్పనిసరిగా శాంతిభద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వం ముందు ఉంటుందని చెపుతూ మీకు హామి ఇస్తున్నాను. నాకు కనీసం ఇంకొక మూడు, ఆరు నెలల సమయం ఇచ్చి, అందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను. చందర్లపాడు, మల్లాది, పోచంపాడు, ఉరవకొండల్లో గౌరవ సభ్యులు చెప్పిన సంఘటనలను నేను నోట్ డౌన్ చేసుకున్నాను. అవసరమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, అక్కడ శాంతిభద్రతలు కాపాడే విధంగా దోషులను శిక్షించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మీకు తెలియచేస్తున్నాను. ఇక మీరు ఇప్పుడు ఏ క్లారిఫికేషన్లు అడిగినా, చెప్పడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అవసరమైన సమాచారం అంతా నా దగ్గర ఉంది. శాంతిభద్రతలను కాపాడే విషయంలో మేము

నిష్పక్షపాతంగా ఉంటాము. అయితే ఇది, అది, అంతా మాట్లాడితే, అనేక విషయాలు నా దగ్గర కూడా ఉన్నాయి. అవన్నీ చెప్పుకుంటూ పోతే మీకు ఉపయోగం ఉండదని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఇప్పుడు హోమ్ మినిస్టర్‌గారు 54 సంఘటనలు మాత్రమే జరిగాయని చెప్పారు. కాని మేము ఇచ్చేది 68 సంఘటనల గురించి. అంటే మీరు కొన్ని కేసులు రిజిస్టర్ చేయవచ్చు, మరికొన్ని చేసి ఉండకపోవచ్చు. అదే మాదిరిగా ఆరుగురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆరు ప్లస్ ఒకటి హత్యకు గురైతే, మీరు ఇచ్చింది ముగ్గురు. నేను పేర్లు కూడా చెపుతాను. అనంతపురం జిల్లాకు చెందిన వెంగముని అనే కర్ణాటక నాగపల్లి గ్రామ సర్పంచ్, ఉరవకొండ నియోజకవర్గంలోని హనేకల్లు గ్రామానికి చెందిన ఎర్రిస్వామి, శింగనమల నియోజకవర్గంలోని కె.కె.సముద్రం గ్రామానికి చెందిన కె.శివయ్య, అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తే, గద్వాల నియోజకవర్గంలోని వరదరాజుదొడ్డి గ్రామానికి చెందిన రంగస్వామి, మెదక్ జిల్లాకు వస్తే, జహీరాబాద్ నియోజకవర్గంలోని చాపాడు గ్రామానికి చెందిన బాబూరావ్ పటేల్, అదే విధంగా నిన్ననే నందికొట్కూరుకు చెందిన ఇంకొక వ్యక్తి ఈ విధంగా ఆరుగురు చనిపోయారు. కాని మీరు చెప్పిన లెక్కల ప్రకారము ముగ్గురే. కాబట్టి మూడు ఎక్కువగా ఉన్నాయి. అది కూడా మీరు ఒకసారి ఆలోచించుకోవాలి. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ తరఫున ఆరు హత్యలు జరిగాయి. 14 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు చెందిన ఇళ్లు, ఆస్థులు ధ్వంసానికి గురయ్యాయి. 8 మందిని గాయపరిచారు. 18 మంది మీద తప్పుడు కేసులు పెట్టారు. ఆఖరుకు ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీస్ యాక్ట్ కింద కూడా అక్కడక్కడ కావాలని కొంత మంది మీద కేసులు పెట్టి వేధించే పరిస్థితికి వచ్చారు. గ్రామాల నుండి బయటకు పంపించే విధంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. 15 మంది మీద దాడి చేశారు. మొత్తం ఈ విధంగా 68 సంఘటనలు జరిగాయి. అధ్యక్షా, చింతలపూడి చూస్తే స్పెసిఫిక్‌గా నాలుగు కేసులు జరిగాయి. నేను ఒకటి రెండు కేసులే కాకుండా చాల సీరియస్ కేసుల్నే మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. చింతలపూడిలో నాలుగు జరిగాయి. ఈ నాలుగు కేసుల్లో కూడా కొన్ని అయితే అన్‌టచ్‌బిలిటీ కింద కేసులు పెట్టి , హర్రాస్ చేసే పరిస్థితితో ముందుకు పోతున్నారు. మల్లేశ్వరంలో నాలుగు జరిగాయి. అవనిగడ్డలో మూడు జరిగాయి. అవనిగడ్డలో అయితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోదరుడైన బదరీ ప్రసాద్ మీద కాంగ్రెస్ కార్యకర్తలు దౌర్జన్యం చేయడమే కాకుండా, అయిదు వేల రూ.లు విలువ గల బంగారు గొలుసును కూడా లాక్కొని పోయే పరిస్థితి వచ్చి**ంది.** గురజాల అయితే మీరు వెరిఫై చేసుకోవాలి. ఇళ్లల్లో ఉన్న వరి ధాన్యం మొత్తం ధ్వంసం చేయడం, అక్కడ స్థానిక నాయకుల ముందరే ఎ.ఎస్.ఐ. మీద కాంగ్రెస్ కార్యకర్తలు దౌర్జన్యం చేశారు. అదే మాదిరిగా అల్లూరులో అయితే చాలా దారుణం . ఇక్కడ పది ఇళ్లను తగులబెట్టారు. 12 మోటారు బైక్స్‌ను తగులపెట్టారు. 11 మంది కాంగ్రెస్ కార్యకర్తల మీద కంప్లయింట్స్ ఇస్తే, ఇంతవరకు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైనే రివర్స్ కేసులు పెట్టే పరిస్థితికి వచ్చారు. అలాంటివి మూడు సంఘటనలు జరిగాయి. అదే మాదిరిగా చిత్తూరులో షాపులను ధ్వంసం చేశారు. గోరంట్లలో అయితే 9 సంఘటనలు జరిగాయి. ఇవే కాకుండా చాల మంది తమ తమ గ్రామాల నుండి వెళ్లిపోయే విధంగా దౌర్జన్యాలు జరుగుతున్నాయి. ఈ వాస్తవాలన్నీ బయటకు రాకుండా పోతున్నాయి.

జూటూరు గురించి నేను ఇంతకు ముందే చెప్పాను, అక్కడి ఎస్.ఐ.గారు మా వాళ్లతో ఏమి అన్నది. అది మంత్రిగారి స్వగ్రామం . అదే మాదిరిగా కోడుమూరులో నాలుగు కేసులు జరిగాయి. అదే మాదిరిగా నందికొట్కూరులో అయితే అయిదు కేసులు జరిగాయి. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిగారి తండ్రి అయిన 76 ఏళ్ల శేషశయనారెడ్డి మీద కూడా తప్పుడు కేసులు పెట్టి ముందుకు పోయే పరిస్థితి ఉంది. గద్వాల్‌లో రెండు

జరిగాయి. అమరచింతలో అయితే 14 కేసులు పెట్టారు. 14 సంఘటనలు జరిగాయి. శాయంపేటలో రెండు జరిగాయి. అదే విధంగా మీ జిల్లాలోని తుంగతుర్తిలో మూడు జరిగాయి. ఈ రోజు పేపర్లో వచ్చింది, మీరు కూడా చూసే ఉంటారు. రాజకీయ వేధింపులతో చంద్రన్న అనే ఒక వ్యక్తి బావిలో దూకి చనిపోవడం జరిగింది. అతను తెలుగుదేశం పార్టీకి ఓటు వేసాడనే నెపంతో అతన్ని వేధిస్తూ ఉంటే, ఆయన బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆ దు:ఖాన్ని ఆపుకోలేక అతని తల్లి, సోదరి కూడా బావిలో దూకితే వాళ్లను ఎవరో రక్షించడం జరిగింది. ఇది నిన్న జరిగిన సంఘటన. కొన్ని చోట్ల అయితే సంఘ బహిష్కరణ సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. .....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

నేను ఒకటే చెపుతున్నాను. ఇప్పుడు నేను చెప్పినవన్నీ మంత్రిగారి రిప్లయ్‌లో కవర్ కాలేదు. అందుకనే నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. గాదె లింగప్ప ఇష్యూ కూడా ఈ హౌజ్‌లో వచ్చింది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హోమ్ మినిస్టర్‌గారికి స్పష్టంగా చెప్పాను. దానిపైన ఎంక్వయిరీ వేస్తాం, అవసరమయితే, కాంగ్రెస్ వాళ్లు సిబిఐ ఎంక్వయిరీ కావాలంటే సిబిఐకి రిఫర్ కూడా చేస్తామని చెప్పాను. వారు ఇంకా టేకప్ చేయలేదు. ఆనాటి హోమ్‌మినిస్టర్‌కు రిపీటెడ్‌గా చెప్పాము. ఈ రోజున మీరు ఇక్కడ ఉన్నారు, సెంట్రల్‌లో కూడా మీరు ఉన్నారు. మీ హోమ్ మినిస్టర్‌గా చెప్పండి, సిబిఐ ఎంక్వయిరీ వేయమని, మాకేమి అభ్యంతరం లేదు అని మీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను. ఎవరికీ అబ్జెక్షన్ లేదు.

అధ్యక్షా, సమస్యలు ఈ మాదిరిగా ఉన్నాయి. ఈ హౌజ్‌లో ఈనాడు మనం దీనిని చర్చించుకున్నాం అంటే, రేపు రాబోయే రోజుల్లో రాజకీయ దాడులు ఆగాలనే విధంగా మనం ఆలోచిస్తున్నాం . నేను అందుకే మిమ్మల్ని కోరుతున్నాను, మీరు ఆలోచించండి. మినిస్టర్‌గారిని నేను సందేహించడం లేదు. ఆరు మర్డర్స్ జరిగితే మూడే అని చెప్పారు. అందుకని మిమ్మల్ని కోరుతున్నాను ఒక fact finding committee ని వేయండి. వాళ్లు కొన్ని ఆరోపణలు చేశారు, మేము కొన్ని ఆరోపణలు చేశాం. కాబట్టి ఆ సమాచారాన్ని తెప్పిస్తే ఎవరు ఏ విధంగా చేశారో తెలిసి, దాని మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ప్రభుత్వం కూడా బాగా యాక్ట్ చేస్తున్నదనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడి, దాడులు ఆగే పరిస్థితి వస్తుంది. లేకపోతే దాడులు, ప్రతిదాడులు అనునిత్యం జరిగి, చాలా సమస్యలు వస్తాయి. అది కూడా మీరు ఆలోచించుకోవాలి. అదే విధంగా కమిటీలో మెంబర్లను వేసేటప్పుడు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిందిగా కూడా కోరుతున్నాను. ఎలక్షన్స్ ముందు తెలుగుదేశం బిజెపి కలిసి అలయన్స్‌గా పోటీ చేశాము, అదే విధంగా కాంగ్రెస్ కూడా పొత్తులు కుదుర్చుకొని పోటీ చేసింది. అదే విధంగా కొంత మంది న్యూట్రల్స్‌గా పోటీ చేశారు. కాబట్టి మా తరపు నుండి 50 శాతం, కాంగ్రెస్ అలయన్స్ , న్యూట్రల్స్ కలుపుకొని 50 శాతం చొప్పున మెంబర్లను వేస్తే మీకు సరైన సమాచారం వస్తుంది . ఆ రిపోర్టుపైన ఇంపార్షియల్‌గా మీరు యాక్షన్ తీసుకొంటే ఈ దాడులు ఆగుతాయి తప్ప మరొకటి కాదు. కావాలని చెప్పి దాడులను కనుక ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం పని చేస్తే, చాలా సమస్యలు వస్తాయి. కాబట్టి మీరు ఒక fact finding committee వేసి, తద్వారా ఈ దాడుల్ని పూర్తిగా ఆపి, ప్రభుత్వం ఇంపార్షియల్‌గా యాక్ట్ చేసి, దోషులు ఎవరైనా సరే వదలిపెట్టకుండా, వారిపైన చర్యలు తీసుకుంటే తప్ప ఈ దాడులు ఆగవు. ఆ విధంగా చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం .ఎ.గఫూర్ : అధ్యక్షా, ఒక నిమిషం ....

మిస్టర్ స్పీకర్ : ఓన్లీ క్లారిఫికేషన్. మళ్లీ ఉపన్యాసాలు చేయకండి.

శ్రీ ఎం .ఎ.గఫూర్ : అధ్యక్షా, నేను అట్లా సభను డీవియేట్ చేసి మాట్లాడే వాళ్లం కాదు. నేనేమి ఉపన్యాసాల జోలికి పోవడం లేదు. ఎందుకంటే .........

**ఉ.11.30**

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, జరిగిన ఈ సంఘటనల డీటెయిల్సు అన్నీ నేను మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ :- అధ్యక్షా, ఈ మాట అడగకపోతే భావ్యంగా ఉండదని చెబుతున్నాను. ప్రభుత్వం చెప్పి ఉండాల్సింది. గత కాలంలో ప్రజా ఉద్యమాల సందర్భంగా అనేక తప్పుడు కేసులు పెట్టినందువల్ల ఇప్పటికీ నాయకులు, కార్యకర్తలూ జైళ్ల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చింది. నేను శాంతి భద్రతల గురించి, మిగతా కేసుల గురించి మాట్లాడటం లేదు. ప్రజోద్యమంలో స్థానిక కార్యకర్తల మీద తప్పుడు కేసులు పెట్టినవి తీసి వేస్తారా? కనీసం పరిశీలిస్తారా? అది చెప్పకపోతే రాంగ్ సిగ్నల్స్ పోతున్నాయి. దయచేసి ఆ కేసులను ఎత్తి వేయాలని డిమాండు చేస్తున్నాము. హోం మినిస్టరు గారు మాట్లాడటం లేదు, దయచేసి వారు జవాబు చెప్పాలి.

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- అధ్యక్షా, తమ దృష్టికి ఒక ఇంపార్టెంట్ యాస్పెక్ట్‌ను తీసుకురాదలచుకున్నాను. క్లారిఫికేషన్ అంటున్నారు. When there is a doubt arises in relation to the speech of a particular Minister, that doubt has to be brought to the notice of the Minister to get it clarified. అరగంట సేపు ఉపన్యాసం ఇవ్వడం సమంజసమా? డౌట్సు ఏమైనా అడిగేరా?

**( అంతరాయం)**

మాకు తెలుసు. కొత్తగా చెప్పనక్కర లేదు. క్లారిఫై చేయండి. క్లారిఫికేషను అంటే డౌట్సు వారి దృష్టిలో పెడితే వాళ్లు క్లారిఫై చేయాలి, నాకు తెలిసినంత వరకూ. అంతకంటే ఎక్కువ తెలిసిన పెద్ద వారున్నారు ఆ వైపు. మీరు క్లారిఫై చేయకపోతే గంటల తరబడి ఉపన్యాసాలిస్తారు. ఆ విధంగా సభా కాలం వృధా అవుతుందని తమ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. వీరభద్ర స్వామి (విజయనగరం):- అధ్యక్షా, మేము నూతనంగా ఈ శాసన సభలోకి వచ్చాము. శాసనసభలోకి రాక ముందు చర్చ నిస్పక్షపాతంగా జరుగుతుందని అనుకున్నాము. ఈ రోజు శాంతి భద్రతల మీద చర్చించారు ప్రతిపక్ష సభ్యులు. ఎప్పుడో జరిగిపోయిన సంఘటనలు ఇప్పుడు ప్రస్తావించారు. కాని ఈ రోజు ఉదయం అన్ని పత్రికలలో హెడ్‌లైన్సులో వచ్చింది. సినీ నటుడు బాలకృష్ణ కాల్పులు జరిపేడని. దానిని కూడా చర్చలోకి తీసుకోవాలని కోరుతున్నాను. దానికి కారణం నాయకులు చంద్రబాబు నాయుడు గారి బావమరది కాబట్టి అది కూడా పరిగణన లోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు జరిగిన ఈ సంఘటనను మీ దృష్టిలో తీసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి (హనుమకొండ) :- అధ్యక్షా, ప్రభుత్వం పక్షాన మేము ఒక్క పోలీసు అధికారిని కూడా బదిలీ చేయలేదని మంత్రి గారు చెప్పారు. మీరు బదిలీ చేయరని హామీ ఇస్తారా అని ఆ వైపు నుంచి గౌరవ సభ్యులొకరు అడిగేరు. నేను ఒక క్లారిఫికేషను అడుగుతున్నాను. ప్రభుత్వం మారింది. రాజ్యంలో పాలకులు మారేరు. కాని ప్రభుత్వ యంత్రాంగం మారదని అందరికీ తెలుసు. కాని ఆ యంత్రాంగాన్ని రీషఫిల్ చేయాల్సిన అవసరం ఉంది. పేకాటలో పేకాడేవాడు మారతాడు కాని ముక్కలు మారవు. ఆ ముక్కల్ని రీషఫిల్ చేస్తారు. గతంలో అధికారంలో ఉన్న వాళ్ల కొంతమంది అధికారుల్ని పెట్టుకుని ప్రజల్ని, ప్రతిపక్షాలని నానా ఇబ్బందులకు గురి చేశారు. టైమిస్తే ఉదాహరణలు చెప్పగలను. వివరాల లోకి పోను. నేను హోం మినిస్టరు గారిని మీ ద్వారా అడుగుతున్నాను. వెస్టెడ్ ఇంట్రెస్టులతో 3-4 ఏళ్ల నుంచి పని చేస్తున్నవారిని బదిలీ చేస్తే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. తప్పకుండా అటువంటి వారిని బదిలీ చేయాలని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری - میں آپ سے صرف تین سوالات کی وضاحت چاہتا ہوں پہلے یہ کہ جو بچوں کو گرفتار کیا گیا ہے وہ بے قصور ہیں اور ان بچوں پر جھوٹے مقدمات عائد کئے گئے ہیں ' انہیں فوری رہا کردیا جائے۔ دوسرا سوال یہ ہے کہ رنجیت سنگھ اور اسکے تین ساتھی جو ایک ٹولی بنائے ہوئے ہیں عنبر پیٹ میں گڑ بڑ کرنے کے واقعہ میں ملوث ہیں انہیں فوری گرفتار کیا جائے۔ وہ زمین موقوفہ ہے جہاں شرار سیڑھی سے گھر کے اندر اتر کر سانپ کے پیچھے پر کم کم لگاکر پوجا پاٹ کی تھی اس پر سخت سے سخت کاروائی کرنے کی ضرورت ہے۔ وقف بورڈ کو فوری حرکت میں آتے ہوئے اس معاملہ میں مناسب کاروائی کرنا چاہئے - تیسرا سوال یہ ہیکہ ہند پور میں ایک عورت کی موت ہوئی تھی اسکے خلاف پر امن احتجاج کرنے والوں میں ایک لڑکے عمر کو پولیس کی جانب سے غیر ضروری گرفتار کر لیا گیا۔ یہ ایک سیکولر حکومت ہونے کے ناطے میں وزیر داخلہ سے خواہش کرتا ہوں کہ جو بھی بے قصور نوجوانوں کو گرفتار کیا گیا ہے انہیں فوری رہا کیا جائے - اور جو لوگ قصوروار ہے انہیں گرفتار کیا جائے -

శ్రీ మహీధరరెడ్డి (కందుకూరు) :- అధ్యక్షా, ప్రభుత్వం మారినప్పటికీ ప్రకాశం జిల్లాలో కాంగ్రెసు పార్టీ కార్యకర్తల మీద జరుగుతున్న దాడులలో మార్పు రాలేదు. మల్లాపురం గ్రామంలో బెస్తవారి పేటలో ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న సమయంలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడన్న వార్త రావడంతో అక్కడ ఆర్మీలో పని చేసి, సెలవు మీద వచ్చిన వ్యక్తులు కాంగ్రెసు పార్టీ కార్యకర్తల మీద దాడి చేసి నలుగురు వ్యక్తులను హతమార్చేరు. ఇంతవరకూ ఎవరి మీదా చర్య తీసుకోలేదు. కనీసం ఆర్మీకి కూడా ఈ విషయం తెలియజేయలేదు. దాని మీద త్వరగా చర్య తీసుకోవాలి.

అలాగే ఎన్నికల సమయంలో కందుకూరు పట్టణంలో జిలానీ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. దీనికి కిరాయి హంతకులను వినియోగించారు. ప్రధాన ముద్దాయిలను అరెస్టు చేయలేదు. ప్రధాన ముద్దాయిలను అరెస్టు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే వెంకన్నపాలెం అనే గ్రామంలో ఎన్నికలు అయిన వెంటనే కాంగ్రెసు పార్టీకి ఓట్లు వేశారనే ఉద్దేశంతో కాంగ్రెసు పార్టీ కార్యకర్తల మీద దౌర్జన్యం చేసి, దాదాపు 14 మందిని తీవ్రంగా గాయపరచి,

ఆసుపత్రికి కూడా పోకుండా చుట్టుముట్టి, హింసించడం జరిగింది. దానిలో ముద్దాయిలను అరెస్టు చేయలేదు. హోం మినిస్టరు గారిని కోరేది, వెంటనే ముద్దాయిల మీద తక్షణం చర్య తీసుకోవాలి.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు కేసులు మా సమాచారం కంటే ఎక్కువ ఉన్నాయన్నారు. నేను ఇచ్చింది, మీరు ఇచ్చింది మీరు అర్థం చేసుకోవాలి. పోస్ట్‌పోల్ అంటే, 20-26 తేదీల తర్వాత 11వ తేదీ కౌంటింగు వరకూ లెక్క వేసినవి పోస్టు ఎలక్షను కింద ఇచ్చి ఉంటారు. కాని మేము ఇచ్చిన లెక్కలు ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డి గారు 14వ తేదీన ప్రమాణ స్వీకారం చేశాక 15వ తేదీ నుంచి నిన్న 2వ తేదీ వరకూ జరిగినవి. అప్పుడు జరిగినవి 7 మర్డర్సు మాత్రమే. కాని మీరిచ్చినవి పోస్టు ఎలక్షను, అంటే 20-26 తేదీల తర్వాత జరిగిన సంఘటనలు. కాని నేననేది 20-26 తేదీల నుంచి 14వ తేదీ వరకూ ప్రభుత్వంలో మీరే ఉన్నారు.

ఉ 11 .40

కానీ 17 వ తేదీ నుండి ఈ 17 రోజులలో జరిగిన సంఘటనలు 54 మాత్రమే . అందుచేతి శాంతిభద్రతలు చాలా సురక్షితంగా ఉన్నాయని తెలియజేస్తున్నాను . అయినప్పటికీ పోస్ట్ ఎలక్షన్ తరువాత జరిగిన చాలా సంఘటనలు మీ దృష్టికి వచ్చిన వెంటనే, కొత్త ప్రభుత్వం న్యాయం చేయడంలో, అరెస్ట్ చేయంలో, కేసులు పెట్టడం, మానుకోవడంలో అనేక అనుమానాలు ఉండి ఇది అందించి వున్నారు . ఇది ప్రభుత్వం పరంపరగా కొనసాగాల్సిన విషయం కాబట్టి అక్కడ జరిగిన సంఘటన, మీరు ఇచ్చిన వివరాలు పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుంది . భాషా సాబ్ తెలియజేసిన విషయం 8 మందిని అరెస్ట్ చేయడం, ఇందులో ఇందులో 5 మంది హిందూస్, 3 మంది ముస్లింలకు గాను ఇద్దరు హిందువును అరెస్ట్ చేయలేదని అన్నారు దానిపై వెంటనే చర్యలు తీసుకుంటాము . హిందూపూర్‌లో జరిగన దానిపై కూడా మీరు ఇచ్చిన వివరాలు పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టడం జరుగుతుంది . ప్రజా ఉద్యమాలు చేసినవారిపై తప్పుడు కేసులు తీసివేయాలా, లేదా అనేది అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది, తరువాత నిర్ణయం తీసుకుంటాము . ఎవరిమీద తప్పుడు కేసులు పెట్టినా, ఎక్కడ గాని, నిన్న, మొన్న పెట్టినవి ఉంటే, పరిశీలించాల్సిన అవసరం ఉందని భావించితే, దానికి మీరంతా సహకరించితే ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను . ప్రకాశం జిల్లా కందుకూరులో నాలుగు మర్డర్లు జరిగాయని మహేందర్‌గారు చెప్పారు . అది పోస్ట్ ఎలక్షనా లేక ప్రీ ఎలక్షనా అనేది చెప్పలేదు . నేను పరిమితం అయింది 15వ తేదీ నుండి 2 వ తేదీ వరకు చూస్తే 54, పోస్ట్ ఎలక్షన్ చూస్తే 520 ఉన్నాయి . ఇప్పుడు నేను చెప్పినవి కూడా ఉందులో భాగం అయి వుండవచ్చు . ఏది ఏమైనా పార్టీలు ఏదైనా సభ్యులందరికీ ప్రజల సంరక్షణ అందరి గౌరవం కాపాడడం మన విధి . తప్పనిసరిగా ఈ ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహ రించి శాంతిభద్రతలు కాపాడడం, తద్వారా రాష్ట్రాభివృద్ధి సాధించిడానికి కృషిచేస్తుందనీ, దానికి మీరంతా సహకరించాలని కోరుతున్నాను, కొందరు సభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలు డిపార్ట్‌మెంట్‌ను తగినవిధంగా సమాయత్తం చేసి శాంతి భద్రతల విషయం పర్‌ఫెక్ట్‌గా చేసేదానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను . బదిలీలు చేయడంలేదనే విషయం నేను చెప్పలేదు . మీరే చెప్పారు . అది డిపార్ట్‌మెంట్‌లో నిరంతరంగా కొనసాగే ప్రక్రియ, బదిలీలు నిరంతరంగా జరుగుతూనే ఉంటాయి . పరిపాలన సాఫీగా సాగడానికి తప్పకుండా ఎక్కడ ఏమి చేయాలనే విషయం ప్రభుత్వం చేస్తుంది అనే విషయం గుర్తుంచుకోవాలి . ఇంటర్ క్లియరెన్స్ తక్కువ ఉండాలని చెప్పారు . చేయాలనడానికి, వద్దనడానికి మీ ఇష్టం కాదు . దీనిని తప్పకుండా దృష్టిలో పెట్టుకుని ప్రతిభకు, న్యాయానికి

అనుగుణంగా సక్రమంగా పనిచేయడానికి ప్రయత్నం చేస్తాము . అప్పుడు మీరంతా తప్పకుండా అభినందిస్తారని కూడా భావిస్తున్నాను . ఇక నక్సలైట్లతో చర్చలకు సంబంధించిన సూచనలు చూస్తే, ఇక్కడ తీవ్రవాదంపైన అంత తీవ్రత కనిపించలేదు . ఈ విషయంలో మరొకసారి నేరుగా అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి, మీ సూచనలు,సలహాలు తీసుకుని న్యాయపరంగా ముందుకు సాగుతామని తెలియజేస్తున్నాను .

శ్రీ కె కళా వెంకట రావు(వనుకూరు) : అధ్యక్షా, ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ అడిగాము, అది చెప్పలేదు కదా ?

మిస్టర్ స్పీకర్ : అన్నిపార్టీలతో కలిసి చర్చిస్తామని అన్నారు . Now Tea break for 10 minutes **.**

( 11 . 45 లకు టీ విరామం నిమిత్తం సభ 10 నిముషాల పాటు వాయిదా పడింది )

**( తిరిగి సభ ఉదయం 11.59 గంటలకు సమావేశమైనది )**

**( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు )**

**సభా కార్యక్రమము**

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు పోస్ట్ ఎలక్షన్స్ ఎవెంట్స్ మీద చర్చించినపుడు, మేము మిమ్మల్ని ఒకటే రిక్వస్ట్ చేసాము. ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ .......

MR. SPEAKER: The subject is closed.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : కనీసం ఏ పరిస్థితులలో జరిగిందనేది మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది.

మిస్టర్ స్పీకర్ : లెట్ మి క్లారిఫై, తరువాత మీరు చెప్పండి. Let me clarify on it. The issue related to post poll law and order violence has been closed. I closed that subject. Now, we are on the Motion of Thanks to the Governor's Address. I have called the Leader of the Opposition to speak on the subject.

SRI N. CHANDRABABU NAIDU: I am trying to tell part of it.

మ.12.00

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇక్కడ మేము ఒక డిమాండ్ అడిగాము. అడిగిన తరువాత సమాధానం వచ్చిన తరువాత మేము నిర్ణయం తీసుకోవాలి. మేమంతా ప్రొటెస్ట్ చేస్తామో, ఇంకేమయినా చెబుతామో విన్నతరువాత అడ్జర్న్ చేయాలి. ఇప్పటికి రెండు, మూడుసార్లు ఇలాగే చూశాము. వెంటనే అడ్జర్న్ చేసి వెళుతున్నారు. మాకు చెప్పవలసిన బాధ్యత ఉంది, చెబుతున్నాము. దయచేసి అర్థం చేసుకుంటారని అడుగుతున్నాము.

SRI Y. RAMAKRISHNUDU: We have to move amendments.

MR. SPEAKER: I called the Leader of the Opposition. After that you can move the amendments.

SRI Y. RAMAKRISHNUDU: As per the procedure, soon after the proposal and seconding the Motion of Thanks to the Governor's Address, the amendments have to be moved. After that we can discuss on the motion of thanks to the Governor's Address. That is the procedure. We may be permitted to move the amendments.

MR. SPEAKER: It is the normal practice. But keeping the time factor in view, it is deemed that the amendments are moved.

SRI Y. RAMAKRISHNUDU: Kindly announce that they are moved.

MR. SPEAKER: I am to announce to the House that the amendments to the motion of thanks to the Governor's Address are deemed to have been moved.

## సవరణలు

## (గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించి)

SRI Y. RAMAKRISHNUDU: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is regretted to note that the observations made in para 2 of page 3, line 3 of para 2 of page 31 and first three lines of page 32 "attract political contradictions, and such contradictions should have been pleased to avoid making in his address as they are contrary to the spirity of the constitutional functions and Parliamentary Conventions."

SRI N. NARASIMHAIAH(Nakrekal): Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that no mention has been made about the distribution of Government and surplus lands to the landless tillers."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --
"It is, however, regretted that no assistance has been proposed for the tenant farmers and not even identity cards have been proposed to be issued to them to enable claim of benefits intended for farmers under severe distress."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that no special package has been indicated to help the small and medium farmers."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that no specific mention has been made in the address for efficient and effective continuation of Food for Work Programme in the State."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that no plan has been indicated in the address for the distribution of house sites to the eligible poor in Urban and Rural areas."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that no mention has been made in the address about abolition of collection of User Charges in the Government hospitals, which was specifically promised during the recent elections."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that while mentioning the intention of the Government against privatization of Public Sector Undertakings that would lead to private monopoly, no action has been suggested to abolish Implementation Secretariat, working specially to sell State Public Sector Undertakings."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --

"It is, however, regretted that no proposal has been indicated in the address to enquire various scandals involving crores of rupees of Public money in the state including misuse of loans amounts."

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move:

Add the following at the end --
"It is, however, regretted that no mention has been made about the adverse impact of World Bank policies on the livelihood of people in the State and removal of World Bank advisors."

MR. SPEAKER: The amendments are moved.

Now, I request the Leader of the Opposition to speak on the motion of thanks to the Governor's Address.

## గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఈనాడు గవర్నర్ ప్రసంగం గురించి మాట్లాడమన్నారు. ఇటీవల ఎన్నికలు జరిగిన తరువాత కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు గెలవడం, అదే విధంగా తెలుగుదేశం పార్టీ అపోజిషన్ పార్టీగా వచ్చిన సంధర్భంలో ఈనాడు గవర్నర్ అడ్రస్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడాలి. ఇటీవల జరిగిన

ఎన్నికలు చూసినట్లయితే, 9 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడం, అదే విధంగా ఈ 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కారక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఎన్నికలు చూసినట్లయితే, 1,31,96,938 ఓట్లు తెలుగుదేశం పార్టీకిరాగా, 1,37,15,294 కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. ఆ విధంగా రెండు పార్టీల వ్యత్యాసం చూసినట్లయితే 5,18,356 ఓట్లు . కాంగ్రెస్‌పార్టీవారు మిత్రపక్షాలయిన టిఆర్ఎస్, కమ్యూనిస్టు ఇటువంటి అలయన్స్‌లవల్ల వారు గెలవడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఒక్కసారి ఆలోచిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అందరం గౌరవించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ప్రజల తీర్పును శిరసావహిస్తుంది.

ఈ రోజు దేశ వ్యాప్తంగా చూసినట్లయితే కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తీర్పు ఇవ్వలేదు. ఇంతకుముందు 114 సీట్లు పార్లమెంట్‌లో ఉంటే ఇప్పుడు 135 సీట్లు గెలిచారు. ఇక్కడి నుండి లోక్‌సభకి 31 సీట్లు వచ్చాయి. క్లియర్‌కట్‌గా కాంగ్రెస్‌పార్టీకి తీర్పు రాలేదు. కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మిత్రపక్షాలతో అధికారంలో ఉన్నా ఈనాడు ఇద్దరు పోటీ పడ్డారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్ట్ పార్టీ చూసినట్లయితే తెలుస్తుంది. వారు గెలిచి సపోర్ట్ చేయడం ఈవిధంగా కేంద్రంలో క్లియర్‌కట్‌గా కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తీర్పు ఇవ్వలేదన్న విషయం గుర్తుపెట్టుకోవాలి. కోయలేషన్ ప్రభుత్వంలో తప్పకుండా కమ్యూనిస్ట్ పార్టీలు సహకరించడం, ఆ విధంగా కొన్ని సీట్లు రావడం, ప్రభుత్వం ఫార్మ్ చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో మెజారిటీ పార్టీకే తప్పకుండా హక్కు ఉంటుంది. అధికారంలోకి రావడం జరుగుతుంది. అధికారంలో ఉన్నా, అపోజిషన్‌లో ఉన్నా మేము ప్రజల శ్రేయస్సు కోసం ముందుకు పోతామని స్పష్టంగా చెప్పాము. ఆ విధంగానే పని చేస్తాము. నేను కాంగ్రెస్‌పార్టీ తరఫున వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని అభినందిస్తున్నాను. వారు అధికారంలో ఉన్నారు. మేము ప్రతిపక్షంలోఉన్నాము. వారు నెరవేర్చే మంచి కార్యక్రమాలకు మేము ఎప్పుడూ సహకరిస్తాము. ప్రజల పక్షాన ఉంటాము.

ఈనాడు అభివృద్ధి కోసం వారు చేసే పనులకు తప్పకుండా మా పూర్తి సహకారం ఉంటుంది. ఆ విధంగానే వ్యవహరిస్తామని తెలియచేస్తున్నాను. ఈనాడు గవర్నర్ అడ్రస్ చూసినట్లయితే, ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక్కడ చాలా మంది సీనియర్ సభ్యులున్నారు. మొత్తం తెలుగుదేశం పార్టీలో ఏమయితే చేశామో, అవన్నీ చాలావరకూ రిపీట్ చేయడం జరిగింది. అవన్నీ వచ్చాయి. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ పాలనలోని అంశాలను ప్రభుత్వ పాలనలో అంశాలుగా దాన్నే డిటోగా తీసుకువచ్చారని మరొకసారి గుర్తుకు తెస్తున్నాను. ఈనాడు దేశంలో మొట్టమొదటిసారిగా యాంటీఇన్‌కంబెన్సీ ఫ్యాక్ట్ పని చేసింది. మన రాష్ట్రంలోనే కాకుండా చాలా రాష్ట్రాల్లో చూస్తే, పరిపాలన మారాలన్న ప్రగాఢ విశ్వాసం ప్రజలలో ఉండడం కనబడుతోంది. కేరళలో రెండున్నర సంవత్సలుగా యు.డి.ఎఫ్., పోయి కాంగ్రెస్ వచ్చింది. పంజాబ్, హర్యానా, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర చాలా రాష్ట్రాల్లో యాంటీఇన్‌కంబెన్సీ ఫ్యాక్టర్ బ్రహ్మాండంగా పని చేసింది.

ఇదే కాకుండా తెలుగుదేశం పార్టీకి ఈ విధంగా ఎలా జరిగిందనేది ఒకసారి అనలైజ్ చేసుకోవాలి. ఎప్పుడయినాకూడా రాజకీయ పార్టీలు పని చేసేది ప్రజల సమస్యలను పరిష్కారం చేసి ప్రజల నమ్మకాన్ని కూడగట్టుకోవడేనికే. ఆ విధంగా 9 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో పరిపాలన చేసిన తరువాత ఈ రోజు ఎందుకు ఈ విధంగా ఓట్లు వచ్చాయి, ఏ విధంగా మార్పులు, చేర్పులు చేసుకోవాలో ఆలోచించే ప్రయత్నం చేస్తున్నాము. ఆ విధంగా ఆలోచిస్తే, చాలా విషయాలు చాలా స్పష్టంగా తెలిసాయి. ఒక ప్రక్కన రాష్ట్రంలో కరువు, ఇంకొక ప్రక్క సామాజక వర్గాలు దూరంకావడం మరొక ప్రక్క ఉద్యోగ వర్గాలు వీరు ఎందుకు చేశారో? కొన్ని వీరు

రాజకీయంగా ఉపయోగించుకోవడం ఇలా జరిగింది. ఆ విషయాలన్నీ సమీక్ష చేసుకొని రాబోయే రోజులలో ముందుకు పోవాలనే పరిస్థితికి వచ్చాము. ఆ విధంగానే ముందుకు పోతాము. ఈ రోజు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా రిఫార్మ్స్‌ద్వారా(మానవీయకోణంతో) హ్యూమన్ ఫేజ్‌తోపోతాము. ఇందులో వారు చెప్పడం జరిగింది.

మన్‌మోహన్‌సింగ్‌గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఎకనామిక్ రిఫార్మ్స్ ప్రారంభించడం జరిగింది. ఆ విషయం ఈ రోజు మళ్లీ కంటిన్యూ చేస్తామని కేంద్రం, రాష్ట్రం చెబితే చాలా వరకూ చూస్తే వెనుకకు పోయే పరిస్థితి వస్తుంది. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ఎకనామిక్ రిఫార్మ్స్‌తో హ్యూమన్‌ఫేజ్‌తో ముందుకుపోవడం జరిగింది. 9 సంవత్సరాలు చూస్తే అనేక విషయాలు ఆలోచించుకొని ఈరాష్ట్రంలో ఏ విధంగా పేదరికం నిర్మూలన కోసం అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి, మెరుగైన జీవన ప్రమాణాలు పెంచాలని 9 సంవత్సరాలు ఆలోచించి ఆ విధంగా అనేక కార్యక్రమాలు చేశామని తెలియచేస్తున్నాను.

ను.12.10

(అంతరాయం)

రోశయ్య గారు, మీరు ఇందాకన మాట్లాడుతుంటే, మా వారు మధ్యలో ఏదో అంటే రన్నింగ్ కామెంటరీ అన్నారు. ఇప్పుడు మీ వారికి చెపితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య :- మీరు చెప్పక ముందే, మా వారితో నేను మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దని, వారిని మాట్లాడనివ్వమని చెప్పాను. మధ్యలో ఎవరు మాట్లాడినా అటువంటి వాటిని నేను ఎంకరేజ్ చేయను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను ముఖ్యమంత్రి అయ్యే నాటికి, రాష్ట్రం ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉండేవి. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రం ఉన్నప్పుడు నేను ముఖ్యమంత్రి అయిన విషయాన్ని మీద్వారా ఈ సభ దృష్టికి తెస్తున్నాను. వనరులు పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి అనేక వనరులు, ప్రాజెక్టులను క్లియర్ చేసుకొవడం జరిగింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే డబ్బు అవసరం ఎంతొ ఉంటుంది. తక్కువ వడ్డీతో వనరులను మొబిలైజ్ చేసుకొనేందుకు చర్యలు గైకొంటే, ఇదే సభలో వరల్డ్ బ్యాంకు నుంచి అప్పు తెస్తున్నందుకు క్రిటిసైజ్ చేశారు. ఆ రోజు వరల్డ్ బ్యాంకు నుండి కాకుండా, విదేశి సం స్థల నుండి రూ.15,364 కోట్ల రూపాయలు తీసుకువచ్చాము. అందులో అప్పుగా రూ.8611 కోట్లు, గ్రాంటుగా రూ.6835 కోట్లు ఉంది. అంటే, 44శాతం గ్రాంటుగా తీసుకు వచ్చామని తెలియజేస్తున్నాను. ఈ డబ్బుని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైన, హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ పైన ఖర్చు చేసి ముందుకు వెళ్లామని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి, ఎప్పటికప్పుడు ఏ విధంగా డబ్బు తెచ్చుకోవాలో ఆ విధంగా తెచ్చుకొన్నాము. దూరదృష్టితో ఆలోచించి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి, మెరుగైన జీవన ప్రమాణాలు ఏ విధంగా ఇవ్వాలి, మౌలిక వసతులు ఎట్లా పెంచాలన్న విషయమై ఎక్కువగా శ్రద్ధ వహించి చేశాము. రాష్ట్ర భవిష్యత్తుని ఆలోచించి, స్ట్రక్చరల్ లోన్స్ అడ్జస్ట్‌మెంట్ క్రింద రూ.1440 కోట్లు తీసుకువచ్చాము. అందులో ఎక్కువ భాగం గ్రాంటు క్రింద వచ్చింది. ఫిస్కల్ ఇన్‌సెన్‌టివ్ క్రింద, సమర్థవంతమైన ఆర్థిక విధానంతో పనిచేయడం వల్ల, రూ.173కోట్లు డబ్బుని ఎన్నికల ముందే కేంద్రం నుండి మనం తీసుకోగలిగాము. ఎ.పి.డి.ఆర్.పి. క్రింద పవర్

సెక్టర్ ఉంది. పవర్ సెక్టర్‌ని సమర్థవంతముగా రన్ చేయడం వల్ల రూ.265 కోట్ల క్యాష్ వచ్చింది. రూ.800 కోట్లకి క్లెయిమ్ చేశాము. కేంద్రంలో ఏ ఏ స్కీమ్స్ ఉన్నాయో, ఆయా స్కీమ్స్‌ని మన రాష్ట్రానికి తీసుకురావడానికి పనిచేశామని మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

దేశంలో తలసరి సగటు ఆదాయంలో మన రాష్ట్రాన్ని 5వ స్థానానికి గ్రోత్ రేటులో నాల్గవ స్థానానికి తీసుకువచ్చాము. దూరదృష్టితో ఆలోచించి మేము తీసుకొన్న నిర్ణయాలను ప్రణాళికా సంఘం అనేక పర్యాయాలు అభినందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను.

ఒకప్పుడు వరల్డ్ బ్యాంకు నుండి ఋణాలు తెస్తుంటే మీరు క్రిటిసైజ్ చేశారు. నిన్న, మొన్న రోశయ్య గారు మాట్లాడుతూ, మేమూ వరల్డ్ బ్యాంకు నుండి ఋణాలు తెస్తామని, దానికి వ్యతిరేకం కాదని చెప్పారు. నేను వారిని తప్పు పట్టడం లేదు. ప్రభుత్వం అన్న తరువాత, ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తారు. ముందు ఏ విధంగా మాట్లాడారో, నేడు ఏ విధంగా మాట్లాడుతున్నారో, రేపు రాబోయే రోజుల్లో ఏ విధంగా వ్యవహరిస్తారో ప్రజలే గమనిస్తారు. ప్రభుత్వంకి డబ్బు కావాలంటే, వనరులను సమకూర్చుకోవాలి. అది కాకపోతే , కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్‌లో అక్కడ నుండి తెచ్చుకొనే వసతులు ఉన్నాయి. అదీ కాకపోతే, బయట నుండి బారోయింగ్స్ చేస్తాము. మార్కెట్ బారోయింగ్స్, బాండ్స్ లాంటి వాటి వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వీటి నిమిత్తం, కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వాల్సి వస్తుంది. దీంట్లో లిబరల్‌గా చేయరు. బయట నుండి తీసుకురావాలంటే పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ కానీ, ఇంకోటికాని ఉంటుంది. ఏ బారోయింగ్స్ తీసుకురావాలన్నా కొన్ని ఇబ్బందులు ఉంటాయి. దాని ప్రకారంగా బారోయింగ్స్ చేస్తాము. చాలా పర్యాయలు ఈ సభలో ఎక్సటర్నల్ ఏజన్సీస్ ఏమిటి, ఏ విధంగా రేటాఫ్ ఇంట్రస్ట్ ఉంటుందన్న విషయాల గురించి డిస్కషన్స్ వచ్చినప్పుడు చెప్పాను. అలా చెప్పినప్పుడు, కావాలంటే దీని కంటే తక్కువ ఇంట్రస్ట్‌కి సొమ్ము వచ్చే పరిస్థితి ఉంటే, దాని గురించి ప్రతిపక్షాలు చెపితే, అక్కడ నుండి నేను బారో చేస్తానని అనేక పర్యాయాలు చెప్పాను. కానీ, మీరు బాగా విమర్శించారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి ఒక్కరిపైనా అప్పు భారం ఉంటుందని చెప్పారు. కానీ, నేడు నేను మీరు తక్కువ వడ్డీకి డబ్బు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే అభినందిస్తాను. రాష్ట్రాభివృద్ధి జరగాలి. తెలుగుదేశం పార్టీ రాష్ట్రాభి వృద్ధినే కాంక్షిస్తుంది తప్ప మరొకటి కాదని, రాష్ట్రాభివృద్ధికి మీ ప్రభుత్వం తీసుకొనే చర్యలకు ఎప్పుడూ సహకరిస్తామని తెలియజేస్తున్నాను. ఆ రోజు మేము బారోయింగ్స్ చేస్తే అప్పులు చేశామని చెప్పారు. ఈ రోజు మీరు మాట్లాడుతున్నారు. మీరు ఏ విధంగా డబ్బు మొబిలైజ్ చేస్తారు. తక్కువ వడ్డీకి ఎక్కడెక్కడ నుండి డబ్బు తీసుకు వస్తారు. కేంద్రంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలుగుదేశం పార్టీ 9సంవత్సరాలు అధికారంలో ఉండగా 7 సంవత్సరాలకు గాను మేము బలపరిచిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. ఆ సమయంలో మేము ఏ విధంగా వనరులు తీసుకు వచ్చామో ఆ లెఖ్ఖలన్ని మీ దగ్గర ఉన్నాయి. నేడు మీరు ఏ విధంగా కేంద్రాన్ని ఒప్పించి, డబ్బు తీసుకు వస్తారు. ఏ విధంగా రాష్ట్రాభివృద్ధి చేస్తారు. ఏ విధంగా పర్‌క్యాపిటా ఇన్‌కం పెంచి ముందుకు వెళతారు. ఏ విధంగా అప్పు భారం తగ్గిస్తారో, ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నాను. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, పాలక పక్షంలో ఉంటే మరో మాట అనే పరిస్థితి పోవాలి. వాస్తవిక దృక్పదంతో ఆలోచించాలని కోరుతున్నాను.

తెలుగుదేశం పార్టీ రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు సంవత్సరాల పాటు కరువు వచ్చింది. ప్రజలు అనేక ఇబ్బందులపాలు అయ్యారు. రాష్ట్రంలో పేద వారికి పని లేకుండా పోయింది. వ్యవసాయంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి.పూర్తిగా పంటలు రాక నష్టపోయే పరిస్థితి వచ్చింది. ఈ

పరిస్థితులను అధిగ మించడానికి పెద్దఎత్తున కార్యక్రమాలు చేయడం జరిగింది. కరువు కోసం, రైతుల కోసం గవర్నర్ అడ్రెస్‌లో చాలా విషయాలు చెప్పారు. ఇవన్నీ ప్రొడక్టివిటీ పెంచడం కానీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పెద్దఎత్తున చేశాము. ఆరోజు రాష్ట్రంలోఆరు వందల కోట్ల రూపాయలతో ఒక ప్యాకేజీ ఇచ్చాము. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వడ్డీ మొత్తం రైటాఫ్ చేయించాము. ఆరు శాతం వడ్డీ మాఫీ ఇచ్చాము. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పాము. నాలుగు శాతం వడ్డీకి ఇస్తామని మేము చెప్పాము. మీరు మూడు శాతానికి ఇస్తామని అన్నారు. చాలా సంతోషం. దీన్ని అమలు చేసి పూర్తిగా కమర్షియల్ బ్యాంకులు, కో–ఆపరేటివ్ బ్యాంకులకి, ఎవరైతే ఆర్టిజాన్స్, డ్వాక్రా తదితరులందరికి మూడు శాతంకే ఇస్తామని అన్నారు. ఇది మంచిదే. మీరు ఇవ్వగల్గితే సంతోషమని తెలియజేస్తున్నాను.

పెద్ద ఎత్తున ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము. పోయిన సంవత్సం రూ.175 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను అదుకొన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. 7.40 లక్షల క్వింటాళ్ల విత్తనాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము. 75శాతం సబ్సిడీ ఇచ్చాము. పంటలు పూర్తిగా నష్టపోయిన మన రైతులు మళ్లీ వర్షాలు పడితే, మళ్లీ విత్తనాలు కావాలంటే 90 శాతానికి ఇచ్చాము. జింక్ సల్ఫేట్, జిప్సం సరఫరా చేశాము. మైక్రో న్యూట్రియంట్స్‌ని ఇచ్చి భూసారాన్ని ఏ విధంగా పెంచాలో అన్ని చర్యలు తీసుకొన్నామని తెలియజేస్తున్నాను. ఇది కాకుండా పవర్ సబ్సిడీలో రూ. 400కోట్ల గురించి చెప్పారు. సంతోషం. ఈ రోజు రూ.1600 కోట్ల చొప్పున ప్రతి సంవత్సరం క్రాస్ సబ్సిడీకని, గవర్నమెంట్ నేరుగా ఇవ్వడం కానీ, ఆ విధంగా చూస్తే 19482 కోట్లు, రాష్ట్రంలో మనం సబ్సిడీ ఇచ్చాము.

మ.12.20

అదే విధంగా గవర్నమెంటు గడచిన 9 ంసంవత్సరాలలో రూ. 19,482 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా రైతు బంధు పెట్టాము. టెక్నాలజీ తీసుకు వద్దామని అనుకున్నాం. అది కూడా మీరు యాక్సెప్ట్ చేశారు. ఆ విధంగా ముందుకు పోతున్నాం. మొత్తం ఆ విధంగా నిర్ణయాలు తీసుకున్నాం. 9 సంవత్సరాలలో రూ. 10,286 కోట్లను ఖర్చు పెట్టాం. 12లక్షల 37 వేల ఎకరాల భూమికి నీళ్లు ఇచ్చాము. 17లక్షల 59 వేల ఎకరాలకు స్థిరీకరణ చేశాము. ఈ రోజు మీరు ఎక్కడ ఇచ్చారని అంటున్నారు. రికార్డులు ఉన్నాయి. వాటిని చూడండి. ఏ ఏ ప్రాజెక్టులలో ఎంత అదనంగా ఆయకట్ తీసుకు వచ్చామో చూడండి. ఎంత గ్యాప్ ఆయకట్ ఫిలప్ చేశామో రికార్డులు మీ వద్ద ఉన్నాయి. చూడండి.

కరువు వచ్చినపుడు ఆంధ్ర రాష్ట్రంలో మనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గడచిన 40 సంవత్సరాలలో 20 సంవత్సరాలు కరవు వచ్చింది. గడచిన 20 సంవత్సరాలలో 12 సంవత్సరాలు కరవు వచ్చింది. అదే విధంగా ఒకసారి కరవు వస్తుంది. ఒకసారి సైక్లోన్ వస్తున్నది. ఈ విధంగా రైతాంగానికి, రాష్ట్రం పైన ఆర్థిక వ్యవస్థ పైన చాలా ఇబ్బందులు వచ్చే పరిస్థితులు వున్నాయి. అందువల్ల ఆ రోజు మేము అందరం ఆలోచించి వాటర్ షెడ్ డెవెలప్‌మెంట్ తీసుకు వచ్చాం . ఆ రోజు నీరు – మీరు కార్యక్రమాల ద్వారా అప్ ల్యాండ్స్ ఎక్కడ ఉన్నాయో అక్కడ పెద్ద ఎత్తున స్ట్రక్చర్స్‌ను నిర్మించాలనుకున్నాము. రూ. 2,500 కోట్లు ఖర్చు పెట్టాము. ఆ రోజు మీరు ఇక్కడ ప్రతి పక్షంలో ఉండి ఈ కార్యక్రమం అనవసరమని అనేక విధాలుగా మాట్లాడారు. ఈ రోజు ఈ బడ్జెట్‌లో చూస్తే దానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, అప్ ల్యాండ్ అంతా కూడా ఈ వాటర్ స్ట్రక్చర్స్ వస్తే తప్ప మార్గం మరొకటి లేదని అన్నారు. మీరు ఇక్కడ నీరు – మీరు అని పేరు

చెప్పాల్సి వస్తుందని బాధపడుతూ ఆ పేరు మార్చి వాటర్ స్ట్రక్చర్స్ అంటూ ఇక్కడ యాజిటేజ్ పెట్టారని తెలియజేస్తున్నాను.

మనం ఒకటి ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో ఉన్న నీటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆ విధంగా ఉపయోగించు కోవాలి. మనకు మేజెర్‌గా రెండు రివర్స్ ఉన్నాయి. ఒకటి కృష్ణ , రెండవది గోదావరి . ఈ రోజు కృష్ణా నదిని చూసినట్లైతే నీరు ఎంత ఉన్నదో మనకు తెలుసు. ఇదివరకు మీరు ఇక్కడ ఉన్నారు. ఈ సమస్య స్ట్రక్చర్స్ లేకుండా , కాల్వలు, ప్రాజెక్టులు లేకుండా ఆ ప్రాంతంలో నీరు రాకుండా లేవు. ఆల్‌మట్టి కట్టిన తర్వాత పైన ఇంకా వాళ్లకు కావలసని పెండింగ్ ప్రాజెక్ట్‌లు వచ్చిన తర్వాత మనకు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఆ విషయాన్ని మేము పదే పదే అడిగాము. మిమ్ముల్నీ సహకరించమని చెప్పాము. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో ఆ రోజు ప్రధాన మంత్రిగా ఉన్న దేవె గౌడ గారు ఉన్నారు. వారిని అడిగి యునైటెడ్ ఫ్రంట్ తరఫున ఐదుగురు సభ్యుల కమిటీ ఒక దానిని వేశాము. జ్యోతి బసు గారి ఆధ్వర్యంలో ఆ ఐదుగురి సభ్యుల కమిటీ వారు ఆల్‌మట్టిపై 524 మీటర్స్‌కు పోవాలంటే కాదని , కాదు 519 మీటర్స్‌కే కన్ఫైన్ కావాలి అని రిపోర్ట్ ఇప్పించ గలిగాము. అయితే మొన్నటి వరకు మీరు మాట్లాడలేదు. ఇక్కడ ఉన్నప్పుడు చెప్పారు. రేపు మా ప్రభుత్వం వస్తే...... కర్ణాటక మీ ప్రభుత్వమే. మీ ప్రభుత్వం వస్తే కృష్ణా నదీ జలాల విషయం పరిష్కరిస్తామని మీరు మాట్లాడలేదు. ఈ రోజు ప్రజలు మీకు ఇక్కడ ఓట్లు వేశారు. కర్ణాటకలో, మహారాష్ట్రలో, కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉన్నది. ఇక్కడా మీ ప్రభుత్వమే. నేను మిమ్మల్ని అడుగుతున్నాను , ముఖ్య మంత్రి గారిని అడుగుతున్నాను ఈ విషయమై మీరు ఈ రోజు ఆలోచించండి. ఏదయితే ఎడిషినల్ సర్‌ప్లెస్ వాటర్ ఉందో దాని పైన మనకు హక్కు ఉంది. ఈ రోజు మనం ప్రాజెక్టులు కట్టిన తర్వాత నీళ్లు కూడా అవసరం . ఒకసారి ఫ్లడ్ వస్తే అవి పనికి వస్తాయి గానీ, ప్రతి సంవత్సరం కృష్ణా నదిలో వాటర్ ఉండాలి. కృష్ణా నదిలో నీరు తగ్గి పోయే ప్రమాదం ఉంది. ఆ విధంగా నీరు తగ్గినపుడు మనకు వచ్చే నీరు రాకపోతే చాలా ప్రమాదాలు వస్తాయని తెలియజేస్తున్నాను. అందువల్ల ఈ రోజు మన సి.ఎమ్ గారు చాలా గట్టిగా చెప్పారు. నిన్న , మొన్న మాట్లాడుతూ ఈ విషయంలో ట్రిబ్యునల్‌కు వదలి పెట్టామని అన్నారు. నేను అడిగేది ఈ రాష్ట్రం ప్రయోజనం పొందాలి మన రాష్ట్రాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

మీకు అక్కడ పరపతి ఉంది. ఆ పరపతిని ఉపయోగించు కోవాలి. మీ ప్రభుత్వమే అక్కడా ఉంది ఈ రాష్ట్ర ప్రజలు మీకు ఎక్కువ ఓట్లు వేశారు. తర్వాత మీరు మెజారిటీలో వచ్చారు. టిడిపి ప్రభుత్వం కేంద్రంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం ఉన్నపుడు చాలా వరకు ఎన్నో బెనిఫిట్స్ తీసుకు వచ్చింది. మీరు కూడా ఈ విషయం ఆలోచించండి. ఈ సమస్య పరిష్కారం కాంగ్రెసు పార్టీ చేతుల్లో ఉంది. వేరే పార్టీ చేతిలో లేదు. ఒకప్పుడు మా టిడిపి పార్టీ నుంచి ఎన్.డి.ఎ లో ఎన్నో ప్రాజెక్ట్‌లను మేము అడిగాము. ఈ రోజు మీ ప్రభుత్వంలో నాలుగ ప్రాంతాలలో ఉంది. కేంద్రంలో, 3 రాష్ట్రాలలో ఉంది. మీరు అందరూ ఆలోచించుకుని శాశ్వతంగా సర్‌ప్లెస్ వాటర్‌ను మనకు రావలసిన షేర్‌ను తెప్పించుకోవడం కోసం కృషి చేయండి. ప్రజలు మిమ్ములను అభినందిస్తారు. ఆ విధంగా మంచి జరుగుతుంది. రాష్ట్రం ముందుకు పోవడం కోసం పూర్తిగా ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

గోదావరిలో నీరు ఉన్నాయి. నిన్న మీ మంత్రి గారే చెప్పారు. 3 వేల టిఎమ్‌సి ల నీరు 30 సంవత్సరాలుగా సరాసరి సముద్రంలోకి పోతున్నదని అన్నారు. వచ్చింది భూములన్నీ అంతా మెట్ట ప్రాంతంలో పైన ఉన్నాయి. నీరు కింద జెనరేట్ అవుతున్నది. ఆ నీరు కావాలంటే మనకు మళ్లీ లిఫ్ట్ ఇరిగేషన్

తప్ప వేరే మార్గం లేదు. ఆ విధంగా గోదావరి నదిలోని సర్ప్లెస్ వాటర్‌ను సముద్రంలోనికి వెళ్లే నీటిని మనం ఉపయోగించుకోవాలి. అందుకు గాను మీరు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఒక టైం బౌండు ప్రోగ్రాం ఇచ్చారు. చాలా సంతోషం . మీరు అది చేయగలిగితే అందరూ అభినందిస్తారు. అయితే మీరు ఇచ్చిన టైమ్ బౌండు ప్రోగ్రాం లో డబ్బులు ఏ విధంగా మొబిలైజ్ చేస్తారు? అది చెప్పే పరిస్థితిలో మీరు లేరు. డబ్బులు ఎంత అని చెప్పకుండా కడమవి అన్నీ మాట్లాడితే మీరు చెప్పిన ప్రకారం కార్యక్రమం నెరవేర్చలేరు. ఏ విధంగా చేసి మీరు ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడం కోసం ప్రయత్నం చేస్తారు? వనరులు ఏ విధంగా సమకూరుస్తారు? ఆ విషయాలను మీరు ఆలోచించాలి. రాష్ట్రంలో మీరు దూరదృష్టితో ఆలోచించి కృష్ణానదీ జలాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆ విధంగా ఉపయోగించుకోండి.

గోదావరి వాటర్‌కు ఒక ప్రణాళిక తయారు చేసి ఆ ప్రణాళిక ద్వారా కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించాము. ఈ రోజు మీరు ఇచ్చిన 26 ప్రాజెక్టులు అన్నీ కూడా మేము చూస్తే కొన్ని టెండర్స్ పిలిచారు. కొన్ని సగంలో ఉన్నాయి. కొన్ని కంప్లీటెడ్ స్టేజ్‌లోఉన్నాయి. ఆ విధంగా మీరు రూ. 2300 కోట్ల 5 సంవత్సరాలలో ఖర్చు పెడితే, మేము 9 సంవత్సరాలలో టిడిపి హయాములో రూ. 10,250 కోట్లు ఖర్చు పెట్టాము. వాటర్ డెవలప్మెంట్ కోసం పెద్ద ఎత్తున నిధులు మొబిలైజ్ చేసి అవన్నీ మేము మెట్ట ప్రాంతాలలో ఇంప్లిమెంట్ చేశాము. నీరు – మీరు రూ. 2,500 కోట్లు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేశాము. ఈ రోజు మీరు రూ. 1200 కోట్లు మైక్రో ఇరిగేషన్ కింద, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకిల్ ఇరిగేషన్ కింద పెట్టాము. సమగ్ర వాటర్ మేనేజ్‌మెంట్ మీద కాన్సెన్ట్రేట్ చేయాలి. ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్క నీటి బొట్టను సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు మేము ఆలోచించాము. మీరు ఇంప్లిమెంట్ చేయడానికి ముందుకు వస్తున్నట్లు కనిపిస్తున్నది. కాని మీరు ఆలోచించవలసినది మైక్రో, డ్రిప్, స్ప్రింకిల్ ఇరిగేషన్ గురించి. మీరు 90 శాతం చేసి 5 లక్షలు తీసుకు వచ్చారు. మేము ఆ రోజు ఈ రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలలో పూర్తిగా 5 సంవత్సరాలలో 2 లక్షల హెక్టార్స్ రావాలని ఒక ప్రణాళిక చేశాము. దాని వల్ల నీరు పొదుపు అవుతుంది . అనేక విధాలుగా ఉపయోగ పడుతుందని ఆ రోజు ముందుకు పోయామని తెలియజేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో ఈ కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో మీరు ఆలోచించాలి ఆవిధంగా చేసి మనం ముందుకు పోవాలని తెలియజేస్తున్నాను.

రైతుల విషయంలో చూసినట్లైతే ఆత్మ హత్యల గురించి మాట్లాడారు. దాని గురించి ఆలోచించి మీరు ఒక ప్యాకేజ్ ఇచ్చారు. ఇదే హౌస్‌లో మనం డిస్కస్ చేశాము. చాలా సార్లు మాట్లాడారు. ఇంకా ఏ విధంగా అన్న దానిని గురించి మీరు క్లారిటీ ఇవ్వలేదని నా అభిప్రాయం . ఆత్మ హత్యలు చేసుకున్న వారికి మీరు పదే పదే చెప్పింది రూ. 50 వేలు కమర్షియల్‌గాను, మొత్తం రుణాలు సెటిల్ చేయడానికి ఇస్తున్నామని అన్నారు. ఒక లక్ష రూపాయలు వ్యవసాయ ఆపరేషన్స్ కోసం, జాయింట్ అకౌంట్ వేస్తామని అన్నారు. మీరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రూ. 50 వేలతో అతనికి ఉన్న అప్పు రూ. లక్ష, రెండు లక్షలు అప్పు ఉంటే బ్యాంకర్స్ సెటిల్ చేయడానికి ఒప్పుకున్నాయా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ విషయమై మీరు బ్యాంకర్స్‌తో మీటింగు పెట్టారా? ఆ మీటింగు పెట్టి ఆ బ్యాంకర్స్ మీటింగ్‌లో ఎంత అప్పు ఉన్నా సెటిల్‌మెంట్ రూ. 50 వేలతో చేయగలుగుతారా? లేకపోతే ఇది పేపర్ పైన మాత్రమే ఉంటుందా?

ఇంకొక ప్రక్క రూ. లక్ష పెట్టి ఎమ్.ఆర్.ఓను రైతును పెట్టారు. అనునిత్యం రైతు ఎమ్.ఆర్.ఓ వద్దకు పోయి, ప్రతి రోజూ పర్మిషను తీసుకుని వ్యవసాయం చేయాలంటే అది సాధ్యమా అని అడుగుతున్నాను. ఎన్నో

సమస్యలు ఉన్నాయి. ఎందుకు లిబరలైజ్ చేయలేదని అడుగుతున్నాను. ఆ విధంగా ఆలోచించాలి. ఆ విధంగా ఆలోచించండి. చనిపోయిన వారి కుటుంబ సభ్యులు బ్రతికున్న వారు అసలే తమ సభ్యులు చనిపోయి బాధ పడుతూ ఉంటే ప్రతి రోజూ మళ్లీ ఎమ్.ఆర్.ఓ వద్దకు పోయి అక్కడ ఆఫీసులో నిలబడితే ఈ సమస్య పరిష్కారం కాదు. ముఖ్య మంత్రి గారు చాలా క్లియర్‌గా హెల్ప్ లైన్ పెట్టారు. అందులో చాలా స్పష్టంగా చెప్పారు. ఈ పాలసీ ఎనౌన్స్ చేస్తూ ఎవరైతే ఆత్మహత్యలు చేసుకోవాలని ఇన్‌స్టూ్యషన్‌కు వచ్చారో, అలా వుంటే అలాంటి వారు ఈ హెల్ప్ లైన్ ఆఫీసుకు ఈ ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయండి. ఇమ్మీడియెట్‌గా ఆఫీసర్లు మాట్లాడుతారు. మీకు అనేక విధాలుగా సహాయం చేసి ఆత్మహత్యలు చేసుకుంటే ఎలాంటి సహాయం చేస్తున్నామో ఆ ప్యాకేజీనే మీరు దీనికీ ఇస్తున్నామని చెప్పారు.

మ. 12.30

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం నుంచి నారపరెడ్డిగారు అనే వ్యక్తి వస్తే ఆయన తో మాట్లాడుతూ ''కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నారు, ఎంత ఆదాయం వస్తుంది'' అని అడిగారు. ఆయనకు మొత్తం 4 లక్షల రూపాయలు అప్పు వున్నది. ఈ అప్పు ఏ విధంగా సెటిల్ చేయాలి? ఆయన ''రేపు ఊరికి పోతాను'' అంటే బస్సు చార్జిలు ఇచ్చి అతన్ని పంపించారు. రేపు ఆర్‌డిఒ మీ ఇంటికి వస్తాడు, మీతో మాట్లాడి మీ సమస్యను పరిష్కారం చేస్తారని పాలసీని డిమాన్‌స్ట్రేషన్ చేశారు. 50 వేల రూపాయలు ఆయన లోన్సు అన్ని సెటిల్ చేయడానికి ఇస్తామని, లక్షల రూపాయలు వ్యవసాయానికి ఇస్తామని వారు చాలా స్పష్టంగా చెప్పారు. నేను చెప్పడం కాదు వారి స్పీచ్ వుంది, ఫోటోలు ఉన్నాయి. నిన్న మంత్రి రఘువీరారెడ్డిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు. హెల్ప్‌లైన్ వున్నది. హెల్ప్‌లైన్ కౌన్సిలింగ్‌చేయడానికి ఉపయోగపడుతుంది అంటే కౌన్సిలింగ్ ఏమి చేస్తారని నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక పాలసీని ఇచ్చారు మంత్రులు కౌంటర్ చేయడానికి వీలు లేదు. అప్లికేషన్సు ఇప్పుడు ఎన్ని వచ్చాయి? ఎంతమందికి హెల్ప్‌లైన్‌లో వచ్చిన అప్లికేషన్సుకు సహాయం చేశారు. ఆత్మహత్యలకు మీరు డబ్బులు ఇస్తామన్నారు. మేము ఒక లిస్టు మీకు ఇచ్చాము. పేపర్లో చూస్తే ప్రతి రోజు 15, 20 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రమాణం స్వీకారం చేసినప్పుడు, ఈ రోజు నుంచి ఆత్మహత్యలు జరగవని చాలా గట్టిగా చెప్పారు. ఇక ఆత్మహత్యలు జరగవని మేము ఆశించాము. ప్రతి రోజు పేపర్లో చూస్తున్నాము ప్రాక్టికల్‌గా ఫీల్డులో జరుగుతున్నాయి . ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజి గ్రాస్ రూట్‌లో ఇంతవరకు డబ్బులు పోయిన పరిస్థితి లేదు. ఆత్మహత్యలు గురించి 47 మందివి కన్‌ఫర్మ్ అయినాయని, 14 మందివి వెరిఫికేషన్ చేస్తున్నామని మిగిలినవి కరెక్టు కావని చెప్పారు. 421 జి.ఒ. ఇస్యూ చేశారు 1998 నుంచి ఎక్కడైతే ఆత్మహత్యలు జరిగాయో ఆ ఆత్మహత్యలు అన్నిటికి కూడా డబ్బులు ఇస్తామని అప్లికేషన్ పెట్టుకోమన్నారు. అప్లికేషన్ పెట్టుకున్న తరువాత ఇంతవరకు ఒక్కరికి కూడా డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. రివైవ్ చేసినా ఎక్కడ కనబడడం లేదు. దీని పైన మీ స్టాండ్ ఏమిటో చేప్పాల్సిన అవసరం వుంది. ప్రజలు ఒక ప్రక్క కష్టాలో ఉన్నా డబ్బులు ఎప్పుడు ఇస్తారని అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. దీనిపైన ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని ఎవరికి కూడా ఎలాంటి అనుమానాలు రాకుండా ఒక క్లారిటి ఇచ్చి ప్రజలను ఆదుకోవలసిన అవసరం వుందని మీకు తెలియచేసుకుంటున్నాను. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ రంగంలో మేము చేయవలసిన పనులు చాలా స్పష్టంగా చేశాము. మేము చేసిన పనులవల్ల ఈ సంవత్సరం వర్షాలు పడితే తప్పకుండా అన్నీ స్ట్రక్చర్స్‌లో నీరు వస్తే భూగర్భ జలాలు విపరీతంగా పెరుగుతాయి. రాజశేఖరరెడ్డిగారు, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకటి చెప్పారు, ఈ రోజు అక్కడ ఒకటి మాట్లాడుతున్నారు. గవర్నర్‌గారి అడ్రస్‌లో అదే చెప్పారు. పూర్తిగా ఏవైతే పాలసీలు ఉన్నాయో అవి ఏ విధంగా చేశామో మీకు చెబుతున్నాము

తప్పు ఇంకొటి కాదు అని తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి 15 రోజులు అయినది ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశ్యంతో నేను చెప్పడంలేదు. 9 సంవత్సరాల మా అనుభవాలను ఏమి పనులు చేశాము, రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ విధంగా ముందుకు పోతున్నాము, ప్రభుత్వం ఏ డైరక్షన్‌లో పోతుంది మీకు సలహా ఇవ్వడం కోసం మేము ప్రయత్నం చేస్తున్నాము అది గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. విద్యుత్ రంగాన్ని ఒకసారి చూస్తే, మొత్తం రైతులకు 19,482 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇవ్వడమే కాకుండా నేను ముఖ్యమంత్రి అయిన తరువాత 5626 మెగావాట్లు ఉత్పత్తి వుంటే 10,635 మెగావాట్లకు పెంచడం జరిగింది. అదనంగా 5వేల మెగావాట్లు ఈ 9 సంవత్సరాలలో తీసుకొని వచ్చాము. ఈ రోజు చూస్తే 11 వేల కోట్లరూపాయలు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలలో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌స్ట్రెథన్ చేశాము. 400 కెవి సబ్ స్టేషన్లు, 222 కె.వి., 132 కెవి కొన్ని లక్షల ట్రాన్సుఫార్మాలు పెట్టి అదనంగా 3 వేల మెగావాట్లు కరెంటు ట్రాన్సిమిషన్ చేయడానికి వీలుగా ట్రాన్సిమిషన్ లైన్సు అన్నీ, డిస్ట్రిబ్యూషన్ లైన్సు అన్నీ స్ట్రెంథన్ చేశాము. అదే విధంగా నష్టాలు అయితే 37 శాతం నుంచి సుమారు 19.5 శాతానికి తగ్గించాము అంటే 50 శాతానికి తగ్గింది. అన్ని గ్రామాలకు 24 గంటలకు కరెంటు ఇవ్వడానికి లైన్సు అన్నీ వేశాము. అప్పుడు మేము అయితే ట్రైల్ చేశాము. వర్షాలు కురువకపోవడంవలన హైడల్ పవర్ పూర్తిగా పోయింది. గత 9 సంవత్సరాలకు ముందు ఒకసారి ఆలోచిస్తే పంటలు ఎండిపోయి, పంపు సెట్లు, బల్బులు కాలిపోయాయి, ఓల్టేజి పెంచాము. డిస్ట్రిబ్యూషన్‌లో చూస్తే 1,2,3 స్థానాలలో కెటిపిపి, ఆర్‌డిపిపి, విటిపిఎస్, కొత్తగూడెం , వచ్చాయి. జనరేషన్‌లో బాగా ముందుకు పోయాము. పిఎల్‌ఎఫ్ అయితే హైస్టు ప్రొడ్యూస్ చేశామని నేను గర్వంగా చెబుతున్నాను. గత సంవత్సరం కరువు వచ్చినా ఒక ఎకరం భూమి కూడా ఎండి పోకుండా కాపాడాము. సమర్ధవంతమైన ట్రాన్సిమిషన్ కంపెనీ, డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, జనరేషన్ కంపెనీలు మీకు అప్పచెప్పాము. ఎవరు లెక్కలు మార్చలేరు, దీనిని ఇంకా ఎంత సమర్ధవంతగా పెంచుతారు, మెరుగైన సేవలు వినియోగదారులకు ఇస్తారు. రిఫార్మస్ వచ్చినప్పుడు సమర్ధత పెంచి వినియోగదారులకు రేట్లు తగ్గిస్తామని ఆ రోజు చెప్పాము. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోల్ బ్యాక్ చేయమని డిమాండ్ చేశారు. ఇంత సమర్ధవంతమైన కంపెనీలు మీ చేతికి వచ్చాయి, ఏ విధంగా నడుపుతారో రాబోయో రోజులు నిర్ణయిస్తాయి. గవర్నర్ అడ్రస్ చూశాము సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు ఎక్కడ కనపడడం లేదు. పేదవాళ్ల కోసం పెద్దగా ఏమి కనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము. ఎడ్యుకేషన్ కోసం చాలా ప్రాధాన్యత ఇచ్చాము. కనీసం ఒక జనరేషన్ దెబ్బతిన్నా పిల్లలు బాగుండాలని వెలుగు ప్రాజెక్టు క్రింద 340 రెసిడెన్షిషల్ స్కూల్సు పెట్టాము. సుమారు 500 రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టాము. బ్రహ్మాండమైన స్కూలు బిల్డింగ్స్ కట్టి ముందుకుపోయాము. అదే విధంగా22 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు వుంటే రెండు వేల పోస్టులు తప్ప మిగతావి అన్నీ భర్తీ చేశాము. ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్సులో రిజర్వేషన్ కల్పించాము. ల్యాండ్ కొని ఇచ్చాము, పెన్షన్సు ఇప్పించాము, భారతదేశంలో ఎక్కువ పెన్షన్సు ఇచ్చేది మన రాష్ట్రంలోనే ఉన్నాయి. 26 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చాము. భారతదేశంలోనే మన రాష్ట్రంలో 7 సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డు క్రింద ఎక్కువ క్వాలిటీ ఇళ్లు కట్టించి ఇచ్చాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీస్‌కు అనేక కార్యక్రమాలు చేపట్టాము. ఆ కార్యక్రమాలన్నీ కూడా ఉపాధి కల్పించి సామాజికంగా, ఆర్ధికంగా పైకి తేవాలని ఉద్దేశ్యంతో చేపట్టాము. బిలో పావర్టీ లైన్ ఎంత, అర్బన్ పావర్టీ లైన్ ఎంత ఫిగర్సు ఇచ్చారు. భారత దేశం లో బిపిఎల్ రేషియే చూస్తే మనం రాష్ట్రంలో 15.77 శాతం ఉన్నది, మిగిలిన రాష్ట్రాలకంటే బిపిఎల్ తక్కువగా ఉంది. కర్నాటకలో 20.04, మధ్యప్రదేశ్‌లో 37.43, మహారాష్ట్రాలో 25.02 శాతం వున్నది. తమిళనాడు మన కంటే తక్కువ వుంది. పావర్టీ ఎరాడికేషన్‌లో ముందుకు వెళ్లాము, అనేక కార్య క్రమాలు ఉపయోగపడ్డాయి. మైనారిటీస్ కోసం మసీదులకు డబ్బులు ఇచ్చాము, షాదిఖానాలు కట్టించాము. ఎకనమిక్‌గా సామాజికంగా చదువుల పరంగా

ముందుకు తీసుకొనిపోయామని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకుంటున్నాను.

మ.12.40

అదేమాదిరిగా స్పీచ్‌లో ఎడ్యుకేషన్‌గురించి మాట్లాడేటప్పుడు లిట్రసీ విషయం మాట్లాడారు, కన్వీనియెంట్‌గా మాట్లాడారు. 1989-94 మధ్య కాలంలో మీరు ఉన్నప్పుడు ఒక్క టీచర్‌ను కూడా మీరు నియమించలేదు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 46,000 స్కూల్ బిల్డింగ్స్ కట్టాము. 1991లో లిటరసీ రేటు 41% ఉండగా దానిని 73%కు పెంచాము. ఈనాడు ఈ లిటరసీ శాతం ఇంకా పెరిగే అవకాశం ఉన్నది. 2005-06 సంవత్సరాలకల్లా 100% లిటరసీ సాధించాలనే ఒక కార్యక్రమం పెట్టాము. దానిని ఏవిధంగా సాధించాలో మీరు ఆలోచించాలి. 1,76,000 మంది టీచర్స్‌ను ఇచ్చాము. పాప్యులేషన్ కంట్రోల్‌లో చాలా స్పష్టంగా ముందుకుపోయాము. మానవ వనరుల అభివృద్ధిని మీరు చూస్తే ఒక ప్రక్క పాప్యులేషన్‌ను కంట్రోల్ చేస్తూ ఇంకో ప్రక్క ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చాము. గేట్, ఆల్ ఇండియా లెవెల్లో జరిగే పరీక్షల్లో రాష్ట్ర విద్యార్థులు ముందుండే పరిస్థితి తెచ్చాము. 20 లక్షల ఇంటి జాగాలు ఇచ్చాము. మహిళలకు అనేక కార్యక్రమాలు చేశాము. గడచిన 9 సంవత్సరాల్లో ఒక నిర్దిష్ట కార్యక్రమం పెట్టుకుని మానవ వనరులను అభివృద్ధి చేశాము. గతంలో ఈ రాష్ట్రంలో ఎక్కడా పి.హెచ్.సి. బిల్డింగ్స్ లేని విషయం మీకు చూశారు. రిఫరల్ హాస్పటల్స్‌కు పెద్దపెద్ద బిల్డింగ్స్ కట్టి ఎక్విప్‌మెంట్ ఇచ్చాము, డాక్టర్స్‌ను నియమించాము, టోటల్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాము. ఇదే హౌస్‌లో ఎయిడ్స్‌వంటి కమ్యూనికబుల్ డిసీజెస్‌పైన మనం చర్చించాము.

జన్మభూమిగురించి మాట్లాడుతూ అది రద్దుచేస్తామని మాట్లాడారు. ఈ విషయాన్ని మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. జన్మభూమి ఎప్పుడూ ఒక కార్యక్రమంగా తీసుకోలేదు. దీనిని ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకున్నాము. ప్రజల్లో దేశ భక్తిని ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలకు తెలియచేయాలని, వారిలో ఒక చైతన్యం తీసుకురావాలని, ప్రజలయొక్క భాగస్వామ్యం అవసరమని గుర్తెరిగి ఈ కార్యక్రమం చేపట్టాము తప్ప ఇంకొక ఉద్దేశ్యంతో కాదు. డీసెంట్రలైజేషన్‌లో భాగంగా ప్రజలకు ఎంపవర్‌మెంట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో మండల టీమ్ అంతా కలిసి ఈ కార్యక్రమం చేశారు. మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి గ్రామసభలు పెట్టాము. గ్రామ సమస్యలు విన్నారు. ఎన్ని సమస్యలు వెళితే అన్ని సమస్యలు పరిష్కరించటానికి దీనిద్వారా మార్గం దొరికింది. మీరు ఇప్పుడు ఏ కార్యక్రమమైతే చేస్తున్నారో దానిని ప్రజలకే వదిలిపెడుతున్నాను. ఈ కార్యక్రమాలవల్ల ప్రజలకు లాభం చేకూరుతుందో, లేదో రాబోయే రోజుల్లో ప్రజలకే తెలుస్తుంది. దానిగురించి నేను మాట్లాడటం లేదు.

శ్రీ కె. రోశయ్య: జన్మభూమిగురించి మీరు ప్రస్తావించారు. మీ పద్ధతి తప్పులేదు. కాని నాకు కావలసిన ఒక్క విషయం ఏమంటే జన్మభూమి కార్యక్రమంక్రిందే గ్రామసభలు జరిగాయా లేక పంచాయితీరాజ్ చట్ట ప్రకారం గ్రామసభలు జరపాలనే నిబంధన ఉందా, లేదా? దానిగురించి చెబుతారా? నాకు తెలిసినంతవరకు, subject to correction, పంచాయితీరాజ్ చట్టాల ప్రకారం గ్రామసభలు జరపాలని చాలా

స్పష్టంగా ఉన్నది. జన్మభూమి కార్యక్రమం పేరుతో గ్రామసభలు జరపాలని ఎక్కడైనా ఉన్నదా? దీనిపై తమ ఉద్దేశ్యమేమిటో తెలపీయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: స్థానిక సంస్థలను బలోపేతం చేయటానికి చాలావరకు ఆర్డర్స్ ఇస్యూచేశాము. అదేవిధంగా జన్మభూమిని స్ఫూర్తిగా తీసుకోమన్నామే తప్ప జన్మభూమివల్ల స్థానిక సంస్థలు బలహీనపడిన పరిస్థితి లేదు. ఇది ఒక స్ఫూర్తిగా తీసుకోమన్నాము. ఆవిధంగా ప్రజలకు దగ్గరకావటానికి జన్మభూమి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో మనం ముందుకుపోయాము. గ్రామసభలో గతంలో జరపలేదు. మా 9 సంవత్సరాల పరిపాలనలో 3 నెలలకో లేక 6 నెలలకో ఒకసారి గ్రామసభలు పెట్టాము. అందుకు ఈ జన్మభూమి కార్యక్రమమే ఒక ఉదాహరణ. ప్రభుత్వం చేసే ప్రతి ఒక్క కార్యక్రమం ట్రాన్స్‌పరెంట్‌గా చేశాము. అన్ని వివరాలు ఆయా ఊర్లలో పెట్టాము. అధికారులను బాధ్యులను చేశాము. ప్రజలకు కూడా అధికారులను అడిగే ధైర్యం ఇచ్చాము. అధికారులు ప్రజలవద్దకు వెళ్లే పరిస్థితి తెచ్చాము. ఆవిధంగా చేశాము తప్ప ఇంకొకటి కాదు. ప్రతి ఒక్క పార్టీకి కొన్నికొన్ని ప్రోగ్రామ్స్ ఉంటాయి. మీరు ఇప్పుడు కొన్ని ఆలోచిస్తున్నారు. అవి ఏవిధంగా పనిచేస్తాయో మీకే తెలుస్తుంది. నేను దానిపై కామెంట్ చేయటంలేదు. మేము కొందరి కోసం జన్మభూమి కార్యక్రమం పెట్టలేదు. ఆ కార్యక్రమాన్ని ఒక స్ఫూర్తి కొరకు పెట్టాము. నేను ఆ కార్యక్రమం పెట్టింది రోశయ్యగారు చెప్పారని కాదు, పనుల కోసం కాదు. ప్రజలకు దగ్గర కావాలని ఆ కార్యక్రమాన్ని పెట్టాము. చాలామంది ప్రజాప్రతినిధులు ప్రజలవద్దకు వెళ్లే పరిస్థితి లేకుంటే జన్మభూమిద్వారా అను నిత్యం వారిని ప్రజలకు దగ్గరగా చేయాలని ఇది పెట్టాము. ఎవరేమనుకున్నా ఈ కార్యక్రమం మంచే చేసింది. రాబోయే రోజుల్లో ప్రజలే నిర్ణయిస్తారు.

ఈనాడు గవర్నర్స్ అడ్రస్ చూశాము. రెండు, మూడు విషయాలు ఇక్కడ ప్రస్తావించాలి. గతం 40 సంవత్సరాల్లో ఎప్పుడూ లేనంతగా ఇటీవలి కాలంలో మన రాష్ట్రంలో కరువు వచ్చింది. గవర్నర్స్ అడ్రస్‌లో కనీసం కరువుగురించి మాట్లాడలేదు. సమస్యను మీరు హైడ్ చేయాలని, డైల్యూట్ చేయాలని భావిస్తున్నట్లుగా దాన్నిబట్టి అర్థమౌతోంది. ఈ రాష్ట్రంలో వచ్చిన సమస్యలన్నింటికీ ప్రధానమైన కారణం కరువు. రాష్ట్ర ప్రభుత్వం 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చి కరువు బారినుండి ప్రజలను ఆదుకున్నాము. గ్రామీణ ప్రాంతాలలో పేదవారిని ఆదుకోగలిగాము. ప్రజలు పనులు చేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీవారు కూడా పనులు చేసుకున్నారు. మేము ప్రతిదానిని రెవ్యూ చేశాము. ఒకటి, రెండు తప్పులు జరిగితే వాటిని ప్రజలకు భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారు. తప్పులేమైనా ఉంటే వాటిని కరెక్ట్ చేసుకోవటంలో నేను మొదట ఉంటాను. నాకు భేషజాలు లేవు. 1975-80 మధ్య కాలంలో మీరు ఏవిధమైన కార్యక్రమాలు చేశారో కూడా ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలి. నేనెవరినీ క్రిటిసైజ్ చేయటంలేదు. మీ ఫెయిల్యూర్స్‌ను మీరు ఒప్పుకున్నారు. డబ్లు.టి.ఓ. గురించి మాట్లాడారు. " ఈమధ్యనే ఏర్పాటుచేసిన రైతుమిత్ర గ్రూపులను మరింతగా బలోపేతం చేయడమవుతుంది. టెక్నాలజి, క్షేత్ర పరిజ్ఞానం, మెరుగైన విధానాలను బదిలీ చేయటంలో ఇవి కేంద్ర స్థానంగా ఉంటాయి. డబ్ల్యు.టి.ఓ.కు సంబంధించిన చిక్కులగురించి తెలియచెప్పాలి. భవిష్యత్తులో వ్యవసాయ విషయంలో జరిగే ఏదైనా డబ్ల్యు.టి.ఓ. ఒప్పందానికి సంబంధించి ఉత్పన్నమయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి వీలుగా రైతులను చైతన్యపరచాలి" అనే మాట చెప్పారు. ప్రభుత్వాన్ని గురించి చెప్పుకున్నారు. ఇది మేము చేశామని చెప్పుకున్నారు. మీరు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడే ఈ డబ్ల్యు.టి.ఓ. వచ్చింది. అది కూడా ఒప్పుకుంటే బాగుండేది. మీరు ఆ రోజు ప్రజలతో చర్చించకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. దానికి

పర్యవసానంగా చాలా సమస్యలు వచ్చాయి. ఈనాడు రైతుల సమస్యలకు కారణం డబ్ల్యు.టి.ఓ. ఒప్పందమేనన్న విషయం మరచిపోరాదు.

మ. 12.50

అదేమాదిరిగా అధ్యక్షా, ఇంకొకపక్క చూస్తే రోడ్ల గురించి మాట్లాడారు. పోర్ట్స్ గురించి మాట్లాడారు. ఏర్‌పోర్ట్స్ గురించి మాట్లాడారు. ఇవన్నీ చూస్తే మేము ఆ రోజు ఏవైతే ప్రారంభించామో అవన్నీ మాట్లాడారు తప్ప కొత్తవి ఒక్కటి కూడా లేదు. లెదర్ పార్క్స్, అపెరల్ పార్క్స్, టెక్స్‌టైల్ పార్క్స్, స్పెషల్ ఎకనమిక్ జోన్ ఇవ్నీ మీరు చెప్పారు. ఆరోజు మా ప్రభుత్వం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏయే స్కీమ్స్ తీసుకొచ్చిందో అవన్నీ ఇక్కడికి తీసుకొచ్చాము. ముఖ్యంగా ఈ లెదర్ పార్క్స్ వల్ల ఏడు లక్షల మంది మాది కులస్తులు ఎవరైతే లెదర్ వర్క్స్ చేస్తారో వారికి ఉపాధి కల్పించడం జరిగింది. అదేవిధంగా అపెరల్ పార్క్స్ వల్ల ఆ వృత్తి దారులకు ఉపాధి కల్పించడం జరిగింది. ఇక మీరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు గురించి చెప్పారు. నాలుగు వేల మెగావాట్లను అదనంగా తీసుకొస్తామని మీరు చెప్పారు. ఆ రోజు మేము దాన్ని తీసుకురావడానికి చర్యలు తీసుకుని టెండర్స్ ఖరారయ్యే దశలో ఎలక్షన్స్ రావడం వల్ల ముందుకుపోలేకపోయాము. ఇక ఇండస్ట్రీస్ గురించి మాట్లాడారు. వాస్తవాలను అవాస్తవాలుగా మాట్లాడే పరిస్థితికొచ్చారు. ఇండస్ట్రీస్‌లో 22వ ప్లేస్‌లో వున్న రాష్ట్రాన్ని రెండు/ మూడు స్థానానికి తీసుకువచ్చాము. ఫిగర్స్‌ను ఎవరూ మార్చలేరు. ఇవి ఆల్ ఇండియా లెవెల్‌లో వుంటాయి. ఈ రాష్ట్రాన్నిఅనేక విధాలుగా అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకుపోగలిగాము. ఆ కాలంలో ఒక మంచి ఇన్‌స్టిట్యూషన్స్ బిల్డప్ చేయాలనే ఉద్దేశంతో ముందుకుపోయాము. ప్రతి దానిలో రిఫార్మ్స్ తీసుకువచ్చాము. ఆ విధంగా తీసుకురావడం వల్ల ఈ నాడు రాష్ట్రంలోని అని న మునిసిపాలిటీలలోనూ మెరుగైన సదుపాయాలు కల్పించబడుతున్నాయి. ఆ రోజు తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ నాడు హైదరాబాదుతో సహా అన్ని కార్పోరేషన్లలోనూ, మునిసిపాలిటీలలోనూ ఆదాయం గణనీయగా పెరిగింది. ఖర్చులు కూడా దుబారా కావడం లేదు. ఆ విధంగా అనేక పనులు చేశాము. ఈ రోజు డి.ఎఫ్.ఐ.డి. ద్వారా డబ్బు తీసుకొచ్చి ఎంప్లాయ్‌మెంట్ కోసం ముందుకు పోయాము. నీటి విషయంలోనూ చాలా సంతృప్తికరమైన పరిస్థితి వుంది. పబ్లిక్ సెక్టార్ చూస్తే చాలా వరకు దాన్ని స్ట్రీమ్‌లైన్ చేశాము. లాస్ మేకింగ్ వాటిని లాభాల బాటలోకి తీసుకురాగలిగాము. రు.1250 కోట్ల నష్టాలతో నడుస్తున్న సింగరేణి కాలరీస్‌ను నష్టాల నుండి గట్టెక్కించి నేడు రు.400 కోట్ల మేరకు లాభాలు సాధించే విధంగా తీసుకురాగలిగినందుకు గర్వపడుతున్నాను. అదేవిధంగా చూస్తే చాలా కార్యక్రమాలతో మేము ముందుకుపోయాము. ఈ రోజున ఈ ప్రభుత్వంలో గవర్నర్స్ అడ్రెస్ చూస్తే కొత్త ఆలోచనలు పెద్దగా లేవు. బహుశా బడ్జెట్‌లో ఏవైనా ఇనోవేటివ్‌గా రోశయ్య గారు చేస్తారేమో చూడాలి. I Wish him all the best. ఈ గవర్నర్స్ అడ్రెస్ చూసినప్పుడు చాల వరకు పాతవి తప్ప కొత్తవి పెద్దగా లేవు. వ్యవసాయ రంగాన్ని ప్రొడక్టివ్‌గా చేయాలనే ఉద్దేశంతో సాయిల్ న్యూట్రియన్స్ దగ్గరి నుంచి ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలో, ఏవిధంగా రైతులను ఆదుకోవాలో ఆ కార్యక్రమాలను గురించి అమలుచేయాలని కోరుతున్నాను.

మేము రైతులకు 75 శాతం నుంచి 90 శాతం వరకు విత్తనాలపై సబ్సిడీ ఇ,చ్చాము. రాష్ట్రంలో ఇంకా కరువు వుంది. ఇప్పుడు కూడా రైతులకు మేలైన విత్తనాలను సబ్సిడీకి సరఫరా చేయవలసిన అవసరముంది. ఇప్పుడు మంచి క్లారిటీతో ఖరీఫ్‌కు పోవలసిన అవసరముంది. అందుకోసం రైతులకు

రుణాలను ప్రొవైడ్ చేయాలి. కాని రుణాల విషయంలో బ్యాంకులు ముందుకు రాకపోవచ్చుననే మాట వింటున్నాము. అదేవిధంగా కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి కూడా రుణాల మంజూరు విషయంలో కొన్ని సమస్యలున్నట్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. రైతులకు రుణాలు దొరక్కపోతే ప్రమాదకర పరిస్థితి ఏర్పడే అవకాశముంది. ఈ విషయంలో మీరు ఏవిధంగా దృష్టి పెట్టదలచుకున్నారో ఆ విషయాన్ని సభ ముందు పెట్టాలని కోరుతున్నాను. ఇక ఈరోజే ఉదయం సభలో చర్చించుకున్నాము. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన దాడులు జరుగుతున్నాయన్న విషయం గురించి. ద3యచేసి నేను ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. మీ సమయాన్ని మంచి పనులు చేయడానికి వినియోగించుకోండి. అనవసరంగా తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు చేయడం వల్ల మీకు లాభం కలుగదు. దీని వల్ల మేకే నష్టం జరుగుతుంది. అది మంచిది కాదు. మా మీపార్టీ కార్యకర్తలపైన దాడులు జరిగితే మీరు ఏవిధంగా చేస్తారో అదేవిధంగా తెలుగుదేశం కార్యకర్తలను కాపాడుకోవడానికి మేము కూడా ముందుంటాము.

MR.SPEAKER: I have a small announcement to make.

## ప్రకటన

I am to announce to the House that a working lunch has been arranged for the Members in the inner lobbies of the Assembly from 1.00 p.m. onwards. Members are requested to participate in the lunch. Press is also requested to participate in the lunch.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రైతుల విషయంలో ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకోబోతుందో, ఏయే చర్యలు తీసుకోవాలనుకుంటున్నారో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. వీటి కోసం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ముందుకు పోవలసిన అవసరముంది. వారి రుణాలను ఎన్ని రోజుల్లో సెటిల్ చేస్తారో, ఖరీఫ్ సీజన్ వస్తుంది కాబట్టి వారికి ఖరీఫ్ రుణాలను ఏవిధంగా సమకూర్చాలనుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా హెల్ప్ లైన్ ప్రోగ్రామ్ కిం ద ఇప్పటి వరకు ఎంతమంది రైతులకు సహాయం అందించారో, ఏవిధంగా ప్రొసీజర్‌ను స్ట్రీమ్‌లైన్ చేయాలనుకుంటున్నారో చెప్పాలి. ఇప్పుడు రైతులకు విత్తనాలు ఇవ్వవలసిన అవసరముంది. అదే మాదిరిగా భూసార పరిరక్షణ చర్యలు కూడా తీసుకోవలసిన అవసరముంది. భూసార పరిరక్షణకు అవసరమైతే సబ్సిడీ ఇవ్వాలి. జిప్సమ్‌కు 70 శాతం, సల్ఫేట్‌కు 50 శాతం సబ్సిడీని ఇచ్చి మేము భూసార పరిరక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా పెస్ట్‌ను కూడా పూర్తిగా కంట్రోల్ చెయ్యయడం జరిగింది. అదేమాదిరిగా పెస్టిసైడ్స్ విషయంలో అడల్ట్రేషన్‌ను కూడా కంట్రోల్ చేశాము.ఈ విషయాలలో మీరు ఏమి చేయాలనుకుంటున్నారో చెప్పాలి. సీడ్ సబ్సిడీ విషయంలో మీరు 90 శాతం ఇస్తారా? ఇస్తే ఏవిధంగా ఇవ్వాలనుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా అధ్యక్షా, ఎన్నికల సందర్భంలో మీరు ఎన్నో హామీలిచ్చారు. కొన్ని హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఇరిగేషన్ ప్రాజెక్టున్నను మూడేళ్లలో పూర్తి చేశామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. కాని నిన్న మళ్లీ ఈ హౌస్‌లో జరిగిన చర్చలో ఐదేళ్లలో చేస్తామన్నారు. రేపు, ఎల్లుండి ఇంకేమి మాట్లాడతారో అర్థం కావడం లేదు. హామీలు ఇవ్వడం మాత్రమే కాదు. వాటిని నిలబెట్టుకోవడం కూడా చాలముఖ్యం . మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనలో అనేక విషయాల్లో ముందుకు పోయాము. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని,ఒక ఆదర్శ రాష్ట్రంగా తయారు చేయాలని చాలా

కార్యక్రమాలు చేపట్టాము. మీరు కూడా చెప్పండి. మీరు ఏమేమి కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నారో చెప్పండి.

మ 1.00

ఆరోజు మేము ఏవైతే కార్యక్రమాలు ప్రారంభించామో వాటినే మీరు కూడా ప్రారంభించారు. అయితే మీరు ఏవిధంగా కార్యక్రమాలు చేస్తారు, ఏవిధంగా వనరులు సమీకరిస్తారు, ఏవిధంగా ఈ కార్యక్రమాలను జయప్రదం చేస్తారో చెప్పాలి. ఒకవైపు అనేక హామీలు ఇచ్చారు, అదే విధంగా సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను దూరదృష్టితో అమలు చేస్తారా? ప్రతి ఒక్కరి సమర్థత పెంచాలని అనునిత్యం పని చేశాం . పబ్లిక్ సెక్టార్‌లో గాని, ప్రతి డిపార్టుమెంటులో గాని, మున్సిపాలిటీలలో గాని సమర్థత పెంచడానికి ప్రయత్నం చేశాం . రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో ఎన్నికలు జరిగితే అక్కడ బిఎస్‌పి ఫ్యాక్టర్ పని చేసిందని, అక్కడ రోడ్లు, కరెంటు, నీళ్లు ఈ మూడు పని చేశాయని అంటున్నారు. కాని ఇక్కడ ఆ మూడు సమస్యల గురించి మాట్లాడ లేదు. వ్యక్తిగత సమస్యల మీద దృష్టి పెట్టారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గాని, ప్రతి విషయంలో కూడా ఒక పద్ధతి ప్రకారం చేసుకుంటూ వెళ్లాం . ఆ విధంగా ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేశాం . ఈ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వానికి పది, ఇరవై సార్లు ఫోన్లు చెసి స్ట్రక్చరల్ లోన్ అడ్జస్ట్ మెంటు, పవర్ సెక్టార్ కు సంబంధించిన లోన్, అదే విధంగా ఫిస్కల్ ఇన్‌సెంటివ్ తదితర రూపాలలో డబ్బులు తీసుకొచ్చాం . ఆవిధంగా ఒక మంచి వ్యవస్థను తెచ్చాం . మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం ఏవైతే ఇనిస్టిట్యూషన్స్ వున్నాయో వాటిని ముందుకు తీసుకపోవలసిన అవసరం వుంది. రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి మాపూర్తి మద్దతు ఉంటుంది. ఒక కన్‌స్ట్రక్టివ్ అప్రోచ్‌తో పని చేస్తాం, ఏదైనా ప్రజలకు అన్యాయం చేసినపుడు మాత్రం చాలా గట్టిగా పోరాడుతాం, అందులో రాజీ లేదు . తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది, రాష్ట్రాన్ని ముందుకు తీసుకపోవడానికి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో మేము భాగస్వాములవుతాం . ఎక్కడైనా సరే తప్పుడు నిర్ణయాలు ఉంటే నిర్మొహమాటంగా పోరాడుతాం, ప్రజల పక్షాన ఉంటామని మరొకసారి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఇంతకు ముందు ప్రమాణ స్వీకారం చేయని సభ్యులు ఇప్పుడు ఓత్ తీసుకుంటారు. ఆ కార్యక్రమం అయిన తర్వాత గవర్నర్ ప్రసంగం పై చర్చ కొనసాగిద్దాం . Now, Smt. V. Sunitha Laxma Reddy will take Oath.

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారం

(శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి దైవ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. )

## గవర్నర్ ప్రసంగంపై చర్చ కొనసాగింపు

శ్రీ జి. విజయరామారావుః స్పీకర్ సార్, పన్నెండవ శాసనసభను ఉద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగంపై ప్రవేశపెట్టిన తీర్మానానికి టిఆర్ఎస్ తరపున సంపూర్ణంగా మా మద్దతును ప్రకటిస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించి అనేక అంశాలను స్పృశించడం జరిగింది. ఇంతకు ముందు పెద్దలు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, గవర్నర్‌గారి ప్రసంగంలో

ఉన్న అంశాలన్నీ కూడా  తెలుగుదేశం పార్టీవే, అందులో  కొత్తగా ఏ అంశాలు కూడా చేర్చబడలేదన్నారు.   ఇది తమ ప్రసంగంలాగే ఉందని వారి అభిప్రాయాన్ని చెప్పారు.     ఈ గవర్నర్‌గారి ప్రసంగంలో గతంలో ఉన్న ప్రభుత్వం చేర్చని అంశాలు కనిపిస్తున్నాయి.   శాంతి భద్రతలపై, నక్సలైట్లతో చర్చలు జరపడానికి  ప్రభుత్వం ముందుకు వచ్చిన అంశం ఇందులో వుంది.   మా తెలుగుదేశం మిత్రులకు  అది కనిపించకపోవడం, ఆ అంశంపై ప్రస్తావించకపోవడం  చాలా విచారించదగ్గ విషయం .  నక్సలైట్లతో చర్చలు జరిపే విషయంపై తెలుగు దేశం పార్టీ యొక్క వైఖరేమిటో  మాజీ ముఖ్య మంత్రి అయిన చంద్రబాబు నాయుడు గారు వెల్లడి చేయవల సిన అవసరం ఉంది.  దీనికోసం ప్రజానీకమంతా ఎదురు చూస్తోంది.  అయితే ఆ అంశం లేనట్లుగా వారు చెబు తున్నారు.  రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి కాకముందు కాంగ్రెస్ పార్టీ తరపున  ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చారు.  వాటన్నింటినీ కూడా ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

తెలంగాణా హామీ కూడా అమలవుతుంది. మేము ఇక్కడ వున్నదే తెలంగాణా కొరకు.   గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఎంత కోరినా విద్యుచ్ఛక్తి ఛార్జీలు తగ్గించడానికి తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు రాలేదు. మాఫీ చేయమంటే ముందుకు రాలేదు.  కాని కాంగ్రెస్ పార్టీ విద్యుచ్ఛక్తి సంబంధించి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది.  ప్రస్తుత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఎంతో ధైర్యంగా, సాహసోపేతంగా తాము ఇచ్చిన హామీ లను ఇంప్లిమెంటు చేస్తున్నారు.  ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల,  విద్యుత్ ఛార్జీల బకాయిలు మాఫీ చేయడం వల్ల ఈరోజు రాష్ట్రంలో  23లక్షల కరెంటు మోటార్లు వాడే రైతాంగానికి మేలు జరిగింది.  రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగ మంతా దీన్ని హర్షిస్తోంది.   ఇక్కడ ఒక విషయం గమనించాలి.  గతంలో విద్యుచ్ఛక్తి విషయంలో – మాకు విద్యుత్ ఛార్జీలు పెంచకండి, మేము విద్యుచ్ఛక్తి ఛార్జీలను మోయలేము, భారమవుతున్నాయి, బిల్లులను తగ్గించండని రైతులందరూ బషీర్‌బాగ్  చౌరస్తాలో  ధర్నా  చేస్తే అప్పుడు మీరు(తెలుగుదేశం) ఏమి చేశారో జనానికి బాగా గుర్తు, మీకు కూడా గుర్తుండే ఉంటుంది.  ప్రజలు ఏదైతే కావాలని కోరారో,  ప్రతి రైతు కుటుంబం నుంచి ఏదైతే కావాలని కోరారో అటువంటి విద్యుచ్ఛక్తి అంశం పై మీరు దృష్టి కేంద్రీకరించకుండా ప్రజలు అడగని, ప్రజలు కోరని  అనేక కార్యక్రమాలు చేపట్టారు.   ప్రజలెప్పుడూ కూడా మీదగ్గరకు, ముఖ్య మంత్రిగారి దగ్గరకు, ప్రభుత్వం వద్దకు దరఖాస్తులు పట్టుకుని మీ చుట్టూ తిరగలేదు.   ప్రజలు కావాలన్నవి మాత్రం మీరు చేపట్టలేదు, అందుకే వారు మిమ్ములను విడిచిపెట్టి వెళ్లారు.  కాని మీరేమో ప్రజల పక్షాన ఉంటా మని అంటున్నారు.     ప్రస్తుత ముఖ్యమంత్రిగారు హామీలను ఇంప్లిమెంటు చేయడం మొదలు పెట్టారు. వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని చంద్రబాబు గారు చెబుతున్నారు.    కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాజశేఖర్‌రెడ్డిగారు  ఇంకొక ముఖ్యమైన హామీ ఇచ్చారు.  హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల చుట్టు పక్కల ఉన్న విలువైన భూములను అమ్మిన విషయంపై కూడా విచారణ చేయిస్తామనే హామీ ఇచ్చారు.

మ.1.10

ఇది అత్యున్నతమైన న్యాయమూర్తితో  విచారణ జరిపించాలి.  హైదరాబాదు చుట్టూ ఉన్న భూములన్నీ ఎవరి పరం అయ్యాయి?  ఏ విధంగా వారికి చేరాయో తెలుసుకోవలసిన అవసరముంది.  గవర్నర్‌గారు చేసిన ప్రసంగంలో కొన్ని అభ్యంతరకరమైన  అంశాలున్నాయని, రాజకీయం చేశారని పత్రికలలో చూశాము.  అది ఏమిటంటే తెలుగు వర్షన్‌లో 3వ పేజిలో  **ప్రతి ఎన్నికలోను మనం నేర్చుకోవలసిన  ఏదో ఒక కొత్త విషయం ఉంటుంది.  ఇటీవల ముగిసిన ఎన్నికలను బట్టి చూస్తే, అధికారంలోనూ, ప్రజా జీవనంలోను వున్న వారు, పురోభివృద్ధికి వాస్తవంగా నోచుకోనట్టి చాలా మంది ప్రజల సమస్యల పట్ల చైతన్యవంతంగా**

వ్యవహరించకపోయినట్లయితే , అట్టి వారిని ప్రజలు మన్నించరనే విషయం బాగా స్పష్టమైంది. అంతేకాకుండా తమంత తాముగా ఏర్పరచుకొన్న ఊహా లోకంలో జీవించే ప్రభుత్వాలు, తమను విశ్వసించేటట్లు చేసే మార్గాన్ని కూడా ప్రజలు మన్నించరనే విషయం కూడా స్పష్టమైంది. ఇటీవల ఎన్నికలలో ప్రజలచే నిరాకరించబడిన వారికి మాత్రమే కాకుండా, ఎన్నికలలో గెలుపొందిన వారికి కూడా ఇది గుణపాఠంగా ఉంటుంది, అని ఈ పేరా చెప్పింది. ఈ పేరా సభలోకి వచ్చిన ప్రతి ప్రజాప్రతినిధికి వర్తిస్తుంది. ఇది ఎందుకు అభ్యంతరంగా ఉందో ప్రజలు నిర్ణయం చేయాలి. గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్యలపైన చర్చకు లేవనెత్తడం జరిగింది. ఆత్మహత్యలకు సంబంధించిన విషాదమైన సంఘటనల గురించి ఈ సభ చర్చకు తీసుకుంది. దాని గురించి ప్రభుత్వ పరంగా సభ్యులందరూ చర్చించారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పైన చర్చ ఎన్నికల అంశంగా మారింది. ఎన్నికల ముందు కాంగ్రెసు పార్టీ , టిఆర్ఎస్ మేము అధికారంలోకి వస్తే, మా నుండి మీకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఆరోజు మాకు హామీ ఇవ్వడం జరిగింది. ఇది ఎన్నికల అంశంగా తీసుకొని ప్రజలు స్పష్టమైన నిర్ణయానికి వచ్చారు. గవర్నర్‌గారి ప్రసంగంలో వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. వ్యవసాయం పైన నిన్న ఇవాళ జరిగిన చర్చలలో చాలా అంశాలు సభ దృష్టికి వచ్చాయి. వ్యవసాయం చేసే రైతన్నల పరిస్థితికి మూల కారణం నిరంతరంగా కొనసాగుతున్న కరువు కాటకాలను దీర్ఘకాలిక కార్యక్రమాలతో కరువును నివారించే ప్రయత్నం చేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలం అయినందున రైతాంగం అంతా ఆగం అవుతున్నారు. రైతులందరూ ఆత్మహత్యలకు సిద్ధం అయ్యారు. వారి అప్పులను కడతామని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం చెప్పినా ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ఆత్మహత్యల నివారణకు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. వ్యవసాయ రంగంలో సాగునీటి రంగం, విద్యుచ్ఛక్తి రంగం ముడిపడి ఉంది. సాగునీటి రంగం గురించి చర్చ చేశాము. రెండు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు, ఐదు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులను చేపట్టాలని ప్రభుత్వం ముందుకు వచ్చింది. గ్రామాలలో వ్యవసాయం చేసే రైతులు 80 శాతం వరకు ఉన్నారు. రైతులకు, వ్యవసాయ కూలీల భద్రతకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టత లేదు. చేనేత కార్మికులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చేనేత కార్మికులు అన్ని ప్రాంతాలలో ఉన్నారు. మన రాష్ట్రంలో ప్రత్తి పంట చాలా బ్రహ్మాండంగా అనేక సంవత్సరాల నుండి పండుతుంది. ఆజంజాహి మిల్లులు మన రాష్ట్రంలో ఉన్నాయి. వాటిని మనం సక్రమంగా వినియోగించుకోవడం లేదు. చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా సమగ్రమైన పథకాలు రూపొందించాలి. మిల్లులను రివైవ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇరిగేషన్ రంగంలో, విద్యుచ్ఛక్తి, వ్యవసాయ రంగంలో అనేక పథకాలను చేపడుతున్నాము. తెలంగాణా, రాయలసీమ అన్ని ప్రాంతాలలో ఉన్న కరువు పూర్తిగా నివారణ కావాలంటే సాగునీటి రంగం అభివృద్ధి అవ్వాలి. అందువల్ల నిర్లక్ష్యం చేసిన అనేక ప్రాజెక్టులను తక్షణం చేపట్టాలి. ప్రాజెక్టుల గురించి సుదీర్ఘంగా చర్చ జరిగింది. తెలంగాణా ప్రాంతంలో అనేక ప్రాజెక్టులు సంవత్సరాల తరబడి శాంక్షన్ అయినా చేపట్టకుండా ఉన్నాయి. గత ప్రభుత్వంలో పెండింగులో ఉండి నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను ఇప్పుడు ముందు వరుసలో తీసుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా, నెట్టంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టుల గురించి 15, 20 సంవత్సరాల నుండి వింటున్నాము. వాటికి ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసినా, నీటి కేటాయింపులు చేయని ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికి నీటి కేటాయింపులు ఎప్పుడు జరుగుతాయి? పెద్దలు మాట్లాడుతూ కృష్ణా నది నీటి పంపిణీ విధానంపై ఒక సమగ్ర విధానం కావాలని అంటున్నారు. కృష్ణానదిపై శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లున్నాయి. కాని శ్రీశైలం రిజర్వాయర్ నుండి కుడి, ఎడమ కాలువల ద్వారా సమానంగా తెలంగాణా, ఆంధ్ర ప్రాంతానికి నీటి పంపిణీ జరగాలి. కుడి కాలువ ద్వారా నీటి పంపిణీ చేయాలి . తెలుగు గంగ, ఫ్లడ్ ఫ్లో కెనాల్ అని తీశారు. ఎడమ గట్టు కాలువ తీయడానికి అక్కడ ఒక

కొండ అడ్డం వచ్చింది. అందువల్ల సొరంగం ద్వారా కాలువ తీస్తామని అన్నారు. దానిని ఎందుకు చేపట్టడం లేదు. దాని గురించి స్పష్టంగా చెప్పలేదు. ఎడమ గట్టు కాలువ సొరంగం ద్వారా తీసుకుంటే గ్రావిటి ద్వారా హైదరాబాదుకు , నల్గొండకు నీరు ప్రవహించే అవకాశం ఉంది. కాబట్టి తెలంగాణా ప్రాంతానికి సంబందించినంత వరకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టు.

మ. 1.20

శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌లోకి నీరు విడిచిపెట్టి, ఎప్పుడు అవసరం వస్తే అప్పుడు డెల్టా ప్రాంతానికి తరలించుతున్నారు. డెల్టాకు ఎంత అలాట్‌మెంట్ వుంది? డెల్టాకు ఇవ్వవలసిన జలాలు ఎంత? అయితే దీని ముందు ఏమి చెప్పారు? నాగార్జునసాగర్ క్రింద టైల్‌పాండ్ నిర్మాణం చేసి రివర్సబుల్ టర్బయిన్ ద్వారా నీటి నుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసిన తరువాత ప్రాజెక్టుకు నీటిని పంపిస్తున్నారు. కోట్లాది రూపాయల డబ్బు దానిపై పెట్టుబడిగా పెట్టారు. ఈ టైల్‌పాండ్స్ నిర్మాణం చేయడంలో గత ప్రభుత్వం వెనుకంజ వేసింది. ఇది శాంక్షన్ అయింది. ముందనుకున్నట్లుగా ప్లాన్‌లో వున్నది కాబట్టి ప్రభుత్వం టైల్‌పాండ్స్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టవలసిన అవసరముంది.

నాగార్జున సాగర్ పైన గాని, శ్రీశైలం డ్యాం పైన గాని ఖచ్చితమైన ఆపరేషన్స్, రూల్స్ లేవు. కుడి కాలువకు ఎప్పుడు ఎన్ని నీళ్లు ఇవ్వాలి, ఎడమ కాలువకు నీళ్లు ఎక్కడ నుండి తీసుకోవాలి, టైల్‌పాండ్‌కు ఎప్పుడు ఇస్తారు అనే విషయాలపై స్పష్టత లేకపోవడం వలన ఒక ప్రాంతానికి నీరు లేకుండా, ఇంకొక ప్రాంతానికి నిరంతరం తరలించుకుపోయిన సందర్భాలు వున్నాయి. నాగార్జునసాగర్ నిర్మాణం సందర్భంగా ఎడమ కాలువ క్రింద ఎంత నీళ్లు ఇవ్వాలి, కుడి కాలువ క్రింద ఎంత నీళ్లు ఇవ్వాలి అనే దాని గురించి బచావత్ కమీషన్‌లో స్పష్టమైన విధానంతో ప్రాజెక్టును ఏర్పాటు చేసుకున్నాము. ప్రాజెక్టును ఏర్పాటు చేసుకున్న సందర్భంగా విధానాలను రూపొందించుకున్నాము, కాని ఆ విధానాలను ఎప్పుడూ కూడా పాటించలేదు. నాగార్జునసాగర్‌కు గాని, శ్రీశైలం కొరకు గాని ఆపరేషన్ రూల్స్‌ను మనం రూపొందించుకోవాలి. దానికి అనుకూలంగా నీటి పంపిణీ జరగాలనేది మా భావన.

ఆల్మట్టి ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు, తెలంగాణా ప్రాంతానికి నీరు తీసుకువచ్చే అవకాశముందని మా తెలంగాణా రాష్ట్ర సమితి అధినేత శ్రీ కె. చంద్రశేఖర రావు గారు అనేక మార్లు చెబితే ఈ పార్టీ వారు, ఆ పార్టీ వారు చాలా సందర్భాలలో దాని మీద వారి ఆవేశాన్ని, ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. మేము దానిని రాజకీయం చేయదలచుకోలేదు. తెలంగాణా ప్రాంతానికి ఏదో కుట్ర, కుతంత్రం జరుగుతున్నది అనే దానితో చెప్పడం లేదు. ఆల్మట్టి అనేది తెలంగాణా ప్రాంతం కన్నా ఎత్తులో వున్నది. ఇది కర్నాటకలో వున్న ప్రాజెక్టు . ఆల్మట్టి కట్ట ఎత్తు పెంచి, దాని ద్వారా నీరు తీసుకురావాలని మా వాదన. మీరు ఇక్కడ భీమా ప్రాజెక్టు,కల్వకుర్తి వంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కడతామని అంటున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాకు నీళ్లు ఇచ్చే బదులు ఆల్మట్టి ద్వారా నీరు ఇస్తే తప్పేముంది. అదే నీటిని మేము మొదటినుండి మావైపు నుండి డిమాండ్ చేస్తున్నాము. నా ప్రార్థన ఏమిటంటే దీనిని సాంకేతిక దృష్టితో చూడాలి. రాజకీయ కోణంతో చూడకూడదు. గ్రావిటీ ద్వారా నీరు వచ్చే అవకాశం వుంది. అలా వుందో, లేదో అనేది నిర్ధారించవలసింది రాజకీయ నాయకులు కాదు. ఎం .ఎల్.ఏ.,లు, ఎం.పి.,లు నిర్ధారించలేరు. దీనిని నిపుణులైన ఎక్స్‌పర్ట్స్, ఇంజనీర్ల ద్వారా ఒక నిపుణుల కమిటీని నియమించి, ఆ కమిటీ ద్వారా దీనిని నిర్ధారించండి. మేము నిపుణుల కమిటీ అభిప్రాయానికి కట్టుబడి వుంటాము. ఇది వయబుల్ కాదు, వర్క్‌బుల్ కాదంటే మేము దానికి కట్టుబడి వుంటాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : గౌరవ తెలంగాణా రాష్ట్ర సమితి నాయకులు వారి పాలసీ చెబుతున్నారు . ఇంతవరకు చెప్పారు. మరలా చెబుతున్నారు. నాకు ఏమీ అభ్యంతరం లేదు. ఆల్మట్టి డ్యాం యొక్క ఎత్తు పెంచితే దాని నీళ్లు మహబూబ్ నగర్ జిల్లాకు గ్రావిటేషన్ ద్వారా వస్తుందా, రాదా అనేది రాజకీయ నాయకులు చర్చించేది కాదు, టెక్నోక్రాట్స్ చర్చించి నిర్ణయిస్తే బాగుంటుందని చెప్పారు. అంతవరకు బాగానే వుంది. అసలు రాజకీయ నాయకులు చర్చించవలసింది ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితే ఆంధ్ర దేశానికి, దాని క్రింద ఉన్న నాగార్జునసాగర్‌కు కృష్ణా నదీజలాలు ఎలా వస్తాయి? కృష్ణా డెల్టాకు వస్తాయా? ఆయకట్టుకు ఉపయోగపడుతుందా, లేదా? ఈ రాష్ట్రం పట్ల ఏమాత్రం ఆలోచన లేకుండా ఉంటే ఎట్లా? తెలంగాణా కూడా అందులో భాగంగానే వుంది. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితేనే మహబూబ్ నగర్ జిల్లాకు గ్రావిటేషన్ వస్తుందనే ఒక చిన్న పాయింట్‌ను ఎంక్వయిరీ చేసి, టెక్నోక్రాట్స్ ద్వారా తేల్చుకుందామనడం నిజంగా ఆంధ్ర దేశపు అవసరాన్ని గమనించి చేసిందేనా? మరొకసారి ఆలోచించి చెప్పాలి.

శ్రీ జి. విజయ రామారావు: తుంగభద్ర నదిలో లభ్యమయ్యే నీటిని అటు కర్నాటక , ఇటు కర్నూలు జిల్లాలకు తుంగభద్ర బోర్డు అనే సంస్థ ద్వారా పంచుకోగలిగినప్పుడు, ఆల్మట్టికి కూడా తుంగభద్ర బోర్డులాంటి బోర్డును ఏర్పాటు చేసి, నీటి జలాల పంపకాన్ని దానికి అప్పగిస్తే, బాగుంటుంది. చెన్నమనేని రాజేశ్వరరావు గారు పెద్దిమనిషి, వారు ఈ సభలో చాలా సీనియర్ సభ్యులు. ఇక్కడ టెక్నోక్రాట్స్ ఒక్కటే కాదు. రాజకీయ నిర్ణయం కూడా దీనికి జోడించవలసిన అవసరమున్నది. అయితే ఒక స్వచ్ఛంధ, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ ద్వారా మాత్రమే ఈనాడు రెండు రాష్ట్రాలకు నీటిని పంపిణీ చేయగలము. మహబూబ్ నగర్ జిల్లా లేదా నల్గొండ జిల్లాల్లో నిర్మించే ఎత్తిపోతల పథకాలకు కరెంట్ ఎక్కడ నుండి ఇస్తారు, బిల్లులు ఎక్కడి నుండి కట్టిస్తారు? ఇవన్నీ కూడా అగమ్యగోచరంలో పడిపోయిన సమస్యలు. తెలంగాణాలో వున్న అనేక జిల్లాలలో ఉన్న కృష్ణా జిల్లా నదీ పరీవాహక ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అయినది. నెగ్లెట్ చేయబడింది. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి సాగునీరు రావాలంటే ప్రభుత్వపరంగా సమగ్రమైన ఆలోచన అవసరం. సమగ్రమైన అప్రోచ్ అవసరమనే విధంగా ఆలోచించాలి. దీనిలో ఏమైనా మార్గం, అవకాశం వుంటే, దానిని మనం ఇంప్లిమెంట్ చేసుకోవడంలో ఏమాత్రం వెనుకంజ వేయకూడదు అనేది మా భావన. అదే విధంగా ఏ.యం.ఆర్. ప్రాజెక్టు మాధవరెడ్డి గారి పేరు మీద ఏర్పాటు చేసిన ప్రాజెక్టు. చాలా బ్రహ్మాండముగా వుంది. ప్రాజెక్టును అయితే ఆఘమేఘాల మీద తీసుకువచ్చారు. కాని ఒరిజినల్‌గా ఆ ప్రాజెక్టు ఎప్పుడు స్టార్ట్ కావాలి? శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ద్వారా నీళ్లు బయటకు వచ్చిన తరువాత మరలా నాగార్జున సాగర్‌కు లిఫ్ట్ ద్వారా పంపి అక్కడి నుండి మరలా నల్గొండకు ఇస్తామని అన్నారు. హైదరాబాద్‌కు నీళ్లు తరలించిన తరువాత మా నల్గొండకు ఎక్కడినుండి ఇస్తారు? మీరు ప్రపోజ్ చేసిన దానిలో 30 టి.యం.సి.,ల నీళ్లు హైదరాబాద్‌లో త్రాగునీటికి సరిపోవడం లేదు. మా నల్గొండకు ముందు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ద్వారా కుడి గట్టు కాలువకు ఇచ్చినప్పుడు తెలంగాణా వాటా కూడా పెరుగుతుంది. అలాంటి సందర్భంలో నాగార్జునసాగర్‌లో లిఫ్ట్ కెనాల్ పెట్టి పేరు మార్చితే, ప్లాన్ చేసినదానికి గండికొట్టడం తప్ప ఇంకొకటి కానే కాదు. దీనిని కూడా పునరాలోచించవలసిన అవసరముంది. ఈ కాలువను తక్షణమే చేపట్టాలని కూడా నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా గోదావరీ నదీ జలాలకు సంబంధించి దాదాపు 3,000 టి.యం.సి.,ల నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. రాష్ట్రానికి కేటాయించిన వాటాను కూడా సక్రమంగా మనం ఎన్నడూ ఉపయోగించుకోలేదు. తెలంగాణాలోని గోదావరి పరీవాహక ప్రాంతం అంతా ఎత్తైన మెట్ట ప్రాంతం. సుమారు 50 సంవత్సరాలనుండి

కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాలను నిర్లక్ష్యం చేశాము. గోదావరీ నదీ జలాల ఎత్తిపోతల పథకం తక్షణమే చేపట్టాలి. ఈ పథకాన్ని  పంచాయితీ రాజ్ ఎన్నికల సందర్భంగా, స్థానికసంస్థల ఎన్నికల సందర్భంగా ఆఘమేఘాల మీద పైన ముసురు పడుతుంటే హెలికాప్టర్‌లో పంతుళ్లను, పూజారులను తీసుకువెళ్లి 18 నెలలలో కంప్లీట్ చేస్తామని ఆ రోజు ఎన్నికలలో ఓట్లు వేయించుకొనేందుకు, ఓట్లు దండుకొనేందుకు చెప్పారు. దీనిని ఎంతవరకు చేశారో  గత ప్రభుత్వానికి  తెలియాలి. ఆ పక్క నుండి ఈ పక్కకు ఎందుకు వచ్చారో మీకు ఇంకా కనిపించడం లేదా? అయితే ఈ గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా లబ్ది పొందే  వరంగల్, మెదక్, కరీంనగర్ ప్రాంతాల్లోని  సాధ్యాసాధ్యాలను, జరిగిన పని విధానాన్ని సమీక్షించవలసిన అవసరమున్నది.

మ. 1.30

అధ్యక్షా, దుమ్ముగూడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులు చాలా రోజుల క్రితం  ప్రభుత్వం, సర్వేకు పంపించింది. సర్వే  రిపోర్టులు ప్రభుత్వానికి చేరలేదు.  ఈ విషయం గురించి ఎప్పుడడిగినా సర్వేలోనే ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాల నుండి ఇన్వెస్టిగేషన్‌లోనే ఉందని తెలుగు దేశం ప్రభుత్వం చెప్పింది. వారు వెళ్లిపోయేటప్పుడైనా ఆ ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ సంగతి చెప్పలేదు.  ఇచ్చంపల్లి  ప్రాజెక్టును తక్షణమే కంప్లీట్ చేయాలని నేను మనవి చేస్తున్నాను.  అలాగే  ఆలీసాగర్ గుప్త,  టెయిల్‌పాండ్, నిజాంసాగర్‌లను కూడా తక్షణమే చేపట్టాలి.  నదీజలాలకు సంబంధించి  బచావత్ కమీషన్ రిపోర్ట్ ఎక్స్‌పైర్డ్  అయి కొత్త కమీషన్ రాబోతుంది.  కాబట్టి కొత్త కమీషన్ ముందు అన్ని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం తరపున రిప్రజెంట్ చేయాలని మనవి చేస్తున్నాను. లేదా,  కమీషన్ ముందు సమగ్రంగా అన్ని ప్రాంతాల సమస్యలను స్పష్టంగా వారికి నివేదించేటట్లు చేసి అన్ని  ప్రాంతాలకు  గోదావరి జలాలు కాని కృష్ణా జలాలు కాని సమానంగా  వెనుకబడిన ప్రాంతాలకు చెందేలా తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

పారిశ్రామిక రంగంలో చాలా బ్రహ్మాండంగా మేము అనేక పరిశ్రమలు తెచ్చాము. కృష్ణా నదీజలాల పైన ఇదే సభలో  చాలారోజులు చర్చ జరిగింది. చాలా సందర్భాలలో చర్చ జరిగినా దానికి స్పష్టమైన జవాబు కాని వైఖరి కాని కనిపించలేదు. కృష్ణా నదిలో 810 టి.యం.సిల నీళ్లు లభ్యం  అయ్యేలా మనకు బచావత్ కమీషన్ కేటాయిస్తే, కృష్ణానది 65 శాతం పరీవాహక ప్రాంతంగా  తెలంగాణా ప్రాంతం నుండి ప్రవహిస్తుంది.  తెలంగాణా ప్రాంతానికి రావలసిన పరీవాహాక ప్రాంత ధామాషాను బట్టి చూస్తే 68 శాతం అంటే దాదాపు 550 టి.యం.సిల నీళ్లు  ఈ ప్రాంతానికి ముందే ప్లాన్ చేయవలసి ఉంది. 550 బదులు వంద, నూట యాభై లేదా రెండ వందల టి.యం.సిలు కూడా దాటడం లేదు. నల్గొండ  కాని  ఖమ్మం జిల్లాలకు కూడా అంతే. ఇప్పుడైనా దీని పైన ఒక కొత్త కోణంలో రెవ్యూ చెయ్యవలసిన అవసరం ఉంది. దీనిని సమీక్షించవలసిన అవసరం ఉంది.  కొత్త కమీషన్ ముందు దీనిని ఫోకస్ చెయ్యవలసిన అవసరం ఉంది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ జి. విజయరామా రావు:   అధ్యక్షా,  ఈ మధ్యకాలంలో నూతన ప్రభుత్వం,  నక్సలైట్లతో సంప్రదింపులకై ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం.  నక్సలైట్లతో అనేక సార్లు గత ప్రభుత్వం సంప్రదింపులకు ముందుకు వచ్చింది కాని మధ్యలోనే వెనుకంజ వేసి ఫలప్రదం కాకుండా చూసింది.  ఇప్పుడు కొత్త శకానికి నాంది  పలకవలసిన అవసరం ఉంది.  శాంతభద్రతలంటే కేవలం ప్రభుత్వానికో  లేక నక్సలైట్లకో సంబంధించిన సమస్య కాదు.  ఇది సామాజికపరమైన, సిద్ధాంతపరమైన సమస్య.  నక్సలైట్లు  ఈ వ్యవస్థకు

పట్టిన చీడను దులిపేందుకే తుపాకి పట్టారు. మన సమాజంలో అణగారిన వర్గాలను ఇంకా అత:పాతాళంలోకి కొనసాగిస్తున్నారు. ఇవన్నీ నక్సలైట్లను తుపాకి వైపు నడిపించాయి. వారు కూడా మన సోదరులే, మన బిడ్డలే కదా. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య బద్ధంగా వారి పోరాటం కొనసాగాలనే అభిలాషతో అన్ని వర్గాలు మన రాష్ట్రంలో ఎదురుచూస్తున్నాయి. ఈ చర్చలు సఫలీకృతం అయ్యేందుకు సరిపడే వాతావరణాన్ని కల్పించాలని ఇంతకుముందు హోంమినిస్టరు గారికి నివేదించడం జరిగింది. పత్రికలలో చూసి సంఘటనలు పరిశీలించిన తరువాత ఇంకా కొంత స్పష్టత రావలసిన అవసరం ఉంది. నక్సలైట్ల విషయంలో, వారు గాని ప్రభుత్వం పరంగా కాని జరిపిన ఎన్‌కౌంటర్ల సంఖ్య చాలావరకు తగ్గినట్లు మనం చూస్తున్నాము. మొన్న నల్గొండలో చిన్న సంఘటన జరిగింది. ఇలాంటి సంఘటనల వల్ల ఏ వర్గం కూడా వెనుకంజ వేయకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే పోలీసు యంత్రాంగానికి మరియు చర్చలకు అనుకూలమైన వాతావరణం కల్పించే విధంగా స్థిరీకరించవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో మొదటి నుండి ఒక అపవాదు ఉంది. ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల నేతలు వారు కూడా పోలీసులకు గతంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం వారందరికీ విశేష అధికారం ఇవ్వడం జరిగిందని మొదటి నుండి కూడా చెబుతున్నారు. పోలీసులకు అందిన విశేషఅధికారాలు ఈ రోజు చర్చలను సఫలీకృతం కాకుండా అడ్డుపడుతున్నాయి. వారికి, పోలీసులకు జరిగిన ఈ పోరాటంలో దాదాపు ఇరవై వేల మంది పోలుసులు, నక్సలైట్లు కూడా చనిపోవడం జరిగింది. ఈ పరిస్థితి ఇట్లాగే కొనసాగకుండా తగు మార్పు అవసరం. సంధి చాటున దోపిడి గాని, మోసం గాని ఉండకూడదు. అధికార పెత్తనం కూడా ఉండకూడదు. దానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించవలసిన అవసరం ఉంది. అలాంటి వాతావరణం ఉంటే చక్కని పరిష్కార మార్గం దొరుకుతుంది. వీటన్నింటికి నూతన ప్రభుత్వం పరిష్కార మార్గం కనుగొటుందని భావిస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగాన్ని గతంతో పోలిస్తే, రైతులకు సంబంధించిన అంశాలు చాలా పేర్కొన్నప్పటికీ ఇంకా అనేక అంశాలు స్పష్టంగా రావలసిన అవసరం ఉంది. ఆ రకంగా స్పష్టత వస్తే ప్రభుత్వం మీద ఇంకా విశ్వాసం పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. స్పష్టత వస్తే మనకు అన్ని రకాలా మేలు చేకూరగలదని చెబుతూ, అటు వైపు ఉన్నవాళ్లు ఇటు వైపు, ఇటు వైపు ఉన్నవాళ్లు అటువైపు కూర్చోవడం మనం గమనించాము. ప్రధానంగా గవర్నర్ గారి ప్రసంగంలో వ్యవసాయ పెరుగుదల మందకొడిగా ఉంది, అవసరమైన సంస్థలు తీసుకొస్తామన్నారు, దీనిని మేము స్వాగతిస్తున్నాము. ఇదే సందర్భంగా వ్యవసాయానికి సంబంధించి, ప్రస్తుత భూకమతాల పద్ధతికి లోబడి అనే మాట ఒకటి వాడారు. ఇక్కడ స్పష్టంగా ప్రజలకు అర్ధం కావలసిన అవసరం ఉంది. నోబుల్ బహుమతి గ్రహీత ప్రఖ్యాత ఆర్థికశాస్త్రవేత్త అమార్త్యసేన్ గారు చెప్పిన మాటలను చూస్తే భూమి పంపిణీ తరగకుండా , భూమి అనేటువంటిది పేదల చేతికి పోకుండా కొంతమంది దగ్గర కేంద్రీకృతమైతే వారి జీవన విధానంలో మారు రాగలదని చెప్పడం జరిగింది.
మ.1.40

అందువలన భూసంస్కరణలకు సంబంధించిన అంశాలను గురించి ఆలోచించవలసిన అవసరం, దీనిలో చేర్చవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గతంలో అనేక మిషన్స్ వచ్చిన విషయం మీకు తెలియంది కాదు. వాటర్ కన్‌జర్వేషన్ మిషన్ అని , మరొకటి మరొకటి అని అనేకం వచ్చాయి. ఏటియం అంటే ఎగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ పెడతామని అంటున్నారు. మంచిది, దాన్ని స్వాగతిస్తున్నాము. ఎటియం అంటే మరొక అర్థం ' ఆల్ టైమ్ మనీ' అని కూడా వస్తుంది. అధికారులు ఎందుకు ఆలోచించరు?

విజ్ఞానానికి సంబంధించిన ఆలోచనతోబాటు , రైతులకు సంబంధించిన అనేక రకాల సమస్యలను కూడా మనం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.

ప్రధానంగా ప్రాజెక్టుల విషయం ఒకసారి ఆలోచిస్తే, గవర్నర్ గారి ప్రసంగంలో పేర్కొన్న ప్రాజెక్టులు అనేకం వున్నాయి. వాటి పేర్లు యిప్పుడు చదవడం అంత అవసరం కాదు. అయినాసరే ఇంతకుముందు మాట్లాడిన మిత్రులు చెప్పినట్లుగానే ప్రాజెక్టులకు యివ్వవలసిన ప్రాధాన్యత యివ్వకపోగా వ్యవసాయం శుద్ధ దండగ అని చెప్పిన అప్పటి పాలకులు అటునుండి ఇటు ప్రతిపక్షంలోకి వచ్చారు. అందుకే ఈనాడు వారికి ఈ స్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పిన విధంగా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, మిగిలిన ప్రాజెక్టుల కోసం చర్యలను చేపడతామని అన్నారు. అది చాలా దూరం వెడుతుంది. దానికి నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందించి ఏ రకంగా అమలు చేస్తారో చెప్పవలసిన అవసరం వుంది. ఆల్‌మట్టి, నారాయణపూర్ ఏర్పడిన తరువాత నాగార్జునసాగర్ నిండి కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ఆయకట్ రైతులకు సరిపడ నీరు యిస్తారనే నమ్మకం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గోదావరి జలాలను వాడుకలోకి తీసుకురావలసిన బాధ్యత పాలకుల మీద, ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం మీద వుంది. దీని కోసం ఇంకా చర్యలను చేపడతామని చెప్పడం సాధ్యపడదు. ఇంతకుముందు చెప్పినట్లుగా దేవాదుల విషయంలో ఆదరాబాదరాగా స్థానిక ఎన్నికల కోసం ఒక రాయి పారేశారు . ఆ ఎన్నికలు అటుపాయె, వారు యిటు వస్తిరి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రయత్నం చేయబోయి ఈవైపు – ప్రతిపక్షం వైపు – వచ్చి కూర్చున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది. దానికి మేము మద్దతు యిస్తున్నాము. కేటగారికల్‌గా కర్నాటక ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ప్రాజెక్టులను సాధించిందో, ఏ రకంగా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌తో ప్రాజెక్టులను పూర్తి చేసిందో ఆ రకంగా పూర్తి చేస్తే తప్ప ఈ ఆంధ్రదేశ రైతాంగం, ఆంధ్ర దేశ రైతాంగం అన్నం పెడుతున్న ఆంధ్ర ప్రజలు సుభిక్షంగా వుండరని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, లిఫ్టులకు సంబంధించి యిక్కడ ఒక మాట చెప్పాలి. లిఫ్టుల విషయంలో ఇప్పుడున్న హోం మినిష్టర్ గారు నల్గొండ జిల్లా ఎంఎల్ఏలు అందరం నాతో సహా వెడితే అప్పుడున్న యిరిగేషన్ శాఖామాత్యులు ఒక మాట చెప్పారు. ''కుడి కాల్వ మీద 91 లిఫ్టులు, ఎడమ కాల్వ మీద 41 లిఫ్టులు వున్నాయి. అవి పుట్టినప్పటినుండి మీరే మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. పాలన, ఆలన మీరే చూస్తున్నారు. 41 లిఫ్టులు మాత్రం మా నెత్తిన కొట్టారు. ఏమి పాపం చేశాము'' అని మేము అడుగుతే యిబ్బంది వస్తుందనే వుద్దేశంతో ఆదరాబాదరాగా , యధాతధంగా సమానంగా చేస్తాము అని వారు చెప్పారు. సమానం సంగతేమో గాని ఇప్పటివరకు ఏ రకంగాను లిఫ్టులను సరిచేయడం కోసం గాని, లిఫ్టులు యివ్వడం కోసం గాని ఆలోచన చేయలేదు. ఈ ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవలసిన అవసరం వుంది. లిఫ్ట్ యిరిగేషన్‌కు సంబంధించి మనం ఆరకంగా బాధ్యత తీసుకుంటే వేరియేషన్ అనేది లేకుండా పోతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పటికే ఎయంఆర్ ప్రాజెక్టుకు సంబంధించి మేము పలుమార్లు చెప్పాము. ఈ సందర్భంగా కూడా చెప్పాము. మూసీ ప్రాజెక్ట్ దాకా కాల్వ మాత్రం పూర్తయింది. వీరి పుణ్యమా అని హైదరాబాదు వరకు పెద్ద పైప్‌లైన్ వేశారు.

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఆరోజే చెప్పాము అక్కంపల్లి నుండి నీరు తీసుకోకపోతే మరో సింగూరు అవుతుంది. సింగూరు నుండి నీరు తెచ్చే రోజు అవతలి జిల్లా ప్రజలు మొత్తుకున్నారు. హైదరాబాదుకు మంచి నీరు తప్ప వ్యవసాయానికి నీరు రాదని మొత్తుకున్నారు. మేము అక్కంపల్లి మరొక సింగూరు అవుతుందని చెప్పాము. దీనికి ప్రత్యామ్నాయంగా ఏ రకం పద్ధతిని అవలంబించాలో యింతకుముందు చెప్పాము. దీనికి సుంకిశాల నుండి హైదరాబాదుకు నీరు తీసుకు రాండి. ఇది మిడిల్ ఆఫ్ ది నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ అవుతుంది. డెడ్ లెవెల్ స్టోరేజ్ నుండి కూడా హైదరాబాదుకు నీరు యివ్వడానికి వీలవుతుందని చెప్పాము. ఈ అంశాన్ని ప్రభుత్వం గమనించాలి. దీనితోబాటు ఎయంఆర్ ప్రాజెక్ట్ మీద పెట్టిన లిఫ్ట్ మోటార్స్ విషయం చూద్దాము. మనం ఎన్నో లిఫ్ట్స్‌కు సంబంధించి ప్లాన్ చేస్తున్నాము. ఈ లిఫ్ట్‌లకు సంబంధించి మోటర్స్ లైఫ్ ఎక్కువలో ఎక్కువ 12 నుండి 15 సంవత్సరాలు వుంది. ఈలోపల సొరంగం వేస్తే తప్ప ఉపయోగం లేదు. ఈ సొరంగం అంశానికి సంబంధించి తక్షణమే ఆలోచించి , ఈ గ్యాప్ లోపల తయారు చేస్తే అది సజీవంగా వుంటుంది. లేకపోతే నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా అర్థం చేసుకోవలసిన అవసరం వుందని ప్రభుత్వానికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి అనేక విషయాలు చెప్పారు. వ్యవ సాయం మీద నిన్ననే ముఖ్యమంత్రిగారు సుదీర్ఘ ప్రకటన చేశారు. కేటగారికల్‌గా వ్యవసాయానికి సంబంధించి కొన్ని విషయాలు ఆలోచించవలసిన అవసరం వుంది. వ్యవసాయం చేస్తున్నరైతు చిన్నకారు రైతా, మధ్యకారు రైతా, పెద్దకారు రైతా అనేది కాకుండా రైతులందరూ చితికిపోయి వున్నారు. వారు పండించిన పంట మొత్తం అమ్మినా పెట్టిన ఖర్చుకు సరితూగడంలేదు. 1991 సంస్కరణలు అమలుచేసిన తరువాత నుండి ఇది కొనసాగుతూ వున్నది. ఈమధ్య వేగతం చేసినటువంటి పద్ధతుల వల్ల వచ్చిన దుష్ఫలితం యిది. దీన్ని సరిచేయాలి. రైతు పండించిన పంటకు ధరను ఎవరు నిర్ణయిస్తారంటే మధ్యదళారీలు. రైతు కొనే ప్రతి వస్తువు ధర ఈ వ్యాపారులే నిర్ణయిస్తారు. ఫ్యాక్టరీ ఉత్పత్తుల ధరలను ఫ్యాక్టరీ యజమాని నిర్ణయిస్తాడు. అంటే వస్తువులను తయారుచేసేవారు నిర్ణయిస్తారు. వ్యవసాయ సంపదను సృష్టించిన రైతుకు అది లేదు. ఎవరు ఎంతకు అడిగితే అంతకు అడ్డికి పావుసేరుకు యివ్వవలసివస్తోంది. ఇది అన్యాయంగా రైతును నష్టపరుస్తున్న అంశం . ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం వుంది. వ్యవసాయ శాఖా మంత్రి సభలోనే వున్నారు, వారు శ్రద్ధగా వినాలి. ఈరోజు పేపర్‌లో వచ్చింది. రైతు పండించిన టమేటోలను కిలో రు.2 కి కూడా ఎవరూ కొనలేదు. ఇప్పుడు కిలో టమేటోల ధర రు. 18 వుంది. ఆ ధరకు కూడా టమేటోలు దొరకడం లేదు. రైతు బీరకాయ పండిస్తే కిలో రు. 1 చొప్పున తీసుకున్నారు. ఇప్పుడు బీరకాయ ధర రు. 8 నుండి రు. 9 దాకా వుంది. ప్రతి కూరగాయ రేటు బెండకాయ, చిక్కుడు కాయ రైతు దగ్గర నుండి ఏ ధరకు పోతోంది? రైతుకు వ్యవసాయం లాభసాటిగా లేదు. వరి వద్దు పంటలు మార్చండని చెప్పారు. అప్పుడున్న ప్రభుత్వం మాట నమ్మో , యిప్పుడున్న ప్రభుత్వం మాట నమ్మోఈ విధంగా పంట పండిస్తున్నాము.

మార్కెటింగ్‌కు సంబంధించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? మార్కెటింగ్‌కు సంబంధించి మీరు చర్యలు తీసుకోనంత కాలం ఎవరం ఏమి మాట్లాడినా అది అరణ్య రోదనే అవుతుంది. మార్కెటింగ్ గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. లేనట్లయితే రైతు నష్టపోతాడని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక వ్యవసాయానికి సంబంధించిన విత్తనాల విషయం చూద్దాము. విత్తనాలు గుంటూరులోనా, గుడివాడలోనా ఎక్కడ తయారైనవనేది ప్రశ్న కాదు. కల్తీ విత్తనాలకు ప్రధాన కారణం పాలకులు, పెద్దలు తెచ్చిన విధానాలు. విత్తనాలకు సంబంధించి ప్రైవేట్ పరం చేసి, ఎగ్రికల్చర్ యూనివర్శిటీకి కంట్రోల్ లేకుండాచేసి, ప్రైవేటు వారికి అప్పచెప్పడం వల్ల ఈదుస్థితి వచ్చింది. ట్రూత్‌ఫుల్ అని లేబుల్ వేసి మొహాన కొడుతున్నారు. రైతు అవసరం కొద్దీ వాడుతున్నాడు. తత్ఫలితంగా యీల్డ్ రాక రైతు అన్ని రకాలుగా నష్టపోయి యిప్పుడు ఈ ఆత్మహత్యలకు గురి కావడం జరుగుతోంది. దీనికి కేటగారికల్‌గా స్పష్టమైన ఆలోచన ఈ ప్రభుత్వం చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

వ్యవసాయానికి అనుబంధమైనది పౌల్ట్రీ పరిశ్రమ. ఇది పూర్తిగా దిగజారి పోయింది. దీన్ని ఏమి చేయాలని మీరు ఆలోచిస్తున్నారు? దీన్ని నిలబెట్టడం కోసం మీ దగ్గర నిర్దిష్ట కార్యక్రమం ఏమైనా వుందా అనే విషయం తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

మ 1.50

మరొక అంశం. ఉద్యాన వనాలు. పాపం వ్యవసాయ శాఖా మంత్రి గారికి ఉద్యాన వనాల గురించి బాగా తెలుసు. ఆయన జిల్లాలో అన్నీ కొట్టేశారు కాబట్టి. ఇప్పుడు అదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చింది. ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాల్లో అంతా అన్ని రకాలుగా ఆరిపోయిన పరిస్థితి ఉంది. రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకుంటారో చెప్పాలి. ఎలా మీరు హార్టికల్చర్‌ను నిలుపుకుంటారో స్పష్టమైన ఆలోచన కావాలి. దీనికి నేను మొన్ననే చెప్పాను. హార్టికల్చర్‌కు సంబంధించి బత్తాయి లోడు హైదరాబాదు మార్కెటుకు తీసుకు వస్తే వాటికి సంబంధించినంతవరకు ఎందుకు ఏమీ ఆలోచించరు. వ్యాపారి ఎంత చెబితే అంతకే అమ్మాలి. నిలువు దోపిడీ చేస్తున్నారు. అడ్డగోలుగా కమిషన్ తీసుకుంటున్నారు. 9 శాతం, 14 శాతం తీసుకున్నారు. వారి ఇష్టమే ఇష్టం. ఈ ప్రభుత్వం వారికోసమే పని చేస్తున్నదే. వ్యవసాయ శాఖా మాత్యులు బాగా ఆలోచన చేస్తారు, అన్ని రకాలుగా చురుకుగా ఉంటారని ప్రజలు ఆలోచిస్తున్నారు. నేను నిన్నా, మొన్నా చెప్పాను. ఇమీడియట్‌గా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

నిమ్మ మార్కెట్ గురించి. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో నిమ్మకు సంబంధించి మార్కెట్ లేదు. ఈ పాలకులకు సోయ, స్వర్గం ఉన్నట్లా? దీనిని స్వర్ణాంధ్ర ప్రదేశ్ అని వారన్నారు. రుణాల వైపు, మరణాల వైపు మీరు తీసుకు పోయారు. కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం అయినా సరే హార్టికల్చర్‌కు సంబంధించి రైతులకు జరిగిన దోపిడీ ఏ రకంగా అరికడతారు. నిమ్మకు సంబంధించి, రైతాంగానికి సంబంధించి దోపిడీలను అరికట్టేందుకు మార్కెట్ ఇస్తున్నారా, లేదా? నికరంగా చెప్పవలసిన అవసరం ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఇకపోతే వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తాము అంటున్నారు. నేను ఈ మాట కూడా స్వాగతిస్తాను. చేయవలసిందే. కాని నేను నిన్నా, మొన్నా సభ ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశాను. మంత్రి గారు సభలో ఇక్కడే ఉన్నారు. కోఆపరేటివ్ బ్యాంకులు అడ్డగోలుగా అపరాధపు వడ్డీలు వేస్తున్నది. రైతుల మూలుగ పీల్చుకు తింటున్నది. పాపం ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి గారు, లీడర్ ఆఫ్ అపోజిషన్ ఘనంగా చెప్పారు. 6 శాతం వడ్డీ అని. రిబేటు ఇచ్చినా 6 శాతమే వచ్చింది. నీవు ఇచ్చింది చూసినా 6 శాతమే వచ్చింది. ఇవీ అవీ కలిపి అంతే ఉన్నాయి. గతంలో మనకు ఒక ప్రిసిడెంట్ ఉంది. ఎక్కడెక్కడ కరవుకు గురైన

ప్రాంతాలు ఉన్నాయో వాటిని అన్నిటిని నిర్దుష్టంగా ఆలోచించి, వాటిని అన్నిటినీ ఎనలైజ్ చేసి మీరు 10 సంవత్సరాలైనా సరే రీషెడ్యూల్ చేయండి. రీ షెడ్యూల్ చేయడం వల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. పోయే పాట్లు అంతకన్నా లేవు. రీ షెడ్యూల్ చేసి వడ్డీ మాఫీ చేయండి. పేదవాడికి మాత్రమే ఇస్తున్నాము. నీ దగ్గర ఉన్న లోనీకి మాత్రమే
ఇస్తున్నాము. ఆ రకంగా ఆలోచన చేయమని చెబుతున్నాను. అప్పుడు మాత్రమే కో ఆపరేటివ్ సిస్టమ్ ద్వారా రైతాంగానికి లాభం కలుగుతుంది తప్ప, లేకపోతే ఏ రకమైన లాభం జరగదు.

వాణిజ్య బ్యాంకులకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కారు కొనుక్కుంటామంటే తెల్లవారేసరికి నీ ఇంటి చుట్టూ బార్లు కట్టి లోను ఇస్తారు. కానీ వ్యవసాయానికి మాత్రం ఇవ్వడం లేదు. పి. వి. రావు గారి అధ్యక్షతన ఏర్పడిన కమిషన్ ఒక మాట చెప్పింది. బ్యాంకు లోనుకు సంబంధించి వ్యవసాయానికి 18 శాతం కనీసం ఇవ్వమంటే 5, 6, 9 శాతం కుడా వాణిజ్య బ్యాంకులు ఇవ్వడం లేదు. వాటిని ఎవరు కంట్రోలు చేయాలి? గత పాలకులకు పత్తా లేదు. మీరైనా నిర్దుష్టంగా ఆలోచించి దానికి సంబంధించిన అంశాలు ఆలోచన చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే క్రాప్ లోన్. క్రెడిట్ కాన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖమంత్రి గారు వినాలి. క్రెడిట్‌కాన్ ఇప్పటిదాకా తయారు కాలేదు. అది ఏప్రిల్, మేలో తయారు కావాలి. జూన్ కాడా వచ్చేసింది. క్రెడిట్‌కాన్ ఎప్పుడు వస్తుంది? రైతాంగాన్ని ఏ రకంగా ఆదుకుంటారు? అందుకని ఈ విషయం కూడా దృష్టి సారించవలసిన అవసరం ఉంది. రైతులకు సంబంధించి తగిన శిక్షణ ఇస్తాము అంటున్నారు. శిక్షణ లేక కాదు. రైతుకు అన్నం లేక, ఆదాయం లేకఅనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురయ్యి, చదువు లేక కుమిలి పోతున్నారు. ఈ రకమైన పద్ధతిలో ఆదుకుంటే కొంత ప్రయోజనం జరుగుతుంది. మీరు డ్రిప్‌కు సంబంధించి 50 నుంచి 90 అన్నారు. 90 ఏ రకంగా ఇస్తారు? ఆయన 50 అంటే నేను కూడా డ్రిప్‌కు సంబంధించి ఒక రైతుగా అప్లయ్ చేశాను. అది ఎక్కడ ఉన్నదో మైక్రోస్కోప్ వేసి చూసినా కనిపించడం లేదు. అందుకని తగిన విధంగా ఈ డ్రిప్‌కు ఖచ్చితంగా సిస్టం కొంత పెట్టాలని, రైతాంగానికి ప్రయోజనం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక అంశం. బోర్లకు సంబంధించి ఎక్కడ పడితే అక్కడ బోర్లు తవ్వవద్దు అంటున్నారు. మేము సెలక్టు కమిటీకి పంపించి దానిని రద్దు చేయమని చట్టం తెచ్చాము. ఈ సర్కారు ఇటు ఉన్నప్పుడు. దానిని తీసుకు వచ్చిన తరువాత కూడా విస్తారంగా బోర్లు వేశారు. కానీ వేయకూడదు అంటే ఎట్లా? ఒక రైతు 5 నుంచి 10 బోర్లు వేశారు. ఏమి చేయాలి? వేయవద్దు అంటే ప్రభుత్వం ఏ రకంగా కాంపెన్సేట్ చేస్తుందో చెప్పండి. సుసంపన్నమైన అమెరికా అన్ని గొప్పలు చెప్పుకునే వారే క్రాప్ హాలిడే ఇచ్చి రైతులకు డబ్బు ఇస్తున్నారు. ఆ రైతు అప్పటి వరకు బోర్ వేయడు. ఆ క్రాప్‌కి మీరు డబ్బు ఇస్తున్నారా? ఎలా ఆదుకుంటారు? అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తిననివ్వదని అన్నట్లు అది ఎట్లా అవుతుంది? బోర్ వేయకూడదు అంటే ఇది పూర్తి రైతు వ్యతిరేకులు చెప్పవలసిన మాట. నేను ఒక రైతు బిడ్డగా చెబుతున్నాను. ఎందుకంటే గోదావరి నీళ్లు సముద్రంలో కలుపుతారు. కృష్ణ రానివ్వము. వారు వేసుకున్న బోర్లు మాత్రం ఉండవద్దు అని చెబుతున్నారు. ఇది ప్రభుత్వం తన బాధ్యత విస్మరించినట్లు అవుతుంది తప్ప మరొకటి కాదు. ఈ విషయంలో కొత్త ప్రభుత్వానికి తగిన నిర్దుష్టమైన ఆలోచన ఉందా? ఇంతకు ముందే చెప్పాను. వ్యవసాయానికి ప్రాణప్రదమైనది విద్యుత్. అంతే కాకుండా మొత్తం జిల్లాల్లో 22 లక్షల పైచిలుకు వ్యవసాయ మోటార్లు ఉంటే సుమారు 15 లక్షలు తెలంగాణా జిల్లాల్లో ఉన్నాయి. మిగిలినవి రాయలసీమ, కొన్ని మాత్రమే కోస్తా లో ఉన్నాయి. వాటికి

సంబంధించి ముఖ్యమంత్రి గారు మంచి ఊరట చేశారు. అప్పుడు రైతుకు రామారావు గారు చేశారు. మీరు ఎన్నిగొప్పలు చెప్పి ఆ పేరుతో 9 సంవత్సరాల కాలం గడుపుకున్నారు. రామారావు గారి తరువాత రైతుకు ఏదైనా చేస్తే పాపం రైతుకు లాభం వచ్చేలా చేసి వారికి న్యాయం జరిగింది అంటే ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు చేశారని ప్రజలు అంటున్నారు. అది ఉన్న మాటే. వాస్తవం కూడా. కాబట్టి దీనిని నిలబెట్టుకోవలసిన బాధ్యత ఉంది. వారు అప్పుడే కనిపెడుతున్నారు. ఎక్కడెక్కడ నుంచి హర్డిల్స్ వేయాలా అని. ఎక్కడెక్కడ ఎంతో హర్డిల్స్ క్రియేట్ చేస్తున్నారు. అందుకని నేను తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు ఉన్న విద్యుత్‌కు సంబంధించి ఇప్పటికే జెన్‌కోకి మనం ప్రాధాన్యత ఇవ్వడం వల్ల – ఈ ప్రభుత్వం చెప్పింది. గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. 10696 మెగా వాట్ల విద్యుత్ ఇప్పుడు తయారవుతున్నది. 4110 మెగావాట్లు అదనంగా 4 సంవత్సరాలలో తయారు చేస్తాము అంటున్నారు. అది ఎట్లా చేస్తారు? జెన్‌కోకు ప్రాధాన్యం ఇస్తారా? లేకపోతే స్పెక్ట్రమ్ , జి.వి. కె పెద్దలు అంతా అనేక రకాలుగా అడ్డగోలుగా ప్రజల డబ్బు తింటున్నారు అని మీరు మేము అందరమూ ఇటు వైపు నుంచి చెప్పాము. ఒక స్పష్టమైన రూపకల్పన చేస్తారా? స్పష్టమైన హామీ ఇస్తారా? ఆ విధంగా స్పష్టం చేయవలసిన అవసరం ఉంది.

ఇకపోతే సోదరులు ఏ రకంగా బాధ పడవద్దు కాని ఆ రోజు చెప్పారు. ప్రపంచ బ్యాంకు ఊడిగం చేసిందని. అప్పుడు మీరు ఇటు ఉన్నారు. ఇప్పుడు అటువైపు ఉన్నారు. వారు ఇటు వచ్చారు. ఇప్పుడు పి.పి.ఏలకు సంబంధించి స్పష్టమైన వైఖరి కావాలి. ఎందుకంటే మహారాష్ట్ర సర్కారు టోటల్‌గా పి.పిఏలను కాదని చెప్పింది. ఎన్ని చేసుకున్నా హైకోర్టు, సుప్రీం కోర్టు కన్‌ఫర్మ్ చేసింది. That is need of the State అని చెప్పింది. అందుకోసం మీరు పిపిఏల విషయంలో కోర్టు హర్డిల్స్ వస్తాయని అనుకోనక్కర్లేదు. మీరు ఏ విధంగా ఆలోచన చేస్తున్నారు? పిపిఏల విషయంలో ఒక స్పష్టత రైతులకు రావాలి. ఇకపోతే సంస్కరణలకు సంబంధించి విద్యుత్‌లో ఒకటికి రెండు, మూడు చేశారు. ఈ డైరెక్టర్లు పోవాలి. 6 గురు, 7 గురు ఉన్నారు. దేనికి ఇంతమంది డైరెక్టర్లు? మేయడానికా? దేనిని అభివృద్ధి చేయడానికి? దీనిని మీరు ఏమైనా ఆలోచన చేస్తున్నారా? ఏ విధంగా రెక్టిఫై చేయాలని ఆలోచన చేస్తున్నారు? ఒక స్పష్టమైన ఆలోచన రావలసిన అవసరం ఉంది.

డిస్కామ్‌లకు సంబంధించి ప్రైవేట్ వారికి అప్పచెప్పి మరొక రకంగా నష్టం జరగకుండా విద్యుత్ సంస్థల ఆధీనంలో తగిన విధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి అని మనవి చేస్తున్నాను. ఎంత డబ్బు కానీ విద్యుత్‌కు సంబంధించి అనేక రకాలుగా ఉంది. విద్యుత్ ప్రాణప్రదమైనది. ఏమి చేసయినా సరే కరెంటు ఇవ్వాలి. 7 గంటలు మాత్రమే ఇస్తున్నారు. 9 గంటలు కరెంటు రావడం లేదు. ఇంతకు ముందు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే 24 గంటలలో వచ్చేది. ఎక్కడ చూసినా డైరెక్టర్లు ఉంటున్నారు. వారికి తోచింది వారు చేస్తున్నారు. ఎప్పుడూ మీటింగ్‌లే. ఒక సబ్ డివిజన్ ఉండేది. దానిని తీసి వేసి మొత్తం జిల్లాకు ఒకటి పెట్టారు. 300 కి. మీ లు మూలల నుంచి రావాలి. అక్కడకు పోయే సరికి మూడు రోజులవుతుంది. అక్కడ రెండు రోజులు పడుతుంది. మళ్లీ అక్కడకు చేరుకునే సరికి మూడు రోజులు మొత్తం వారం రోజులు అయిపోతున్నది. అక్కడితో వాడి పని అయిపోతున్నది.

మ.2.00

ఎందుకయ్యా యిది అని వాడిని అడుగుతే బాగా జరుగుతుందని అంటున్నారు. నేను ' ఇది ఏమిటి? చేంతాడు అందడం లేదని బావిని పూడ్చి మరొక బావిని తవ్వుకుంటారా' అని అడుగుతే సమాధానం లేదు. ప్రతి డివిజన్‌కు ఎడి వుంటాడు. అతని బాధ్యతలు ఏమిటి? ఆయనను బాధ్యతాయుతంగా పనిచేయమనండి. ఫెయిల్యూర్ వస్తే సస్పెండ్ చేస్తామని చెప్పండి. నాసిరకం ట్రాన్స్‌ఫార్మర్స్ యిస్తే యాక్షన్ తీసుకుంటామని చెప్పండి. కాంట్రాక్ట్ క్యాన్సిల్ చేయండి. డబ్బు ఆదా చేయండి. రైతును యిబ్బంది పెట్టవద్దని చాలాసార్లు చెప్పాము. ఆ రకంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాము. గవర్నర్ ప్రసంగంలోని 27వ పేజ్‌లో పరిశ్రమలను గురించి చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి ఆలోచిస్తే యిదంతా మేనిపులేట్ అవుతోంది. అధ్యక్షా, మీకు బాగా తెలుసు. ఈ సభలోని గౌరవసభ్యులందరికీ తెలుసు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఎవరు పెట్టారనేది కొందరు పెద్దలకు మాత్రమే తెలుసు. మిగతా వారికి తెలియదు. తరువాత చరిత్ర తెలుసుకున్నాము. దాన్ని కూడా పెద్దలకు అప్పచెప్పారు. పేపర్ వేల్యూకి, నామినల్ వేల్యూకి అమ్మడం వల్ల కొంతమంది పెద్దలు లాభపడ్డారు. మనం ఒక విషయం పరిశీలించాలి. కొత్త ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది? సిపిఐ(యం) పార్టీ తరఫున మేము చెప్పాము. అడ్డికి పావుసేరుకి అమ్ముతున్నారు. రామకృష్ణుడు గారు కంపెనీల లిస్టే చెప్పారు. అన్నిటిని అమ్ముతున్నామని చంక బారెడు లిస్టు యిచ్చారు. లాభాలు వస్తున్న వాటిని ఎలా అమ్ముతారని అడుగుతే మాది టోకు బేరం అని చెప్పారు. మీరు ఏమి చేస్తారు? ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ అమలుచేసే విధానం కాటికాపరి కంటే కూడా ప్రమాదకరమైనది. దీని సంగతి ఏమిటో చెప్పండి. దీని విషయంలో మరొక మాట కూడా చెప్పాలి. ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్‌ను వెంటనే మూసివేస్తారా, లేదా? దీన్ని మూసివేయకపోతే మనకు అనేక రకాల చిక్కులు ఏర్పడే అవకాశం వుంది. ఈ ఒక్క విషయం గమనించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు బయట వున్నారు. బోధన్ సుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి, నిజాం సుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోను అమ్మనీయము అని రాజశేఖరరెడ్డి గారు చెప్పారు. చక్కెర పరిశ్రమల శాఖా మంత్రి గీతారెడ్డిగారు ఎట్లా చేస్తే మంచిదో ఆలోచిస్తామని అన్నారు. వీటిని ఎట్టి పరిస్థితుల్లోను అమ్మడానికి వీలులేదు. అమ్మకూడదనే కృతనిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకోవాలని మేము భావిస్తున్నాము. ప్రభుత్వ నిర్ణయం ఆ మేరకు వుంటుందని ఆశిస్తున్నాము. ఆ రకంగా వుండకపోతే జరిగే పరిణామాలకు మేము బాధ్యులం కాము. అధ్యక్షా, పరిశ్రమలకు సంబంధించి కేస్ బై కేస్ పరిశీలన అని అంటున్నారు. కూలంకషమైన పరిశీలన జరగాలి. అడ్డగోలుగా అమ్మిన వాటి మీద పూర్తి వివరాలు పరిశీలించాలి. లాభాలు వస్తున్న పరిశ్రమలను అమ్మవద్దని చెప్పాము.

శ్రీ కె. రాములు: సుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి మంత్రిగారిని పిలిపిస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను అనేది ఒకటే. లాభాలలో వున్న పరిశ్రమలను అమ్మకూడదు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము సపోర్ట్ చేస్తున్నాము. మినిమం యింప్లిమెంటేషన్ ప్రోగ్రామ్ తయారుచేసి పెట్టుకున్నాము. దానిలో ఆ మాట వుంది. దీనికి సంబంధించి స్పష్టమైన హామీ రావలసిన అవసరం వుంది. లాభాలలో వున్న పరిశ్రమలను అమ్మకూడదనే విషయంలో స్పష్టత రావాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. పరిశ్రమలు లేనిదే ఈ దేశం బాగుపడదని అందరూ చెబుతారు. పరిశ్రమల విషయంలో ఈ ప్రభుత్వం ఎలా రియాక్ట్ అవుతుంది? పరిశ్రమలకు సంబంధించి మీ పాలసీ ఏమిటో వివరణ యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ పరిశ్రమలను గురించి మరొకసారి ఆలోచించాలని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను తగు విధంగా ప్రోత్సహించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఆరోగ్యానికి సంబంధించి ' ఆరోగ్యమే మహా భాగ్యం ' అని చెబుతూ వుంటాము. పాపం చంద్రబాబు నాయుడు గారు దావఖానాలు కట్టించారు. కానీ అక్కడ డాక్టర్లు లేరు, మందులు లేవు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆకాశానికి అంటిందని చెబుతున్నారు. కొత్త ప్రభుత్వానికి ఎంతో గురుతర బాధ్యత ఈ విషయంలో వుంది. కేవలం యూజర్ ఛార్జెస్ తీసివేసినంత మాత్రాన లాభం లేదు.

( ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

అప్పుడూ అరిచారు, యిప్పుడూ అరుస్తున్నారు, ఎలా? అప్పుడు అరిచేవారు ఐదుగురు వుండే వారు. ఇప్పుడు యిద్దరైనారు. ఆ యిద్దరూ కూడా పోతే శాసనసభలో పంచాయితీ లేకుండా పోయేది. ముఖ్యమంత్రి స్వయంగా డాక్టర్. మీలో కొందరు డాక్టర్లు వున్నారు. మీరంతా ఒక విషయం ఆలోచించాలి. మీరు యూజర్ ఛార్జెస్ తీసివేస్తున్నట్లుగా పత్రికల్లో వచ్చింది. పేద వారికి ఏవిధంగా వైద్యం అందిస్తారని మా పార్టీ తరపున అడుగుతున్నాను. మా వారసత్వం, ప్రతి ఆసుపత్రికి రోగులను తీసుకుపోతూ వుంటాము. ఏ హాస్పిటల్‌కు తీసుకుపోయినా అన్ని రకాల యిబ్బందులు వున్నాయి. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌ల్లో, మందుల్లో వున్న రుగ్మతలను ఎట్లా పోగొడతారు? స్పష్టత కావలసిన అవసరం వున్నది. ఆరోగ్యం అనేది ప్రభుత్వ బాధ్యతగా గుర్తించవలసిన అవసరం వున్నది. ఉస్మానియా ఆసుపత్రిలో సిటి స్కాన్‌ను ఎంతో పట్టుపట్టి పెట్టించాము. కొత్తగా కట్టిన గాంధీ హాస్పిటల్‌లో యిన్‌ఫ్రాస్ట్రక్చర్, యితర ఏర్పాట్లు చేస్తే పేదలకు చక్కటి వైద్యం దొరుకుతుంది. వీటి విషయం చెప్పాలి.

ఛైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కార్పొరేట్ ఆసుపత్రులను గురించి చెప్పదలచుకున్నాను. ఈ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అడుగు పెట్టాలంటే మనవంటి వారిని కూడా నిలదీస్తారు. వారు చంపుతున్నట్లో, బ్రతికిస్తున్నట్లో తెలియదు. చనిపోయిన రోగిని రోజు మొత్తం ట్రీట్‌మెంట్ పేరుతో వుంచుకున్నా తెలియదు. కార్పొరేట్ హాస్పిటల్‌కు ఒకసారి పోతే వోవర్ ఆల్‌గా యింతే సంగతులు. పేదవారి ఆదాయంలో 60 శాతం పైనే హరించుకుపోతుంది. వాటిని ఎలా రెగ్యులేట్ చేస్తారు? వీటికి సంబంధించి మీకు ఎటువంటి ఆలోచన వుంది? ప్రభుత్వం స్పష్టమైన ఆలోచనతో ముందుకు రావాలి. ఇంతకు ముందు జనార్దనరెడ్డిగారు మంత్రిగా వుండగా ఒక బిల్ తెచ్చారు. ఆ విషయం రఘువీరారెడ్డి గారికి, అందరికీ తెలుసు. దాన్ని రెగ్యులేట్ చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

గృహ నిర్మాణానికి సంబంధించి చేస్తామని చెబుతున్నారు. కూడు, గూడు, గుడ్డ, ఈ మూడు ముఖ్యమైనవి. గూడు కట్టుకుంటే మంచిదే. కానీ ఎక్కడ కట్టాలి? ఆకాశంలో కట్టాలా? నీటిలో కట్టాలా? ఇల్లు కట్టడానికి భూమి కావాలి కదా. 36 లక్షల పైచిలుకు దరఖాస్తులు పట్టణ ప్రాంతాలకు సంబంధించి వచ్చాయి. భూమిని ఎలా యిస్తారు? దీనికి సంబంధించి స్పష్టమైన ఆలోచన చేయాలి. పెద్దలు అనేకులు వేల ఎకరాల భూమిని ఆక్రమించారు. వారు యిస్తారా? పెద్ద పెద్ద ఫార్మ్ హౌస్‌లు కట్టుకుంటున్నారు. నేషనలైజ్డ్ రహదార్లను కూడా మార్చి వేశారు. పేదలకు భూమిని యివ్వడానికి యిబ్బంది లేదు. పట్టణ ప్రాంతాలలోని యిన్‌పుట్స్, స్థలాల విషయం ప్రభుత్వం చెప్పాలి. గతంలో రెండు సార్లు, ఈ విషయానికి సంబంధించి పెద్ద

ఎత్తున శాసనసభలో పరిశీలన జరిగింది. ఇళ్లు కట్టకుండానే బిల్స్ పెడుతున్నారు. ఒక్కొక్కరు రెండు, మూడు ఇళ్లు కడుతున్నారు. ఆ విధంగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది.

గ్రామీణాభివృద్ధి విషయంలో స్పష్టమైన ఆలోచన చేయవలసిన అవసరం వుందని తమ ద్వారా నేను మనవి చేస్తున్నాను.

మ.2.10

ఎందుకంటే గ్రామీణాభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థలకు సరైనటువంటి నిధులు, విధులు, పనిచేసుకోవడానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలి. ఆ రకంగా ఇచ్చిన బెంగాల్ రాష్ట్రం ఈ రోజు దేశానికి ఆదర్శం. మరి ఆ రకంగా స్థానిక సంస్థలకు సంబంధించిన నిధులిచ్చి, ఆదుకోవాలని చెప్పి నేను తమరి ద్వారా కోరుతున్నాను. ఇకపోతే అధ్యక్షా, వీటికి సంబంధించి ఒక విషయం తమరి ద్వారా మనవి చేయదలచుకున్నది ఏమిటంటే, మంత్రివర్గ సభ్యులు ఎక్కువ మంది ఉన్నారు. అయ్యా, మీరు ఇంకా డిపార్టుమెంట్లకు వెళ్లినట్లు లేదు. నేను గత నాలుగైదు సంవత్సరాల నుండి చూస్తున్నాను, మీలో కూడా కొంత మంది చూశారు. ప్రతిదాంట్లో ఒక కన్సల్టెంట్. ఆయనకు 50 వేల జీతం 40 వేల జీతం. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ అని ఒక శాఖ ఉంది. ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడేటట్లు చేయడానికి ఈ ఎంటర్‌ప్రైజెస్ ఉందంట. అందులో పనిచేసే వారికి ఒకడికి 90 వేల రూ.ల జీతం, మరొకడికి 50 వేల రూ.ల జీతం ఏమిటి అధ్యక్షా ఈ జీతం? ఎవడబ్బా సొమ్ము అది? వీటన్నింటిని రెవ్యూ చేయండి. ఈ దుబారాకు సంబంధించి ఎక్స్‌పెండేచర్ కర్బ్ చేయవలసిన అవసరం ఉంది. ఈ కన్సల్టెన్సీ పద్ధతి పోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇకపోతే గవర్నర్ ప్రసంగంలో ఏమి చెప్పారంటే, సమ దృష్టితో అభివృద్ధి చేస్తామన్నారు. సంతోషం. ఎందుకంటే సమ దృష్టి లేకనే వచ్చేసారి ఈ అసెంబ్లీ ఉండదు, ఇంకొక అసెంబ్లీ అవుతుందంటున్నారు. అవన్నీ పగటి కలలు. నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఇంతకు ముందు పరిపాలన చేసిన పెద్దలు 8 సంవత్సరాల్లో 46 వేల కోట్ల రూ.లు తెచ్చారు. ఎందుకు? ఈ 46 వేల కోట్ల రూ.లను ఒక ప్రాతిపదికగా, ఒక పద్ధతి ప్రకారం వెనుకబాటుతనం మీద ఖర్చు పెట్టి ఉండి ఉంటే, ఈ రోజు ఇరిగేషన్ ప్రాజెక్టులు వచ్చి ఉండేవి. ఆ రకమైన పద్ధతిలో ఖర్చు పెట్టలేదు. కాబట్టి వెనుకబాటుతనం నిర్మూలన కొరకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని తయారుచేసి, ఆ రకంగా ఖర్చు పెట్టాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక సూచన చేయదలచుకున్నాను. కర్ణా టకలో సమగ్ర అభివృద్ధికి సంబంధించి ఒక ప్లాన్ తయారుచేశారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు దానిని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఏమిటంటే, విద్య, వైద్యం, ఇరిగేషన్, ఇండస్ట్రీస్ --వీటన్నింటిని ప్రాతిపదికగా చేసుకుని, వాటన్నింటికి మార్క్స్ ఇచ్చి, ఏయే ప్రాంతంలో ఎంతెంత అభివృద్ధి జరిగింది, ఏయే ప్రాంతం వెనుకబడి ఉందో విశ్లేషించి, దానికి తగిన విధంగా డబ్బులు మంజూరు చేస్తున్నారు. అన్నిటికి సమదృష్టి అంటే ఎట్లా? నోరు ఉన్నవాడికే సమదృష్టి ఉంటుంది. అలా కాదు. కర్ణా టకలో మాదిరిగా విశ్లేషించి, సమగ్ర అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఆ రకమైన కార్యక్రమం తయారుచేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే e-governance ద్వారా జీవన ప్రమాణాలు సాధ్యమవుతాయని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. ఈ ముఖ్యమంత్రిగారికి నేను మరొకసారి విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఇప్పుడు ఈ e-governance, good governance ఇవన్నీ పేదల్ని, మధ్య తరగతి వాళ్లను సర్వ నాశనం చేసి, సర్వ ఛండాలంగా తయారుచేశాయి. నేను టెక్నాలజీకి వ్యతిరేకం కాదు. ఎప్పుడు అధ్యక్షా? అన్ని కలిగి ఉన్న తరువాత టోపీ

పెట్టుకుంటే బాగుంటుంది . ఈ క్రింద ఏమి లేకుండా టోపీ పెట్టుకుంటే ఎట్లా ఉంటుంది? అందుకనే గ్రామీణాభివృద్ధి అవసరం . దానికి సంబంధించి అనేక చర్యలు తీసుకోవాలి. జీవన ప్రమాణం పెరగాలనుకుంటే, అట్టడుగున ఉన్న గ్రామీణ ప్రజానీకానికి సంబంధించి ఆదాయం పెరగాలి. దానికి సంబంధించిన తగు చర్యలు తీసుకోవాలి తప్ప e-governance --అలా అంటే ఈ ప్రక్కన్న ఉన్న పెద్ద మనిషి అది తనదే అంటాడు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఏ governance ఉన్నా లాభం లేదు. ఈ ఆంధ్ర దేశంలో ఉన్న ఎనిమిది కోట్ల మంది ప్రజల్లో సుమారు ఒక నాలుగు కోట్ల మంది చేతి వృత్తుల చేసుకునే అణగారిన ప్రజలు ఉన్నారు. ఈ అణగారిన ప్రజలకు సంబంధించి అనేక వేల మంది చేతి వృత్తులు చేసుకుంటున్నారు. మీరు ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్, ఎపరల్ పార్క్‌తో అభివృద్ధి చేస్తామంటున్నారు. అది సంతోషం . దానిని స్వాగతిస్తాం . ఇదే సందర్భంగా ఇప్పుడు ఉన్నటువంటి ఈ అణగారిన వర్గాలను ఆదుకోవడం కోసం ఒక నిర్దిష్టమైన ప్లాన్ అవసరం . ఎందుకంటే ఆదరణ అన్నారు, ఏ దరి లేకుండా వాళ్లు ఈ దరికి వచ్చారు. ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌తో, టెక్స్‌టైల్ పార్క్‌తో కాదు, నిర్దిష్టంగా చేతి వృత్తులకు సంబంధించి ఆలోచించవలసిన అవసరం ఉంది. గీత కార్మికుల గురించి మనం ఒకసారి ఆలోచిస్తే, ఈనాడు కల్లు తాగేవాడు లేడు. ఎందుకంటే ఎక్కడపడితే అక్కడ గతంలో బెల్టుషాపులు పెట్టి చల్లని విస్కీ, బీరు దొరకడంతో కల్లు తాగేవాడు లేకుండా పోయాడు. ఈ ప్రభుత్వం బెల్టుషాపులను రద్దు చేస్తానని చెప్పింది, అంతవరకు సంతోషం . అందుకని కల్లు నుండి నీరా చేయడానికి, తాటి బెల్లం తయారుచేయడానికి, చక్కెర తయారుచేయడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. అందువల్ల గీత కార్మికులు అన్ని రకాలుగా వృద్ధి చెందడానికి వీలు ఉంటుంది.

ఇక నేత కార్మికుల విషయానికి వస్తే, టెక్స్‌టైల్ పార్కులు లేక నేత కార్మికుడు మునిగిపోయాడా? వాడు నేసిన బట్ట కొనేవాడు లేక మునిగిపోతున్నాడు. కాబట్టి మొట్టమొదట సొసైటీల్లో ఉన్న నిల్వలను కొనండి. కొన్న వాటికి డబ్బులిచ్చే ఏర్పాటు చేయండి. చేస్తే వాడికి కొంత ప్రయోజనం కల్గుతుంది. ఇప్పటికే ప్రతి సొసైటీలో 5 నుండి 10 లక్షల రూ.ల విలువ చేసే బట్ట నిలువ ఉంది. అక్కడ నుండి, ఇక్కడ నుండి తెచ్చామని అపోజిషన్ లీడర్‌గారు చెప్పారు. వారు తెస్తే ఎవరూ వద్దనలేదు. కాని తెచ్చింది వారికి ఉపయోగపడలేదు. ఉపయోగ పడి ఉంటే, వారు ఈ స్థానానికి వచ్చి ఉండే వారు కాదు. ఇప్పటికైనా సరే వాస్తవ పరిస్థితులను ఆలోచించమని కోరుతున్నాను.

గొర్రెకాపరుల విషయానికి వస్తే, గొర్రెలకు ఆధునిక పద్ధతిలో వైద్య సదుపాయం కల్పించండి. మొత్తం గొర్రెలు చచ్చిపోయి, కింద పడి ఏడుస్తున్నాడు. దాని కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక తయారుచేయండి. చాకలి, మంగళి, కుమ్మరి వంటి అనేక మంది చేతి వృత్తుల వారు అల్లాడుతున్న పరిస్థితి ఉంది. దీనికి సమగ్రమైన పద్ధతిని ఆలోచించమని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇకపోతే, వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో కనీసం 180 పనిదినాలు కల్పిస్తామని రాజశేఖర్‌రెడ్డిగారు అన్నారు. చాల సంతోషం . వారిని ఈ విషయంలో అభినందిస్తున్నాను. కాని ఎట్లా కల్పిస్తారు మీరు? కేంద్రం నుండి రైస్ తెచ్చి ఇవ్వాలి. దానికి ఒక ప్రణాళిక తయారుచేయండి. ఎందుకంటే వాడు తిన్నాడు నేను తినకపోతే ఎట్లా అని కిందోడు ఒకడు ఉంటాడు. అందుకని కేంద్రం నుండి తీసుకొని వచ్చే ధాన్యాన్ని సక్రమంగా వ్యవసాయ కార్మికులకు అందడం కోసం 180 రోజుల పని దొరకడం కోసం , మెషినరీ పక్కన పెట్టుకుని, వారికి ఖచ్చితంగా బియ్యం అందడం కోసం తగిన విధంగా చర్యలు తీసుకోవాలి. 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చామన్నారు. నేను కాదనడం లేదు. ఉద్దేశ్యం మంచిదే. కాని దానిని భుక్కింది

ఎవరు? నేను అనడం లేదు, డిఐఎఫ్‌డి నివేదిక చెప్పింది. నేను అస్సలు మాట్లాడటం లేదు. 50 శాతం పచ్చ చొక్కాల వాళ్లే అని మరీ చెప్పారు. కావాలంటే ఇస్తాను చూడండి. పని చేయకుండానే బియ్యం తినేశారు అని చెప్పారు. ఈ రకమైన అంశాల గురించి కూడా ఆలోచించాలి.

ఇకపోతే ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ మళ్లీ ఉండాలంటున్నారు. గతంలో 55 లక్షల టన్నుల బియ్యం ఉంటే, పని జరిగింది రెండు మూడు లక్షల టన్నులు మాత్రమే. అంచేత దీని మీద పూర్తి పరిశీలన జరగాలి. దోషులను శిక్షించాలి. ఈ మధ్య కాలంలో పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి డిపార్టుమెంట్లు ఒక జీ.ఓ. తీశారు. ఏమని అంటే, 20 per cent of the work తక్కువ ఉన్నా సరే మొత్తం అమౌంట్ అబోవ్ 20 పర్సెంట్ ఉంటే మొత్తం రికవరీ చేయమని. నేను ఒక సూచన చేస్తున్నాను --ఎవరెవరు ఎంతెంత బుక్కారో పరిశీలించండి. పోలీసు కేసులు పెట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనా సరే ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్థుల్ని అమ్మి ధారాదత్తం చేశారు. పెద్దలు రాజ శేఖర్‌రెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు పదే పదే చెప్పడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వ ఆస్థుల్ని అడ్డగోలుగా అమ్మేశారు. ఎవరికి పడితే వారికి. బిజినెస్ స్కూల్ అని, ఆ స్కూల్, ఈ స్కూల్ అని ,ఎవడు వస్తే, వాడికి అమ్మేశారు. దాని మీద విచారణ జరగవలసిన అవసరం ఉంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన భూ కుంభకోణాల మీద విచారణ జరగవలసిన అవసరం ఉంది.

నిన్న, మొన్నటివరకు బిగ్‌బాస్ గురించి చెప్పుకున్నాం . ఆ బిగ్‌బాస్ ఎక్కడకు పోయాడు? Who is Big Boss ? దీని మీద కూడా విచారణ జరగవలసిన అవసరం ఉంది. లిక్కర్ కుంభకోణం . ఎవరు తీసుకున్నారు 500 కోట్ల రూ.లు అదనంగా? వాటి మీద విచారణ జరగవలసిన అవసరం ఉంది. మేము స్వచ్ఛమైన పరిపాలన అందిస్తామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. దానికి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. కాని ఎట్లా అందిస్తారు? గొంగళిలో పోసుకొని, వెంట్రుకలు వేరుకొని తింటామంటే ఎట్లా సాధ్యమవుతుంది? అందుకని మీ దగ్గర ఉన్నటువంటి అవినీతిపరుల్ని, భుకుంభకోణాలకు పాల్పడిన వాళ్లను, బియ్యం బుక్కిన వాళ్లను అనేక లారీలు బుక్కి తెగ బలిసిన వాళ్ల సంగతిని ముందు తేల్చండి. అలా చేయకుండా మేము ఏదో స్వచ్ఛమైన పరిపాలన ఇస్తామంటే అది సాధ్యమయ్యేది కాదు. అది మళ్లీ గొంగళిలో వెంట్రుకలు ఎరుకొని తినడం లాంటిదేనని, దానిని గమనించమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.2.20

ఇకపోతే ఇప్పుడున్న పరిస్థితులలో నేనింతకు ముందు చెప్పాను, పత్రికలలో చూశాం, పెద్దలు రాజశేఖరరెడ్డి గారు గ్రామాలు తిరుగుతామన్నారు. తిరగాల్సిందే. నా విజ్ఞప్తి ఏమిటంటే, తిరిగితే వద్దనడం లేదు. తిరిగితే చెడిపోడు. అల్లాడిపోతున్న రైతుల కోసం మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కమిటీలు వేయమని చెప్పాము. గ్రామ స్థాయిలో ఉన్న గ్రామ కార్యదర్శి , వ్యవసాయ విస్తరణ అధికారి, మిగిలిన ఉద్యోగులందరితో ఆ గ్రామాల పరిస్థితులను విశ్లేషించమని చెప్పండి. లారీల కొద్దీ కాగితాలు రాశారు స్టేటస్ రిపోర్టులు. అవి అలాగే పోయాయి. అంతకు ముందు ఆ వివరాలు జిల్లా స్థాయిలో చూడండి. ఆత్మహత్యలను ఆపడానికి తగిన విధంగా ఉంటుంది. అధికారులకు జవాబుదారీతనం ఫిక్సప్ చేస్తే, ప్రజలు ఆ రకంగా

అల్లాడిపోకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా మరొక రకంగా మరొక రకంగా వీలుండకుండా వాస్తవ పరిస్థితులు మనకు వస్తాయి.

ఇకపోతే గతంలో శాసనసభను విశ్వాసంలోకి తీసుకోలేదు. తీసుకోకపోతే ఏం జరిగిందో చూశాము. మేము అనేక సూచనలు చేస్తున్నాము. ఈ ప్రభుత్వం విశ్వాసంలోకి తీసుకోవాలని, ఆ రకంగా చేస్తుందని ఆశిస్తున్నాము.

చివరగా ఒకటి రెండు మాటలు. అధ్యక్షా, చేసిన పాపం చెడని పదార్థము. పాపం పెద్దలు ఆ విధంగా అనుకోవడం లేదు. ఉత్తగా పోయిందనుకుంటున్నారు. కొంతమంది కొన్ని గుణాలు మార్చుకోలేరు. సోషలిజం పోయిందని, కమ్యూనిజం సిద్ధాంతాలు బూజు పట్టిపోయినాయని, నర్సింహయ్యా నువ్వు చైనాకి పోవాలి, బెంగాల్‌కి పోవాలి అని అంటున్నారు. మరి ఏం మిగిలింది? టూరిజం మిగిలిందని చెబుతున్నారు. మీ టూరిజం ఎక్కడకు పోయింది? ఈవేళ భారతదేశానికి దిక్సూచిగా మిగిలింది వామపక్షాలే. కమ్యూనిస్టులే. ఇది ఆలోచించాలి మీరు. బూజు పట్టిపోయిందన్నారు. ఒకసారి గుణపాఠం నేర్చుకోండి. ఇంకా, ప్రభుత్వ వ్యతిరేకత అంటున్నారు. ఏమిటో మరి. అది కాదండీ. మీ ప్రభుత్వ వ్యతిరేకత కాదు. ప్రపంచబ్యాంకు విధానాల ఫలితమే ఇది. ఇంకా ఒప్పుకోకపోతే ఏమి చేసేది?

పొగడండి, పొగడండి. అధ్యక్షా, నేను చెప్పాను, సంస్కరణలు ఎంతో గొప్పవని, మన్మోహన్ సింగ్ గారు ఒప్పుకున్నారని అంటున్నారు. మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రి గా ఉన్న ఇప్పుడు మేమక్కడ మా వైపు నుంచి మద్దతు ఇస్తున్నాము. సంస్కరణలు ప్రజలకు అనుకూలంగా ఉండాలి. ప్రజల జీవన విధానం మెరుగుపడాలి. ఆదాయాలు పెరిగే విధంగా ఉండాలి. దానికి ఖచ్చితంగా మద్దతు ఇస్తామని అంటున్నాము. పశ్చిమ బెంగాల్‌లో వాటిని అమలు చేస్తున్నాము. మేము వాటిని గుడ్డిగా వ్యతిరేకించడం లేదు మీలాగా. నిర్మాణాత్మకంగా ఆలోచించి చేస్తున్నాము. 14 లక్షల మంది కౌలుదార్లున్నారక్కడ. 12 లక్షల ఎకరాల భూమి పంచాము. అక్కడ 35 మంది గెలిచారని చెబుతున్నారు. ఎలా గెలిచారు? 7వ సారి గెలిచారు. ఇక్కడ రామారావు గారి పుణ్యమా అని రెండు సార్లు గెలిచారు, మూడవ సారి మంట కలిశారు. ఎందుకు గెలుస్తున్నారు బెంగాల్‌లో? నిర్దిష్టమైన విధానాలున్నాయని. గుర్తించండి. నేను మనవి చేసేది, సంస్కరణలు ప్రజలకు హాని చేశాయి. మా వద్ద చెబుతారు, ' అరే బాబూ, ఫలానా ఆయన బర్రె మంచి పాలిచ్చేది, ఎన్ని పాలంటే, అదిగో ఆ పగిలిపోయిన కుండెడు ఇచ్చేది ' అని. అది చచ్చిపోయిన బర్రె. అది తిరిగి రాదు. పగిలిపోయింది అతకదు. సంస్కరణల గురించి పొగడటం అంటే ఇంతకంటే ఏమీ లేదు.

ఏది ఏమయినప్పటికీ ఒక విషయం. చివరిగా మనవి చేసేది, కమ్యూనిస్టుల పోరాట ఫలితాలు. భారతదేశం, ప్రత్యేకంగా ఆంధ్ర దేశంలో అనేక రకాలుగా ప్రజల ఇబ్బందులకు నాయకత్వం వహించాము. మా మీద వేలాది కేసులున్నాయి. ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ కేసులన్నింటినీ ఎత్తివేయాల్సిన అవసరం ఉంది. ఆ కాలంలో ఉన్న విద్యుత్ శాఖా మంత్రి గారు పెట్టిన కేసులు 9 వేలున్నాయి. ఇక్కడ క్యాబినెట్ మంత్రులు సభలో ఉన్నారు. దయచేసి అర్థం చేసుకోండి. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురండి. 9 వేల పైచిలుకు పేద వాళ్ల మీద విద్యుత్ తెఫ్ట్ కేసులు ఉన్నాయి. ఒక మాట నిర్దిష్టంగా చెప్పండి. కమ్యూనిస్టుల పోరాట ఫలితమే. ఈనాడు అనేక రకాలుగా మిడిసిపడి బూజు పట్టిందన్న వాళ్లే భూస్థాపితం అయ్యారన్నది గమనించాలి.

డబ్ల్యుటివో గురించి ఒక్క మాట చెప్పాలి. ఈడబ్ల్యుటివో వారు ఏ దేశంలో సమావేశం పెట్టినా పెద్ద గోల, లాఠీ చార్జీలూను. ఆఖరుకు ఎక్కడా దొరకక సముద్రం లోపల మీటింగ్సు పెట్టుకున్నారు. సముద్రం లోపల పెట్టే పరిస్థితి. అయినప్పటికీ ఇది కాంగ్రెసు వాళ్లు తెచ్చినదట. వీళ్ల పుణ్యం కాదట. వాళ్ల పాపమట. అమలు చేసిన వాళ్లెవరు? మీరు. చేసింది మీరు. ఇంతకు ముందు మద్దతు ఇచ్చిన పెద్దలు పక్కకు పోయిన ప్రధాన మంత్రి గారు. వారికి ఊడిగం చేశారు మీరు. ఆ పాపం ఉత్తగా పోదు.

అధ్యక్షా, నేనిప్పుడు మాట్లాడదలచుకున్నది ఒకటే. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్రలలో గాని, ప్రతిపక్ష నాయకునిగా గాని అర్థం చేసుకున్న అంశాలు చాలా ఉన్నాయి. ఆంధ్రదేశం విముక్తి కోసం, భారత దేశం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులు వృద్ధాప్య పింఛనులను ఇవ్వాలని కోరుతున్నారు. రాజశేఖర రెడ్డిగారు రూ.70 నుంచి రూ.200 చేస్తామంటున్నారు. అదన్నా ఇవ్వమంటున్నారు. ఎంతో హీనంగా ఉన్నాయి వారి బ్రతుకులు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినవాళ్లు వారు. వారి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. కేంద్రం నుంచి గాని, రాష్ట్రం నుంచి గాని ఏ రకంగానైనా వారిని ఆదుకోవాలి. ఆందోళనతో, ఆక్రందనలతో ఉన్న వర్గాలు, ఖాయిలా పడిన పరిశ్రమల ఉద్యోగులు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఆలోచించండి. ఇప్పుడున్న పరిస్థితులలో గుర్రాలతో తొక్కించినందుకు శాపాలు వారికీ, దీవనలు మీకు ఇచ్చిన వారు అంగన్ వాడీ కార్యకర్తలు. అలాగే గ్రామ సేవకులు. మనకు సేవలు చేస్తున్నారు. వాళ్ల గురించి ఆలోచించండి. కార్యక్రమాలు తీసుకోవాలి. ఇకపోతే కాంట్రాక్టు లెక్చరర్లు, విద్యా వాలంటీర్లు. ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్సు. ప్రభుత్వ నిర్బంధం వల్ల తొలగించబడిన వాళ్లు. వారికి ఇష్టం లేకపోతే ఊడబీకడం. చివరకు చీఫ్ సెక్రటరీని కూడా ఊడబీకిన పెద్దలు. ఇక చిన్న ఉద్యోగులు ఏమి అన్నారు? ఊడబీకిన ఉద్యోగుల గురించి సానుభూతితో ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నిర్దిష్టమైన ఆలోచనకు రండి. స్పష్టమైన హామీ ఇవ్వండి. ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ఇకపోతే ఐడిసి వర్కర్సు ఉన్నారు. విశ్వవిద్యాలయాల్లో 10 సంవత్సరాల నుంచి పని చేస్తున్న ప్రొఫెసర్సు ఉన్నారు. వాళ్లందరినీ చూడాలి.

వీటన్నింటినీ ఆలోచించడడం కోసం ఎఫెక్టివ్‌గా ఒక కమిటీని వేయండి. అక్కడ వేసినట్లే మినిస్టర్లతో ఒక కమిటీ వేసి, 3 నెలల టైం బౌండ్ పెట్టి, పరిశీలన చేస్తామని చెప్పండి. అప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అల్లాడిపోతున్న ఎస్సి, ఎస్టి, బిసిలను పట్టించుకునే నాధుడు లేడు. ఆంధ్రా యూనివర్సిటీలో గాంధీ, అంబేద్కర్ల ఫొటోలను తొలగించిన కిరాతకులున్నారీ రాష్ట్రంలో. అందుకని ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన అనేక రకాల దాడుల గురించి ఆలోచించాలి. వన్నాఫ్ సెవెంటీ, దళితులకు, గిరిజనులకు, వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన అనేక రకాల కక్ష సాధింపు చర్యలతో నాశనమైన వాళ్లున్నారు. వీటిని గమనించి, వాళ్లకు తగిన విధంగా ఒక ఎష్యూరెన్సు ఇవ్వండి. గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి కూడా ఏదో పద్ధతులలో డబ్బు తెచ్చుకోడానికి అవకాశం ఉంది. పెద్దలు ఎన్ని చెప్పినా, ఎస్సి, ఎస్టిల పై జరిగిన అత్యాచారాలకు సంబంధించిన డబ్బుల గురించి, నేను కాదు, 'కాగ్' కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గారే చెప్పారు. దాదాపు 70 శాతం ఇవ్వనే ఇవ్వలేదు ఈ పెద్దలు. అవి ఎక్కడకి పోయాయి? వచ్చిన డబ్బును పక్కకు డైవర్టు చేశారు పెద్దలు. వాటిని పరిశీలించి, ఏ వర్గాల వారికి అది ఉద్దేశించ బడిందో ఆ వర్గాల వారికి ఖర్చు చేయాలి. గవర్నరు గారి ప్రసంగంలో అస్పష్టంగా ఉన్న ఈ అంశాలకు తగిన విధంగా స్పష్టత రావాలని కోరుతున్నాను.

మ 2 . 30

ఏది ఏమైనా స్పష్టత వస్తుందని ఆశిస్తున్నాము . రాకపోతే , ఫలితం ఎవరు ఎట్లా అనుభవిస్తున్నారో ఇప్పుడే ఆలోచించుకోవాలని తమరిద్వారా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి ః అధ్యక్షా, 12వ శాసనసభలో గవర్నరుగారు ప్రవేశపెట్టిన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానంగా, గవర్నరుగారి ప్రసంగంలో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి, రైతుకు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన స్పష్టమైన వైఖరి చూపించింది . ఇందుకు కమ్యూనిస్ట్ పార్టీ వైపున హర్షించదగిన పరిణామమని భావిస్తున్నాను . ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రమా ణస్వీకారం చేస్తున్న సందర్భంలోనే ఉచిత విద్యుత్ ఇవ్వడం, అలాగే ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్యాకేజి ప్రకటించడం లాంటి పరిణామాలు, రైతులను ఆదుకోడానికి చేపట్టిన చర్యల ద్వారా రైతాంగంలో మనోధైర్యం, విశ్వాసం పెంచే విధంగా కొనసాగుతున్నది . ఇందుకు నేను ముఖమంత్రిగారిని, ప్రభుత్వాని అభినందిస్తున్నాను . వ్యవసాయానికి సంబంధించి ఇంకా అనేక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . వ్యవసాయ సాంకేతిక మిషన్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు . సంతోషం . ఈ నాడు వ్యవసాయం ఎంతో అవసాన దశకు చేరుకుంది . వ్యవసాయం చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదు . ఒక పాన్‌డబ్బా పెట్టుకుని, లేకపోతే పట్టణాలకు వచ్చి కూలి చేసుకుంటూ సాగునీటి కొరత, కరువు వంటి అనేక సమస్యల మూలంగా వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు . దీనికి సంబంధించి మీరు కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలి . వ్యవసాయం పెంపొందించడానికి నాకంటే ముందు మాట్లాడిన గౌరవసభ్యులు సూచించిన కార్యక్రమాలలో మొట్టమొదటగా మంచి నాణ్యత కల విత్తనాలు అందించి సాగునీరు అందించడానికి ప్రభుత్వం చాలా స్పష్టంగా ప్రాజెక్టుల విషయంలో 5 సవంవత్సరాలలో కృషిచేస్తామనే గ్యారంటీ గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచడం సంతోషం . దాదాపు 3 వేల టిఎంసి గోదావరి జలాలు వృధాగా పోతున్న దానిని ఆపేందుకు ప్రయత్నం చేయడం చాలా హర్షించదగిన పరిణామం . గత ప్రభుత్వం రు 45 వేల కోట్లు అప్పు తెచ్చినా కూడా ఇరిగేషన్ పైన ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వలన వాటిని వినియోగించుకోలేకపోయాము . మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాలు వంటివి చేశారు తప్ప ఉత్పత్తి రంగంపై ఖర్చు చేయనందున, మన దేశంలో వ్యవసాయం చాలా ప్రధాన జీవనాధారంగా వుండి, నూటికి 70 శాతం ప్రజలకు సాగునీరు లేనందున వ్యవసాయం అవసాన దశకు చేరుకుంది . నర్సింహయ్యగారు చెప్పినట్లు గత మూడు నాలుగు సంవత్సరాలుగా మద్దతుధర అనేది చేపట్టలేదు . రైతులు పంట తీసుకుని మార్కెట్‌కు వెళితే రోజుల తరబడి వరికి 5 , మొక్కజొన్న వంటివాటికి 10, 15 రోజులు మద్దతుధరతో ఎఫ్‌సి ఐ వారు గాని, సివిల్ సపయిస్ వారు గానీ కొనడానికి రైతు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది . శవం దగ్గర కాపు ఉండిన విధంగా రైతు తాను పండించిన పంట అమ్ముకునే దానికి మార్కెట్లో కాపుండే దౌర్భాగ్యకరమైన పరిస్థితి తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించింది అనే విషయం అర్థం అవుతోంది . ఇది కాక క్రిమిసంహారక మందులు, కల్తీ విత్తనాలు అదిగుంటూరు కంపెన గానీ , ఇంకొక కంపెని గానీ దీనిపై హైటెక్ పరిపాలన, టెలి కాన్ఫరెన్స్ పరిపాలన చేస్తున్నవారు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోగలిగారు . గత ప్రభుతం అనుసరించిన రైతు వ్యతిరేక , పట్టించుకోని విధానాల వలన ఏర్పడిన పరిస్థితిని ఈ ప్రభుత్వమయినా గమనించి దేశానికి అన్నంపెట్టే రైతన్నను, రైతు దేశానికి వెన్నెముక అని మనం అనుకునే జై జవాన్ వంటి నినాదాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని తప్పకుండా రైతులను ఆదుకోవాలని కమ్యూనిస్ట్ పార్టీ వైపు నుండి ప్రభుత్వాన్ని కోరుతున్నాను .వ్యవసాయానికి సాగునీరుతో పాటు కల్తీ లేని విత్తనాలు, మందులు , ఎరువుల సబ్సిడీ గత ప్రభుత్వం ఎత్తి వేసింది . ప్రభుత్వమయినా కమ్యూనిస్ట్ బలపరుస్తున్న ప్రభుత్వం కాబట్టి ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి తప్పనిసరిగా సబ్సిబీ పెంచడం దారా, దేశ విదేశాలలో ఒకసారి చూస్తే ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు, నూతనమైన విధవానాలు, రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని, తక్కువ ధరలకు ఇస్తునారు . ఈప్రభుత్వం కూడా ఆ రకమైన విధానం

అవలంబించాలని ప్రభుత్వాని కోరుతున్నాను . ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచి ప్రభుత్వ పరంగా ఆరోగ్య, వైద్యం మంచి ప్రమాణాలలో అందించాలి . అర్హులైన వారికి రేషన్‌కార్డులు లేవు . ఎలక్షన్ల కంటే ముందు రేషన్‌కార్డులు ఇచ్చారు . ఎలక్షన్ డిక్లేర్ అయిన తరువాత బియ్యం ఇచ్చారు . గ్రామాలకు వెళ్లి కనుక్కుంటే అర్హులైన చాలామంది, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎస్‌సిలకు లేవు . ఉదాహరణరకు చిగురుమామిడి లో సర్వే చేస్తే 700 బోగస్‌కార్డులు డీలర్ వద్ద వున్నాయి . ఆరకమైన పరిస్థితి ఉనందున, ప్రజా పంపిణ్లీ వ్యవస్థను పటిష్టపరచడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. బియ్యం పంపిణీ తరువాత పంపిణి వ్యవస్థ ఏ రకంగా చేస్తున్నారు అనేది అధ్యయనం చేసి శాఖలవారీగా పరిశీలించి, నేను ఎక్కడా మిమ్ములను తప్పుపట్టడం లేదు, ప్రభుత్వం కొత్తగా అధికారంలోని వచ్చింది, ఇంకా మంత్రుల ఛాంబర్స్‌లో పూర్తిస్థాయిలో పని ప్రారంభం కాలేదు . అయిత తొందరపడి 18వ తేదీ జూన్ బడ్జెట్ అంటున్నారు . అందువలన ఆలోచన చేసి అధ్యయన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను . వైద్యానికి సంబంధించి అన్నీ వున్నా అల్లుడినోట్లో శని మాదిరిగా బిల్డింగులుకడుతున్నవి బ్రహ్మాండంగా వున్నాయి రెండు మూడు వందల పడకల హాస్పిటల్‌కు డాక్టరు ఒక్కడే ఉంటారు . అందులో వాళ్లు కాంట్రాక్టుబేసిస్, దానికి తోడు యూజర్ చార్జీలు అంతా ప్రైవేటైజేషన్ చేయాలనే దిశాగానే కదా గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు ఉన్నాయి . డాక్టర్లకు సరైన వేతనాలు ఇచ్చి, పనిచేయించడానికి ప్రభుత్వం ఆలోచించాలి . గవర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చిన తరువాత, దారిద్ర్యరేఖకు దిగువున వున్న వారికి సరైన వైద్యసేవలు అందించాలని కోరుతున్నాను . పేదవారి ఆర్థిక పరిస్థితి చూస్తున్నాము . పేదవారు కిడ్నీలు అమ్ముకునే పరిస్థితి ఉంది . గుంటూరులో 10 మంది కిడ్నీలు అమ్ముకున్నారు . గుండె ఆపరేషన్‌కు సంబంధించి అర్జీ ముఖమంత్రిగారి సహాయ నిధికి వెళ్లేప్పటికి రోగి గుండె ఆగి చనిపోతాడు . పేదవారు అనారోగ్యం పాలయినప్పుడు అకస్మాత్తుగా ఇబ్బంది ఉన్నపుడు, తక్షణచర్యలు తీసుకోడానికి ఆలోచన చేయాలి .

మ.2.40

విద్యకు సంబంధించి, మన అందరికీ తెలుసు. అందరూ కాంట్రాక్ట్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ టీచర్లే వున్నారు. ఇప్పటికీ వారికి గ్యారంటీ లేదు. విద్యా వాలంటీర్లకు వేతనాలు లేవు. ఎవరిని అడిగినా లేవు. హైదరాబాదు నుంచి డైరక్షన్ రావాలి. ఒక పక్క స్థానిక సంస్థలు నిర్వీర్యం అయిపోయాయి. జిల్లాలో సరియైన యంత్రాంగం లేదు. అటువంటి పరిస్థితులలో విద్యా ప్రమాణాలు ఏ విధంగా పాటించబడతాయి ? విద్యా ప్రమాణాలు చాలా దిగజారిపోయిన పరిస్థితులలో వున్నాయి. ఎస్.సి. హాస్టల్స్ కాని, గురుకుల పాఠశాలలు కాని చాలా దయనీయమైన పరిస్థితులలో వున్నాయి.

విద్యకు సంబంధించి, కాంట్రాక్ట్ లెక్చరర్లు, టీచర్ల విధానం గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. వారిని రెగ్యులరైజ్ చేయకుండా, వారికి విశ్వాసం ఎట్లా కలుగుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. అందువల్ల నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, విద్యా విధానం పైన సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి. ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు మన దగ్గర అక్షరాస్యతా శాతం చాలా తక్కువగా వుంది. అందరికీ విద్య అందరి హక్కు, అందుబాటులో విద్యను అందరూ పొందాలి. అందువల్ల ఆ వైపుగా చర్యలు తీసుకోవాలి. స్థానిక సంస్థలకు సంబంధించి, పంచాయతీరాజ్ సంస్థలకు 29 అంశాలు, మునిసిపాలిటీలకు 18 అంశాలు బదలాయిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి కూడా నిలబెట్టుకోలేకపోయింది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఒక్క అంశాన్ని కూడా బదలాయించలేదు, అది వాస్తవంగా ఇంప్లిమెంట్ చేయబడలేదు. మండల ప్రెసిడెంట్‌గా వుండి మొన్ననే రాజీనామా చేసి వచ్చాను. మీరు తప్పు చెప్పవద్దు, కనీసం ఒక్క అధికారం కూడా రాలేదు. వ్యవసాయ శాఖ ఎవరికి ఉపయోగపడుతుందో, ఎక్కడ పనిచేస్తుందో ఎవరికీ తెలియదు. వెటర్నరీ శాఖ ఎక్కడుందో ఎవరికీ తెలియదు. ఏ శాఖకూ కంట్రోల్ లేదు. స్థానిక సంస్థలకు సంబంధించి మీరు పేపర్ల మీద జి.ఒ.లు ఇచ్చి వుండవచ్చు కాని ప్రాక్టికల్‌గా అవి అమలు కాలేదు. అందువల్ల 29 అంశాలను పంచాయతీలకు, 18 అంశాలను మునిసిపాలిటీలకూ వెంటనే బదలాయించి, వాటికి నిధులు, విధులను, బాధ్యతలను ఫిక్సప్ చేసి, పటిష్టమైన పద్ధతిలో గ్రామీణాభివృద్ధి జరిగే దిశలో త్రాగడానికి నీరు, డ్రైనేజ్, డ్రింకింగ్ వాటర్, రోడ్లు, వీధి దీపాల వంటి సౌకర్యాలను వారికి వారే స్వయంగా ప్లాన్ చేసి చేసుకునే విధంగా రూపకల్పన చేయాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మనకందరికీ తెలుసు, సహకార పరపతి వ్యవస్థ గురించి. ఒక రకంగా సంస్కరణలతో సహకార రంగం చతికిలబడిపోయింది. గతంలో వాటికి ఎంత వైభవం, ఎంత గుర్తింపు వుండేవి. అటువంటి ఆ సహకార రంగం ఏ విధంగా ప్రజలకు అందుబాటులో వుండేది ? ఈ రోజు సంస్కరణలను చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం నానబెట్టి నానబెట్టి ఆఖరకి దానిని అస్తవ్యస్థం చేసి పెట్టింది. ఇటువంటి పరిస్థితులలో ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సహకార రంగం పైన లోతుగా అధ్యయనం చేయాలి. ఉదాహరణకు కరీంనగర్ జిల్లాలోని రూరల్ బ్యాంక్, ముల్కనూర్ ఆసియాలోనే మంచి బ్యాంకుగా నడుస్తోంది. అటువంటి వాటిని ఎగ్జాంపుల్‌గా తీసుకుని, ఏ రకంగా వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అనే పద్ధతులలో ఆలోచన చేయాలని, చేస్తుందని, అక్కడ వుండే అనేక రకాలైన సమస్యలను గుర్తించి పరిష్కారం చేయాలని మనవి చేస్తున్నాను.

ఎ.పి.ఎస్. ఆర్.టి..సి. ని పటిష్టపరచడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంతోషం. ఎ.పి.ఎస్. ఆర్.టి..సి. ని గత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రైవెటైజ్ చేయాలని ఆలోచించింది. ఆ సందర్భంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయి. అప్పుడు కొన్ని కేసులను కూడా పెట్టారు. వాటిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఎ.పి.ఎస్. ఆర్.టి..సి.ని పరిరక్షించుకోవాలంటే, రవాణా సౌకర్యం పేద వారికి అందుబాటులో వుండాలంటే, ప్రైవేటు వాహనాలను కంట్రోల్ చేయడం పైననే ఎ.పి.ఎస్. ఆర్.టి..సి. కి లాభాలు రావడం అనే విషయం ఆధారపడి వుంటుంది. ఎ.పి.ఎస్. ఆర్.టి..సి.ని రాష్ట్ర ప్రజలకు సేవచేసే సంస్థగా గుర్తించి, దానిని పటిష్టపరచడానికి చర్యలు తీసుకోవాలి.

అలాగే సింగరేణి కాలరీస్ గురించి మాజీ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, 'మా కాలంలో ఆ సంస్థకు లాభాలు వచ్చాయని' చెప్పారు. లాభాలు రావడమనేది సంతోషమే. అయినా కూడా దానిని ప్రైవెటైజ్ చేయడానికి పూనుకోలేదా అని అడుగుతున్నాను. ఆ సందర్భంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయి. అప్పుడు కొన్ని కేసులను కూడా పెట్టారు. వాటిని కూడా ఎత్తివేయాలని కోరుతున్నాను.

అట్లాగే త్రాగునీటి సమస్య చాలా జటిలంగా మారింది. కరువు ప్రాంతాలలోనూ, మెట్ట ప్రాంతాలలోనూ ఒక తీరని సమస్యగా మారింది. మహిళలు 1, 2 కి.మీ. దూరం నుండి నీరు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి సమస్యలకు శాశ్వతమైన పరిష్కారాన్ని కనుగొనవలసిన అవసరం వుంది. ఫ్లోరైడ్ కంటెంట్స్ వున్న నల్గొండ, కరీంనగర్ జిల్లాలోని ఇందుర్తి, సిరిసిల్ల, నేరెళ్ల వంటి మెట్ట నియోజక వర్గాలలో ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం

ద్వారా త్రాగు నీటిని అందించవలసిన అవసరం వుంది. కరీంనగర్ జిల్లాలో ఒక సమావేశం జరిగింది, అందులో మేము చర్చించాము. ఎల్.ఎం.డి. నుంచి సిద్ధిపేటకు 57 కిలోమీటర్ల పైప్‌లైన్ వేసుకుని నీటిని పంపుతున్నారు. తిమ్మాపూర్ మండలంలో, కరీంనగర్ జిల్లాలోని ఇందుర్తి నియోజక వర్గాలలో నీళ్లు లేవు. ఈ విషయాలపై ప్రభుత్వం చాలా స్పష్టమైన ఆలోచన చేసి, కాంప్రెహెన్సివ్ స్కీమ్ ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరించవలసిన అవసరం వుంది.

నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతంలో అక్కంపల్లి నుంచి హైదరాబాదుకు మంచినీటి సరఫరా జరుగుతున్నది. మునుగోడు, చెండూరు మండలాలలో కూడా ఫ్లోరైడ్ కంటెంట్‌తో వాటర్ వున్నది. ఫ్లోరైడ్ కంటెంట్స్ వల్ల చేతులు వంకర, కాళ్లు వంకర, వేళ్లు వంకర వంటి వ్యాధులు వస్తాయి. కాబట్టి త్రాగునీటి సమస్యకు ప్రాధాన్యతను ఇవ్వాలని, ఆ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలని, ఆలోచన చేస్తుందని విశ్వసిస్తున్నాను.

నక్సలైట్ల సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని ఉదయం కూడా చర్చలలో చెప్పడం జరిగింది. భూసంస్కరణల చట్టం భూ స్థాపితం అయిపోయింది. 1971లో చట్టం తీసుకొచ్చినా, సుప్రీంకోర్టు, హైకోర్టు, ట్రిబ్యునల్స్‌లో పెండింగ్‌లో వుంది. ఇప్పటికీ పరిష్కారం కాలేదు. మన రాష్ట్రంలో అటవీ బంజర్లు 35 లక్షల హెక్టార్లలో వున్నాయని ప్రభుత్వం లెక్కలు చెప్పింది. భూమి పంపిణీ చేయకుండా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కాకుండా, పేదలకు చేతి నిండా పని దొరకకుండా, సమస్యలు ఎట్లా పరిష్కారమవుతాయని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

గవర్నరు ప్రసంగంలో, 19వ పేజీలో 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లోని పట్టణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన వుండే ప్రజలు 25.63 శాతం వుండగా, గ్రామీణ ప్రాంతాలలో 11.5 శాతం మంది వున్నారని అన్నారు. ఇందులో చాలా పెద్ద తప్పు దొర్లింది. 'సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్' వారు తప్పుగా నమోదు చేసారు. గవర్నరుగారి ప్రసంగంలో కూడా అలాగే వ్రాసారు. గ్రామీణ ప్రాంతాలలో 25.63 శాతం మంది ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. ఈ తప్పును సవరించి, దారిద్ర రేఖకు దిగువన వుండే ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఆకలి చావులను, వ్యవసాయ కూలీల వలసలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక ప్రభుత్వ రంగ సంస్థల విషయానికి వస్తే, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎప్పుడో నిజాం కాలంలో నిర్మాణం చేసారు. అటువంటి ఫ్యాక్టరీని అమ్మేసే అధికారం ఎవరిచ్చారు ? రైతులు ముందుకు వచ్చి మేమే మేనేజ్ చేసుకుంటామని అడిగితే కూడా అమ్మేసే ధ్యేయంతోనే ప్రభుత్వం వుండి, అందులోకూడా కమీషన్లు తీసుకున్నారు. కేంద్రంలో అయితే డిజ్-ఇన్‌వెస్ట్‌మెంట్స్‌కు ఒక శాఖను క్రియేట్ చేసారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే ధ్యేయం పెట్టుకున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకుండా, ప్రైవేటు పరం చేయకుండా ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా ? ఆలోచిస్తే, తప్పనిసరిగా ఈ బడ్జెట్ సెషన్‌కు ముందరైనా చెప్పాలని కోరుతున్నాను.

అందరి ఆలోచనలూ ఏమిటంటే, గత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో ఒప్పందాలు చేసుకుందని. ఆ ఒప్పందాలు చేసుకున్న మేరకు విద్యుత్‌ను ప్రైవేటుపరం చేసారు. జెన్‌కో,

ట్రాన్స్కో, డిస్ట్రిబ్యూషన్ అని 3 విభాగాలుగా చేసారు. దాంతో ప్రజలకు పెద్దఎత్తున ఆవేదన కలిగింది. ఆర్.టి.సి., సింగరేణి కాలరీస్ వంటి అనేక సంస్థలను ప్రైవెటైజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధపడింది. ప్రపంచ బ్యాంకుతో ఏ మేరకు మీరు ఒప్పందాలు చేసుకున్నారు, ప్రభుత్వానికి ఇంత వరకు ఎన్ని వేల కోట్ల రూపాయల మేరకు అప్పులు వున్నాయి అనేది ఒకసారి శ్వేత పత్రాన్ని ప్రభుత్వం వైపు నుంచి ఇస్తే మంచిది. ఆ విధంగా రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుస్తుంది. ఇప్పటికే చెబుతున్నారు, సగటున ఒక్కొక్క మనిషికి రు.8000 మేరకు రుణభారం పడుతుందని అంటున్నారు. శ్వేత పత్రాన్ని విడుదల చేయడం ద్వారా ఎన్ని అప్పులు వున్నాయనేది అందరికీ తెలియడానికి అవకాశం వుంటుంది. కొత్త ప్రభుత్వం దీనిపైన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

కార్మికుల హక్కుల పరిరక్షణకు పూనుకుంటామని చెప్పారు, అది ఎంతైనా హర్షణీయం. కార్మిక విధానాల రూపకల్పనలో కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. కార్మికుల రెండవ లేబర్ కమీషన్ వల్ల వారి హక్కులు కాల రాయబడుతున్నాయి. దానివల్ల సమ్మె హక్కు పోతుంది. కార్మిక ప్రతినిధులతో, నిపుణులతో ఒక ఉన్నత స్థాయి క మిటీని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి పూనుకుంటే మంచిదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను.

మ.2.50

( గౌ.వ సభ్యులు శ్రీ బి. వేదవ్యాస్‌గారు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

అలాగే బాల కార్మికవ్యవస్థ నిర్మూలన చట్టం కావాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారున్నారు. ఇటుకలు చేసేవారు, టీ అందించేవారు, ఇళ్లల్లో పని చేసేవారు అనేకమంది బాల కార్మికులున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కేవలం ప్రకటనల వరకే కాకుండా ఆచరణ చేయడానికి దారిద్ర్యరేఖన దిగువన ఉన్న పేదవారిని నిర్మూలించడానికి ఆర్థికంగా వారు ఎదగడానికి చర్యలు తీసుకుంటేతప్ప బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కాదని నేను మా పార్టీ భావిస్తున్నాము. కాబట్టి ఈవిషయమై ఆలోచించాలని కోరుతున్నాను. ప్రపంచబ్యాంక్ ఒప్పందం మేరకు విద్యుత్ రంగంలో సంస్కరణలు వచ్చాయి. పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్‌ని పునఃసమీక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కొత్త ప్రభుత్వం దాని మీద సమీక్షించి కొంత ఆదా చేయడానికి అవకాశం ఉంది. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌ని గాలికి వదలడం జరిగింది. అటెండర్స్ నుండి ఏ.ఇలు ఎవరూ కూడా పని చేసే పరిస్థితి లేదు. ఎలా నడుస్తుందో అనేది లేదు. రైతులే ట్రాన్స్‌ఫార్మర్స్, ఫ్యూజులు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. రెస్పాన్సిబిలిటి అనేది పోయింది. ఈ ప్రభుత్వ అధికారంలో సంస్కరణలు తీసుకువచ్చి జవాబుదారీతనాన్ని పెంచడానికి రానున్న కాలంలో మెరుగైన విద్యుత్‌ని అందించడానికి పూనుకోవాలి. ఉచిత విద్యుత్ అందించడం ద్వారా రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. కానీ గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదవర్గాలలో, చిన్న కుటుంబాలలో పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించడానికి ఆలోచిస్తే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దానికి సంబంధించి మా పార్టీ తరఫున ప్రత్యేకంగా కోరుతున్నాము. ఒకసారి పవర్‌ప్రాజెక్ట్ అగ్రిమెంట్‌ని సమీక్షించి వీలయినంతవరకూ వారికి వచ్చే రేట్లు తగ్గించడం ద్వారా దాదాపు 50, 100 యూనిట్లకి తగ్గించి పేద ప్రజలకు ఆదుకోవడానికి విద్యుత్‌ని సరఫరా చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

ఇంకా అనేక రకాల సమస్యలున్నాయి. ముఖ్యంగా చేనేత కార్మికులు, పవర్‌లూమ్ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈనాడు పత్రికలలో చూస్తే బాధాకరంగా ఉంది. చేనేత కార్మికులు మన రాష్ట్రంలో గణనీయంగా ఉన్నారు. చేనేత పరిశ్రమ దేశంలోనే ప్రసిద్ధిగాంచింది. అగ్గిపెట్టెలోచీరను పెట్టిన పరిస్థితి మన రాష్ట్రానికే ఉంది. ఆ నైపుణ్యం మన వారికి ఉంది. ఇంత నైపుణ్యం ఉన్న చేనేత కార్మికుల దౌర్భాగ్య పరిస్థితి

ఏమంటే వారంతా విషం తీసుకొని, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి ప్రభుత్వ విధానం వచ్చింది. ఈ రోజు నేసిన బట్టను ఎవరూ కట్టుకునే పరిస్థితి లేదు. దానికి మార్కెట్ లేదు. ఆప్కోచేనేత సంఘాలకు, సహకార సంఘాలకు సరయిన డబ్బు చెల్లించనందువల్ల చేనేత కార్మిక రంగం పూర్తిగా నిర్వీర్యం అయింది. పవర్‌లూమ్ రంగంలో కార్మికులు నిరాశలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ అంశాలపై నిర్దిష్టంగా ఆలోచన చేయాలని మా వైపు నుండి ప్రత్యేకంగా వారిని కోరుతున్నాను. ఈ రకమయిన అనేక సమస్యలున్నాయి. కాబట్టి మన బడ్జట్ వరకయినా పూర్తిగా ఒక నిర్దిష్టమయిన రూపకల్పన చేయాలని కోరుతున్నాను.

గవర్నర్ ప్రసంగంలో ప్రధానంగా వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నిజంగా చెప్పాలంటే అందరికి తెలుసు. చారిత్రాత్మకంగా తెలంగాణా చాలా వెనకబడి ఉంది. రాయలసీమ, ఆంధ్ర మాదిరిగా అన్నీ ఒక్కటే అనడం మంచిది కాదు. ఇప్పటికయినా ప్రభుత్వం పరిశీలించి అన్నీ చేయాలి. కమ్యూనిస్ట్‌పార్టీ ఎప్పటి నుండో చెబుతోంది. వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణాకి 5 వేల కోట్ల రూపాయల ప్యాకేజ్ ఇవ్వాలనీ, జీ.వో.నెం: 610 అమలు చేయడం మొ.న వాటి గురించి చెబుతూనే ఉన్నాము.

ఇప్పటికయినా, ఈ ప్రభుత్వం అసమానతలను తొలగించి, వీటన్నింటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. .ప్రియారిటి బేసిస్‌లో ఎక్కడ, ఎలా, ఎంత అవసరమో, ఏ విధంగా త్వరగా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా చేయాలని కోరుతున్నాను. వెనకబడ్డ గిరిజన ప్రాంతాలలోఐటిడిఏలు నెలకొల్పాలి. తద్వారా గిరిజనాభివృద్ధి జరుగుతుంది. సమగ్రంగా ఆలోచించి ఎక్కడెక్కడ గిరిజనులు ఉన్నారో వారికి ఐటిడిఏలు ఏర్పాటు చేయాలి. దేవరకొండ, చింతపల్లి ఎస్.టి నియోజకవర్గాలు. అటువంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. మా హుస్నాబాద్ ప్రక్కనే ఎస్.టి తాండాలు ఉన్నాయి. అటువంటి చోట్ల గిరిజనాభివృద్ధి పథకాలు అమలు చేయడానికి ఐటిడిఏలు ఏర్పాటు చేయాలని అడుగుతున్నాము. ఆర్థికంగా దిగజారిన పరిస్థితుల్లో ఆడపిల్లలను అమ్ముకుంటున్నారు. ఇదంతా ఎందుకు జరుగుతోంది. ఈ కారణాలన్నింటిని కొత్త ప్రభుత్వం అన్వేషించి, లోతుగా అధ్యయనం చేయాలి. గత ప్రభుత్వం అనుసరించిన రైతుల, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వారు గుణపాఠం నేర్చుకొని ప్రతిపక్షంలో కూర్చున్నారు. ఈకొత్త ప్రభుత్వమయినా ఆ గుణపాఠాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా సమస్యలను పరిష్కరించి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి, సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడి ప్రత్యేకమయిన పథకాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): At the outset, I profusely congratulate and thank the people of Andhra Pradesh for their clear-cut verdict against the Telugu Desam-BJP alliance in the state for the misrule of Chandrababu Naidu regime in Andhra Pradesh and the Atal Bihari Vajpayee Government at the Centre. Both the TDP in the state and BJP-led National Democratic Alliance at the Centre had earned the wrath of the people for their acts of omission and commission all these years. They had totally distanced themselves from the masses and had reduced governance to serving the interests of their partymen and allies as well as the super-rich and moneyed classes.

Not much needs to be said about the poll verdict in the state. The people voted with a vengeance against the TDP-BJP alliance in all the districts and regions in the

state. People, irrespective of caste, religion, class, language and geographic differences, have voted en masse against these two parties which had forfeited their trust. The TDP and BJP governments had let loose a reign of oppression against all sections of the. Moreover, the BJP government in Gujarat had organized a state-sponsored programme of Muslims following the Godhra incident in 2002.

However, after making some noises, Chandrababu Naidu kept quiet and continued his party's crucial support to the Vajpayee government and even bargained with the Centre over the dead bodies of Gujarat riot victims by securing 15 lakh tonnes of free rice under Food for Work in exchange for back-tracking on the demand for ouster of Gujarat Chief Minister Narendra Modi. Things would have been different if Chandrababu Naidu had broken off the ties with the BJP in 2002 itself. He would have lost power but not with such magnitude.

There were several mistakes that the previous regime committed. In the name of economic reforms, the TDP imposed back-breaking financial burden on the people through frequent hikes in power tariffs, bus fares and taxes. while pursuing populist schemes like Janma Bhoomi and Neeru Meeru etc. the TDP ignored the problems of the vast sections of people. It turned a blind eye to the problems of farmers who were shattered by successive droughts, it ignored the plight of handloom weavers, it was unmoved by suicides by scores of farmers and weavers.

I need not dwell much on the causes that led to the poll debacle of the TDP-BJP alliance in the state. During the post-mortem session at the two-day Mahanadu of the party, Chandrababu has heard the views of his angry partymen on the reasons for their crushing defeat at the hustings. Among the many reasons cited, one cruicial reason was that the TDP's alliance with BJP proved fatal for Chandrababu's party this time. BJP's tirade against the Muslims and Christians, spurt in the provocative activities of Sangh Parivar outfits such as RSS, Vishwa Hindu Parishad and Bajrang Dal in the state and anti-muslim programme organised by Narendra Modi regime in Gujarat totally and thoroughly alienated the minorities from the TDP.

Added to this, the killing of two Muslim youths - Azim and Azam - in fake encounters by the police for their alleged role in bomb blast near the Saibaba temple at Dilsukhnagar in 2002 and the arrest of 18 muslim youth from the city under POTA by Narendra Mod's police on trmped up charges of involvement in the murder of former Gujarat Home Minister Haren Pandya last year, are classis instances of how the previous TDP Govt. harassed the Muslims in the state. Haren Pandya's father terms Modi as the culprit behind his son's killing but Chandrababu allowed Gujarat police to have a free run in A.P. I demand that the Counter Intelligence Wing of Police Department be disbanded immediately for the protection of muslim youth from harassment in the guise of ISI as all the officers are RSS minded and have an inborn hatred towards muslims.

మ.3.00

It is clear that even as anti-incumbency wave gripped all sections of the society across all the areas and regions in the state, the minorities have joined the other sections in throwing out the non-performing and communal governments at the Centre and in the State. The minorities voted against TDP-BJP alliance in every district in all the three regions of the state. Chandrababu must have realised that not a single minority candidate fielded by his party from minority-dominated constituencies could win the poll this time, even though the winners from other parties happened to be from other communities.

The minorities totally rejected the TDP-BJP alliance and the virtual rout of BJP proves this beyond doubt. The minorities have reposed their faith in the Congress-led

alliance, including Telangana Rashtra Samithi and the two Communist parties, hoping that the Congress rules in the State and at the Centre would usher in a new era of peace, stability and communal harmony in the country. There are many issues and problems affecting the minorities and these have found a mention in the respective manifestos of the Congress, CPI and CPI-M in the state.

But before I go into these issues of minorities, let me refer to other major problems confronting the state. First and foremost, the farming community in the state is going through dire straits. Almost a 3rd of Andhra Pradesh is in the grip of drought as a result of the failure of the monsoon and the failure of the State Government to read the warning signals. There are over 1.1 Crore farming families in the state and they have suffered a lot due to successive droughts in the last three to four years. The worst-affected have been the farmers in backward Telangana and Rayalaseema regions. there have been a spate of suicides by farmers and weavers in the state in the last six to seven years due to TDP's faulty policies for the agricultural sector.

Regarding Irrigation Sector, the Telugu Desam government claimed that they spent Rs. 10,286 Crores and created irrigation facilities for 12.37 lakh acres. But experts dispute this claim as it did not match with reality. the total amounts spent by the Government on irrigation for the period 1995-2003 was a meager Rs. 8,179 crores, constituting 3% of the total revenues of the State Government which were Rs. 1,31,399 crores for that period. The TDP's apathy can be best gauged by the fact that whereas 29% of the plan funds up to 1983 were invested on Irrigation in the State, during the last eight years, only 9% of the total plan investment was allocated to irrigation, with the result many projects have remained incomplete. It is argued that Irrigation Sector is completely neglected in TDP Rule. during a State Economic Survey, it is said that irrigation facilities are reduced for 10.50 lakh hectors. Another 10.50 lakh hectares are reduced under Water Tank Ayacut. Neglect of irrigation projects lead to tensions. Inter District Water disputes arose like Inter-State disputes. The recent fight between the farmers of Kurnool and Mahboobnagar is an example. the examples given below show that important projects have not been taken-up.

(a) 555 crores taken as loan from a Foreign Bank for KC Canal modernisation before 2001 is still incomplete. In the name of repairs to the Canal, lakhs of acres is lying without cultivation in Cuddapah and Kurnool districts badly affecting the Formers.
(b) Foundation stones were laid thrice for Sreeram Sagar Project. In all 30 crores could be provided by this government while a sum of Rs. 1,258 crores is required for completing this project.
(c) There are no disputes on Godavari waters like Krishna waters. But Foundation stones are standing like effigies at Devadula, Dummugudem, Ellampalli, Itchapurm and Polavaram Projects, Jurala Bheema, Nettampadu, Kalwakurthy, Hundri Neeha Galeru, Nagari, Srisailam Left Canal Pulichintala, Jhanjhavati, Thotapalli, Gurna are some of the other Projects lying without any progress. the neglect of Irrigation Projects led to Famine which shook the farmers who resorted to suicides. Through TDP Govt. did not openly come out, it is a known fact that no new Projects were taken up at the dictate of World Bank.

The first thing that the Congress Government did after coming to power was the waiver of Rs. 1,200 crore power bill arrears of farmers and free supply of power to them. A relief package has also been announced for the families of farmers who committed suicide after July 1, 1998. However, desperation among farmers is so widespread and their condition is so precarious that many farmers have committed suicide due to crop failures and huge debts in the last three weeks. This is a very serious issue and it needs to be tackled promptly and firmly so that the State does not get a bad name.

Another major issue is the naxalite problem. Everyone knows how this problem got aggravated during the TDP rule. The Alipiri incident on October 1 in which Chandrababu was targeted by the naxalites was the culmination of the bloody confrontation between the state police and naxalites all these years. Naxalite violence peaked during his rule. While the PWG naxalies killed 1,554 persons (civilians, policemen and politicians) and AP Special Police and Greyhounds eliminated 1,484 naxalites in encounters - fake or otherwise - between 1995-2003. Chandrababu became the first CM to be attacked by the People's War Group.

It is a welcome sign that the Congress has recognized that during the nine years of TDP rule, the widespread poverty and unemployment among a large section of people led to the unprecedented spurt in the left-wing extremist activities in the State. The policy of bullet for bullet of the TDP government did not really help in containing the situation. The Congress had, thus, viewed the extremist movement from a larger socio-economic perspective rather from the narrow law-and-order angle. Certainly, violence has no place in a democracy.

మ.3.10

Our party's demand is that firstly, ban on the People's War Group should be lifted. We welcome the Congress Government's efforts to have an unconditional and meaningful dialogue with the naxalites to find a lasting solution to this nagging problem that has persisted in the state for the last 36 years. The Civil Liberties and Human Rights Groups and intellectuals must lend a helping hand in facilitating the dialogue. The sooner the dialogue is started, the better it will be for resolving the problem. But here I may add a word of caution. The hardliners among the police officials should be restrained. Otherwise, they would derail the dialogue as they did during the TDP regime in the year 2002.

The other major issue awaiting the new Government's response is that of formation of Telangana State. In our view, the backwardness of Telangana region is a glaring fact. The successive Governments, including those of the Congress in the past, did not do enough for the development of this backward region. The situation deteriorated over the last few years of TDP rule so much so that an all-pervading feeling came about among the people of Telangana that they are neglected and injustice is done to their region. For this reason, out of the 107 Assembly seats in this region, the TDP could get only 11 seats while the BJP managed to win just only one seat. The TDP-BJP alliance got 36 per cent of the votes. The Congress party, in its state manifesto, referred to this issue and recognised the growing emotions and aspirations of the people of Telangana region. The Congress, while taking note of the report of the First States Reorganisation Committee, has said that the whole issue of smaller states could be best addressed in the Common Minimum Programme of the United Progressive Alliance government and that it would consider the demand for the formation of a Telangana state at an appropriate time after due consultations and consensus. Let us hope that the state and Central governments will sort out this issue to everyone's satisfaction.

There are many other problems about which the Congress Government has admitted in its Action Plan. The new Chief Minister has announced ex-gratia for the families of victims in police firing. The previous Government had admitted that the police had registered 533 cases in connection with the anti power tariff hike agitation. While 23,886 persons were arrested in connection with 449 cases registered under Section 151 of the Criminal Procedure Code and 1,528 persons were taken into custody in connection with 104 cases under specific sections. The new government should take

immediate steps to withdraw these cases and stop the harassment of persons booked for the agitation at the time of power tariff hike.

Another important issue is the harassment of domestic power consumers -- mostly from poor and middle classes. It has been going on in the state since May 2000 by the AP Transco authorities in the name of curbing power pilferage. The AP Transco has booked over four lakh cases for alleged pilferage of energy and tampering with power meters. These cases were booked under the Indian Electricity (AP Amendment) Act 2002, which was enacted to fulfil one of the conditionalities stipulated in the World Bank assisted AP Power Sector Restructuring Project. About 10,000 people were arrested and remanded to judicial custody in connection with these cases. Most of the arrested persons are innocent and they are facing trumped up charges. The new government should review all these cases and withdraw false cases and drop the criminal and legal proceedings against innocent consumers. Sir, though the people are overburdened with the taxes, scams amounting to several crores of rupees came to light. Scams worth of Rs.12,367 crores came to light. If the other private parties are taken into account, a sum of Rs.47,000 crores was reported to have been swallowed.

MR.SPEAKER: Please conclude.

AKBARUDDIN OWAISI: Coming to the issues pertaining to the minorities, the first and foremost is about the reservation to the minorities and the inclusion of minorities into backward classes. Our demand is that the interim report submitted by the Puttuswami Commission be implemented either by announcing 5% reservation to the minorities or see the legality as to whether direct reservation could be given by issuing an Ordinance. We would like the Government to give a minimum of 100 houses to the Muslims at each Mandal under the Government Housing Scheme as nearly 80% of the muslims of Andhra Pradesh live in rented houses.

Sir, Urdu has been made second language in the 12 districts of Andhra Pradesh. Our party has been demanding with the previous Government also that justice to Urdu as a language can only be done if it is linked with employment. We request you to make urdu as the second official language in the whole state and the Government must create a minimum of 100 Government jobs at each district and as a first step, we would request your goodself to appoint an urdu knowing person in the Chief Minister's office as a Government servant.

With regard to the Minorities Finance Corporation, the budget allocation to the Minorities Finance Corporation should be increased from Rs.12 crores to Rs.50 crores. Regarding literacy, literacy levels among the minority community are very low specially among the females. We would like the Government to create a new Head of Account exclusively for the education and upliftment of the muslim minority. The previous Government has given only a paltry sum of Rs.1.20 crores annually. We request that at least Rs.30 crores should be given annually for the education and upliftment of muslims in Andhra Pradesh. We also request the Congress Government to come up with a special package for the development of Old City of Hyderabad because if we look upon, nearly Rs.5,000 crores worth amount is being collected towards taxes from the city of Hyderabad for the Central Government and Rs.5,000 crores for the State Government and Rs.700 crores is being collected by the Municipal Corporation. Our demand is to allocate Rs.100 crores package for the development of Old City in the fields of education, sports and recreation. It would also include the development of old city in terms of road widening and creating other job opportunities by giving subsidised land for coming up with new industrial growth in the old city.

Sir recently, 16 Muslim youth from Andhra Pradesh have been arrested for their alleged involvement in the murder of Haren Pandya who was an ex-minister of Gujarat.

Our party's request and demand to the Government is that in the Haren Pandya's case, all the boys arrested by the Gujarat police are innocent. We request the Government of Andhra Pradesh to have a talk with the Government of Gujarat and also to the CBI and see that justice is done to them.

Sir, I also request that there is SETWIN which was established by the then Congress Government to train the youth. This should be strengthened and given more strength. Sir, the Quli Qutub Shah Urban Development Authority is also established for the development of old city. But there is always lot of scarcity of funds. Through you, I would request the Government to allocate at least Rs.50 crores to QQSUDA as an immediate relief.

Lastly, I thank you very much for giving me this opportunity. Also I would like to tell my Congress friends that today the Congress is in power. It is also because of the appeal by our Party President, Mr.Sultan Salahuddin Owaisi asking the muslims to cast their vote for the secular parties. Sir, our party is famous for being friends. We are friends to friends and enemies to enemies. Whether it is friendship or enemity, we are very true in everything. I hope the Congress Government will not take us for granted and do not just make us happy. We want the muslims and the people belonging to the minorities community to be happy. I have made an attempt to recapitulate the wrong policies of the TDP Government so that the present Congress Government will not repeat such things and try to bring succour to the common man with suitable new policies.

With these few words, I thank you and support the motion of thanks for the Governor's address. మ.3.20

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ 12వ శాసన సభ ప్రారంభ సమావేశంలో గౌరవనీయులు గవర్నరుగారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెల్పే తీర్మానంపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. వచ్చినటువంటి శాసన సభ్యులకు నూతన మంత్రివర్యులకు అందరికి భారతీయ జనతా పార్టీ తరపున స్వాగతం పలుకుతున్నాను. ఈ రోజు పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి జరుగుతున్నటువంటి ప్రచారం ప్రజలలో కాంగ్రేస్ పార్టీకి దేశ వ్యాప్తంగా మద్దతు ఇచ్చారని ప్రచారం వస్తోంది, అది సత్యదూరమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎన్‌డిఎ ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత ఉన్న ఈ ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదనే విషయం చెబుతున్నాను. 1999లో మా పార్టీ పెట్టుకున్న అలియన్సు పార్టీలతో స్పష్టమైన మెజారిటి వచ్చింది. ఇవాళ మీ అలియన్సులో స్పష్టమైన మెజారిటీ రాలేదు. వచ్చిన ఫలితాలను స్పష్టంగా విశ్లేషిస్తే ఇది స్పష్టంగా తెలుస్తోంది. కాంగ్రేస్ పార్టీ జాతీ ఆమోదం పొంది వచ్చింది అని చెప్పుకొనేటటువంటి ప్రచారంలో ఏ రకమైన వాస్తవం లేదు. దేశ వ్యాప్తంగా 315 మంది పార్లమెంటు సభ్యులు కాంగ్రేస్ పార్టీకి వ్యతిరేకంగా గెల్చివచ్చారు.

(అంతరాయం)

భారతీయ జనతా పార్టీ 360 స్థానాలకు పోటీ చేస్తే 135 స్థానాలు గెల్చింది, కాంగ్రేస్ పార్టీ 417 స్థానాలో పోటీ చేస్తే 145 స్థానాల్లో గెలించింది, అంటే 34 శాతం .

(అంతరాయం)

చైర్మన్: మన స్టేట్ వరకు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, వాజ్‌పాయి ప్రభుత్వాన్ని ఇదే హౌస్‌లో అనేక సార్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఓడిపోయిందని చెబుతున్నారు. దాని కోసం చెప్పవలసిన బాధ్యత నాకు వుంది. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో వివరిస్తాను.

(అంతరాయం)

చైర్మన్:, గవర్నర్‌గారి ప్రసంగానికే కన్‌ఫర్మ్ కండి.

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట్) : అధ్యక్షా, బిజెపి నాయకులకు అవగాహన లేదనిపిస్తుంది. చర్చ జరిగేదేమో గవర్నర్‌గారి ప్రసంగం మీద ఆయన మాట్లాడేదేమో ఎన్నికల మీద. భారతీయ జనతా పార్టీకి సంబంధించి ఇంతకు ముందు అసెంబ్లిలో 12 మంది సభ్యులు ఉన్నారు, ఇప్పుడు 12 మంది పోయి ఇద్దరు సభ్యులు వచ్చారు. ఎన్నికల మీద మాట్లాడకుండా గవర్నరుగారి ప్రసంగం మీద మాట్లాడి సభా మర్యాదలు కాపాడండి. అది వాస్తవాలు మాట్లాడమని చెప్పండి, ఇప్పుడు ఉన్న స్థానాలు కూడా లేకుండా చేసుకోవద్దని చెప్పండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇదే సభలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 25 స్థానాలకు పడిపోయిన విషయం వారికి గుర్తు చేస్తున్నాను. ఈ రోజు 2 స్థానాలు రావచ్చు ఒప్పుకుంటాను. గెలుపు, ఓటములు సహజం . కాంగ్రేస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది చాలా సంతోషం . నేను స్వాగతం పల్కుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ నిర్మాణాత్మకమైనటువంటి పాత్రవహిస్తుంది.

శ్రీ జె.రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు కొత్తగా వచ్చారు, పాత వాళ్లు 12 మంది పోయారు. ఆ 12 మంది సభ్యులలో 11 మందికి పెట్రోలు పంపులు ఇచ్చారు. వీళ్ల కథ ఇటువంటిది. ఈ రోజు మెజారిటీ లేదని చెబుతున్నారు. ఈ శాసన సభలో 185 మంది కాంగ్రేస్ పార్టీ శాసన సభ్యులు ఉన్నారు. సత్యదూరమైన మాటలు మాట్లాడితే ఎట్లా?

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయో చెప్పడం కోసం ప్రయత్నం చేస్తున్నాను, ఏ పార్టీ మీద ఆరోపణలు చేయడం లేదు. ఈ రోజు ఈ శాసన సభకు కొత్తగా ఎన్నికై వస్తే ఇంతమంది సీనియర్సు నన్ను ఈ రకంగా అడ్డుకోవడం అన్యాయం . నేను ఈ ప్రభుత్వాన్ని మంచి చేస్తే సమర్థిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:అధ్యక్షా, ముఖ్యంగా మన పార్టీ తరుపున ఉన్న మిత్రులకు మనవిచేసేది ఏమంటే కిషన్‌రెడ్డిగారు కొత్తగా వచ్చారు. పాపం వారి పార్టీ ఓడిపోతే ఖాళీగా ఉన్నారు కాబట్టి ఎందుకు ఓడిపాయామా అని విశ్లేషణ చేసుకుంటున్నారు. మనం ఇంతసేపు అడ్డు తగలాల్సిన పనిలేదు. పెద్దలు రత్నాకరరావుగారు మీరు 12 మందిలో 11మందికి పెట్రోల్ పంపులు తీసుకొని ఓడిపాయరని అన్నారు. మీరు ఏమి అన్నారు,

మీరు కూడా అంతకుముందు తీసుకున్నారు అన్నారు. మేము చేసిన తప్పులే మీరు చేయడం మొదలు పెడితే, ప్రజలు అసలు ఎందుకు ఓటు ఇచ్చే వారు, కనుకు అది కాదు. కంపేరిజన్ ఎట్లా వుండాలి అంటే మాకంటే బెటర్ పరిపాలన ఇస్తారని దేశ స్థాయిలో మీకు ఓటు వేశారు. ఇక్కడ కూడా ప్రజల మనోభావాలలో మార్పు వచ్చినప్పుడు అటుది ఇటు అవుతుంది, నథింగ్ రాంగ్ డిస్ప్యూటు లేదు. వెంకయ్యనాయుడుగారి విశ్లేషణ నిన్నే, మొన్నే పత్రికల్లో చూశాను, ఈ స్టేటులో ఇంత, ఈ స్టేట్‌లో ఇంతమంది పోటీ చేశారు, ఇంత పర్శంటేజి వచ్చింది. మామూలుగా గెలుపు ఓటములు విశ్లేషణ చేసుకొనే సంపూర్ణ అధికారం మీకు వుంది. కాని వాస్తవాన్ని అందరు కూడా గుర్తించవలసింది ఏమంటే ఎంత తక్కువలో మెజారిటి అయిన ఓటర్ల సంఖ్య ఎలా ఉన్న నెంబరు చాలా తక్కువ, రెండు లక్షలే మొత్తం మార్పు తీసుకొని వచ్చింది. తెలుగుదేశాన్ని ప్రతిపక్షంలో కూర్చొపెట్టింది, కాంగ్రేస్‌ను అధికారంలోకి తీసుకొనివచ్చింది. ఇది చారితాత్మకమైన సత్యం, ప్రజాస్వామ్యంలో అందరు అంగీకరించవలెను. వారిని మాట్లాడనిద్దాము, వారి ప్రసంగాన్ని కొనసాగనిద్దాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నా రిస్క్యూకు వచ్చినందుకు రోశయ్య గారికి ధన్యవాదాలు. ఈ రోజు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద చర్చ జరిగింది. ఈ రోజున కృష్ణానది మీద అనేక ప్రాజెక్టులకు ప్లానింగ్ చేశారు. ఏఏ ప్రాజెక్టులు 2 సంవత్సరములలో పూర్తి చేయబోతున్నారు, ఏఏ ప్రాజెక్టులు 5 సంవత్సరాలలో పూర్తి చేయబోతున్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయాలి, చాలా సంతోషం . కృష్ణానదిలో వాటర్ వుందా? ఏ రకంగా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్న తరువాత ప్రాజెక్టులలోకి ఏ రకంగా నీరు వస్తుంది. మనం ఒకసారి ఆలోచన చేయాల్సివుంది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి చాలా తొందరపాటుగా నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తుంది. మరొకసారి దీనికి బ్యాక్‌గ్రౌండ్ కూడా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కృష్ణా ట్రిబునల్ వచ్చే రెండు సంవత్సరాలలో తీర్పు ఇవ్వబోతుంది. ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే తప్పకుండా గోదావరి నది నుంచి కృష్ణా నదికి వాటర్ రావలసిన అవసరం వుంది. 100 టిఎంసి వాటర్ గోదావరి నుంచి కృష్ణకు తీసుకొనివస్తేనే కృష్ణానదిపై ప్రాజెక్టులు ఫీజ్‌బుల్టీ అవుతాయి. ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే గోదావరి వాటర్ కావాలి. అప్పుడే అన్నీ రకాల ఏజెన్సీల నుంచి క్లియరెన్సు వస్తుంది తప్ప ఈ ప్రాజెక్టులకు మనం వాటర్ చూపించకుండా ప్రాజెక్టులు కట్టాలంటే కేంద్ర ప్రభుత్వానికి సంబంధంచిన ఏ ఏ జన్సీ కూడా మన క్లియరెన్సు ఇవ్వదు ఆ విధంగా మనం ఆలోచన చేయవలసిన అవసరం వుంది.

మ.3.30

ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌ద్వారానే గోదావరినుండి నీటిని మళ్లించటానికి వీలవుతుంది. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ ముందు ప్లాన్‌చేయండి. దీని నిర్మాణం జరిగితే గోదావరినుండి కృష్ణానదికి నీరు మళ్లించటానికి అవకాశం ఉంటుంది. ఖర్చు అంతా చూడాల్సింది పెద్దలు రోశయ్యగారు కాబట్టి అత్యధికంగా బాధపడేది, కష్టపడేది వారే. ఎందుకంటే వారు ఆర్థికశాఖామాత్యులు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలుచేయాలంటే పెద్దయెత్తున్న కష్టపడాల్సింది రోశయ్యగారే. వీరు చూపించిన ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి రూ.46,000 కోట్లు ఖర్చవుతుంది. వారు ఏరకంగా చేస్తారో చూడాలి. ప్రభుత్వం అన్నీ ఆలోచన చేసే ఉంటుంది. విద్యుత్ ప్రాజెక్ట్‌లు కూడా నాలుగేళ్లలో పూర్తిచేస్తామన్నారు. 4,110 మెగావాట్ల విద్యుత్‌ను వచ్చే 5 ఏళ్లలో తీసుకువస్తామన్నారు. ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్ట్‌లతో తెస్తారో, ఏవిధంగా తెస్తారో చూడాలి. ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్ట్‌లకు ప్రభుత్వం తరపునుండి ఎక్కువ చెల్లింపులు చేసినట్లయితే తప్పకుండా మొత్తం రివీల్ చేయాలి. ఏ ప్రైవేట్ ప్రాజెక్ట్ యాజమాన్యంపై కూడా రాజకీయ కక్ష్య సాధింపు చర్యలు చేపట్టరాదు.

ఈనాడు నక్సల్స్ సమస్య ఉన్నది. గవర్నర్ ప్రసంగంలో ఈ సమస్య గత 10 సంవత్సరాలనుండి వచ్చిందని ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం బుక్‌లో ప్రింట్ అయినది. ఇది వాస్తవం కాదు. రాష్ట్రంలో 1967నుండి కొనసాగుతున్న ఈ నక్సల్స్ హింస అక్టోబర్ 1, అలిపిరి సంఘటనతో తారాస్థాయికి చేరింది. ప్రైవేటు వ్యక్తులు ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు, ప్రజలకు ఉపయోగపడే అనేకములైన ఆస్తులు 1967 నుండి వారిచే ధ్వంసం చేయబడుతున్నాయి. వివిధ పార్టీల నాయకులను, ఈ అసెంబ్లీలో మాట్లాడిన నాయకులను, మాజీ స్పీకర్‌ను వారు హత్య చేసిన విషయాన్ని మననిచేస్తున్నాను. 1981 నుండి భారతీయ జనతా పార్టీకి చెందిన 49 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు నక్సల్స్ హింసలో బలైపోయారు. హింస ఉంటే శాంతి లేదు. శాంతి లేకపోతే అభివృద్ధి రాదు. హింస పోవాలి, శాంతి రావాలి. శాంతి రావాలంటే నక్సల్స్‌తో చర్చలు జరపవలసిన అవసరం ఉన్నది. చర్చలు జరపాలంటే మధ్యవర్తులు ఎవరు? ప్రపంచంలో ఏ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌తోనైనా, ఏ తీవ్రవాద సంస్థతోనైనా చర్చలు జరిపేప్పుడు మధ్యవర్తుల విషయంలో క్లారిటీ ఉంటుంది. చర్చల్లో మధ్యవర్తులు ఎవరు? ఎవరి ప్రమేయం ఎంత? అడవుల్లోకి వెళ్లి చర్చలు జరుపుతారా? మంత్రులు కళ్లకు గుడ్డలు కట్టుకుని అడవులలోకి వెళ్లి చర్చలు జరుపుతారా? ప్రజాస్వామ్యంపైన వారికి నమ్మకం ఉన్నదా? ఈ విషయాలన్నీ ఆలోచన చేయాలి. ఇవేవి ఆలోచించకుండానే పీపుల్స్‌వార్‌పై నిషేధం ఎత్తివేస్తామని అంటున్నారు. ఎత్తివేయండి, మాకు అభ్యంతరం లేదు. చెన్నారెడ్డిగారు నిషేధం ఎత్తివేశారు. అదే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మారి జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత నక్సలైట్స్‌పై నిషేధం పెట్టారు. నక్సలైట్స్ విషయంలో తొందరపడకుండా చర్యలు తీసుకోవాలి. మరొక ప్రధానమైన అంశం ఏమంటే ఈనాడు తెలంగాణా అంశం గవర్నర్ అడ్రస్‌లో చేర్చలేదు.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులనుండి ''మీరు కాకినాడ తీర్మానాన్ని వదిలేశారు, దాని విషయం ఏం చేస్తారో చెప్పండి'' అని మాట్లాడటం వినిపించింది)

కాకినాడ తీర్మానాన్ని వదిలేశాము, అందుకే రెండు స్థానాలకు వచ్చాము. మీరు తెలంగాణా పార్టీతో కలసి పోటీచేశారు. అది ఎక్కడకు పోయింది? కాంగ్రెస్ టి.ఆర్.ఎస్. పొత్తుతో అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీతో భాగస్వాములై కేంద్ర మంత్రివర్గంలో సీటు సంపాదించిన టి.ఆర్.ఎస్. మంత్రివర్యులు నాలుగు నెలల్లో, ఆరు నెలల్లో తెలంగాణా ఏర్పడుతుందని చెబుతున్నారు. అంత ప్రాధాన్యత ఉన్న సమస్య గవర్నర్‌గారి ప్రసంగంలో చోటు చేసుకోకపోవటం చాలా ఆశ్చర్యకరమైన విషయం. టి.ఆర్.ఎస్. ప్రత్యేక తెలంగాణా కోసం పుట్టిన పార్టీ. ఇటీవలే దానికి గుర్తింపు కూడా వచ్చింది. అలాంటి పార్టీతో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తరువాత గవర్నర్‌గారి ప్రసంగంలో ఆ విషయం చెప్పాలి, అది ఆలోచన చేయాలి. టి.ఆర్.ఎస్.వారు ప్రత్యేక తెలంగాణాను మేనిఫెస్టోలో చేర్చుకుంటేనే పొత్తు అన్నారు, అది అయిపోయింది. ఫస్ట్ ఎస్.ఆర్.సి. అన్నారు, అది అయిపోయింది. సెకండ్ ఎస్.ఆర్.సి. అన్నారు, అదీ అయిపోయింది. ఆరు నెలల్లో తెలంగాణా వస్తోందన్నారు, అది కూడా అయిపోతుంది. ఇటీవల కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీవారికి, టి.ఆర్.ఎస్. మిత్రులకు ఒక విషయం జ్ఞాపకం చేస్తున్నాను. 1969లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. చెన్నారెడ్డిగారు మహానాయకుడు.

శ్రీ బి.సి. గోవిందప్ప(కల్యాణదుర్గ్): అధ్యక్షా, బి.జె.పి. వారు కాకినాడలో ''ఒక ఓటు, రెండు రాష్ట్రాలు'' అనే పేరుతో తెలంగాణా ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. 5 సంవత్సరాల పరిపాలనలో ఈ

విషయం కనీసం ఒక్కసారైనా మాట్లాడలేదు. కిషన్‌రెడ్డిగారు వారి మాటలను విత్‌డ్రా చేసుకోవాలి. మీకు మాట్లాడే హక్కు లేదు. మీరు మోసం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణా వస్తుంది. మాకు ఆ నమ్మకం ఉన్నది. తెలంగాణా తెచ్చుకునే సత్తా, దమ్ము మాకు ఉన్నది. తెలంగాణాగురించి మీరు మాట్లాడకూడదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నేను మాట్లాడిన తరువాత వారు మాట్లాడవచ్చు. వారు మాట్లాడేప్పుడు నేను అడ్డం రాలేదు. 1999 ఎలక్షన్స్‌లో మేము ''ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు'' అనే నినాదంతోటే అధికారంలోకి రాలేదు. ఆరోజు తెలంగాణా అంశాన్ని ఎజెండాలో తీసివేసి అధికారంలోకి వచ్చాము. తెలంగాణా అంశాన్ని పట్టుకుని బి.జె.పి., తెలుగుదేశం పార్టీలను విమర్శించి వీరు అధికారంలోకి వచ్చారు. అటువంటి తెలంగాణా గవర్నర్‌గారి ప్రసంగంలో ఎక్కడకు పోయిందని అడుగుతున్నాను. 1969లో తెలంగాణా అంశంపైన ఉద్యమం చేశారు. 1972-73లలో ''జై ఆంధ్ర'' ఉద్యమం జరిగింది. అప్పుడు కూడా ఏమీ కాలేదు. కాంగ్రెస్‌పార్టీ ఇటీవల కేంద్రంలో అధికారంలో వచ్చినప్పుడు ''అవసరమైనప్పుడు, అందరి అంగీకారం కుదిరినప్పుడు ప్రత్యేక తెలంగాణా అంశం పరిశీలిస్తాము'' అని చెప్పారు. ఎప్పుడు అవసరమౌతుందో, ఎప్పుడు అంగీకారం కుదురుతుందో ఆలోచించి ప్రజలకు జవాబు చెప్పాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ఆ రకమైన వాగ్దానాలతో కొన్ని పార్టీలు పోటీ చేశాయి.
మ. 3.40

అధ్యక్షా, ఫస్ట్ ఎస్సార్సీయా, సెకండ్ ఎస్సార్సీయా లేకప్రత్యేకతెలంగాణానా? ఈ ప్రత్యేక తెలంగాణా వస్తే ఎప్పటి లోపల వస్తుంది? మీరు చెప్పినట్లు ఆరు నెలల్లోపల వస్తుందా? ఎప్పుడొస్తుందో ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాను. ఒకవేళ టీఆర్ఎస్ కేంద్ర మంత్రి గారు చెప్పినట్లు బడ్జెట్ సెషన్ రాకముందే మన రాష్ట్రం రెండుగా విడిపోతుందా? దీనికి వారు సమాధానం చెప్పవలసిన అవసరముంది. ఈ రోజు తొమ్మిది సంవత్సరాల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మీ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు మీ పార్టీ ఏ సందేశం ఇవ్వబోతోంది? ఎందుకంటే మీ మంత్రుల్లో అప్పుడే అసమ్మతి తలెత్తినట్లు పత్రికల ద్వారా తెలుస్తున్నది. మాకు మంత్రి పదవులు ఇవ్వ లేదని కొందరు, ఇచ్చినాసరియైన పోర్ట్‌ఫోలియో ఇవ్వలేదని కొందరు, సీనియారిటీని పట్టించుకోలేదని కొందరు అసలు మంత్రి వర్గంలోకి తీసుకుంటున్నట్లు కూడా మాకు తెలియకుండా తీసుకున్నారని కొందరు ప్రమాణ స్వీకారం చేసినా ఛార్జ్ తీసుకోకుండా కొందరు, ఇలా మంత్రులందరూ బహిరంగంగా ప్రకటనలు చేస్తూ దీనావస్థలో పత్రికల వారితో మాట్లాడారు. గతంలో మీరు ప్రతిపక్షంలో వున్నారు కాబట్టి మీ పార్టీఆంతరంగిక విషయాలపై మేము మాట్లాడలేదు. కాని ఇప్పుడు అధికారంలోకి వచ్చారు కాబట్టి విమర్శించే హక్కు మాకుంది. నేను విమర్శించడానికి ఈ విషయం చెప్పడం లేదు.దీనిని ఒక సద్విమర్శగా తీసుకొమ్మని సలహా ఇస్తున్నాను. తొమ్మిది సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చారు కాబట్టి ఇలాంటి వాటికి ఆస్కారమివ్వకుండా నడుచుకోమని కోరుతున్నాను. మీరు ప్రతి గుడిసెలో ఒక బల్బుకు ఉచిత కరెంటు ఇస్తామని వాగ్దానం చేసారు. అది పట్టణ ప్రాంతంలో చాలా ప్రభావం చూపించింది. కాని, దానికి సంబంధించిన ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో లేదు. అదే విధంగా ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించే విషయం కూడా ఇందులో లేదు. 3000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గతంలో మీరు విమర్శించారు. మరి వారందరినీ గుర్తించి వారందరికీ ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ ఇప్పించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈరోజు ప్రధానమైన సమస్య భూమి. మిగులు భూములు బంజరు భూములు, బీడు భూములు సాగులో లేని భూములు ఇలాంటి వాటిని పేదలకు పంపిణీ చేసే అంశానికి సంబంధించిన

విషయాలు అందులో లేవు. ఎందుకంటే, కమ్యూనిస్ట్ పార్టీలు నీటి కోసం ఎప్పటి నుండో పోరాటం చేస్తున్నారు. మీరు కమ్యూనిస్ట్ పార్టీల పొత్తుతో అధికారంలోకి వచ్చారు. భూసంస్కరణలకి సంబంధించిన అంశాలు ఇందులో రావలసిన అవసరం ఉంది.

**(గౌసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

శ్రీ బి.సి. గోవిందప్ప: అధ్యక్షా, రెండు గంటల నలభై నిమిషాల నుండి చర్చ జరుగుతున్నా, అన్ని పార్టీల వారు ఎన్నో సూచనలిస్తున్నా ఒక్క మంత్రి కూడా ఈ అంశాలను నోట్ చేసుకోవడం లేదు అధ్యక్షా.

MR. SPEAKER: Your point is well taken. Ministers are noting down. Please be seated.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, భూసంస్కరణల విషయం ఇందులో ప్రస్తావించకపోవడం శోచనీయం. అలాగే గోదావరి జలాల పంపిణీకి సంబంధించి దుమ్ముగూడం, ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. కాని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్ప లేదు. దానికి ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని చెయ్యాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కాంగ్రెస్ పార్టీ వారిని మైండ్‌సెట్ మార్చుకోవాలని చెప్పేవారు. కాని, వారు అప్పుడు మార్చుకోలేదు. కనీసం వారు ఇప్పటికైనా మార్చుకోవలసిన అవసరం ఏర్పడింది. ఎందుకంటే, గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికార పక్షంలోకి వచ్చింది. కాబట్టి ఇప్పటికైనా రూలింగ్ పార్టీగా మైండ్‌సెట్ మార్చుకోవలసిందిగా కోరుతున్నాను. ఇక ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చాలా అదృష్టవంతులు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీలో హై కమాండ్ ఆదేశాల మేరకుముఖ్యమంత్రులుగా అధికారంలోకి వచ్చేవారు. కాని ఆయన ఉద్యమాలు చేసి, పాదయాత్రలు చేసి, జైత్రయాత్రలు చేసి అధికారంలోకి వచ్చారు. అందుకు నేను వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. గత 15 ఏళ్ల సుదీర్ఘపోరాటం ఫలించి ఈ రోజు ముఖ్యమంత్రి అయ్యారు. గతంలో పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో 5 ఏళ్ల పాటు ఏ ముఖ్యమంత్రి పని చెయ్యలేదు. కనీసం రాజశేఖర రెడ్డి గారైనా 5 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. అదేవిధంగా హైదరాబాదు నగరానికి సంబంధించి కాని, వృత్తి కార్మికుల విషయంలో కాని చాలా విషయాలు గవర్నర్ గారి ప్రసంగంలో రాలేదు. కనీసం బడ్జెట్ ప్రసంగంలోనైనా ఇవి చోటుచేసుకుంటాయని ఆశిస్తున్నాను. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం నుండి అనేక నిధులు తీసుకొచ్చి ఎన్నో పథకాలు అమలు చేసిన విషయం అందరికీ తెలుసు. స్వజలధార, ప్రధాన మంత్రి సడక్ యోజన పనికి ఆహార పథకం ఇళ్ల నిర్మాణం మొదలైన పథకాలకు అప్పటి ఎన్.డి.ఎ ప్రభుత్వం ఎంతో సహకరించిందని రోశయ్య గారు స్వయంగా పత్రికలలో చెప్పిన విషయం మరచిపోరాదు. ఇప్పుడు కూడా రాజశేఖర రెడ్డి గారు కేంద్రంలోని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకొచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ప్రాధాన్యతలు తగ్గించకూడదని మనవి చేస్తున్నాను. హైదరాబాదు నగరంలో గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. హైదరాబాదు నగరానికి ప్రతి రోజూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వేలాదిమంది వలస వస్తున్నారు. అదేవిధంగా శివారు మునిసిపాలిటీలలోని జనాభాతో కలిపి ప్రస్తుతం నగర జనభా కోటికి చేరుకుంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకొని క్రిష్ణా వాటర్‌ను తరలించే కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మొదటి దశ నిర్మాణంపనులను పూర్తి చేయడం జరిగింది. దీనివల్ల ప్రజలకు

ప్రతిరోజూ మంచినీటి సరఫరా జరుగుతున్నది. దీనితో ప్రజల మంచి నీటి అవసరాలు తీరడంతో వారు ఎంతో సంతోషిస్తున్నారు. అదేవిధంగా రెండవ దశ నిర్మాణం పనులను కూడా సత్వరమే పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చెయ్యాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ రోజు నగరంలో ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవససరముంది. దానిపై కూడా శ్రద్ధ పెట్టాలతని కోరుతున్నాను.

ఇక ఇది సందర్భం కాకపోయినా ఒక విషయం ప్రస్తావిస్తున్నాను. హైదరాబాదు నగరంలో చేపమందు పంపిణీకి ఎంతో ప్రాముఖ్యత వుంది. ఈ కార్యక్రమానికి గత అన్నిప్రభుత్వాలు సహకరించడం జరిగేది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సహకరించింది. ఎవరి నమ్మకాలు వారివి. ఇదిమతపరమైన కార్యక్రమం కాని, మోసపూరితమైన కార్యక్రమం కాని కాదు. కాబట్టి గతంలో వలే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికిఅన్నివిధాలా సహకరించి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని మనవి చేస్తున్నాను.

•శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌ.సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తో టీఆర్ఎస్ పొత్తు కలుపుకుంది, దాని వల్ల తెలంగాణా వస్తుందా? వస్తే ఏవిధంగా వస్తుంది? ఆ విషయాలేవీ గవర్నర్ గారి ప్రసంగంలో లేవే అన్నారు. అధ్యక్షా, ఈ రాష్ట్ర శాసన సభ తెలంగాణాను ఏర్పాటు చేయదు. తెలంగాణా కావాలంటే పార్లమెంటులో తీర్మానం ద్వారా మాత్రమే వస్తుంది. ఇది రాష్ట్ర పరిధిలో లేని విషయం . కాబట్టి ఈ అంశం గవర్నర్ గారి ప్రసంగంలో వుండనవసరం లేదు. ఈ విషయం వారికి, వారిపార్టీ వారికి తెలుసు. తెలిసి కూడా మేల్కొని నిద్ర నటించినట్లు నటిస్తున్నారు. కేంద్రంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్అ పార్టీ తన పూర్వ వైఖరిని మార్చుకొని ఫస్ట్ ఎస్సార్సీని గౌరవిస్తూ ఫస్ట్ ఎస్సార్సీలో తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడానికి కమీషన్ చూపించిన బలమైన కారణాలను మేము గుర్తించామని కాంగ్రెస్ పార్టీ చెప్పిన తరువాత మేము మంత్రివర్గంలో చేరాము. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో మేము తెలంగాణా అంశాన్ని ఇన్‌క్లూడ్ చేయించగలిగాము. పెళ్లి చేసుకొని ప్రేమించామా లేక ప్రేమించి పెళ్లి చేసుకున్నామా అన్నది తరువాత సంగతి. మ.3.50

కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం గురించి కిషన్‌రెడ్డిగారు పదేపదే మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మద్దతుతో జాతీయ స్థాయిలో బిజెపి రూలింగులో ఉన్నపుడు గంగా – కావేరీ నదుల అనుసంధానం గురించి చెప్పారు, కాని వాటి అనుసంధానం జరుగలేదు, దీనంత దౌర్భాగ్యం మరొకటి లేదు. ఉన్న నీరంతా తీసుకెళ్లి తెలంగాణా కు ఏమీ లేకుండా చేసే పని ఇది. కృష్ణా, గోదావరి జలాలలో పరీవాహకప్రాంత వైశాల్యం రీత్యా, సాగు రీత్యా, కరువు రీత్యా తెలంగాణా వాటా, రావలసిన దామాషా నిర్ణయించిన తర్వాతే మిగులు జలా లను ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు తీసుకెళ్లాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః తెలంగాణా విషయం టిఆర్ఎస్ కోర్టులో ఉంది. వాళ్లు ఆ బాల్ తో ఏవిధంగా ఆడు కుంటారో మాకు సంబంధం లేదు. కాని ఇక్కడ మ్యాచ్ ఫిక్సింగ్ కాకుండా చూడాలి.

శ్రీ సిహెచ్ . రాజేశ్వరరావు(సిరిసిల్ల)ః అధ్యక్షా, I have a point of submission

Mr. Speaker: O.K., Please.

---

• An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు గవర్నర్ ప్రసంగం పై చర్చిస్తూ, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం గురించి ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్న సందర్భంలో ఈ మాత్రం జోక్యం చేసుకుని మాట్లాడవలసిన అవసరం వుందని భావించి పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్ రెయిజ్ చేశాను. మనకు రాజ్యాంగం ఉన్నది, ఆర్టికిల్–3 ప్రకారం ఏ కొత్త రాష్ట్రమైనా ఏర్పాటు చేయాలంటే భారత అధ్యక్షులు బాధ్యతతో ఆ అంశాన్ని పార్లమెంటుకు రెఫర్ చేస్తారు. పార్లమెంటే కాకుండా సంబంధిత శాసనసభకు కూడా రెఫర్ చేసి అభిప్రాయాన్ని తీసుకుంటారు. consensus తర్వాత consultation అని CMP లో పెట్టుకున్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో ఈ శాసనసభ యొక్క పూర్తి ప్రమేయం ఉంటుంది, ఉండి తీరుతుందని ఆర్టికిల్–3 ప్రకారం చెబుతున్నాను.

Sri G. Vijayarama Rao: Sir, it is a misleading statement. The Parliament is competent enough to create new States. The State Legislatures have nothing to do in this regard. They can only give their consent. The Parliament is highest authority to create new States.

•శ్రీ పి. జనార్థన్ రెడ్డి(ఖైరతబాద్)ః అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలో గాని, దేశంలో గాని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఏ వాగ్దానాలనైతే చేసిందో ఆ వాగ్దానాలను నిలబెట్టుకుంటుంది . రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం గాని, నిరుద్యోగ సమస్య, రైతుల గురించి, వ్యవసాయ కూలీలు, కార్మికులు, వారి సౌకర్యాల గురించి ఎటువంటి కార్యక్రమాలు తీసుకోబోతున్నారో గవర్నర్ ప్రసంగంలో తెలియజేయడం జరిగింది. గవర్నర్ ప్రసంగానికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటూనే ఒక విషయం ఇక్కడ మనవి చేస్తాను. జంటనగరాలకు కృష్ణా జలాలు తీసుకొస్తామని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఎన్ని సంవత్సరాల నుంచో చెబుతూ వచ్చింది. కాని మార్చి 31 అంటే ఎలక్షన్స్ కంటె ముందు తెస్తాం అని ఓట్ల గురించి చెప్పినా జనం నమ్మలేదు. 1987లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కృష్ణా జలాలు జంట నగరాలకు తీసుకొస్తామని చెప్పి ఎటువంటి పర్మిషన్స్ లేకుండానే అక్కంపల్లి దగ్గర శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే ఆ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది, అప్పుడు మేము అన్ని రకాల అప్రూవల్స్ తీసుకొచ్చి స్థల సేకరణ చేసి, పనులు మొదలు పెట్టే సమయంలో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చింది. 1995 లో మోహన్‌రెడ్డిగారు మున్సిపల్ మినిష్టర్‌గా ఉన్నపుడు – జంట నగరాలకు ఆరు సంవత్సరాలలో కృష్ణా జలాలను తీసుకరాకపోతే నాచెవి పట్టుకోండని చెప్పాడు. కాని పది సంవత్సరాలైనా తీసుకరాలేదు. మొత్తం 16.5 టిఎంసి లనీరు తీసుకరావాలి. ఈ విషయానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి ఎకరాల స్థల సేకరణ చేయడం జరిగింది. కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక సంవత్సరం క్రితం 90 ఎంజిడి ల నీరు తెస్తామన్నారు, తర్వాత 45 ఎంజిడి లకు తగ్గించారు, చివరికి అది 25 ఎంజిడి లకు వచ్చింది. ఎలక్షన్స్‌లో గెలవాలనే ఉద్దేశ్యంతో నాసిరకమైన పైపులు వేసి, నాసిరక మైన పనులు చేసి ఏదో విధంగా నీళ్లు తెచ్చినా జంట నగరాల ప్రజలు నమ్మలేదు, వారికి బుద్ధి చెప్పడం జరిగింది. అందుకే ఇప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

---

• An asterisk before the name indicates confirmation by the Member.

అధ్యక్షా, ఈరోజు ఉదయం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మాట్లాడినపుడు మీరు కూడా వినడం జరిగింది. ఇంకా ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానే ఉన్నట్లుగా మాట్లాడడం జరిగింది. వాళ్లు అధికారంలో ఉన్నపుడు వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకరావడం జరిగింది. అంత పెద్ద మొత్తంలో అప్పులు తీసుకొచ్చినపుడు ఆ డబ్బు ఏమైంది? ఎక్కడ ఖర్చు పెట్టారు? ఇండస్ట్రీస్ అన్నీ మూతపడ్డాయి. నిజాం టైములో నిర్మించబడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి వేలాది ఎకరాల స్థలం ఉన్నది. ఇది చాలా పెద్ద కార్మాగారం . అటువంటి ఫ్యాక్టరీని కూడా అమ్ముకోవడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు. ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీతో బాటు నిజాం కాలంలో ఏర్పాటు చేసిన మరో పద్దెనిమిది కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు కూడా వున్నాయి. టెండర్ వేసి వాటిని కూడా అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తే, లాభాలలో నడుస్తున్న ఫ్యాక్టరీలను అమ్మడానికి వీలు లేదని కార్మికులు ఆందోళన చేయడం జరిగింది. కావున అటువంటి ఫ్యాక్టరీలను అమ్మకుండా రైతులకు, కార్మికులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా.4.00

ఈ రోజు రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని మూసి వేశారు. ఈ కర్మాగారాలన్నీ ఎవరి సమయంలో వచ్చాయి? జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉంది. కాంగ్రెసు హయాంలో కర్మాగారాలు వస్తే, ఈ తెలుగుదేశం ప్రభుత్వంలోఅన్నీ అమ్మివేశారు. ఆల్విన్ వాచ్ ఫ్యాక్టరీలో వేలాది మంది మహిళలు పని చేశారు. ఆల్విన్ ఆటో కర్మాగారాన్ని మూసివేశారు. చంద్రబాబుగారు ఉదయం మాట్లాడుతూ ఉపాధి కల్పించడానికి ప్రయత్నం చేశానని చెప్పడం జరిగింది. ఈ రోజు కర్మాగారాలు మూతపడి కార్మికులంతా ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురౌతున్నారు. ఈ కర్మాగారాలను తెరచి కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఎపి డెయిరీ డెవలప్మెంట్ను ప్రభుత్వం నడిపిస్తుంది. అందువల్ల దానిలో నష్టాలు వస్తున్నాయి. మాజీ ముఖ్యమంత్రిగారి సతీమణి నడిపిస్తున్న హెరిటేజ్ ఫుడ్స్ మాత్రం లాభాలలో నడుస్తుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, how can be talk like that? He should have some common sense. What is this?

శ్రీ పి.జనార్ధన్ రెడ్డిః నేను అన్ పార్లమెంటరీ మాట్లాడలేదు. .......

MR. SPEAKER: Please sit down. Janardhan Reddy Garu, వ్యక్తిగతంగా చెప్పకండి.

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా,★★ ** ..............

శ్రీ ఇ.దయాకర్ రావు(వర్ధన్నపేట)ఃఅధ్యక్షా,...........

** Expunged as order by the member.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డిః బుద్దిలేదు అంటారా? మెదడు లేదు. దొంగ బియ్యం తిని బాగా బలుస్తున్నావు. సతీమణి అంటే తప్పా?

MR. SPEAKER: Please sit down Janardhan Reddy Garu. జనార్ధన్ రెడ్డిగారు ఒకసారి కూర్చోండి. I once again inform the members... నాగం జనార్ధన్ రెడ్డిగారు కూర్చోండి.

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డిః సభలో లేని వాళ్ల గురించి మాట్లాడే హక్కు ఎవరు ఇచ్చారు? ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నారు , అయినా అనుభవం లేదా?

MR. SPEAKER: Please sit down. మీ అభిప్రాయాలు తెలపండి. వేరే ఇష్యూస్‌పైకి పోకండి. వ్యక్తిగతమైన ఇష్యూస్‌పైకి వెళ్లకండి. సబ్జెక్ట్‌పై మాట్లాడండి. From whichever side any unparliamentary words are spoken, they will be expunged.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డిః నేను అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. చిత్తూరు, కడప, నల్గొండ, ఆదిలాబాదులలో ఉన్న డెయిరీ డెవలప్‌మెంట్స్‌ను మూసివేశారు. అవన్నీ దివాలా తీశాయి. చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చేశానని చెప్పడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రపంచబ్యాంకు నుండి ఎంత అప్పు తెచ్చారు? ఏ విధంగా ఖర్చు పెట్టారు? ఆ వివరాలకు సంబంధించి ఈ ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేసి, టేబుల్ పైన పెట్టాలని కోరుతున్నాను. ఏమేమి, ఎక్కడెక్కడ, ఏ విధంగా జరిగాయో బయటికి రావలసిన అవసరం ఉంది. అవన్నీ ప్రజలకు తెలియాలని కోరుతున్నాను. ఈ ఎలక్షన్లలో ప్రజలు బాగా గమనించారు. అప్పట్లో మేము 26 మంది సభ్యులం ఉండగా , వారు ప్రతిసారీ మీరు 26 మంది మాత్రమే ఉన్నారు, మీరు మీ జీవితంలో కాంగ్రెసు పార్టీ వాళ్లు అధికార పక్షంలోకి రాలేరని అన్నారు. ఇప్పుడు రిజల్ట్స్ ఏమి తెలిపాయి?

ఏలేరు స్కామ్ ఉంది. విశాఖపట్టణంలో ఉన్న స్టీల్ ప్లాంట్ రిజర్వాయర్ కెనాల్ గురించి ల్యాండ్ అక్విజిషన్ చేయడం జరిగింది. దానికి సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ చేసేటప్పుడు ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ రు.30,85,340లతో ల్యాండ్ అక్విజిషన్ చేస్తే దానికి కొంతమంది అధికారులు కలిసి రాజకీయ నాయకులు కలిసి దానిని రు.14కోట్లకు పెంచడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. అది నేను చెప్పింది కాదు, అప్పట్లో 12 ఫిబ్రవరి, 1997లో చంద్రబాబు నాయుడుగారు స్వయంగా శాసనసభలో చెప్పడం జరిగింది. ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ పాస్ చేసింది రు.30,85,340లు, అదే విధంగా స్పెషల్ కోర్టు స్థల సేకరణలో పాస్ చేసింది రు.6,10,32,000 . అయితే ఇంట్రస్ట్స్ అసెస్ చేసి కంపెన్సేషన్ చేసిన లెక్కలు చూస్తే రు.8,21,33,183లు ఉండేట్లు రు.31 లక్షలకు సంబంధించిన దానిని రు.14కోట్ల వాల్యూకు పెంచడం జరిగింది. దీనిపైన డబ్బులు రిలీజ్ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి సంతకం చేశారు. మేము ఆ రోజులలో ఇదే అసెంబ్లీలో జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయించాము. అప్పుడు చంద్రబాబుగారు స్వయంగా ఈ స్కామ్‌ను ఒప్పుకోవడం జరిగింది. జ్యుడిషియల్ ఎంక్వైరీ వేస్తున్నానని, హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడానని, సిటింగ్ జడ్జిని వేస్తున్నానని అన్నారు. తరువాత పోతి నాయుడు అనే అడ్వకేటు అప్పటి మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి , అక్కడున్న జడ్జికి మధ్యవర్తిగా ఉండి ఎవరైతే ఉన్నారో వారు హైకోర్టుకు వెళ్లడం జరిగింది.

ఆ విధంగా దానిని ఆపడం జరిగింది. దాని మీద మేము సుప్రీంకోర్టుకు వెళ్లాము. అక్కడ జడ్జిమెంట్ రావడం జరిగింది. అదేమిటంటే "On careful consideration of the entire matter, we are not persuaded to accept the view taken in the judgment of the High Court basing on appointment of commission of enquiry under the Act." ఈ హైకోర్టు జడ్జిమెంటును సెట్ అసైడ్ చేశారు. ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంటనీ, నీతి నిజాయితీగా నడుస్తున్నామని అనేవారు. అంత పెద్ద కుంబకోణం, అంత అవినీతి ఉందని అంటే సిటింగ్ హైకోర్టు జడ్జిని పెడితే ఎంక్వైరీ చేయడం జరిగింది. ఎంక్వైరీకి సుమారు రు.80లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. 80 శాతం ఎంక్వైరీ అయింది. ఇంకా 20 శాతం ఎంక్వైరీ ఉంది. హైకోర్టులో కేసు కొట్టి వేయడం జరిగింది. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు జి.ఒ.ఎమ్.ఎస్.నెం.544 తేది.4.8.01లో జ్యుడిషయల్ ఎంక్వైరీని విత్‌డ్రా చేస్తున్నామని చెప్పడం జరిగింది.
సా. 4.10

గవర్నమెంట్ వేసిన జ్యుడీషియల్ ఎంక్వయిరీని ఎందుకు విత్‌డ్రా చెయ్యాలి? గవర్నమెంటు ఎందుకు ఈ జీవోను ఇవ్వడం జరిగింది? సుప్రీం కోర్టు చెప్పిన తరువాత నిజానిజాలు బయటకు రావాలంటే దానిని ఎంక్వయిరీ చేయడం చాలా అవసరం. నేను మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరేది ఏమిటంటే జీ.వో.,ను గవర్నమెంట్ విత్‌డ్రా చేసి మరలా సోమశేఖర కమీషన్‌ను వేసి దానిని కంటిన్యూ చెయ్యాలి. ఈ రోజు నీతి, నిజాయితీ గురించి మాట్లాడేవారి సంగతులు అన్ని బయటకు రావాలి, ప్రజలకు తెలియాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

ఆల్మట్టి డ్యాం గురించి ఉదయం చెప్పడం జరిగింది. జ్యోతిబసు గారి ఆధ్వర్యాన కమిటీ వేయించారని, దాని ద్వారా డ్యాం ఎత్తు తగ్గించి వాటర్ స్టోరేజి తక్కువ చేయడం జరిగింది. అధ్యక్షా, మనమందరమూ జూన్ 26వ తేది, 1996 న ఆల్మట్టి డ్యాంకు వెళ్లినప్పుడు మీరు కూడా వున్నారు. ఆల్మట్టి డ్యాం కర్నాటకలోని బీజాపుర్‌లో కట్టడం జరిగింది. అక్కడకు ప్రెస్ వారిని కూడా తీసుకువెళ్లడం జరిగింది. 1994వ సంవత్సరములో చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో వున్నప్పుడు శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆల్మట్టి డ్యాం ఎత్తు పెరిగినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ అంధేరీ ప్రదేశ్‌గా మారిపోతుందని, అన్నపూర్ణలాంటి ఆంధ్ర ప్రదేశ్ ఎడారి ప్రాంతముగా మరిపోతుందని చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, దేవగౌడ ప్రధానమంత్రి అయిన తరువాత అక్కడ క్రష్ట గేట్స్ పెట్టుకోడానికి, దానికై ఎత్తు పెంచడానికి గాని పర్మిషన్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అప్పుడు వున్న 26 మంది శాసన సభ్యులు డ్యాం దగ్గరకు వెళ్లి చూసిన తరువాత, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెరిగిన విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాము. ఈ విధంగా ఆంధ్ర ప్రదేశ్ అంధేరీ ప్రదేశ్‌గా మారిపోతుంది, అన్నపూర్ణలాంటి ఆంధ్ర ప్రదేశ్ ఎడారిగా మారిపోతుంది, దీనిని రక్షించాలి అని అప్పటి ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి మేము చెప్పిన తరువాత 9.8.1996లో దేవగౌడ గారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు వారి దగ్గర మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మీటింగ్ పెట్టినప్పుడు పర్మిషన్ లెటర్ ప్రభుత్వం దగ్గర లేకున్నా మేము దానిని సంపాదించి వారికి ఇవ్వడం జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇచ్చిన తరువాత జ్యోతిబసుగారి కమిటీని వేయించి అక్కడికి ఏ అధికారిని కూడా రానీయలేదు. కృష్ణయ్య అనే బి.సి., నాయకుడి పేరు మీద మాజీ అడ్వకేట్ జనరల్ రామచంద్రరావు గారు కేసు వేసినందువల్ల ఆ కోర్టు ఆర్డరు ప్రకారం అది ఆగడం జరిగింది. ఈ రోజు రాష్ట్రం కరువుగా మారడానికి కారణం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెరగడమేనని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో

రెండవ పంటకు మరియు ఖమ్మం, మహబూబ్‌నగర్, రాయలసీమలోని నాలుగు జిల్లాలకు కృష్ణా జలాలు రాకపోవడానికి మరియు సాగర్‌లో నీటి మట్టం తగ్గిపోవడానికి కారణం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెరగడమే, ఇది చంద్రబాబు నాయుడు వల్లనే జరిగిందని గమనించవలసి వున్నది.

దాదాపు 32 వేల కోట్ల రూపాయల నకిలీ స్టాంపుల కుంభకోణం జరిగిన విషయం అందరికీ తెలిసిన విషయమే. మాజీ మంత్రి, మాజీ ఎం.ఎల్.ఏ., కృష్ణ యాదవ్ గారిని అరెస్ట్ చేసి దాదాపు 8 నెలలు అయింది. దాని వెనకాల ఎవరు వున్నారో, బ్యాక్ గ్రౌండ్ ఏమిటో బయటకు రావాలంటే ఈ విషయం మీద ఎంక్వయిరీ అవసరం. అధికారులుగాని, అప్పుడు వున్న రాజకీయ నాయకులు గాని దానిని బయటకు తీయవలసిన అవసరమున్నది.

ఈ రోజు ఆసుపత్రులలో పిల్లలు మారిపోతున్న విషయం అందరికీ తెలిసినదే. సుమారు 5,6 నెలల క్రిందట గవర్నమెంట్ మెటర్నిటీ ఆసుపత్రులలో తల్లి ప్రసవించడానికి వెళితే అక్కడి నుండి మగ పిల్లలు మాయమై, ఆడపిల్లలు రావడం జరిగింది. ఈ విధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో కనీసం హాస్పిటల్స్‌లోని పిల్లలకు రక్షణ లేకుండా పోయింది.

అంతేకాకుండా ఫిల్మ్ హీరో బాలకృష్ణ గారి ఇంటిలో ఫైరింగ్ జరిగింది. ఆ ఫైరింగ్‌లో సత్యనారాయణ చౌదరిని, బెల్లంకొండ సురేష్‌ని కాల్చివేయడం జరిగింది. ఎక్కడైనా ఇటువంటి సంఘటన జరిగితే వెంటనే తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. దీని మీద ఏమి యాక్షన్ తీసుకున్నారో హోం మినిష్టరుగారు తెలియజేయాలి. ఉదయమే దీని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాలని అనుకున్నాము గాని కొంచెం ఆలస్యమయినందువలన మీరు అనుమతిని ఇవ్వలేదు. ఈ విషయం బయటకు రావాలి.

ఇండియన్ బిజినెస్ స్కూల్‌కి 250 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. 5 శాతం రిజర్వేషన్‌ను ఇక్కడ వున్న విద్యార్థులకు,రాష్ట్రంలో వుండి చదువుకొనే విద్యార్థులకు గత ప్రభుత్వం ఇప్పించలేకపోయింది. మహారాష్ట్రలోగాని, తమిళనాడులోగాని, కర్నాటకలోగాని ఇండియన్ బిజినెస్ స్కూల్‌కి స్థలం కావాలంటే 5 శాతం రిజర్వేషన్‌ను అడగడం జరిగిందని మీదృష్టికి తీసుకువస్తున్నాను. ఇవన్నీ వచ్చినప్పటికీ స్థానికంగా వుండి చదువుకునే విద్యార్థులకు ఎటువంటి లాభం చేకూరలేదు. ఈ రోజున విచ్చలవిడిగా ఇంజనీరింగ్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గత ప్రభుత్వంలో ప్రతిరోజూ టి.వి.,లలో తన ప్రభుత్వ విధానాలపై ప్రోగ్రెస్ రిపోర్టు తానే రాసి, తానే మార్కులు వేసుకునేవారు. రాష్ట్రంలో ఫలానా చోట అభివృద్ధి జరిగిందని తానే చెప్పడం జరిగింది. ఈప్రోగ్రెస్ రిపోర్టు అనేది ఆయనంతట ఆయన చెప్పి, స్వయంగా మార్కులు వేసుకుంటే కాదు, ఈ ప్రోగ్రెస్ రిపోర్టు అనేది రేపు జరగబోయే ఎన్నికలలో ప్రజలే నిర్ణయిస్తారని నేను చెప్పడం జరిగింది. అదే విధంగా అసలైన తీర్పు ప్రజలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షాలతో కలిపి సుమారు 240,250 మంది గెలవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వారు 47కి రావడం జరిగింది. ఈ విధంగా మీడియాపైన డయల్ టు సి.యం., అని ఎన్నో విధాలుగా ప్రచారానికి డబ్బును దుర్వినియోగం చేయడం జరిగింది. దీనిపైన ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ప్రజలకు

తినడానికి తిండి లేదు, ఇండ్ల పట్టాలు ఇవ్వరు,రేషన్ కార్డులు ఇవ్వరు. ఎన్నికలకు ముందు కార్డులు ఇచ్చిన రెండవ రోజే వారికి రేషన్ లేదని ఈ సందర్భంగా మీదృష్టికి తీసుకొనివస్తున్నాను.

ప్రభుత్వానికి మీద్వారా మరొక్కసారి మనవి చేసేది ఏమిటంటే ఏలేరు స్కాంకి సంబంధించిన జీ.వో.,ను విత్‌డ్రా చెయ్యాలి. ఆ విషయాన్ని ప్రజలకు తెలియజెయ్యాలి. నిజానిజాలు బయటకు రావాలంటే సోమశేఖర్ కమీషన్ ఎంక్వయిరీని పూర్తి చేయాలి. అది త్వరలోనే చేసినట్లయితే, అందులో ఎవరు కల్‌ప్రిట్స్‌గా వున్నారో బయటకు వస్తారని మీదృష్టికి తీసుకువస్తున్నాను. అంతేగాకుండా నగరానికి 165 టి.యం.సి.,ల కృష్ణా జలాలు వదలాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్)ః స్పీకర్ సర్, ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానం మీద మాట్లాడమన్నారు. మాకీ అవకాశం ఇచ్చినందుకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఎన్నికలు అయిన తరువాత మొట్టమొదటిసారిగా రాష్ట్ర శాసనసభ సమావేశం ఏర్పాటు చేసుకున్నాము. గవర్నర్ గారి ప్రసంగంలో ఈ ప్రభుత్వం రాబోయేటటువంటి కాలంలో ఎటువంటి కార్యక్రమాలను చేపట్టబోతున్నదో ఈ రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్న విధంగా, వారు చేపట్టబోయేటటువంటి కార్యక్రమాలు ఏమిటి, వారు ఎన్నికల సందర్భంలో చెప్పిన కార్యక్రమాలు ఎంతవరకు, ఏవిధంగా నిర్వహించదలచుకున్నారు అనేటటువంటి విషయాలన్నీ కూడా చాలా స్పష్టంగా గవర్నర్‌గారి అడ్రస్‌లో వుంటాయని చెప్పి ఆశించడం జరిగింది.
సా. 4.20

అధ్యక్షా, నేను ఆ విషయంలోకి తరువాత వస్తాను. మొన్న జరిగినటువంటి ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో చరిత్రలో కీలకమైన ఎన్నికలు. నిజంగా ఆ ఎన్నికలు ప్రతిఒక్కరిని ఆశ్చర్యపరిచే విధంగా ప్రజలు తీర్పును ఇచ్చారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు అటు అదిలాబాద్ నుండి అనంతపురం వరకు ప్రజానీకం అంతా ఒక చోట కూర్చొని, మాట్లాడుకొని ఎవరూ ఊహించని విధంగా తీర్పును ఇచ్చారు. దీంట్లో చాలా సర్వేలు చేసారు. ఏ సర్వే కూడా నిజం కాదని చెప్పి, ఏ రాజకీయ పార్టీ అంచనాలకు దొరకకుండా ప్రజలు ఈనాడు తీర్పును ఇచ్చారు. ఈనాడు కాంగ్రెస్ పార్టీ మరియు వారి మిత్రపక్షం అధికారంలోకి రావడానికి చాలా పెద్దఎత్తున ప్రజలు వారికి అనుకూలంగా తీర్పును ఇచ్చారు. ప్రజాతీర్పును తెలుగుదేశం పార్టీ శిరసావహిస్తుంది. చిత్తశుద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని రేయింబవళ్లు కష్టపడ్డాము. అయితే, ప్రజానీకాన్ని అన్ని సందర్భాలలో మేము ఒప్పించలేకపోయాము. చేసినటువంటి కార్యక్రమాలన్నీ కూడా వారికి అనుకూలంగా ఉన్నట్లు వారికి చూపించలేకపోయాము. ఫలితంగా మేము అపోజిషన్‌లో కూర్చోవలసిన స్థితిని కల్పించారు. అయినా, ప్రజా తీర్పును మేము శిరసావహిస్తాము. ప్రజాస్వామ్యంలో ప్రజలు సార్వభౌమాధికారులు, వారు ఇచ్చినటువంటి తీర్పును శిరవహిస్తామని మా బాధ్యతలను భాద్యతాయుతంగా అవలంబిస్తామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నికలలో గెలుపోటములు సహజమే! 9 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో ఏ విధమైన పరిపాలన చేసామనేది దృష్టిలో పెట్టుకుంటే, ఏ విధమైన పరిస్థితులలో పరిపాలన చేసామని కూడా ఒకసారి అందరూ ఆలోచించుకోవాలి. ఓడిపోయిన వాళ్లకి సహజంగా బాధ ఉంటుంది. మేము ఈ రాష్ట్రానికి ఎంత చేసినా, ఎంత కష్టపడినా రేయింబవళ్లు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచినా

ప్రజలు అర్థం చేసుకోలేదని బాధగా ఉంది. అదే విధంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చాలా ఉత్సాహంగా ఉంది. ఉత్సాహంగా ఉండడంలో తప్పు లేదు. నేను గత మూడు నాలుగు రోజుల నుండి కాంగ్రెస్ సభ్యుల ధోరణి చూస్తున్నాను. వారు చాలా ఉత్సాహంతో ఉన్నారు. ఉండవలసిన అవసరం కూడా ఉంది. అనేక విషయాలలో రాష్ట్రంలో మార్పు తెస్తామని వారు చెబుతున్నారు. అయితే, ఈనాడు అనేక సమస్యలు వారి ముందు ఉన్నాయి. అవి ఏ విధంగా పరిష్కరిస్తారన్న విషయం ప్రజలు చూస్తుంటారని మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఒక కీలకమైన భూమికను పోషించినది. ఈ రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్ర వేసిందని మరచిపోవదు.

(అంతరాయం)

అధ్యక్షా, 1982కు ముందు గతంలో ఏకచత్రాధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆల్టర్నేటివ్ పార్టీ లేనప్పుడు మా ఎన్.టి. రామారావు గారు తెలుగు దేశం పార్టీ పెట్టి, అనాటి నుండి ఈనాటి వరకు చాలా కీలకమైన దశలలో అనేక అంశాలలో అనేక మార్పులను తీసుకువచ్చిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. పార్టీ పరంగా మేము చేపట్టిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. అదే విధంగా వ్యక్తగతంగా ప్రతి పార్టీలోను కొన్ని ఇష్యూస్ వస్తుంటాయి. అలాగే చంద్రబాబు గారి నాయకత్వంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చాము. ఈనాడు భగవంతుడు మనకు ఒక అవకాశం ఇచ్చాడు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఒక ప్రధానమైనటువంటి వ్యక్తి. ఈనాడు రాష్ట్రంలో ప్రజల యొక్క అవస్థలు చూసినట్లయితే, వారికి అనేక సమస్యలు ఉన్నాయి. అదే విధంగా అవకాశాలు చాలా ఉన్నాయి. కాస్త లోతుకు వెళ్లినట్లయితే, ఎప్పుడు లేని విధంగా, ఎన్నడూ లేని విధంగా చాలా అవకాశాలు మన ముందుకు వచ్చాయి. ఒక వైపు టెక్నాలజీ, ఎన్నడూ లేని విధంగా మానవ చరిత్రలో ఇండస్ట్రియల్ రివల్యూషన్ తరువాత ఈనాడు రెండవ రివల్యూషన్ మనకు అందుబాటులోకి వచ్చింది. ఆనాడు బానిసత్వంలో ఉన్న మనము సరిగ్గా వాడుకోక ఆ ఫలితంగా ఈనాడు వెనుకబడ్డాము. ఆ విధానాన్ని అవలంభించిన చాలా దేశాలు ముందుకు వెళ్లాయి. మనము ఈనాడు ఆ బండిని మిస్ అయ్యాము. మళ్లీ ఈనాడు రెవల్యూషన్ మన ముందుకు వచ్చింది. ఎన్నడూ లేని విధంగా టెక్నాలజీ మన ముందుకు వచ్చింది. ఈ టెక్నాలజీని వాడుకొని, ఈ టెక్నాలజీ ద్వారా మనకు వచ్చినటువంటి అనేక రంగాలలో వస్తున్నటువంటి అవకాశాలను వాడుకొని కాస్త కష్టమైనా సరే, దీని ద్వారా ఈ రాష్ట్రంలో కొన్ని మార్పులు తీసుకురావాలని ప్రయత్నము చేసాము. ఆ ప్రయత్నంలో భాగంగా నిధులు సమీకరించుకోవడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి క్యాబినెట్ మీటింగ్‌లో చీఫ్ సెక్రటరీ గారు మమ్మల్ని ఒక ప్రశ్న అడిగారు. అదేమిటంటే, సార్ అన్ని ఆలోచన చేస్తున్నారు బాగానే ఉంది, అసలు ఈ నెల జీతాలు ఎక్కడ నుండి తెస్తారు, అది ఆలోచించండి అన్నారు. ఆ విధమైన పరిస్థితులలో ఆనాడు ప్రభుత్వం మా చేతికి వచ్చింది. ఒక వైపు నిధులు లేవు, రెండవ వైపు అత్యధికమైన సమస్యలు మా ముందు ఉన్నాయి. ఆ విధమైన పరిస్థితులలో ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేసి, నిరంతర శ్రమ చేసుకుంటూ, అన్ని విషయాలలోను ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రభుత్వాన్ని నడిపించామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వంలో అనేక మార్పులను మేము తీసుకురావడం జరిగింది. జవాబుదారీతనం, అకౌంటబిలిటీ ఆ విధంగా మేము బెంచ్ మార్క్‌ట్‌ను క్రియేట్ చేసాము. ఖీజిజీట జీట్ట జ్ఛి ఛిఛిౌ్ఝఖీజూజ్టీఢ డౌంఛ్ఛిఝ్టా జౌ ఛ్ఝజూౌఠీ ఛీౌఠీ. ఏ సంఘటన అయినా, ఎప్పుడు ఏది జరిగినా ........

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నేను అయిదు రోజుల నుండి అయిదు నిమిషాలు కూడా మాట్లాడలేదు. వాళ్లు ఏది మాట్లాడినా నేను ఎప్పుడూ ఇంటరప్ట్ చేయలేదు. నాకు అవకాశాం ఇచ్చారు కాబట్టి మాట్లాడుతున్నాను. నేను మాట్లాడిన దాంట్లో ఏదైనా పొరపాటు ఉంటే సరిచేయండి. ఎప్పుడు కావాలన్నా వారికి మైక్ దొరుతుంది. నేను సెకండ్ స్పీకర్‌ని కదా. మొత్తం 47 మంది ఉన్న ప్రధానమైన రాజకీయ పార్టీ మాది. 9 సంవత్సరాలు నిరాటంకంగా ఈ ప్రభుత్వాన్ని నడిపించిన వాళ్లం మేము. స్పీకర్ గారు 89 మంది మాట్లాడిన తరువాత మాకు ఇప్పుడు ఈ అవకాశం ఇచ్చారు. ఇంకా వారు మాట్లాడాలంటే వారికి ఛాన్స్ ఇవ్వండి. నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారికి అడ్డం రావడం నా ఉద్దేశ్యం కాదు. వారు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో, అది మాట్లాడమనండి. వారు మాట్లాడినదాంట్లో ఒక్క విషయం నాకు అర్థం కాలేదు. దాని గురించి క్లారిఫికేషన్ అడుగుదామని లేచాను తప్ప వేరే ఉద్దేశ్యం కాదు. మీరు పర్మిషన్ ఇస్తే అడుగుతాను.

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ, ఈ నెల జీతాలు ఏ విధంగా ఇవ్వాలో అన్న దారణ పరిస్థితులలో ప్రభుత్వంలోకి వచ్చి, దానిని సరిచేసామన్నారు. 9394 ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 238 కోట్ల రెవెన్యూ నిధులతో వారికి అప్పగించాము కదా. రెండవది ఏమిటంటే, 8994 వరకు ఎప్పుడైనా క్షణ కాలంలో రూపాయి ఓవర్ డ్రాఫ్ట్ కోసం మేము రిజర్వ్ బ్యాంక్ దగ్గరకు వెళ్లామా? మేము మంచి వాతావరణంలో వారికి ప్రభుత్వం అప్పజెప్పాము. అది వాస్తవం. దేవేందర్ గౌడ్ గారు! 238 కోట్లు ఇచ్చామా, లేదా ? దయచేసి ఫ్యాక్చువల్ ఇన్‌ఫర్మేషన్ ఇన్‌కరెక్ట్‌గా చెప్పొద్దంటున్నాను.

సా.4.30

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఒక సామాన్యుని భాషలో చెప్పాలంటే గవర్నమెంట్ కాని, బడ్జెట్ గాని మనం ఒక సంసారం నడిపించుకొనేటట్లే. if you want development definetly మీరు ఎక్స్‌పెండేచర్ చేస్తారు. మీరేమి డెవలప్‌మెంట్ చేయకుండా ఉండాలంటే, ఉన్న డబ్బులు అక్కడే ఉంటాయి. మీకు ఫాస్ట్ డెవలప్‌మెంట్ కావాలి, ఫాస్ట్‌గా ఎక్స్‌పెండేచర్ చేయాలనుకొన్నప్పుడు సహజంగా ఇటువంటి ఓవర్‌డ్రాఫ్ట్ ప్రాబ్లమ్స్ వస్తాయి. నేను డెవలప్‌మెంట్‌కు పోను, ఆ ఉన్న డబ్బును మాత్రం జాగ్రత్తగా చూసుకుంటాను, ఖర్చు చేయకుండా, అభివృద్ధి చేయకుండా అనుకుంటే తప్పకుండా మిగులు ఉంటుంది. 250 కోట్లు కాదు, 2500 కోట్ల రూ.లు కూడా మిగులు ఉంటుంది. ఇది ఏ పెద్ద ఎకనామిస్టు అయినా చెపుతాడు. మిగులు బడ్జెట్ అనేది ఏదో పెద్ద ఇష్యూగా చెపుతున్నారు. రేపు బడ్జెట్ సెషన్ ఉంది, అప్పుడు చెప్పండి మేము ఎంత మిగులుబాటు ఇచ్చాం, మీరు ఎంత బడ్జెట్‌లో దానిని చూపిస్తున్నారో తెలుస్తుంది. ఈరోజు అనేక రకాల స్ట్రక్చరల్ అరెంజ్‌మెంట్స్ గాని, ఇన్సెంటివ్స్ గాని మీ ముందు ఉన్నాయి. మీ బడ్జెట్‌లో చూపండి మేము ఎంత

సర్ప్లస్ ఇచ్చాం, మీరెంత పెడుతున్నారో బడ్జెట్‌లో పెట్టకతప్పదు. ఈ అయిదు రోజుల్లో పోయింది ఏమీ లేదు. ఒక అడుగు మాత్రమే వేశాం, ఇంకా అనేక అడుగులు వేయాలి .

అధ్యక్షా, ఈ రోజు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఏది జరిగినా, మా యొక్క ప్రభుత్వం లోపల ప్రజల భాగస్వామ్యం అనేది మేము పెంచే ప్రయత్నం చేశాము. అకౌంటిబిలిటీ మేము పెంచే ప్రయత్నం చేశాము. అడ్మినిస్ట్రేటివ్ అకౌంటిబిలిటీ అనే దానికి ఒక బెంచ్ మార్కింగ్‌గా ఏర్పాటు చేసుకున్నాము. టెక్నాలజీని అన్ని రంగాల్లో ఉపయోగించడానికి, పేదలందరి దగ్గరికీ దానిని తీసుకొని వెళ్లడానికి ప్రయత్నం చేశాము . The technology is not only meant for the rich people. It is meant for the poor people. అనే విధంగా దానిని తీసుకొని పోయే ప్రయత్నం చేశాము. అందుకే దానికి ఒక బెంచ్ మార్కింగ్‌ను ఈ రోజు ఏర్పాటు చేసుకున్నాము. దాని కంటే బిలోగా పోయే పరిస్థితి ఉండదు. మీరు ఖచ్చితంగా హార్డ్‌వర్క్ చేయవలసి ఉంది. మంత్రులందరూ కూడా ఇప్పుడు వచ్చారు. చాల సమస్యలున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండి కూడా చాలా సమస్యలున్నాయి. దానిని మేము కొన్ని సందర్భాల్లో సింపథైజ్ చేస్తుంటాము. మీరు 14వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తే, 10 రోజుల వరకు క్యాబినెట్ ఏర్పాటు చేసుకోలేకపోయారు. మీకు ఉన్న సమస్యలు మీకు ఉన్నాయి. కాని ప్రజలకు ఆ సమస్యలు అవసరం లేదు. మీ ఇంటర్నల్ ప్రాబ్లమ్స్ ఏమిటో వాళ్లకు అవసరం లేదు. తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు మీ వైపు చూస్తున్నారు. మీరు ఏ విధంగా పరిష్కారం చేయగల్గుతారు అని చూస్తున్నారు. దానిని మీరు గుర్తు పెట్టుకోవాలి. అదే విధంగా అధ్యక్షా, ఈ రోజు గెలుపు అన్నది ప్రధానం కాదు. ఎవరు ఓడిపోయారు, ఎవరు గెలిచారు అనేది అప్రస్తుతం . ప్రజానీకం ఒకటే అనుకున్నారు మమ్మల్ని ఓడగొట్టాలని. ఎన్నికల సరళి చూస్తే మాకు స్పష్టంగా అర్థమవుతున్నది. ఏ పార్టీ అయినా సరే పరవాలేదు, అది టిఆర్ఎస్ అయినా, సిపిఐ అయినా, సిపిఎం అయినా లేదా ఆఖరకు ఇండిపెండింట్ అయినా సరే , మమ్మల్ని వద్దనుకున్నారు, మిమ్మల్ని గెల్పించారు. ఇంతకంటే సింగిల్ పాయింట్ లేదు. It is totally negative vote. The negative vote is not a positive vote for the congress party. అని ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. ఈ విషయాన్ని కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. ప్రజలు మీకు ఇచ్చిన తీర్పును పాజిటివ్‌గా మలచుకోండని మీ అందరికీ చెప్పదలచుకున్నాను. మీరు బాగా కష్టపడండి. మంచి కార్యక్రమాలు చేయండి. అనేక విధాలైన కార్యక్రమాలు చేస్తామని మీరు ఎన్నో చెప్పారు ఎన్నో వర్గాలకు. వాటన్నింటిని నెరవేర్చి, ఈ సందర్భంలో మంచి పరిపాలన ఇవ్వండి. మీకు ఉన్న గత చరిత్రను మరిపించే విధంగా, కొత్తదనంతో, నూతనత్వంతో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక మంచి పరిపాలన ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నదనే అభిప్రాయాన్ని ప్రజలకు కలుగచేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఆ విధంగా చాల మంచి కార్యక్రమాలు చేస్తారని మేము అనుకుంటున్నాము. కాని ఇవ్వాళ గవర్నర్ ప్రసంగం చూసిన తరువాత ఏదో క్యాజువల్‌గా ఇచ్చిన ప్రసంగం అని అర్థమవుతున్నది. ఏ ఒక్క కొత్త విధానాన్ని కాని, కొంత అంశాన్ని కాని అందులో తెచ్చారా ఆలోచించమని కోరుతున్నాను. మొన్న బిఏసి మీటింగ్‌లో కూర్చొన్నప్పుడు ఇరిగేషన్ పైన మేము స్టేట్‌మెంట్ ఇస్తామని అంటే, మేము బయటకు వెళ్లి మాట్లాడుకున్నాము, ఎందుకు వీళ్లు స్పెసిఫిక్‌గా ఇరిగేషన్ మీద స్టేట్‌మెంట్ ఇస్తామంటున్నారు, గవర్నర్ అడ్రస్‌లో చాల విషయాలు ప్రస్తావనకు వచ్చాయి కదా, మళ్లీ సెపరేట్‌గా ఎందుకు చెపుతున్నారు అని. మేము ఊహించాం, వీరు చాలా ప్రణాళికబద్ధంగా వస్తున్నట్లున్నారు, ఏయే ప్రాజెక్టులకు ఫండింగ్ లింక్ పెట్టుకున్నారు, వాటికి టైమ్ బౌండ్ పెట్టుకున్నట్లున్నారని, వాటన్నింటిని చెప్పదలచుకున్నట్లున్నారు, బాగా హార్డ్‌వర్క్ చేస్తున్నారని అనుకున్నాము. కాని నిన్నటి డిబేట్ చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది. ఒక్క కొత్త విషయాన్ని అయినా చెప్పడానికి ప్రయత్నం చేశారా? మీరు ప్రాజెక్టులన్ని కంప్లీట్ చేస్తామని చెప్పారు. రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు.

అలా అని మీరు గవర్నర్ ప్రసంగంలో చెప్పారు, ఎన్నికల ప్రచార సందర్భంగా ప్రకటలు చేశారు. అసలు ఫైనాన్షియల్ టై అప్ ఎక్కడ ? ఏమి చేయదలచుకున్నారు? ఏ విధంగా ఫైనాన్స్ మొబిలైజ్ చేయదలచుకున్నారు? ఈ రోజున ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎన్నిటికి క్లియరెన్సులున్నాయి, దేనికి క్లియరెన్స్ ఉంది, ఏ ప్రాజెక్టుకు మీరు టై అప్ కుదుర్చుకున్నారు అవేవి చెప్పలేదు. మేము కుదుర్చుకున్న టై అప్‌లు తప్ప, కొత్తగా ఒకటైనా ఎక్స్‌ప్లోర్ చేసి టై అప్ చేసుకున్నారా? అవన్నీ చెపుతారని అనుకున్నాం. దాని గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. మేము అన్ని ప్రాజెక్టులు కట్టిస్తాం, మా యొక్క ముఖ్యమంత్రిగారు చెప్పారు, మా అందరికీ ఆలోచన ఉందని చెప్పారు. మాకు కూడా ఆలోచన లేకుండా లేదు. మేము ఆ రోజుల్లో నిద్ర పోయి కూర్చోలేదు. మాకు ఉన్న పరిమిత ఆర్థిక వనరులతో ఏ ప్రయత్నం చేస్తే బాగుంటుంది, ఎటువంటి ఏయిడ్ తీసుకొని వస్తే బాగుంటుంది,ఎటువంటి ఫండింగ్ తీసుకొని వస్తే బాగుంటుంది ఆలోచించి మేము అన్నీ ఒక దాని తరువాత ఒకటి టేకప్ చేసుకుంటూ ముందుకు వెళ్లాం There are limitations in the state. అంతేకాని అన్‌లిమిటెడ్ రిసోర్సెస్ ఉన్నాయని మీరు ఊహించుకుంటే అది అమాయకత్వమే అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. There is even limitation for the borrowings in the state. మీరు ఏ విధంగా 40,50 వేల కోట్ల రూ.లు తెస్తామంటున్నారు? What is your technical Department? మీకు ఉన్న అరెంజ్‌మెంట్ ఏమిటో నాకు చెప్పమని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు రేపు క్లారిఫై చేయాలని చెప్పి కోరుతున్నాను. I do not know whether he is going to reply today or tomorrow. But I am expecting a reply from him. మీ డిపార్టుమెంట్ అందుకు కనీసం ప్రిపేర్ అయిందా? Whether your irrigation department is prepared? దీనికి సంబంధించి టెక్నికల్‌గా మీ దగ్గర ఉన్న స్టాఫ్ ఎంత? మీకు ఉన్న స్ట్రెంథ్ ఎంత? What are the alternatives? కేవలం లెక్కలు చూపడం కాకుండా, దానికి సపోర్టింగ్ ఉండాలని చెప్పి తెలియచేస్తున్నాను. అదే విధంగా మీకు ఉన్న ఫండింగ్ ఏమిటి? దానిని ఎట్లా తేదలచుకున్నారు? బాండ్స్‌కు వెళ్లతామంటున్నారు. అనుభవస్తులైన రోశయ్యగారు అనేక సందర్భాల్లో బాగా అనుభవంతో చెప్పారు. ఓపెన్ బారోయింగ్స్ తీసుకొని రావడానికి మీ యొక్క బడ్జెట్‌లో పర్మిషన్ ఉంటుందా? ప్లానింగ్ కమీషన్ పర్మిషన్ లేదని అనుకొన్నప్పటికీ, ఆ విధంగా చేసుకోవడానికి మనకు కొంతవరకు లిమిటేషన్స్ ఉన్నాయి. ఈ విషయంలో మీరు కాస్త చక్కగా వాళ్లను గైడ్ చేయండి. మీరు ఏవో చాల హోప్స్ లేవనెత్తారు. యాజ్ ఇఫ్ మేము ఏదో చేయలేకపోయామని, మీరు అన్ని చేసేస్తామనే ధోరణిలో మాట్లాడుతున్నారు. అందులో వాస్తవాలేమిటో దయచేసి చెప్పండి. లేకపోతే నోముల నరసింహయ్యగారు ఈ అడ్రస్‌ను మార్చి, మళ్లీ సంవత్సరం తరువాత ఇటువైపు తిరిగి, ఏ విధంగా అయితే పొద్దుటి నుండి మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడో, ఆ విధంగా మిమ్మల్ని అనడానికి అవకాశం ఉంది. జాగ్రత్తగా వ్యవహరించండి. People are not expecting wonders from you. They are expecting minimum from you. మినిమమ్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. ఆ మినిమమ్ వరకు ఆలోచన చేసే దానికి కావలసిన ఏర్పాట్లు చేసుకుని మీరు ముందుకు పోవాలి తప్ప, మేము ఏదో చేసేస్తామని చెప్పే ఆలోచన కాకుండా, తొందరపాటుతో దయచేసి నిర్ణయాలు తీసుకోవద్దని వారికి సలహా ఇస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు రైతుల విషయమే తీసుకొందాం. మా పార్టీ ఆఫీసు నుండి వచ్చిన సమాచారం మేరకు 292 మంది చనిపోయారు. అడ్రస్సులతో సహా వారు మాకు వివరాలు ఇచ్చారు. ఇది పత్రికల్లో వచ్చింది. అయితే పత్రికల్లో వచ్చిందంతా నిజమని I am not claiming. మాకు ఉన్న సోర్స్ అది ఒక్కటే కాబట్టి మా పార్టీ ఆఫీసు వాళ్లు వార్తా పత్రికల నుండి సమాచారాన్ని సేకరించి మాకు ఇచ్చారు. దానిని మీరు కూడా వెరిఫై చేయండి. అయితే ఈరోజున నేను అనేది ఏమిటంటే, ప్రమాణ స్వీకారం చేసిన తరువాత రైతులకు

సంబంధించి చెప్పిన అతి కీలకమైన అంశం గురించి మీరు ఆలోచించుకొని ప్రకటన చేసి ఉండవలసింది. లేదంటే నల్గురు నిపుణులతో కలిసి ఆలోచన చేయాలి. మీ ముందు గవర్నమెంట్లు ఎందుకు ఆ విషయంలో అంత మొండిగా వ్యవహరించవలసి వచ్చిందో, దానికి గల కారణాల గురించి మీరు కొంతవరకు విశ్లేషించుకొని ఉండవలసింది. అదేమి చేయకుండా ఒక ప్రకటన చేసేసరికి ఈ ఫలితాలు వస్తున్నాయి. ఈ రోజు పేపర్లో కూడా వచ్చింది పది మంది చనిపోయారని. ఎందుకు చనిపోతున్నారు, ఎవరి ఫాల్ట్ అన్నది ఇక్కడ కాదు . అధికారంలో ఉన్న మనం ఏ మాట మాట్లాడినా, ఏ పాలసీ గురించి చెప్పినా దాని వెనకాల ఉన్న సమస్యలేమిటి, దాని వెనక ఉన్న మంచి చెడులు ఏమిటి అనే దాని గురించి నిదానంగా, ఓపికగా ఆలోచన చేయాలని చెపుతున్నాను. మీ దగ్గర చాల మంది అనుభవం గల మంత్రులు, అనుభవం గల సభ్యులున్నారు. ఎక్స్‌పర్ట్స్ అవేలబుల్‌గా ఉన్నారు. వారందరితో కూర్చొని మాట్లాడండి. మీరు అనౌన్స్ చేసిన పాలసీలో ఇప్పటికీ కూడా క్లారిటీ లేకుండా ముందుకు పోతున్నారు. టోటల్‌గా క్లారిటీ ఉందని నేను అనుకోవడం లేదు. మీ ఉద్దేశ్యం ఏదైనా అందులో క్లారిటీ ఉందని నేను అనుకోవడం లేదు. దాని ఫలితంగా ఈనాడు అమాయక ప్రాణాలు రోజు రోజుకు పోతున్నాయి. అవి ఆగడం లేదని చెప్పి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

సా.4.40

(Interruptions from Sri D. Prasada Rao)

Sir, they can as well give reply. Let them speak while giving reply because mike will be always available to them. దాని వల్ల అమాయకులైన రైతుల ప్రాణాలు పోతున్నాయి. వారి రిప్లయ్‌లో చెప్పవచ్చు. అదే విధంగా ఈ రోజు వారు అనేక విషయాలలో ఫ్రీ పవర్ అన్నారు. ఫ్రీ పవర్ ఇచ్చారు. ఇదంతా కూడా ---

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, నేను వారిని ఇంటరప్ట్ చేయడం లేదు. వారు రైతులకు సంబంధించి ఒక తప్పుడు ప్రకటన ప్రభుత్వం చేసింది అన్నటువంటి భావం ఇచ్చే మాట చెప్పారు. కొద్దిగా ప్రభుత్వానికి ఏది తప్పుడు ప్రకటనో వారు వివరిస్తే అది రెక్టిఫై చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఏది తప్పుడు ప్రకటనో తెలుగు దేశం పార్టీ తరఫున వారు చెప్పాలి. దేనికి సంబంధించి తప్పుడు ప్రకటన? దేని వల్ల రాంగ్ సిగ్నల్ వెళ్లిందో వారు చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- తొందరపాటు అన్నాను తప్ప తప్పుడు మాట అనలేదు. తొందరపడవద్దు అన్నాను. 5 నిమిషాల క్రితం నేను చెప్పింది మీరు విన్నారు అధ్యక్షా. మీరు తొందరపాటుతో ముందుకు వెళుతున్నారు. కనుక తొందరపడవద్దు. నలుగురితో కూర్చుని ఆలోచన చేసి మీరు ఎనౌన్స్ చేయండి అంటున్నాను. మీరు రైతులకు సహాయం హెల్ప్‌లైన్ అన్నారు. లేకపోతే కౌన్సిలింగ్ అన్నారు. లేకపోతే ఇంతడబ్బు ఇస్తాము అన్నారు. డెట్ రిలీఫ్ అంటున్నారు. డెట్ రిలీఫ్ ఏ విధంగా తేవాలి అంటున్నారు? కనుక తొందర పడవద్దు అంటున్నాను. You just sit down, apply your mind, take some body's help and advice. Then you come out with a policy. ఆ విధమైన క్రిటికల్ పాలసీ అగ్రికల్చర్ సెక్టార్‌లో మీరు ఒకసారి ఆలోచన చేయండి. మేము అగ్రికల్చర్ సెక్టార్‌కు తీరని అన్యాయం చేసినట్లు, రైతాంగానికి వ్యతిరేక ప్రభుత్వంగా మమ్ములను మీరు ఈరోజు చిత్రీకరిస్తున్నారు. భారతదేశం మొత్తం మీద పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి? మొత్తం రైతాంగం పరిస్థితులు ఏ విధంగా మారాయో ఒకసారి ఆలోచన చేయండి. ఇది ఏదో మన రాష్ట్రానికో ఇంకో ప్రాంతానికో సంబంధించిన సమస్య కాదు. ఓవరాల్‌గా ఇవ్వాళ రైతులకు అనేక సమస్యలు

వచ్చాయి. మనకు ఈనాడు అనేక రకాల ఫ్రీ మార్కెట్, ఎకానమీ ఒక్కసారి ఫ్లడ్ గేట్స్ ఓపెన్ చేసినట్లు అయిపోయింది. అదే విధంగా మన రైతాంగాన్ని ఈ ప్రపంచీకరణకు సిద్ధం చేయలేకపోయాము. మీరు పోయి డబ్ల్యు.టి.ఓ మీద సంతకాలు చేసి వచ్చారు. కాని ఇక్కడ రైతాంగాన్ని మనం ఎవరమూ కూడా సిద్ధం చేయలేకపోయాము. ప్రపంచ పోటీ తత్వానికి సిద్ధం చేయలేకపోయాము. విచిత్రమైన పరిస్థితి మన రాష్ట్రంలో. ఒకవైపు సర్‌ప్లస్. ఒకవైపు గిట్టుబాటు ధర లేదు. మా దగ్గర ఎక్కువ పంటలు పండి మేము ఉంటున్నాము అని చెప్పి ఒకవైపు ఆ సమస్య అయితే రెండవవైపు గిట్టుబాటు ధర లేక వ్యవసాయం సరిగా జరగక అనేక విధాల ఇబ్బందులు రైతాంగం పడుతున్నారు. ఆ విధంగా మిస్ మ్యాచ్ జరగడం కూడా మనం చూస్తున్నాము.

అదే విధంగా ఈనాడు భూగర్భ జలాలు చూడండి. 22 లక్షల బోర్లు వేశాము. ఇప్పటికే భూగర్భ జలాలు 500, 1000 ఫీట్లు వేస్తున్నాము. నేను జడ్.పి చైర్మన్‌గా ఉన్నప్పుడు 30 గ్రామాలలో మాత్రమే ఫ్లోరసిస్ ఉండేది. ఈ నాడు గ్రామాలు అన్ని టెస్ట్ చేస్తే 350 గ్రామాలలో ఫ్లోరసిస్ సమస్య వచ్చింది. బికాజ్ ఓవరాల్‌గా భూగర్భ జలాలు లోతుకు పోతున్నాయి. ఒక డిస్క్రిమినేషన్‌తో బోర్స్ ఎలా చేశాము. మనం ఎందుకు చేశామో తెలుసు. రైతులు వేస్తున్నారు. మనం ఒకసారి పేపర్లలో వస్తున్న వార్తలు కాని, అదే విధంగా టి.వి లో వస్తున్న వార్తలు కాని చూస్తున్నాము. రైతాంగం చెబుతున్నారు. మేము ఒక బోర్ వేశాము, నాలుగు బోర్లు, ఐదు బోర్లు వేశాము ఫెయిల్ అయ్యాయి. కేవలం అప్పుల పాలయ్యాము అని చెబుతున్నారు. కనుక బేసిక్ ఫండ్‌మెంటల్‌గా మొత్తం గ్రౌండ్ వాటర్ పరిస్థితి ఒకసారి ఆలోచన చేయండి. దానికి పాలసీ తయారు చేయండి. How to regulate it? ఇదే విధంగా ఊరుకుంటే కొన్ని సంవత్సరాలలో ఎడారిలాగా అయిపోతుంది అన్న వాస్తవం గుర్తించాలి. గవర్నరు గారి అడ్రస్‌లో ఒక సింగిల్ సెంటెన్స్ రాశారు. భూగర్భ జలాల గురించి. సంతోషం. మేము నీరు –మీరు అంటే మీరు నవ్వారు. పేరు ఏదైనా పెట్టి ఉండవచ్చు గాక. ఆ ప్రోగ్రామ్‌లో ఎక్కడైనా అడ్మినిస్ట్రేషన్‌లో మిస్‌యూజ్ జరిగి ఉండవచ్చు. ఇంత పెద్ద అడ్మినిస్ట్రేషన్‌లో టోటల్‌గా తీసుకున్న ప్రతి నిర్ణయం అనుకున్న విధంగా జరగడానికి ఇది రాజ దర్బారు కాదు. ఒక ప్రజాస్వామ్యంలో ఉన్నాము. చాలా ఒడిదుడుకులు ఉంటాయి. చాలా సమస్యలు ఉంటాయి. అడ్మినిస్ట్రేటివ్ డిఫెక్ట్స్ అవన్నీ పరిశీలన చేసుకుంటూ కంట్రోల్ చేసుకుంటూ పోవాలనుకుంటే అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. కాని బేసిక్ ఫండమెంటల్ కార్యక్రమం తీసుకున్నారు. whether that is useful to the people or not. అడ్మినిస్ట్రేషన్‌లో సమస్యలు ఎట్లా అధిగమించాలి ----

మిస్టర్ స్పీకర్:– కైండ్లీ కన్‌క్లూడ్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– You kindly go through it. మీరు మా పార్టీకి, మా నాయకుడికి గంట సమయం ఇచ్చారు. మా పార్టీ మేజర్ పొలిటికల్ పార్టీ. మీరు రాక ముందు అర్ధ గంట, 45 నిముషాలు, గంట కూడా కొందరు మాట్లాడారు. మేము జస్ట్ మెయిన్ ప్రతిపక్ష పార్టీగా మంచి సజెషన్స్ ఇస్తున్నాము. అప్పుడే కన్‌క్లూడ్ చేయమంటే ఎలా?

కనుక గ్రౌండ్ వాటర్ పైన దయచేసి ఆలోచన చేయండి. ఈనాడు ఫ్రీ పవర్ ఇచ్చారు. సరే రైతాంగం బాధలో ఉన్నప్పుడు అనేక సమస్యలు ఉన్నాయి. ఒకవైపు గిట్టుబాటు ధర లేక, మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేక, ప్రకృతి పరంగా వస్తున్న ఇబ్బందులు. మా దురదృష్టమో, ఎవరి దురదృష్టమో కాని గత మూడు, నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేక చాలా ఇబ్బందుల పాలయ్యారు. ఈ సమయంలో రైతులకు వచ్చిన సమస్యలలో

వారికి 5 రూపాయలు, 10 రూపాయలు కూడా ఏది మిగిలినా మిగులుబాటుగా కనిపించవచ్చు. ఆ విధంగా ఫ్రీ పవర్ ఏదో చేస్తుంది అనుకుని ఉండవచ్చు. బాధలో ఉన్న రైతాంగం చాలా రిలీఫ్‌గా భావించి ఉండవచ్చు. అదే రిలీఫ్ అని కూడా ఆలోచన చేసుకోవచ్చు. ఈ రిలీఫ్‌తో సరిపోతుందా? న్యాయంగా అన్నీ సక్రమంగా ఉన్నట్లయితే గిట్టుబాటు ధరలు వచ్చి పంటలు బాగా పండితే ఇది రైతాంగానికి పెద్ద సమస్య కాదు. ఒక బస్తా బియ్యం అమ్మితే వచ్చినంత రేటు కూడా కాదు ఈ బిల్లు కట్టడానికి. పరిస్థితులు బాగాలేనందువల్ల ఏదైనా భారంగానే కనిపిస్తుంది కాబట్టి దీనిని ఏ విధంగా పరిష్కారం చేయాలి అనే ఉద్దేశ్యంతో అనేక రకాల సబ్ కమిటీలు వేశాము. మీరు ఒకసారి చూడండి. మా అడ్వయిజ్ తీసుకోమని కాదు. మీరు నిర్ణయాలు తీసుకునే ముందు సబ్ కమిటీ రిపోర్ట్స్ చాలామంది ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడి లాంగ్ టర్మ్ బెనిఫిట్ కోసం తయారు చేశాము. Kindly go through the reports of the sub committees. అగ్రికల్చర్ మినిస్టర్ గారు, ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు వాటిని ఒకసారి చదవండి. చదివి దానిలో ఉన్న మంచి పాయింట్స్ తీసుకోండి. మళ్లీ మీ టైమ్ వేస్ట్ కాకుండా కొంత వరకు దానిలో ఉన్న మంచి పాయింట్స్ తీసుకుని వాడుకున్నట్లయితే ఇమీడియట్‌గా రైతాంగానికి బెనిఫిట్ అవుతుంది. ఈ రోజు కావలసిందల్లా వాటర్ మేనేజ్‌మెంట్. దాని కోసం డ్రిప్ ఇరిగేషన్ కోసం పెద్ద ప్రాజెక్టులు ఏర్పాటు చేశాము. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు మాట్లాడుతూ 90 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇస్తాము అన్నారు. We welcome it. But there is a danger in it. మేము అది ఆలోచన చేశాము. 90 శాతం ఎందుకు ఇవ్వకూడదు అనుకున్నాము. అది మిస్‌యూజ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎక్జిక్యూషన్‌లో ఇబ్బందులు వస్తాయి అన్న సంగతి మర్చిపోకూడదు. 20 శాతం, 30 శాతం వారి ఇన్వాల్వ్‌మెంట్ ఉంటేనే ఇంటరెస్ట్ ఉంటుంది అని చెప్పాము తప్ప ఇంత పెట్టిన తరువాత రు. 40, 50 కోట్లు పెట్టడానికి వెనుకకు పోలేదు. మెయిన్ కరెంటు అయినా మీరు పాలసీగా చేశారు. You have to note down. మీరు ఏ విధంగా చేస్తారు? ఎట్లా ఎక్జిక్యూట్ చేస్తారు? ఎక్జిక్యూషన్‌లో ప్రాబ్లమ్స్ వస్తాయి. అవి మీ ఆలోచనల్లో తెలుస్తాయి. That is a very good project. Kindly pursue it.

అదే విధంగా రైతుకు విత్తనాలు అన్నీ సబ్సిడీ పైన ఇచ్చాము. ఈనాడు వర్షాలు పడుతున్నాయి. ఇంతవరకు ఏ జిల్లాలో ఎక్కడ విత్తనాలు పంపిస్తున్నారు? ఏ జిల్లాలో రిక్వైర్‌మెంట్ ఏ రకంగా ఉంది? రిక్వైర్‌మెంట్ ప్రకారంగా ప్రొక్యూర్ చేశారా? చేస్తే పింపించారా? విత్తనాలు మన రాష్ట్రంలో దొరకకపోతే ఇతర రాష్ట్రాల నుంచి మేము ప్రొక్యూర్ చేసి పంపించాము. మీరు ఆ ఏర్పాటు చేశారా? ఒకసారి ఆలోచన చేయండి. దయచేసి ఆ విధంగా ఏర్పాటు చేయండి.

అదే విధంగా మనం ఈనాడు ఒకసారి చూసినట్లయితే మేము ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టేస్తాము అంటున్నారు. 30 లక్షల, 40 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ ప్రాజెక్టులు తెస్తాము అంటున్నారు. వ్యవసాయ ప్రొడక్టివిటీ పెంచినంత మాత్రాన సమస్య పూర్తిగా తొలగిపోదు. There will be surplus. దాని కోసం ఏమి ప్లాన్ చేస్తున్నారు? క్వాలిటీ ప్రొడక్షన్ చేస్తారా? ఎట్లా ఎక్స్‌పోర్ట్ చేయదలచుకున్నారు. ప్రాసెస్ ఏమైనా ఆలోచన చేస్తారా? కోల్డ్ స్టోరేజ్ సిస్టం ఆలోచన చేస్తారా? వాటిని గురించి ఆలోచన చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావు. ఏదో మేము ఫ్రీ కరెంటు ఇచ్చేశాము. చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇస్తున్నాము అంటే కనుక అంత మాత్రాన సమస్యలు తీరిపోతాయి అనుకుంటే సమస్యలు తీరిపోవు. It is only a temporary measure. It is not a long term solution. ఆనాటి సమస్య ఆ రోజుకే పరిష్కారం అన్నట్లు అవుతుంది. దాని కోసం ఏదైనా విధానం ఆలోచన చేయాలని మీ అందరినీ కోరుతున్నాను.

అదే విధంగా మనకు అగ్రికల్చర్ తరువాత ఈరోజు గ్రామాలలో చేతివృత్తుల పైన బ్రతుకుతున్న వారు ఉన్నారు. వారి సంగతి ఏమిటి? వారికి పూర్తిగా రెక్కలు తప్ప రెండవ ఆధారం లేదు. ఏకరం కూడా లేని జనం. వారు ఎక్కడకు పోయినా ఏమీ చేసుకోలేని జనం. వారి పరిస్థితి ఏమిటో మీరు ఆలోచన చేశారా? వారి కోసం ఏమి ఏర్పాటు చేయదలచుకున్నారు. ఈనాడు మెనీ సెక్షన్ ఆఫ్ పీపుల్ ఉన్నారు. వుమన్, రైతులు మిగతా వారికి 3 శాతానికి ఇస్తాము అంటున్నారు. అదే విధంగా చేతి వృత్తుల వారికి మిగిలిన పేద వర్గాల వారికి కూడా 3 శాతం పైన వడ్డీకి ఇవ్వడానికి అవకాశం ఉంది.

సా.4.50

మీరు ఎందుకు ఫేవర్ చేస్తున్నారో అడగవలసిన అవసరం మాకు లేదు. ఇంటరెస్ట్ రేట్లు పడుతున్నాయి. ఆర్థికంగా అనుకూల వాతావరణం మనకు వస్తోంది. అదేవిధంగా ఫైనాన్స్ మినిష్టర్‌కు కొంత ఫ్లెక్సిబిలిటీ దొరికింది. మొబిలైజేషన్ ఈజీగా వుంది. మీరు మొబిలైజ్ చేయండి. తక్కువ వడ్డీకి అప్పులిచ్చి చేతివృత్తుల వారిని , వెనుకబడిన తరగతుల వారిని , సమాజంలో తమ వృత్తులలో దెబ్బతిని కూలీలుగా మారుతున్న వారిని ఆదుకోవడం కోసం, గవర్నర్స్ అడ్రెస్‌లో ఒక్కమాట చెప్పలేకపోయారు. సింగిల్ సెంటెన్స్‌లో యస్‌సిలకు, బిసిలకు, మైనారిటీల అభ్యున్నతికి కట్టుబడి వున్నామని చెప్పారు. ఇంత పెద్ద జనాభా వున్నప్పుడు, వీరి గురించి , వీరి సమస్యలను గురించి కనీసం మెన్షన్ చేసే ఓపిక మీకు లేకపోతే ఎలా? వారికి ఏమి చేయదలచుకున్నారనేది ఎందుకు చెప్పలేకపోయారు? మాసివ్ మ్యాన్‌డేట్‌తో, పేద వర్గాల ఓటింగ్‌తో గెలిచివచ్చారే. వారిగురించి ఎందుకు ఆలోచన చేయలేకపోతున్నారో, ఎందుకు చెప్పలేకపోతున్నారో, ఎలక్షన్ ఉపన్యాసం లాగా మైనారిటీస్ సంక్షేమం కొరకు కట్టుబడి వున్నామని మాత్రమే ఎందుకు చెబుతున్నారో విశదంగా చెప్పవలసిన అవసరం వుంది. మైనారిటీస్ మనకు దూరమైనారు. మేము వారికి అనేక విధాలుగా సహకరించాము. అనేక పథకాలు తెచ్చాము. దురదృష్టవశాత్తు 'గోద్రా' సంఘటన తరువాత వారు ఆవిషయం మరువలేకపోయినారు. వారిలో ఆ బాధ వుంది. వారు మాకు దూరమైనారు. అది మీకు అనుకూల పరిస్థితిగా మారింది. అటువంటి మైనారిటీస్‌కు మీరు ఏమి చేయదలచుకున్నారు? మీరు వారికొరకు అనుసరించదలచుకున్న సంక్షేమ కార్యక్రమాలు ఏమిటి? అడవిలో పడివున్న గిరిజనులను గురించి ఒక్క మాట కూడా మీరు మాట్లాడలేదు. ఐటిడిఎల పరిస్థితి ఏమిటి? వాటి ఫండింగ్ పరిస్థితి ఏమిటి? గిరిజనుల గురించి, ఐటిడిఎల గురించి ఒక్క మాట మాట్లాడలేదు. యస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్, యస్‌సిలకు సంబంధించిన అనేక పథకాలను మేము మొదలుపెట్టాము. అందులో కొంత ముందుకుపోయినాము. దాని గురించి మీరు మెన్షన్ చేయలేదు. వృత్తిపనివారు, , బిసిలను గురించి ఒక్క మాట మాట్లాడలేదు. ఎందుకు మాట్లాడలేదనేది అడగదలచుకున్నాను. కనీసం వచ్చే బడ్జెట్‌లో అయినా కనీసం వారిని గురించి మర్చిపోకండి. పేద వర్గాలను మరచిన ఏ ప్రభుత్వం మనలేదు. వారిని మరువవద్దనే విషయం గుర్తుచేయదలచుకున్నాను.

మిష్టర్ స్పీకర్: ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడవలసి వున్నది. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మరొక 15, 20 నిముషాల టైమ్ తీసుకోదలచుకున్నాను. అంతకు మించి తీసుకోను. ప్రాజెక్టుల విషయంలో మీరు క్లారిటీతో ముందుకు రావాలని కోరుతున్నాను. పవర్ గురించి కూడా మీరు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. పవర్ చాలా యింపార్టెంట్ సెక్టార్. మనిషి మనుగడకు నాడీమండలం ఎటువంటిదో, ఎకానమీకి పవర్ అటువంటిది. దీనితో ఆడుకోవద్దని కోరుతున్నాను. పవర్ విషయంలో మేము చాలా యిబ్బందులు పడ్డాము. ప్రజలు మమ్ములను అనేక విధాలుగా మిస్‌అండర్‌స్టాండ్

చేసుకున్నారు. అయినప్పటికీ పవర్ సెక్టార్‌ను బాగా స్ట్రెంగ్తెన్ చేయాలనే వుద్దేశంతో మేము ఎంతగానో ప్రయత్నించాము. పవర్ డిమాండ్ ప్రతి సంవత్సరం 15 శాతం నుండి 18 శాతం వరకు పెరుగుతున్న విషయం మరచిపోవద్దు. It is 18 per cent growth rate. మనకు తలసరి విద్యుత్ కంజమ్షన్ గతంలో 350 యూనిట్స్ వుంటే నేడు అది 550 యూనిట్స్‌కు పెరిగింది. అదే స్పీడ్‌తో కంజమ్షన్ యింకా పెరుగుతున్నది. There is a demand.దానికితగినట్లు ఏమి ప్లాన్ చేస్తున్నారు? మీ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏమిటి? జనరేషన్ విషయం ఏమిటి? మేము యిచ్చిన ప్రాజెక్టుల విషయమే మాట్లాడుతున్నారు. 450 మెగావాట్ల విద్యుత్తును యాడ్ చేస్తున్నామని చెబుతున్నారు. విద్యుత్ జనరేషన్ విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? మనకు గోదావరి బేసిన్‌లో బ్రహ్మాండమైన గ్యాస్ ఎవైలబిలిటీ వచ్చింది. ఎట్లా యుటిలైజ్ చేస్తారు? ప్రైవేట్ సెక్టార్‌లో గ్యాస్ చేస్తామని అంటున్నారు. వారితో మాట్లాడి జనరేషన్ ప్రాజెక్టులు యిక్కడ వచ్చే విధంగా చేయండి. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు సంబంధించి 3000 మెగావాట్ల విద్యుత్ మీరు జెనరేట్ చేసినా డిస్ట్రిబ్యూట్ చేసే కెపాసిటీని మీకు అందించాము. దయచేసి యింకా ముందుకు తీసుకుపోవలసిందిగా కోరదలచుకున్నాను. పవర్ సెక్టార్ చాలా యింపార్టెంట్ సెక్టార్. దాన్ని ఎప్పుడు నెగ్లెక్ట్ చేయవద్దు. ఫ్రీ పవర్ యిస్తామని అన్నారు. ఒక్క బల్బ్ వున్న వారికి ఫ్రీగా యిస్తామని అన్నారు. కానీ ఈ విషయం ఎక్కడా గవర్నర్స్ అడ్రస్‌లో కనబడలేదు. సపరేట్ జీవో ఏదయినా తీసుకువస్తున్నారా అనే విషయం క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా తీవ్రవాదం గురించి మెన్షన్ చేశారు. మేము మా పార్టీ తరఫున వెల్‌కం చేస్తున్నాము అధ్యక్షా. ఈ రాష్ట్రంలో శాంతి నెలకొని వుండాలని మేము కోరుతున్నాము. ప్రభుత్వం చర్చల ద్వారా ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి మీరు చేపట్టే ప్రతి చర్యకు మా మద్దతు వుంటుందని, సహకరిస్తామని చెబుతున్నాను. ఆ రకంగా మా సహకారంతో మీరు ముందుకు పోవాలని కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మా అజండా పోయింది, మేము ఓడిపోయినాము. ప్రజలు ఒప్పుకోలేదు మా అజండా. మీ అజండాను అమలుచేయండి. ఎలా చేస్తారో చెప్పండి. మేము అదే అడుగుతున్నాము. మీరు చేసిన ప్రామిస్‌లు నెరవేర్చండని చెబుతున్నాను. మా అజెండాకు సపోర్ట్ దొరకలేదు. ప్రజలు ఆమోదించలేదు కనుక ఓ.డిపోయి ప్రతిపక్షంలో వున్నాము. గెలిచిన ఉత్సాహంలో మీరు వున్నారు. ప్రామిస్‌లు ఎలా అమలుచేస్తారో చెప్పండి. చిత్తశుద్ధితో మంచిపేరు తెచ్చుకోండి. రోశయ్యగారు యిక్కడే వున్నారు. బ్యాక్‌వార్డ్ ఏరియాస్ గురించి రు. 1200 కోట్లతో కేంద్రప్రభుత్వానికి ఒక ప్రాజెక్టును పంపించాము. తీవ్రవాద సమస్య వున్న బ్యాక్‌వార్డ్ ఏరియాస్‌లో మౌలిక సదుపాయాలను పెంచడానికి, అక్కడి ప్రజల జీవనప్రమాణాలను పెంచడానికిసంబంధించి ఒక స్కీమ్‌ను పంపాము . దాన్ని క్లియర్ చేయించుకోండి. కేంద్రం నుండి అనేక నిధులను ఆరోజుల్లో తెచ్చాము. ఈ సందర్భంగా ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. 'వారు పోయారు, మేము గెలిచాము' అని మీరు అనుకోవచ్చు. ఈనాడు దేశంలోని అతికీలకమైన రాజకీయపార్టీని మీరు ఓడగొట్టారు. ఇది మామూలు విషయం కాదు. ఈ దేశ రాజకీయాలను శాసించింది మేము. ఢిల్లీని శాసించిన పార్టీ మాది. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో వున్న తెలుగుదేశం పార్టీని మీరు ఓడగొట్టారు. మీరు గెలిచారు. ఇది మీ గెలుపు అని నేను అనను. కర్ణుని

చావుకు లక్షా తొంభై కారణాలు వున్నట్లుగా మా ఓటమికి చాలా కారణాలు కనబడుతున్నాయి. గెలిచిన మీరు ఆ ప్రమాణాలకు తగ్గకుండా ప్రవర్తించండని చెబుతున్నాను. ఢిల్లీకి వెళ్లి మేమెప్పుడూ యింటర్‌వ్యూ కోసం పడిగాపులు పడుతూ కూర్చోలేదు. ఏ డిపార్ట్‌మెంట్‌లో, ఎక్కడ నిధులు వున్నాయనేది హోంవర్క్ చేసుకొని వెళ్లేవారము. సర్‌ప్లస్ ఎక్కడ వుంటే అక్కడి నుండి తెచ్చుకున్నాము. ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు వస్తున్నాయని మీరే అన్నారు. ఆ విధంగా మేక్సిమం ట్యాప్ చేశాము. మీ పార్టీ ప్రభుత్వమే అక్కడ కేంద్రంలో, యిక్కడ కూడా వుంది. ఎన్ని నిధులు తెస్తారు? ఎక్కువ నిధులు తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు సెక్టార్‌వారీగా నిధులు వస్తాయి. You kindly go through it. అనుభవజ్ఞులైన అధికారులు వున్నారు. ఎక్కువ నిధులు తీసుకురావలసిందిగా, రాష్ట్ర సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.మీకు యింటర్నల్‌గా పొలిటికల్‌సమస్యలు వున్నాయి. వాటితో మాకు అవసరం లేదు. ప్రజలకు కూడా అవసరం లేదు. తమ సమస్యలను ఎట్లా పరిష్కారం చేస్తున్నారనేది ప్రజలు ఆలోచన చేస్తారు.

వరల్డ్ బ్యాంక్ సంగతి మనవి చేస్తాను. నర్సింహయ్యగారు కానివ్వండి, మీరు కానివ్వండి ఎవరు మాట్లాడినా వరల్డ్ బ్యాంక్ అంటే భూతం అని, దాన్ని వారిమీదకు వదిలినందున వారిని తింటుందన్నట్లుగా మాట్లాడుతున్నారు. వరల్డ్ బ్యాంక్‌కు సంబంధించిన కండిషనాలిటీస్ మీ దగ్గర వున్నాయి. ఎవరైనా వెయ్యి రూపాయలు అప్పు యివ్వాలన్నా అనేక విషయాలు అడుగుతారు. వెయ్యి రూపాయలు ఎట్లా ఖర్చు చేస్తావు? ఏరకంగా తిరిగి యిస్తావు? నీఆదాయం ఎంత? ఖర్చు ఎంత? తక్కువ ఖర్చు చేసి ఎక్కువ ఆదాయం పెంచుకుంటే నాకు యివ్వవలసిన వెయ్యి రూపాయలు యివ్వగలవు. లేనట్లయితే ముంచుతావు అని రకరకాలుగా అడుగుతారు. ఇది లెండింగ్ ఏజన్సీల ప్రిన్సిపుల్. వారు కొన్ని విషయాలను మనకే కాదు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్పారు. It is a common principle of any funding agency. You go through it.

సా.5.00

ఎటువంటి conditionalities లేకుండా, ఇంత కంటే మంచి వాళ్లు మాకు లేరు అని చెప్పి, వారేమి అక్కడ ఫండింగ్ ఇవ్వడం లేదు. అక్కడ కూడా కొన్ని conditionalities ఉన్నాయి. వాటన్నింటిని యాక్సెప్ట్ చేయవచ్చు, చేయకపోవచ్చు. ......

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, పెద్దలు మాజీ హోమ్ మినిస్టర్‌గారు అంటే నాకు గౌరవం ఉంది. వారు పొలిట్ బ్యూరో సభ్యులు కూడా. వారి స్టాండ్ ఏమిటో క్లియర్ చేయమని కోరుతున్నాను. World Bank conditionalities వల్ల, World Bank లోనింగ్ ద్వారా విద్యుత్ వినియోగదార్లు, రైతులు, చేతివృత్తిదార్లు విపరీతమైనటువంటి బాధలకు గురైన మాట వాస్తవమేనా? ఈ సంస్కరణలను ఇంకా అమలు చేస్తేనే మంచిదని మీరు అనుకొంటున్నారా? లేకపోతే ఈ సంస్కరణలతో ఏమైనా గుణపాఠం వచ్చిందా లేదా? దయచేసి క్లారిటీ వచ్చేటట్లు వారి స్టాండ్ ఏమిటో చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, నిన్న ముఖ్యమంత్రిగారు ఒక వర్డ్ కోసం ఒక డిక్షనరీ పట్టుకుని సభకు వచ్చారు. రోశయ్యగారు కూడా సంస్కరణలు అంటే ఏమిటో కరెక్టుగా డెఫినిషన్ ఇస్తే, అప్పుడు నా స్టాండ్ ఏమిటో చెపుతాను. దానిని బట్టి సంస్కరణలు కొనసాగిస్తారో లేక తీసివేస్తారో మీకే తెలుస్తుంది. సంస్కరణలు అంటే అదేదో పనికి రాని మాటగా, దానిని ముట్టుకోవడానికి వీల్లేదనే విధంగా మాట్లాడుతున్నారు. మీ బుద్దదేవ

భట్టాచార్యగారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు--మేమేమి మూర్ఖులం కాదు, సంస్కరణల్ని అపోజ్ చేయడానికి అని. సంస్కరణలు అంటే It is a must. Change is a continuous process. ఏ ప్రభుత్వం, ఏ వ్యక్తి అయితే దాని గురించి మాట్లాడటానికి సిద్ధంగా ఉండడో, ఆ వ్యవస్థ గురించి మాట్లడటానికి సిద్ధంగా ఉండడో, That will become reluctant. అది సహజం . Change is a must. అయితే ఆ ఛేంజ్ ఏ విధంగా ఉండాలి అనే దానిపైన మాకు రకరకాల అభిప్రాయాలున్నాయి. కనుక మేము మా అభిప్రాయాలతో ప్రజల ముందుకు వెళ్లాం. అయితే ప్రజలు దానిని అంగీకరించలేదు. కనుక వాటి పైన ఈ రోజు మేము కూడా పునరాలోచించుకుంటున్నాము. చర్చించుకుంటున్నాము. ఎక్కడ పొరపాటు చేశాం అనే దాని గురించి చర్చించుకుంటున్నాము.....

MR. SPEAKER: Now, you have satisfied others.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వాస్తవాల గురించి ఈ రోజు మనం ఆలోచన చేయాలి. మేమే కనుక బ్రహ్మాండంగా అందర్నీ ఒప్పించగల్గితే, ఈ రోజున మేమే గెలిచేవాళ్లం . అయితే మేము ఒప్పించలేకపోయాము. మా దగ్గర కూడా కొన్ని పొరపాట్లు ఉన్నాయి. వాటిని ఎట్లా రెవ్యూ చేసుకోవాలో చేసుకుంటున్నాము. కమ్యూనిస్టు పార్టీకి చెందిన మిత్రులు అంటే నాకు చాలా గౌరవం . వారికి ఈ మాత్రం క్రెడిబిలిటీ వచ్చింది అంటే అది మీ కష్టం వల్లే వచ్చింది. పాపం వాళ్లను మోసి, మోసి , ఊరురా పోయి, మీటింగులు పెట్టి, చెప్పి, చెప్పి, ఆఖరుకు మేము గెలవలేకపోయాము, మీరు గెలిచారు. వాళ్లు మంచి మిత్రులు. మేమూ గతంలో వారితో కలిసి పనిచేశాము. They are most dependable friends.

శ్రీ ఎన్ . నరసింహయ్య : అధ్యక్షా , we are welcoming it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నరసింహయ్యా, నిన్నేమి అనడం లేదు, నిన్ను చాల పొగుడుతున్నాను. కూర్చో.

MR. SPEAKER: Please conclude within five minutes.

శ్రీ ఎన్. నరసింహయ్య : అధ్యక్షా, పెద్ద మాట అన్నారు వారు. మేము ఎవరినీ మోయలేదు. మీరు కిరాతకమైనటువంటి ప్రజా వ్యతిరేకమైన సంస్కరణల్ని అమలు చేశారు. పాపం, ఆ సంస్కరణలే మిమ్మల్ని, మీ పరిపాలనను భూస్థాపితం చేశాయి. కాని బెంగాల్‌లో మాత్రం అవి ప్రజలకు అనుకూలంగా ఉన్నాయి. అయితే మీ సంస్కరణలే మిమ్మల్ని, మీ పరిపాలనను భూస్థాపితం చేసాయని అంగీకరించినందుకు మీకు నా ధన్యవాదాలు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మీ ఆలోచన లిమిటెడే, మీరు అర్థం చేసుకునేదీ లిమిటెడే. నేను లోతుగా పోదలచుకోలేదు. మేము ఓడిపోవడానికి లక్షా తొంభై ఆరు కారణాలున్నాయి. వాటన్నింటిని మేము రెవ్యూ చేసుకుంటున్నాము. మనకు చాలా సమయం ఉంది. భవిష్యత్‌లో చాలా విషయాలు మాట్లాడుకోవచ్చు. నేను చెప్పేది ఏమిటంటే, ఈనాడు మీకు రాక రాక అవకాశం వచ్చింది. మా పార్టీ ఏర్పడిన ఈ 25 సంవత్సరాల్లో, మీకు 1989లో ఒకసారి, ఇప్పుడు మళ్లీ అవకాశం వచ్చింది. అందులో రాజశేఖర్‌రెడ్డిగారికి ప్రత్యేకమైన అవకాశం దొరికింది. 25 సంవత్సరాల నుండి ఆయన స్ట్రగల్ చేస్తున్నాడు ఏదో రకంగా ముఖ్యమంత్రి కావాలని చెప్పి. ఈ రోజున ముఖ్యమంత్రి అయ్యాడు. కనుక ఈ రోజు నుండి కాస్త మంచి పనులు చేయమని

కోరుతున్నాను. మంచి పనులు చేస్తే రాష్ట్రం బాగుపడుతుంది. ఈ యొక్క టైమ్ నార్మల్ టైమ్ కాదు. ఒక విషయం చెపుతున్నాను మీరు చరిత్రలో ఏ విధంగా ఉండాలనుకొంటున్నారో అది చాల ముఖ్యం . సరైన టైమ్‌లో మీరు లీడర్‌షిప్‌లో ఉన్నారు. ఈనాడు ఒక వైపున బ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గుతున్నాయి, ఎకనామికల్‌గా చాలా బెనిఫిట్స్ వస్తున్నాయి. వరల్డ్‌వైడ్ అనేక రకాల అవకాశాలు మీ ముందు నిలబడ్డాయి. వాటిని ఉపయోగించుకొని, ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లగల్గితే అందరూ హర్షిస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉంది. పాత పద్ధతులున్నాయి. ఆ పాతపద్ధతుల్లో పరిపాలనను నడిపించుకుంటూ పోతే చరిత్ర క్షమించదని మీకు తెలియచేస్తున్నాను.

చివరగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. మొన్ననే మేము మహానాడు జరుపుకున్నాం . ప్రతి సంవత్సరం మా పెద్దాయన ఎన్.టి.ఆర్. పుట్టిన రోజు అయిన మే 28వ తేదీన జరుపుకుంటూ ఉంటాం . ఈ సంవత్సరం కూడా మొన్ననే జరుపుకున్నాం . నేను 1983 నుండి చూస్తున్నాను. 1991 నుండి నేను పొలిట్ బ్యూరో మెంబర్ని కూడా. ప్రతి మహానాడులోనూ అన్ని ఏర్పాట్లను చాలా జాగ్రత్తగా చేసుకుంటాం . ప్రతి మహానాడులోనూ 5 వేల మంది డెలిగేట్స్ వస్తారు. కాని ఆ సంఖ్య కంటే తగ్గించి మూడు, నాలుగు వేల కుర్చీలు మాత్రమే వేసుకుని సభలో నిండుదనం వచ్చేటట్లు కొంత కేర్ తీసుకుంటాం . మొన్న ఓడిపోయిన తరువాత వెంటనే మహానాడు వచ్చింది. కనుక మా వాళ్లతో చెప్పాం, ఎప్పుడూ వేసే కుర్చీల్లో 50 శాతం తగ్గించి వేయండి , లేకపోతే బోసిపోయినట్లుగా ఉంటుంది, దాంతో రాష్ట్రంలో టిడిపి పని అయిపోయింది, చాల ఇబ్బందుల్లో ఉన్నారు, బాధల్లో ఉన్నట్లుగా ఫీల్ అయిపోతారు, కాబట్టి మీరు జాగ్రత్తగా ఛైర్స్ అరెంజ్ చేయండని మా వాళ్లకు చెప్పాం . అధ్యక్షా, ఆ రోజున మేమంతా స్టేట్‌గా మహానాడు ప్రాంగణానికి వెళ్లిపోతే, 12 వేల మంది డెలిగేట్స్ వచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత ఇంత పెద్ద సంఖ్యలో డెలిగేట్స్ ఎప్పుడూ రాలేదని నేను మీకు చెప్పదలచుకుంటున్నాను. ......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది, దీనికి ఇంకేమి లేదు అనుకొని, మేము ఏమి చేసినా పరవాలేదు అనుకోవద్దు. 20 లక్షల క్రియాశీల సభ్యులు, 50 లక్షల మంది సామాన్య సభ్యులతో ఉన్న పార్టీ మాది. అయితే ఎప్పుడైతే ఓడిపోయామో, ఆ వాస్తవాన్ని మా కార్యకర్తలు గ్రహించడంలో కొంచెం ఆలస్యం జరిగింది. తరువాత మేము ఈనాడు ఏదో మిస్ అయిపోయామని బాధపడి, ఒక్కసారి ఉలిక్కిపడి లేచి కూర్చొన్నారు. మీరు చేసే మంచి పనులకు మేము ఎప్పుడూ అడ్డు రాము. ఈ రాష్ట్ర భవిష్యత్ బాగుండాలని చెప్పి మా పార్టీ ఎప్పుడూ కోరుకుంటుంది. కాని పొరపాటున మా ఇష్టానుసారం మేము వ్యవహరిస్తాం, మేము ఏది చేసినా నడుస్తుంది అనే ధోరణితో ప్రవర్తిస్తే మాత్రం తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదు, దానికి ఖచ్చితమైన సమాధానం చెపుతుందని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడేందుకు, నవ, యువ శాసనసభ్యుల ఫోరమ్ తరఫున మా అందరికీ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. మేము కొత్తగా గెలిచిన శాసనసభ్యులం. సీనియర్ శాసనసభ్యులందరూ మాకు సహకరిస్తారు. మీరు కూడా సహకరించవలసిందిగా కోరుతున్నాను. దయచేసి మాకు అవకాశం ఇస్తూ ఉండండి.

అధ్యక్షా, ఈ రోజున రాష్ట్రంలో రైతు రాజ్యం వచ్చిందని, ప్రజా రాజ్యం వచ్చిందని ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది, మెదక్ జిల్లాలో మా పంట పొలాలన్నీ ఎండబెట్టుకుని, గత 25, 30 సంవత్సరాలుగా హైదరాబాద్‌కు సింగూరు ప్రాజెక్టు నుండి మంజీరా నీటిని అందిస్తున్న విషయం మీ అందరికీ తెలుసు. అయితే ఈరోజున హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలు వస్తున్నందున, మెదక్ జిల్లాకు సంబంధించినంతవరకు సింగూరు ప్రాజెక్టులోని మంజీరా నీటిని మా జిల్లా రైతాంగానికి సాగునీరు కింద అందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ముఖ్యంగా గత తొమ్మిదన్నర సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ పాలనలో పడరాని పాట్లు పడటం జరిగింది. ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా మరి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ప్రజల కొరకు, రైతుల కొరకు ఎండ అనక, వాన అనక, రేయి అనక, పగలనక, సుమారు 1600 కి.మీ. పాదయాత్ర చేసి, రైతుల కొరకు ఉచితంగా కరెంట్ ఇస్తామని ప్రకటించిన విషయాన్ని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను.

సా. 5.10

ముఖ్యంగా పేదలకు అందరకూ సన్నకారు, చిన్నకారు, మధ్య తరగతి రైతులకు అందరకూ సంబంధించిన బకాయిలు మాఫీ చేసినందుకు గౌరవ ముఖ్య మంత్రి గారికి అభినందనలు తెలియ జేస్తున్నాను. బండ్లు ఓడలవుతాయి, ఓడలు బండ్లవుతాయి. రైతు తలుచుకుంటే రాజ్యాలకు రాజ్యాలే పోతాయని రైతులు , రాష్ట్ర ప్రజలు గుర్తు చేసారని గుర్తు చేస్తున్నాను. మెదక్ జిల్లాకు ఒక ప్రాజెక్ట్ ఉంది. అది సింగూరు ప్రాజెక్టు. మా జిల్లాకు సంబంధించిన ఈ ప్రాజెక్ట్‌కు సాగు నీరును అందించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలర్పించే తీర్మానాన్ని బలపరుస్తూ ఈ రోజు ఈ చర్చలో పాల్గొనే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా దేశంలో, రాష్ట్రంలో ఎన్నికలు జరిగి, చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చాయి. మతోన్మాద సంకుచిత పార్టీలను ఓడించి, ప్రజాస్వామ్య, సెక్యులర్ అయిన ఉత్తమ పార్టీలకు పట్టం కట్టారు. ఈ రోజు రాష్ట్రంలో, దేశంలో ఆశించిన మేరకు కార్యక్రమాలు చేపట్టి, రాష్ట్ర పురోగతికి, సమగ్రాభివృద్ధికి దోహదం చేసే విధంగా గవర్నరు గారి ప్రసం గం రాష్ట్ర ప్రభుత్వం యొక్క, రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం యొక్క విధానాలను ప్రతిబింబించే విధంగా కొనసాగింది. దీనికి చిలవలు, పలవలు చేస్తూ, ఈ కార్యక్రమాలన్నీ మా కార్యక్రమాలే అని ప్రతిపక్షం వారు అంటూవుంటే నాకు కొంత ఆశ్చర్యం కలుగుతోంది. ఏ కార్యక్రమం అయినా, ఏ ప్రాజెక్టు అయినా ప్రారంభిస్తే తర్వాతి ప్రభుత్వం దానిని ఆన్‌గోయింగ్ ప్రోగ్రాముగా చేస్తారు. ఇది మా ప్రోగ్రాం అంటే ఎట్లా? దీనిని కొనసాగించకుండా ఉండలేరు. 26 ఇరిగేషను ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు రాజశేఖరరెడ్డి గారు. వారు ఆ నిర్ణయం తీసుకుంటే అది మేము తలపెట్టిన కార్యక్రమాలే, మేము సర్వే చేసి, మంజూరు చేసినవే అంటున్నారు. కాని మీ మీద విశ్వాసం లేదు ప్రజలకు. మీరు చేయలేదు. ఆర్భాటంగా శంకుస్థాపనలు చేశారు గాని, డబ్బులు కేటాయించలేదు. రాజశేఖరరెడ్డి గారు విశ్వాసాన్ని కలిగిస్తున్నారు. ఉచిత విద్యుత్ ఇస్తామని, బకాయిలు మాఫీ చేస్తామని మొట్టమొదటి సంతకం చేసి, రైతాంగం
హృదయాలలో చోటు చేసుకున్నారు. ఈ 26 ప్రాజెక్టులూ సకాలంలో పూర్తి చేస్తామని అంటే ప్రజలు విశ్వసిస్తున్నారు. ఇంకా నయం, మేము ఈ శాసన సభలో కార్యక్రమాలు నడిపాము, మీరు కూడా ఇదే

శాసనసభలో చేస్తున్నారని అనలేదు, సంతోషం. ఈ విధమైన మాటలు కాకుండా, చిత్తశుద్ధితో పని చేస్తే సరిపోతుంది. చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు.

(అంతరాయం)

జనార్దనరెడ్డి గారూ, మీరు అనవసరంగా అడ్డు రాకండి. నేను కూడా అనవసరంగా జోక్యం చేసుకుని, తగాదా పడే వాడిని కాను. దేవేందర్‌గౌడ్ గారు చక్కగా మాట్లాడేరు. ప్రజాస్వామ్య బద్ధంగా మాట్లాడేరు. మాకు ప్రజలిచ్చిన తీర్పును శిరసావహిస్తామని అన్నారు. ఆ విధమైన హుందాతనం కావాలి. ఆ విధంగా చక్కని సూచనలు చేస్తే ఫరవా లేదు. ప్రతి దానికీ అడ్డు తగలడం మంచిది కాదు. నేను కోరేది కూడా, అంతరిస్తున్న రాజకీయ విలువలను కాపాడాలని. మనం ఎక్కడకు పోతున్నాం? విమర్శలు చేస్తూ సంతోషిస్తున్నాము. ప్రజలు ఏమనుకుంటున్నారో ఆలోచించడం లేదు. 1952లో శాసనసభ్యుడు అంటే ఎంతో గౌరవం ఉండేది. నాయకుడు అంటే చాలా గౌరవమే కాకుండా దేవుడితో సమానంగా చూసేవారు. ఈ రోజు మన గురించి అవహేళనగా చెప్పుకుంటున్నారు. దొంగలు – అనను గాని, అలా చిన్న చూపు చూస్తున్నారు. మళ్లీ ఒకసారి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో పని చేయకపోతే మన ప్రస్థానం ప్రశ్నార్థకం అవుతుంది. రాజకీయ జీవితాన్ని నీతితో చేయాలి. ప్రతి ఒక్కరూ - a politician thinks about the next election while a statesman thinks about the next generation. ఈ రోజు రాజనీతితో ఎదగడానికి ప్రయత్నించాలి. ఒకరి నొకరు విమర్శించుకుంటూ సంతోషిస్తున్నాము గాని, మనం పనికిరాని వాళ్లం ప్రజల దృష్టిలో. మనం గౌరవంగా బ్రతకాలి.

రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు 26 ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న నిర్ణయం ముదావహం. వారికి ఒక రిక్వెస్టు. తెలంగాణాలో అనేక సంవత్సరాల నుంచి ప్రాజెక్టులు నిర్మాణం అయినప్పటి నుంచి, నాగార్జున సాగరు ప్రాజెక్టు 2 దశాబ్దాలకు మించి అక్కడ 100 మెగావాట్లు హైడల్ ఉత్పత్తి అవుతూ వుంటే వృధాగా నీళ్లు పోతున్నాయి. దానికి టర్బయిన్సు కూడా ఉన్నాయి. టెయిల్ పాయింట్ నిర్మాణం కాలేదు. ఖమ్మం, నల్గొండ ప్రాంతాలలోని రైతాంగానికి ఒక పంట నీరు కూడా రావడం లేదు. దయచేసి ఆ టెయిల్ పాయింట్ ప్రాజెక్టును కూడా ఇందులో చేర్చి, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ నుంచి టన్నెల్ (సొరంగం) ద్వారా నీళ్లు తీసుకువెడితే రైతాంగానికి లాభం చేకూరుతుందని నిపుణులు అంటే కూడా ఇప్పటి వరకూ అది కార్యరూపం దాల్చలేదు. కాబట్టి ఈ 26 ప్రాజెక్టులను 28 ప్రాజెక్టు లుగా తీసుకుని తెలంగాణాలో అసమానతలను, అనుమానాలను తొలగించి న్యాయం చేస్తారని, మూడు ప్రాంతాల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారని, దయచేసి వాటిని కూడా చేర్చవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంక వేరే విషయాలలోకి పోను. నిజామాబాదు జిల్లాకు సంబంధించింది.

సా 5 . 20

నిజామాబాద్ జిల్లాకు సంబంధించి , ఇక్కడ ఇది మెదక్ జిల్లాకు కూడా సంబంధించింది . సింగూరు ప్రాజెక్టు గురించి జనార్థన రెడ్డిగారు మాట్లాడుతూ కూడా చెప్పారు . త్రాగునీటికి గాను, కృష్ణానదీజలాలను హైదరాబాద్ జంట నగరాలకు ఎప్పటినుండో ఉన్న పథకాన్ని తేవాలని చెప్పారు . మేము కూడా ఓపిక పడుతున్నాము .కనీసం ఇప్పుడయినా నిజాంసాగర్ సాగర్ కొరకు మీరు వేసిన ప్రాజెక్టు సింగూరు అది నిజామాబాద్, మెదక్ జిల్లాల హక్కు . ఎవరినీ అడుక్కునే పరిస్థితి రావద్దని దానిని మా హక్కును మాకు

సంక్రమింపజేయాలని కోరుతున్నాము, డిమాండ్ చేస్తున్నాము . ఈ పెద్ద పెద్ద ప్రాజెక్టుల విషయంలో చక్కటి నిర్ణయం తీసుకున్నారు . ఒకప్పుడు తెలంగాణా ప్రాంతంలో 1 లక్ష 27 వేల ఎకరాలకు గొలుసుకట్టు చెరువులు నిజాంకాలంలో, కాకతీయుల కాలంలో నిర్మాణం అయిన చెరువులు సగానికి పైబడి ఎందుకూ పనికిరాకుండా, కుంటల కంటే అధ్వాన్నంగా తయారై ఎందుకూ పనికిరాని పరిస్థితి ఉంది . వీటిని పునరుద్ధరించేందుకు, చెరువుల నిర్మాణానికి ఒక ప్రత్యేక ప్యాకేజిని ఏర్పాటుచేసి తెలంగాణా ప్రాంత ప్రజలను ఆదుకుంటారని నేను కోరుకుంటూ, నిజామాబాద్ ఒకప్పుడు తెలంగాణాకు ధాన్యాగారం అని ప్రసిద్ధి . కాని ఈ రోజు అన్నమో రామచంద్రా అని అడుక్కునే పరిస్థితిలో గల్ఫ్ దేశాలకు బ్రతికేందుకు పోతున్నారు . మహబూబ్ నగర్ కంటే అధ్వాన్నమైన పరిస్థితి ఉంది . నిజాంసాగర్ పరిస్థితి ఆందోళన కరంగా ఉండడం లాంటి పరిస్థితిలో విద్యుత్ మీద ఆధారపడకుండా ఉండలేని పరిస్థితి ఉంది . దయచేసి ప్రభుత్వంతో, ముఖమంత్రిగారితో విజ్ఞప్తి చేస్తున్నాను . వేరే జిల్లాలకు నిజామాబాద్ జిల్లాకు వున్న తేడా ఏమిటంటే, మాకు పవర్ గ్రిడ్ చాలా దూరంగా ఉంది . రామగుడం నుండి నిజామాబాద్‌కు 200 కిలోమీటరు లైన్ రావాలి . ఇక్కడకు వచ్చేప్పటికి లో వోల్టేజి వస్తున్నది . దానివలన ఎన్ని సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకున్నా మాకు సరిపోయే పరిస్థితి కనిపించడంలేదు . ఇది రైతులకు ఆందోళన కలిగించే పెద్ద సమస్య . దీనిపై మేము సాంకేతిక పరంగా బాగా తెలిసిన మేధావులను అడినపుడు వారు చెప్పింది ఏమిటంటే, 500 ఎం వి పవర్ జనరేషన్‌ను ఏర్పాటుచేస్తే శాశ్వత పరిష్కారం ఉంటుందని చెప్పారు కాబట్టి దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బొగ్గు, గోదావరీ నదీ జలాలు వున్నాయి . ప్రభుత్వం స్పందించి పవర్ జనరేషన్ ప్రాజెక్టు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . మేము వేరే ప్రాంతాలలో ఎందుకు పెట్టారని అడగడంలేదు . ముద్దనూరు, మన్ననూరు లలో ఏర్పాటుచేశారు . మాప్రాంతం సింగరేణి నుండి కోల్ వెళుతుంది . తలాపిన నీరు పెట్టుకుని దాహానికి ఏడ్చినట్లుగా అంతా పక్కన ఉంది . కనీసం 500 ఎంవి ఉత్పత్తిచేసే పవర్ జనరేషన్ ప్రాజెక్టు ఏర్పాటుచేయాలని కోరుకుంటూ, ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను . రైతాంగం కొరకు రైతు బాంధవుడిగా ఆయన చేస్తున్న కార్యక్రమాలు కొనసాగాలనీ, ఎన్ని ఇబ్బందులు సృష్టించినా వెరవకుండా సాగిపోతూ, దూసుకునిపోతూ వెళ్లండి, మేము మీ వెంట ఉంటామని మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారిపై ముందుంది ముసళ్ల పండుగ అనే ధోరణిలో మాట్లాడిన మిత్రులతో మనవిచేస్తున్నాను . మీరు నిర్మాణాతకమైన సూచనలు ఇచ్చే ప్రతిపక్షంగా ఉండదలచుకుంటే, పాలకపక్షానిదే బాధ్యత కాదు . ప్రతిప క్షానికి కూడా గురుతరమైన బాధ్యత ఉందనీ, మేము కూడా సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం కలిగించిన స్పీకర్‌గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీమతి డి కె అరుణ : అధ్యక్షా, గౌరవ గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, ఇందులో పాల్గొనే అవకాశం కలిగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం చేసిన మ్యానిఫెస్టోలో చేసిన వాగ్దానాలన్నింటినీ ఈ ప్రభుత్వం గౌరవిస్తుందని గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొనడం ఎంతో సంతోషించదగిన విషయం . కటిక దారిద్ర్యంతో బాధపడుతూ కుంగిపోతున్న ప్రజల సమస్యలపై అధికారంలో వున్నవారు స్పందించకపోతే ఎట్టివారినీ ప్రజలు క్షమించరని ప్రతి ఎన్నికల నుండి ఏదో కొత్త విషయం తెలుస్తుందని గవర్నరుగారి ప్రసంగం స్పష్టంగా పేర్కొంది . మెట్టభూమి వ్యవసాయ మెలకువలను బోధించడానికి , వ్యవసాయ విస్తరణను పటిష్టపరచి పంటల మార్పిడి చేపట్టాలనే విధానంతో భారత ప్రణాళికా సంఘం ప్రధాన అభివృద్ధి అంశంగా ప్రకటించిన బయో డీల్ ప్రాజెక్టుపై దృష్టి కేంద్రీకరించడానికి ప్రభుత్వం నిర్ణయించడం ఆనందకరమైన విషయం . మహబూబ్ నగర్ జిల్లా వంటి

అత్యల్ప వరపాతం గల జిల్లాలకు ఈ చర్య తోడ్పడుతుంది . మా జిల్లా నుండి అనేకమంది రైతులు రైతు కూలీలు వలస వెళ్లడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది . దీనిని నిరోధించడానికి మహబూబ్ నగర్ జిల్లాలో వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . గతంలో మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్న మాజీ ముఖ్యమంత్రిగారు 1990 ఎనికలలో తాము అధికారంలోకి వస్తే మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు మూడు సంవత్సరాలలో పూర్తిచేస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చారు . అధికారంలోకి వచ్చిన తరువాత హామీలు పక్కన పెట్టారు . మూడు సంవత్సరాల తరువాత కూడా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆ ప్రాజెక్టుల కోసం జిల్లా నాయకులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, అందులో ఒక మహిళగా నేను అందరూ కలిసి ఆలంపూర్ నుండి ప్రారంభించి హైదరాబాద్ వరకు 10 రోజులు పాదయాత్ర చేసి అప్పటి ముఖమంత్రిగారిని కలిశాము . అయినా ముఖ్యమంత్రిగారు ఎలాంటి పాజిటివ్ రెస్పాన్స్ ఇవ్వలేదు . తరువాత ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు . మొన్నటి ఎన్నికల ముందు సెంట్రల్ వాటర్ కమీషన్ పర్మిషన్ లేకుండా ఆదరాబాదరా శంకుస్థాపన చేశారు . కానీ మహబూబ్‌నగర్ వాసులు, ప్రజలు, రైతులు నమ్మలేదు . ఎన్నికల ఫలితాలే ఈ నిజాన్ని తెలుపుతున్నాయి . నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌కు వాటర్ ఎలొకేషన్ లేకుండా శంకుస్థాపన చేశారు . పాలమూరు ప్రాంతంలో పెండింగ్‌లో వున్న బీమా, కల్వకుర్తి నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాలను వెంటనే చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని తమరిద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . పెండింగ్‌లో వున్న రు 12 వందల కోట్ల విద్యుత్ బకాయిలను రద్దు చేయడంతో పాటు, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా కు సంబంధించిన ఫైలుపై మొట్టమొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రిగారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . రాష్ట్రంలో ఉన్న 22 లక్షల పంపుసెట్లలో 14 లక్షలు తెలంగాణాలో వున్నాయి . ఈ చర్య వారికి కొంత ఉపశమనం కలిగించి, సమస్య తీవ్రతను కొంతవరకు తగ్గించగలదు కాలువల దావరా ఈ రైతులకు సంభావిత ఆర్థిక పురోగతి, నమ్మకం సాగునీటిపై ఆధారపడి ఉందనే విషయాన్ని ప్రభుత్వం చేపట్టాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడుగుల)ః అధ్యక్షా, 12 వ శాసనసభ సభ్యులను ఉద్దేశించి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చించే భాగ్యం కొత్తగా శాసనసభ్యునిగా ఎన్నికై వచ్చిన నాకు కలిగించినందుకు పెద్దలకు, తోటి శాసనసభ్యులకు, తమకు హృదయాపూర్వక నమస్సుమాంజలి తెలియజేస్తున్నాను .
సా.5.30

మొన్న ఇటీవల జరిగిన ఎన్నికలలో భాగంగా గవర్నరుగారి ప్రసంగంలో తాడిత పీడిత ప్రజానీకం గురించి, రైతాంగం గురించి, రైతాంగం యొక్క సాధకబాధకాలను గురించి కూడా విప్లవాత్మకమైన ఆలోచనలు చేసి ఒక సమగ్ర స్వరూపాన్ని అక్కడ పొందుపరచి ప్రసంగించడంతో ఎంతో ఊరటనిచ్చింది, ఎంతో ఆనందాన్నిచ్చింది. ఎందుకంటే, మొన్న జరిగిన విజయం ఒక నిశ్శబ్ద విప్లవం, సామాన్యుడి ఆలోచన అభివృద్ధి అనే అంశాల నుంచి వచ్చిన ఒక ప్రజా విప్లవం.

గత 9 సంవత్సరాల పాలనలో ఎంతో విసుగు చెంది, ఎన్నో అవస్థలు పడి, సామాన్యులను నిర్లక్ష్యం చేయడం, రైతులను నట్టేట ముంచడంతో గత ప్రభుత్వం తాలూకు నిర్లక్ష్యం రుజువైందని చెబుతున్నాను. మా ఉత్తరాంధ్ర అంతా కూడా కూలీ నాలీ చేసుకునే రైతులే వున్నారు. నిన్న చాలా మంది పెద్దలు చెప్పారు, అక్కడ

రైతాంగం అనేవారు పెద్ద పెద్ద భూస్వాములు కాదు. వారు తమ తాలూకు భూములలో పండించుకుంటూ, ఇతర చోట్ల కూలికి వెళుతూ వుంటారు. అటువంటి వారు తమ పంటకు గిట్టుబాటు ధరలు లేక కాశ్మీరుకో, అస్సాంకో వలసలు వెళ్లిపోయి, ఇక్కడ ఎటువంటి పనులూ లేక నానా ఇబ్బందులూ పడుతున్నారు. ఆ గిట్టుబాటు ధరల కోసం నిరసన తెలియజేస్తూ, మండల కార్యాలయాలను ముట్టడించినపుడు మాట్లాడడం కూడా జరిగింది.

పోనీ గిట్టుబాటు ధరలు లేకపోయినా, గత ప్రభుత్వ పాలనలో మేలు జరుగుతుందని ఆశించిన రైతులకు పెంచిన విద్యుత్ ఛార్జీలు పుండు మీద కారం చల్లినట్లయింది. అటువంటి సందర్భంలో నిన్నటి గవర్నరుగారి ప్రసంగంలో ఇరిగేషన్‌కు ఎంతో ప్రాధాన్యతన్విడం నిజంగా రైతులకూ, సామాన్యులకూ ఎంతో ఊరట కలిగించిందని చెప్పక తప్పదు. ఉత్తరాంధ్రలో మా తాలూకు భూములు సస్యశ్యామలం అవాలని, మా జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే, పోలవరం ప్రాజక్ట్‌ను తీసుకురావలసిన అవసరం వుందని ఈ ప్రభుత్వానికి సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

ఉత్తరాంధ్రలో సహజ సిద్ధమైన వనరులు వున్నాయి, వాటిని వినియోగించుకుంటే, అక్కన వున్న స్థానికులకు కాని, ఆ ప్రాంత వాసులకు కాని వలసలు పోయే పరిస్థితి రాదని, అక్కడ వున్న వారికి ఉపాధి అవకాశాలు దొరికే పరిస్థితి వుంటుందని చెబుతున్నాను. మా దగ్గర రాచకట్టు, తాచేరు, ఉరగగడ్డ రిజర్వాయర్లు ఆంధ్ర ప్రాంతంలో వుంటే అవి కేవలం ప్రకటనల వరకే వున్నాయి తప్ప వినియోగంలోకి రాకుండా వున్నాయి. ఇప్పుడు వున్న ప్రభుత్వం వెంటనే స్పందించి వాటి నిర్మాణానికి చేయూతనిచ్చి, వాటిని ఉపయోగంలోకి తెచ్చే అవకాశం కల్పించాల్సిందిగా కోరుతున్నాను.

మన ప్రభుత్వానికి ఇంత ఆదరణ వచ్చింది అంటే గత ఎన్నికలలో మనకు ఇంత అవకాశం ఇచ్చారు అంటే, మన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యతలను ఇవ్వడం కూడా ఎంతోమందికి ఎంతో ఆనందం కలుగజేసింది కాబట్టే మన విజయానికి తోడ్పడింది కాబట్టి మన గవర్నమెంట్ కూడా ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని, మరచిపోయే పరిస్థితి రాకుండా చూడాలని అధ్యక్షుల వారికి తెలియజేస్తున్నాను.

ఆ ప్రాంతంలో వున్న చిన్న తరహా పరిశ్రమలకు చేయుతనివ్వాలని కోరుతున్నాను. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎక్కువ మంది గిరిజనులు వున్నారు, వారికి కావలసిన మౌలిక సదుపాయాలు, మెడికల్ సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. వారికి మెడికల్ సదుపాయాలు లేక నులక మంచాల మీద వారిని 40, 50 కిలోమీటర్ల దూరం తీసుకువెళ్లాల్సిన పరిస్థితి వుంది. ఆ రోడ్ల మధ్యలో వున్నవి గోతులో, నూతులో కూడా తెలియని విధంగా వున్న పరిస్థితులలో పేషెంట్‌ను ఆసుపత్రికి తీసుకువెళుతుంటే, మధ్యలోనే టపా కట్టే పరిస్థితి వుంది. అందువల్ల అక్కడ రవాణా, రహదారుల సదుపాయం కూడా కల్పించాలని కోరుతున్నాను.

అదే విధంగా 3000 టి.ఎం.సి.ల గోదావరీ జలాలు వృధాగా పోతున్నాయి. అక్కడ వుండే గోదావరి జలాలను ఇక్కడకు తరలించినట్లయితే కేవలం విశాఖపట్నం ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా మిగతా ప్రాంతాల వారికి కూడా మేలు జరిగే అవకాశం వుంటుంది. రు.46000 కోట్ల మేరకు ఖర్చు పెట్టబడ్డాయి, గత

ప్రభుత్వ కాలంలో అని చెప్పారు. తెలంగాణా కన్నా వెనుకబడిన ప్రాంతం మా ఉత్తరాంధ్ర ప్రాంతం. అయితే మాకు గత ప్రభుత్వ హయాంలో పెద్దగా ప్రాధాన్యత ఇవ్వకపోవడంవల్ల ఇటువంటి పరిస్థితి వచ్చింది.

అలాగే, మన ప్రభుత్వం నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి, ప్రాథమిక స్థాయిలో చైతన్యం తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసినట్లయితే ఆంధ్ర దేశాన్ని ఆనంద దేశంగా తయారు చేసినట్లవుతుంది. నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ.దయాకర రావు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద చర్చలో పాల్గొనే అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రోజు రైతులకు అనౌన్స్ చేసిన స్కీమ్స్ చాలా మంచివే. దీనిని ఏ రూపంలో ఇంప్లిమెంట్ చేస్తారనే విషయంలో మాకు కొన్ని అనుమానాలున్నాయి. రైతులను రుణాలు కట్టవద్దని, ఎన్నికలు వస్తున్నాయి, మేము ప్రభుత్వంలోకి వస్తున్నాము, కరెంట్ బాకీలు కట్టవద్దని, రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు కోపరేటివ్ రుణాలు కాని, బ్యాంకు రుణాలు కాని రైతులు కట్టని నేపధ్యంలో మళ్లీ మళ్లీ లోన్ కావాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది. విత్తనాలకు కూడా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దాని గురించి పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారుల దగ్గరకు వెళ్లి అడగాలన్నా కూడా ప్రైవేటు వ్యాపారులు కూడా రుణాలను ఇచ్చే పరిస్థితులలో లేరు. ఆ విషయంలో ఈ ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ?

విత్తనాలకు పెట్టుబడి కాని, రైతులకు కావలసిన పెట్టుబడి విషయంలోకాని ఈ ప్రభుత్వం ఏ రకమైన నిర్ణయం తీసుకుని, ఏ విధంగా అందజేస్తుందో తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే విద్యుత్ బిల్లుల బకాయిలను కూడా మాఫీ చేసారు, చాలా సంతోషం. కాని ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ మీదా సుమారు 50 % అనాధరైజ్డ్ కనెక్షన్స్ వున్నాయి. ఆ కనెక్షన్స్‌ను వారు దాదాపు 4, 5 ఏళ్ల నుంచీ రు.1000, రు.2000 డి.డి. కట్టి నడిపించుకుంటున్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు వాటిని మాఫీ చేయమని చెప్పడం జరుగుతోంది. వాటి గురించి ఏ విధంగా ప్రభుత్వం నిర్ణయిస్తుందో తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సరే, కరెంట్ బిల్లులు కట్టకపోతే కరెంట్ రాదని కొంత మంది రైతులలో బిల్లులు కట్టిన వారున్నారు. ఆ విధంగా బిల్లులు కట్టిన వారికి వాపసు ఇచ్చే విధానాన్ని ఏమైనా ఈ ప్రభుత్వం రూపొందించిందా అనేది చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా పంట మార్పిడి గురించి చాలా మంది పెద్దలు చెప్పారు. దయచేసి ఈ పంట మార్పిడి విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మెడిసినల్ ప్లాంట్ రైతులకు చాలా లాభసాటిగా వుంది. ఆ మెడిసినల్ ప్లాంట్‌ను మా కాన్‌స్టిట్యుఎన్సీలో సుమారు 100 ఎకరాలలో వేయడం జరిగింది. ఎకరానికి రు. 3000 ఖర్చు వస్తున్నది. దాదాపు రు.30000 ఆదాయం రావడానికి అవకాశం వుంది. దానికి మార్కెట్‌లో విపరీతమైన రేటు కూడా పలుకుతున్నది. దానిని రాష్ట్రం మొత్తం మీద వేయించే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయంలో కూడా మాకు అనుమానం వుంది. కడప జిల్లా పులివెందుల నుంచి వచ్చిన ఒక రైతు నారపరెడ్డిగారిని మన ముఖ్యమంత్రిగారు కౌన్సిలింగ్ చేస్తూ నువ్వు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటావు, నువ్వు ఆత్మహత్య చేసుకుంటే నీ బిడ్డ, కొడుకు అన్యాయమైపోతారు, ఆత్మహత్య చేసుకోవద్దు, నీకు ఈ స్కీమ్ వర్తింపజేయడం జరుగుతుంది. సుమారు రు.1.00 లక్ష వ్యవసాయానికి ఇవ్వడం

జరుగుతుంది, రు.50,000 మీ అప్పు కట్టడానికి ఇవ్వడం జరుగుతుందని చెప్పినపుడు టి.వి.-9 లో, ఈ టి.వి.లో కూడా చూడడం జరిగింది.

సా.5.40

తరువాత మళ్లీ రఘువీరారెడ్డిగారు కౌన్సిలింగ్ మాత్రమే చేస్తున్నాముతప్ప వారికి ఇచ్చే అవకాశం లేదన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా రైతుల కౌన్సిలింగ్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది.వారు మాట్లాడిన క్యాసెట్ నా వద్ద ఉంది. ఆత్మహత్య చేసుకున్నవారికి రు.1,50,000లు ఇవ్వడం జరిగింది. రు.1,00,000లు వ్యవసాయ పెట్టుబడి కోసం అవసరమవుతుందని అన్నారు.ఆత్మహత్య చేసుకోని వారికి రు.1,50,000లు వర్తించేటట్లు చేస్తే ......

( అంతరాయం )

నా వద్ద వారు మాట్లాడిన క్యాసెట్ ఉంది. దయచేసి వారు దీని మీద సరయిన వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ఇరిగేషన్‌కి సంబంధించి పెద్దలు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, బడ్జట్ క్రింద అమౌంట్ గురించి స్పష్టంగా చెప్పారు. రోషయ్యగారు బడ్జట్ సమావేశంలో ఆ చర్చలో చెబుతారని అనుకుంటున్నాను. ఏది ఏమయినా, మా జిల్లా వారికి నీటిపారుదల శాఖ ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. దేవాదుల వరద కాలువ విషయంలో ఎస్.ఆర్.ఎస్.పి రెండవ దశ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మాకు వేరే అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే రాజశేఖరరెడ్డిగారు 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారని కాంగ్రెస్‌పార్టీవారు స్పష్టంగా చెప్పారు. ఆ విషయంలోపెద్దగా అనుమానం లేదు కానీ టి.ఆర్.ఎస్. వారు ఆరు నెలల్లో మాకు తెలంగాణా వస్తుందని సెపరేట్ ముఖ్యమంత్రి ఉంటారని వారు చెబుతున్నారు. అయితే ఆ కొత్తగా వచ్చే ముఖ్యమంత్రి ఈస్కీమ్స్అన్నిటి మీద దృష్టి మళ్లీస్తారో లేదోనని అనుమానంగా ఉంది. హెల్ప్‌లైన్ విషయంలో ప్రభుత్వం తెలియచేయవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలని అనుకున్నారు. వారందరికి రేపు ముఖ్యమంత్రిగారి రిప్లయి అయిన తరువాత ఏమయినా క్లారిఫికేషన్ రూపంలో తప్పకుండా అవకాశం ఇవ్వడం జరుగుతుంది. Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

( The House then adjourned at 5.43 P.M. to meet again at 8.30 A.M. on Saturday, the 5th June, 2004 )